# ఆధునిక తెలుగు రచయిత్రుల నవలలు - సామాజిక అవగాహన

టి. వి. నాగరంజని
M.A., M.Phil.,

పర్యవేక్షకులు :
డా॥ సి. ఆనందారావం

హైదరాబాదు విశ్వవిద్యాలయమువారి పిహెచ్.డి. (Ph.D.)
డిగ్రీకై సమర్పించిన సిద్ధాంత వ్యాసము

1988

CERTIFICATE

Dr. C. ANANDARAMAM
Reader in Telugu

Centre of Regional Studies
University of Hyderabad
University Campus

This is to certify that this Thesis entitled "ADHUNIKA TELUGU RACHAITRULA NAVALALU - SAMAGIKA AVAGAHANA" submitted for the award of Ph.D.(Telugu) Degree is a record of Research-work done by T.V. NAGARANJANI, during the period of her study as a Research student under my supervision.

C. Ananda Raman

(Dr. C. ANANDARAMAM)
Research Supervisor

DECLARATION

I, T.V.NAGARANJANI declare that this dissertation entitled "ADHUNIKA TELUGU RACHAITRULA NAVALALU - SAMAGIKA AVAGAHANA" is prepared by me on the basis of my own indeplendent Research work done under the guidance of Dr.C. Anandaramam, Reader in Telugu, University of Hyderabad and this thesis has not previously formed the basis for the award of any other degree or diploma to me.

T.V.Nagaranjani

(T.V. NAGARANJANI)

# విషయ సూచిక

ప్రస్తావన

కృతజ్ఞతలు

ఒకటవ అధ్యాయం — ఉపక్రమణిక

రెండవ అధ్యాయం — నవల: సామాజిక అవగాహన

మూడవ అధ్యాయం — నవలా వస్తు విశ్లేషణ 92

నాల్గవ అధ్యాయం — గొప్ప నవలలు: వాటి లక్షణాలు 186

ఐదవ అధ్యాయం — కొన్ని గొప్ప నవలల పరిశీలన. 269

1. కలల వెలుగు – మాలతీ చందూర్ 269
2. బలిపీఠం – రంగనాయకమ్మ 281
3. మట్టిమనిషి – వాసిరెడ్డి సీతాదేవి 300
4. పుణ్యభూమీ కళ్ళు తెరు – బీనాదేవి 324
5. కాలాతీత వ్యక్తులు – శ్రీదేవి 341
6. శారద – సి. ఆనందారామం 361

ముగింపు

సూచికలు

ఉపయుక్త గ్రంథాలు

# ప్రస్తావన

ఆధునిక తెలుగు నవలా రచయిత్రులు: సామాజిక అవగాహన అనే ఈ సిద్ధాంత వ్యాసం తెలుగు నవలా రచయిత్రులు నవలా రచనలో అవలంబించిన కొత్త పోకడలను గురించి, ముఖ్యంగా సామాజిక అవగాహనను ప్రతిబింబింపజేయటానికి వారు స్వీకరించిన వస్తువులను గురించి, చేపట్టిన రచనా శిల్ప పద్ధతిని గురించి పరిశీలించటం ఉద్దేశంగా కలిగింది. నవలా రచయిత్రుల అందరూ వ్రాసిన నవలలన్నింటినీ గ్రహించటం కాక రచయిత్రుల రచనాధోరణిని ప్రతిబింబించే ప్రముఖ ప్రసిద్ధ నవలలను మాత్రమే పరిశీలించటం జరిగింది. పేరుపేరునా రచయిత్రులను నవలలను పేర్కొని అందులోని సామాజిక అవగాహనను వివరించటం ఈ వ్యాస పరిధిలోనిది కాదు. సామాజిక దృక్పథం అంటే ఏమిటో విమర్శించి దానిని ఏ ఏ కోణాల నుంచి రచయిత్రులు దర్శించారో వివరించి, దానిని ఉదాహరించటానికి గాను ప్రముఖ రచయిత్రుల ప్రసిద్ధ నవలలు కొన్నింటిని మాత్రమే అనుశీలన చేయటం జరిగింది. రచయిత్రులు సామాజిక అవగాహనను

హించ వలసి వస్తే బాధ్యతలు, రచనా వ్యాసంగానికి అవరోధాలనుకొనే ఆమె భావన. ఇటువంటి దురభిప్రాయాలతోనే ఆమె తన సహజీవితంలో దుష్కార్యాలు చేసి, 'పరమశాంతమూర్తి, ఉన్నత విశాల హృదయుడు' అయిన రాఘవను తెలిసి మనస్తాపానికీ అశాంతికీ గురిచేసింది. ప్రేమానురాగాలకు ప్రతిరూపం అయిన పరిమళను అవమానించింది. లతీఫ్ చూపించిన ప్రలోభానికి లొంగి రచన ఒక వ్యాపారంగా సాగించింది. రాఘవతో 'ఉద్యోగానికి రాజీనామా' చేయవలసిన పరిస్థితులు కల్పించింది. తన ఐశ్వర్యకాంక్షను కప్పి పుచ్చుకోవటానికి పరిమళ పెళ్లి కోసం లతీఫ్ పత్రికలో రచనల మీద డబ్బు సంపాదిస్తున్నానని చెప్పింది. అందువల్ల పరిమళ గత్యంతరం లేక ఒంటరైన రాఘవను పెళ్లి చేసుకొన్నది.

లతీఫ్ చెప్పినట్లుగా వ్యాపారదృష్టితో శారద వ్రాసిన నవలను 'ఒకరకం పాఠకులు... ముఖ్యంగా తరుణ వయస్కులు, వయసువచ్చినా ఎదగని పెద్దవారూ... వెర్రిగా చదివేవారు.' (పుట 122). తన 'సాహిత్య లాంఛ'ను గురించి మరిచిపోతున్న శారదకు రాఘవ 'సాధించవలసినది మేధావివర్గాల మెప్పు' అని సలహా ఇచ్చాడు.

స్త్రీల పరంగా అన్వయించి స్త్రీల దృష్టితో సమాజాన్ని అవలోకించారో ఈ విధంగా సామాజిక సమస్యలన్నింటికీ వారు స్పందించారని నిరూపించటమే ఈ వ్యాసంలో ప్రధాన ఉద్దేశం. ఇంకా కొన్ని నవలలను తీసుకొని ఈ పరిశీలనా విధానాన్ని వర్తింపజేస్తే కృషి ముందు ముందు ఇంకా జరగవలసి ఉన్నది. నా యీ సిద్ధాంత వ్యాసం అటువంటి కృషికి దోహదం చేయగలదని విశ్వసిస్తున్నాను.

ఈ నా కృషిని సహృదయులైన విజ్ఞుల ముందుంచుతున్నాను వారి ఆశీస్సులను మనసారా అర్థిస్తున్నాను. కొంతవరకైనా వారికి నా కృషి బాగున్నదనిపిస్తే నా కృషి ఫలించినట్లే

ఈ సిద్ధాంత వ్యాసం అయిదు అధ్యాయాలుగా విభజించ బడింది.

మొదటి అధ్యాయంలో రచయిత్రుల నవలలపై ఈనాడు వినవస్తున్న విమర్శలను పరిశీలించి చాలవరకు ఆ విమర్శలు నిరాధారమని చూపటం జరిగింది.

రెండవ అధ్యాయంలో నవలకు సామాజిక అవగాహనకు ఉన్న సంబంధాన్ని

చర్చించి సామాజిక అవగాహన స్వరూప స్వభావాలను నిర్ణయించటం జరిగింది. వాస్తవికతా వాదం, మార్క్సిస్టు దృక్పథం, ఆధునికతా వాదాల వివరంగా పరామర్శించి సామాజిక అవగాహన ఈ మూడింటి కలయికగా నిర్ణయించటం జరిగింది. సామాజిక అవగాహన నవల ప్రదర్శించే దృక్పథాన్ని బట్టి వెల్లడి అవుతుందని చెప్తూ శిల్పానికి దృక్పథానికి ఉన్న సంబంధాన్ని వివేచించటం జరిగింది.

మూడవ అధ్యాయంలో నవలావస్తువును సామాజిక అవగాహన దృష్టితో విశ్లేషించి రచయిత పక్షంగానూ పాఠకుని పక్షంగానూ వస్తువును పరిశీలించటం జరిగింది. వస్తువును బట్టి రచయిత్రుల నవలలను ఉపవర్గాలుగా విభజించటం జరిగింది.

నాలుగవ అధ్యాయంలో గొప్ప నవలల లక్షణాలను పరిశీలించటం జరిగింది. ఏయే లక్షణాలు నవలకు సార్వకాలత్వాన్ని విశ్వజనీనతను శాశ్వతత్వాన్ని కలిగిస్తాయో తెలుసుకోవటానికి ప్రయత్నం జరిగింది.

ఐదవ అధ్యాయంలో ప్రముఖ రచయిత్రుల ప్రసిద్ధ నవలలను కొన్నింటిని మూలంకషమైన పరిశీలన చేయటం జరిగింది. ఈ నవలలను ఎన్నుకోవటం

నాలుగో అధ్యాయంలోని గొప్ప నవలల లక్షణాలు, మూడో అధ్యాయంలోని వర్గీకరణను ఆధారంగా తీసుకోవటం జరిగింది. భిన్నరచయిత్రులను ఎన్నుకోవాలనేది కూడా ఒక అంశంగా ఉంది. మానవత్వం, ప్రణయం, సంఘసంస్కరణ, వర్గ చైతన్యం, రాజకీయాలు మొదలైన దృక్పథాలను ప్రతిబింబించే వివిధ రచయిత్రుల నవలలకు ప్రాతినిధ్యప్రాతిపదిక మీద గ్రహించటం జరిగింది.

# కృతజ్ఞతలు

ఆధునిక తెలుగు నవలా రచయిత్రుల రచనా ధోరణి ఒక ప్రత్యేకమైన ప్రవర్తనకు గురవుతున్నదని సాహితీ విమర్శకుల విమర్శలు సూచిస్తున్నాయి. ఒక కొత్త విధానాన్ననుసరిస్తూ కొత్త లక్ష్యాలతో రచయిత్రులు తమ రచనలు సాగిస్తున్నారని నేను భావిస్తూ వచ్చాను. ఇంతవరకు రచయిత్రుల నవలలను గురించి చెప్పుకోదగిన పరిశోధన జరగలేదని నాకు తోచింది. రచయిత్రులు సమాజాన్ని ఏ దృష్టితో చూస్తున్నారో వారు ఏయే సమస్యలను ప్రధానమైనవిగా పరిగణిస్తున్నారో తెలుసుకోవాలనే కుతూహలం కలిగింది. ఈ విషయం మీద పరిశోధన చేయాలని సంకల్పించాను. ఫలితమే ఈ సిద్ధాంత వ్యాసం.

నేను తలపెట్టిన ఈ పరిశోధనకు పర్యవేక్షకులు సుప్రసిద్ధ రచయిత్రి, హైదరాబాదు యూనివర్సిటీ రీడరు అయిన డాక్టర్. సి. ఆనందారామం గారు. నిశిత పరిశీలనా స్వభావానికి పేరు పొందిన ఆనందారామంగారు కొత్త పంథాకు చెందిన ఈ పరిశోధనను

ప్రోత్సహించటమే గాక నేను ప్రతిపాదించ దలచిన నూతన విషయానికి కావలసిన సమాచార సేకరణలో, విషయ ప్రదర్శనలో నాకు చక్కని మార్గ దర్శకత్వం వహించారు. నన్ను కేవలం విద్యార్థినిగా కాక ఎంతో స్నేహంతో, ఆప్యాయతతో, వాత్సల్యంతో ఆదరించి అడుగడుగునా అండగా నిలిచారు. ఆమెకు నా హృదయపూర్వక కృతజ్ఞతను అంద జేస్తున్నాను.

హైదరాబాదు యూనివర్సిటీ తెలుగు శాఖలో ఆచార్యులు పూజ్యులు, విమర్శకాగ్రేసరులు డాక్టర్ జి.వి. సుబ్రహ్మణ్యంగారు నా యం.ఫిల్ సిద్ధాంత వ్యాసానికి పర్యవేక్షకులుగా ఉండి నన్ను ప్రోత్సహించిన విధంగానే ఇప్పుడు కూడా ఈ పరిశోధన విషయంలో అనేక సూచన లిచ్చి నన్ను ఆశీర్వదించారు. వారికి నా కృతజ్ఞతలు.

నా పరిశోధనా విషయాన్ని విని ప్రోత్సహించిన హైదరాబాదు యూనివర్సిటీ తెలుగుశాఖ ప్రొఫెసర్ కె.కె. రంగనాథాచార్యులుగారికి కూడా నా కృతజ్ఞతలు.

మా నాన్నగారు శ్రీ వెన్నేటి పూర్ణచంద్రరావుగారు ఆంధ్ర ఆంగ్ల

సాహిత్యాలలో లోతైన పరిజ్ఞానం కలసాహితీవేత్త. మాకాన్నగారితో జరిపిన చర్చల మూలంగా నా సిద్ధాంత వ్యాసానికి అవసరమైన అనేక విషయాలను రాబట్టుకో గలిగాను. భారతీయ సంస్కృతి సాహిత్యాల మీద శ్రీ అరవిందుల అభిప్రాయాలను ఆయనవల్లనే తెలుసుకో గలిగాను. నా సిద్ధాంత వ్యాసానికి శుద్ధప్రతి తయారుచేసినది కూడ మాకాన్నగారే. మాకాన్నగారికి నా మనఃపూర్వక కృతజ్ఞతలు అందజేస్తున్నాను.

ఎన్నో విధాలుగా నా యీ కృషికి వెనుక ఉన్నవారు శ్రీమతి ఎన్నేటి అన్నపూర్ణాదేవి ఎనలేని పరోక్ష సహాయాన్ని అందించారు. ఉన్నత విద్యా సముపార్జన పట్ల ఆమెకు కల అనురక్తి వల్ల నాకు అప్రత్యక్షంగా ఎనలేని ప్రోత్సాహం లభించింది. ఆమెకు నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

నా కృషిలో చేదోడు వాదోడుగా నిలిచిన మా శ్రీవారు శ్రీ ఆదిపూడి వేంకట సుబ్రహ్మణ్య ప్రభు గారికి నా కృతజ్ఞతలు.

నాకు కావలసిన గ్రంథాలన్నింటిని సమకూరుస్తూ ఈ కృషిలో నా ప్రక్కన నిలబడిన నా సోదరీమణులు శోభారాణి కృష్ణప్రియలకు,

అరుదైన నవలలను సకాలంలో అందించి సహాయపడిన శ్రీమతి కోడూరి

రంగనాయకి గారికి,

అనేక విధాలుగా నాకు సహకారాన్ని అందించిన శ్రీ వై. వాసుదేవరావు గారికి

రామారావు గారికి, మిత్రులు డా. రాజుగారికి

ప్రియ మిత్రురాలు డాక్టర్ లంక వ్యాసశ్రీ గారికి

నా హార్దిక కృతజ్ఞతలు.

# ఒకటవ అధ్యాయం
## ఉపక్రమణిక

తెలుగు సాహిత్యంలో 1960వ సంవత్సరం వరకు కథానికకే అగ్రస్థానం ఉండేది. 1960 ఉగాది నవలల పోటీ తో నూతన శకం ఆరంభమై నవల కథానికను పక్కకు నెట్టి నిలువెత్తున నిలిచింది.[1] నార్ల వెంకటేశ్వర రావు గారన్నట్లు 1960వ సంవత్సరం తెలుగు సాహితీ లోకంలో రచయిత్రుల ప్రాబల్యాన్ని సుస్థిరం చేసిందని చెప్పవచ్చు.[2] గృహలక్ష్మి పత్రిక ముందుగా రచయిత్రులకు చేయూత నిచ్చింది. ఆ తరవాత వచ్చిన వార, పక్ష, మాస పత్రికలు నవలలకు, నవలికలకు విశేషమైన ప్రోత్సాహాన్నిచ్చాయి. రచయిత్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందడుగు వేశారు.

1947 వరకు మహిళలు వ్రాసిన నవలల సంఖ్య యాభైకి మించి ఉండదని ఒక అంచనా. జయంతి సూరమ్మగారి సుదక్షిణా చరిత్ర, మల్లవరపు సుబ్బమ్మగారి కళావతి చరిత్ర ఆనాటి పేర్కొనదగ్గ నవలలు. రచయిత్రుల కలం నుండి వెలువడిన మొట్టమొదటి సాంఘిక నవల 1924లో ముద్రితమైన ఎ. పి. పిరాట్టమ్మగారి శోభావతి. క్రమంగా రచయిత్రులు నవలా రచనను చేపట్టి స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించటానికి అనువుగా నవలను ఉపయోగించుకొన్నారు.

ఇటీవలి కాలంలో రచయిత్రులు వ్రాసిన నవలలు అసంఖ్యాకంగా పెరిగాయి. 'తెలుగులో నవలలు, నవలికలు వ్రాసిన కీర్తిశేషులు, కీర్తికెక్కదగినవారు కీర్తికి ఎక్కుతున్నవారు, పెద్ద, చిన్న నవలామణులందరూ వెరసి రెండు వందలమంది అని లెక్క తేలింది. వీరిలో కొందరు ప్రచ్ఛన్న నామధారులైన పురుషులు కూడా ఉండవచ్చు. తెలుగులో ఇప్పటికి వెలువడిన నవలలు 3వేలని అందులో రచయిత్రుల నవలలు 2000 అని అంచనా."[3]

నవలారంగంలో ఇంతగా స్త్రీలకు ప్రాధాన్యత రావటానికి ముఖ్యకారణం స్త్రీలలో కలిగిన చైతన్య వికాసం. దీనికి దోహదం చేసిన అంశాలు ఎన్నో ఉన్నప్పటికీ స్త్రీ విద్యావ్యాప్తి, స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విధానంలో మహిళాభ్యుదయానికి ప్రత్యేక స్థానం లభించటం ప్రముఖమైనవి. స్త్రీలలో ఆర్థిక సాంఘిక చైతన్యం వెల్లివిరిసింది. వారు తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, సంఘంలో తమకు గల స్థానాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించి చూసే అవకాశం ఏర్పడింది. స్త్రీలు ఉద్యోగస్థులుగా సమాజంలో ఎదుర్కొంటున్న సాంఘిక ఆర్థిక సమస్యలమీద వారి దృష్టి ప్రసరించి వారి నవలలకు కథావస్తువుగా అవే పరిణమించటం జరిగింది.

సత్యాహింసలను ఆయుధాలుగా చేపట్టి అచంచలమైన నైతిక శక్తితో దేశమాతకు దాస్య విమోచన కలిగించిన మహాత్మా గాంధీ స్త్రీ జనోద్ధరణకు చేసిన ఎనలేని కృషి జగద్విదితమే. తెలుగునాట కందుకూరి వీరేశలింగం పంతులుగారు స్త్రీ జనోద్ధరణ కోసం నడుము కట్టి బాల్య వివాహాలను, వితంతు వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించి వాటిని నిర్మూలించటానికి కృషి చేసిన మహనీయుడు. ఈ సందర్భంలో రాజా రామమోహన రాయ్‌ని స్మరించకుండా ఉండలేము. ఈ మహనీయులు చేపట్టిన 'ఉద్యమాల వల్లనే స్త్రీ జాతి చైతన్యవంతం అయింది. నవభారత నిర్మాణంలో స్త్రీలకు గణనీయమైన పాత్ర లభించింది." భారతదేశ స్త్రీలు ప్రకృతి సహజంగా సాత్వికులు నిరాసక్తులు అయినప్పటికీ ఒక రోజున తమ అకుంఠిత దీక్షతో, అచంచలమైన పట్టుదలతో, అనితరసాధ్యమైన త్యాగనిరతితో ప్రపంచాన్ని ఆశ్చర్యచకితులను చేస్తారు" అన్న వీరి భవిష్యద్వాణి[4] అక్షరాలా నిజం అయింది. ధైర్యంలో, త్యాగంలో పురుషుని కంటె స్త్రీ 'ఉన్నతమైనదని గాంధీజీ పలుమార్లు చెప్పారు

భారతనారీకి సరోజని, విజయలక్ష్మీ పండిట్, దుర్గాబాయిదేశముఖ్ వంటివారి నుంచి ఇందిరాగాంధీ వంటి భారతీయ మహిళలు సంఘంలో విస్తృత నేతృత్వ శిఖరాలను అధిరోహించి భారత మహిళాలోకానికి మార్గదర్శకులైనారు. నవ భావాల తాకిడికి లోనైన భారతనారి తన జీవితధ్యేయం కేవలం వంటయింటికి, పురుషునికి ఆనందాన్ని సంతానాన్ని అందించటానికి పరిమితమై లేదని, నవభారత నిర్మాణంలో, నవసమాజ స్థాపనలో తనకు పాత్ర ఉన్నదని గ్రహించింది. తెలుగు మహిళ కూడ ఈ చైతన్య ప్రభావానికి స్పందించింది. ఆ స్పందన వహించిన ఒక రమణీయ ఆకృతి ఆమె రచనా వ్యాసంగం. ఆమెకు జీవితం పట్ల స్పష్టమైన అవగాహన ఏర్పడింది. మూఢనమ్మకాలు, సాంప్రదాయపు సంకెళ్ళ విడిపోవటంతో నిర్జీవ యాంత్రిక జీవితానికి ఆమె స్వస్తి చెప్పి, సజీవమైన సృజనాత్మక క్రియాశీల స్థితి వైపుకు తెలుగు మహిళ అడుగువేసింది. మార్పు చెందవలసినంతగా తన పరిస్థితులు మారలేదని తెలుసుకొన్న ఆమెలో అసంతృప్తి చెలరేగి, తన ప్రగమనానికి అడ్డం నిలిచే ప్రతిబంధకాలన్నింటి!

కూలద్రోయాలనే భావం బలపడింది.

స్త్రీలలో విద్యావంతులైనవారు ఎక్కువగా మధ్యతరగతికి చెందినవారు కావటంతో వీరి హృదయావేదన సాహిత్యసృష్టిగా అభివ్యక్తం అయింది. వీరి భావప్రకటనకు నవలాప్రక్రియ చక్కని అనువైన సాధనంగా లభించింది. ఈ కారణంవల్లనే తెలుగు మహిళకు నవలారచన ఎంతగానో ఆకర్షించింది.

స్త్రీలలో వ్యాపిస్తున్న ఈ చైతన్య వికాసం పురుషుల కన్నెర్రకు కారణమైంది. అనాదిగా తన అధికారానికి విలువనిస్తూ, సహిష్ణు బాధ్యతల పాలు పంచుకోవటానికి నిరాకరిస్తూ వారు స్త్రీలపై ఇంతవరకు పెత్తనం చెలాయించారు. విద్యావంతులై ఉద్యోగాలు నిర్వహిస్తున్న స్త్రీలు కూడ వివాహవ్యవస్థ విధించే నిర్బంధాల నుంచి బయట పడలేకుండా ఉంటున్నారు. ఆర్థికమైన స్వేచ్ఛ మాత్రం ఆమెకు అంతగా ఉపయోగించలేదు. సామాజికమైన మార్పులు రాకుండా, ఆర్థిక స్వాతంత్ర్యం స్త్రీల సమస్యలకు పరిష్కారం లభించదని స్పష్టం కావటంతో, రచయిత్రుల దృష్టి సామాజిక సమస్యల వైపు ప్రసరించింది. అందుచేతనే

"మధ్యతరగతి వర్గాల సాంఘిక విలువలలో సంస్కరణలు మనకు వీలుగా పరిగణించిన ఆర్థిక పరిస్థితులతో సర్దుబాటు చేసుకోవటానికి అవసరం".[5] పేద తరగతి వారికి ఆర్థిక సమస్యలు ముఖ్యమైతే, మధ్య తరగతి వారికి సామాజిక సమస్యలే ప్రధానం. వివాహవ్యవస్థ, స్త్రీ పురుష సంబంధాలు, కుటుంబ వాతావరణం మొదలైన సామాజిక సమస్యలు రచయితలకు ప్రధానాంశాలుగా రూపొందాయి.

రచయిత్రుల తొలి రచనల్లో" స్త్రీ జనోద్ధరణ, సంఘ సంస్కరణ ప్రియతత్వము, దేశస్వాతంత్ర్య సముపార్జన ప్రధానంగా ప్రతిబింబించాయి. రెండు దశాబ్దాల వరకు మహిళా రచనలలో ప్రచారోద్దేశం అధికంగా కనిపించేది. స్త్రీలు, అందునా బాల వితంతువుల దురవస్థలు, పురుషుల బహు భార్యాత్వం వల్ల కలిగే అనర్థాలు, అత్తగారల ఆరళ్లు, ఆర్భాటాలు, సవతి తల్లుల వేధింపులూ ఇతివృత్తాలుగా రూపొందినవి".[6] ఆ తరంవారల్లో ఆదర్శాలతో, ఆశయాలతో నవలా ప్రవృత్తి ఆశాజనకంగా ఆవిష్కరింపబడింది.[7] భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత విప్లవాత్మకమైన మార్పులు సంభవించి

స్త్రీల సమస్యలన్నీ పరిష్కారం అయిపోతాయని ఆనాటి వారు కలలు కన్నారు. కాని ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యం సాంఘికమైన మార్పుని తీసుకొని వస్తుందన్న భావం వాస్తవరూపం ధరించలేదు. స్త్రీ లోకం తమ అనుభవం ద్వారా ఈ సత్యాన్ని గ్రహించింది. ఫలితంగా రచయిత్రుల తమ నవలలకు సాంఘిక సమస్యలనే ఇతివృత్తంగా ఎన్నుకోవటం జరిగింది. పాఠక ముఖ్యమైన పాత్రాన్ని కూడ రచయిత్రులు గమనించారు. ఈనాటి నవల సామాన్య మానవుడికి తాత్కాలికోపశాంతి కలిగించాలనే, గాఢమైన సాహిత్య భావన లేకుండా, చదవటంమాత్రమే నేర్పిన పాఠకులను కూడ నవల సంతృప్తి పరచవలసి ఉంటుందనే వారు గ్రహించారు. తదనుగుణంగా వారు తమ నవలలను తీర్చి దిద్దుకొన్నారు.

ఈ సందర్భంలో స్త్రీలకు ఎదురు అవుతున్న సమస్యలను చిత్రించి, స్త్రీ జనాభ్యుదయానికి నిరంతరకృషి చేసిన రచయితలను స్మరించటం అవసరం. వీరిలో మనకు ముందుగా స్ఫురించే పేర్లు, గురజాడ అప్పారావు గారు, వీరేశలింగం గారు. సాంఘిక దురాచారాలకు బలి అవుతున్న స్త్రీల సమస్యలను గుండెలు ద్రవించేటట్లుగా చిత్రించి

స్త్రీలలోనే గాక ప్రజలందరిలోనూ ఒక నూతన చైతన్యాన్ని సంస్కరణ పట్ల ఉత్సాహాన్ని ఈ నవల రచయితలు కలిగించారు. పూర్ణమ్మ కథ, స్నేహలత నాటకం, బ్రాహ్మ వివాహం వంటి రచనలు వీరి అమూల్య లేఖినుల నుంచి వెలువడి ఉద్భవిల్లాయి. ఇటీవల కాలంలో స్త్రీ సముద్ధరణకు కంకణం కట్టుకొని నిరంతర పోరాటాన్ని సాగించిన వారు గుడిపాటి వెంకటచలం. ఆయన రచనలు ఆలోచనల్లో పెద్ద సంచలనాన్ని సృష్టించాయి. సునిశిత వ్యాఖ్యానాలతో, పదునైన భాషా శక్తితో, వాదనా బలంతో ఆయన స్త్రీల పక్షాన నిలిచాడు. చలం రచయిత కాదు: ఒక ప్రవాహం; ఆయన చేసింది నవలా రచన కాదు: ఒక ప్రచండమైన ఉద్యమాన్ని సృష్టించటం. సాంప్రదాయం పేరిట స్త్రీలను నిర్బంధిస్తుంటే అనగ్రాహకులైన పురుషుల ధూర్తత్వాన్ని, ద్వంద్వ ప్రమాణాలను వెటకారంతో ఖండించాడు. కొంతమంది విమర్శకులు" చలం సామాజికోద్దేశం కోసమే వ్రాసినా, ఆయన ధోరణి ఆభాస విశృంఖలాత్మకమైనది. ఆయన సామాజిక వ్యవస్థా స్వరూపాన్ని

సమగ్రంగా చర్చించలేదు. మధ్యతరగతి సాంఘిక గార్హస్థ్య జీవనం లోని బాధలను బలంగా చిత్రించిన మాట వాస్తవమే అయినా, సమకాలీన రాజకీయార్థిక సాంఘిక సాంస్కృతిక పరిణామాల సజీవసాక్షిగా ఆయన రచన భాసించింది" అని భావించారు.[8] 'ఆనాటి సాంఘిక జీవనంలో ఏ పరిస్థితులు ఎందుకు ప్రబలంగా కొనసాగుతున్నాయో విశ్లేషించి ఆ సమస్యలకు పరిష్కార మార్గాలేమిటో సాహిత్యంలో ప్రతిపాదించటానికి చలం పూనుకోలేదు" అని కూడా విమర్శించారు. అయితే చలం స్త్రీల సమస్యలను గురించి పరిశోధనా వ్యాసం వ్రాయలేదని, స్త్రీ ఎదుర్కొంటున్న దారుణ వాస్తవ పరిస్థితులకు ప్రతిస్పందించాడని మనం గుర్తుంచుకోవాలి. ఆయన చేసిన ప్రభంజనం వల్లనే స్త్రీలు నైతిక స్వతంత్రులు కాగలిగారనీ, నిబ్బరంగా తలెత్తుకొని నిలబడ్డారని అంటే అతిశయోక్తి కాదు. తాను చూసినది 'ఉన్నదున్నట్లుగా' కూడా లేని స్త్రీలను గురించి చలం ఇలా రాశాడు:

" స్త్రీకి సంఘంలో ప్రత్యేక స్థానం లేదు.... భర్తకున్న

మీద ఆధారపడి ఉండటం వల్ల ఆమె తనలో ఉన్న ఉన్నత స్వభావాన్ని, శక్తిని, అభిరుచుల్ని వృద్ధి పరచుకోవటమూ, వినియోగించుకోవటమూ మానేసింది.... ఎన్ని నేర్చుకొన్నా వంటే గా పని. కనుక తనకి సకల సౌఖ్యాలూ ఇచ్చి, పోషిస్తూ, ప్రేమిస్తూ సమస్యలనుంచి కాపాడగల భర్తని సంపాదించటానికి ప్రయత్నిస్తుంది. ఆమె చిన్నదైతే ఆమె తల్లిదండ్రులు ప్రయత్నిస్తారు"[10]

చలం చేసిన ఈ విమర్శ చాలా ఘాటుగా ఉన్నమాట నిజమే. ఆనాటి వారి సిద్ధాంతాలకు గాని సంప్రదాయాలకు గాని 'పవిత్రమూ' చలించక పురుషుడి దురహంకారాన్ని అధికార దుర్వినియోగాన్ని శూలాలవంటి విమర్శలతో ఖండిస్తూ చలం ఒంటరిపోరాటాన్ని సాగించాడు. తెలుగు నాట చలం భావాలకు ఇంత ప్రచారం లభించటానికి కారణాన్ని వివరిస్తూ పాలగుమ్మి పద్మరాజు గారు చెప్పినమాటలు గమనార్హాలు:

"గురజాడ వారి వ్యావహారికం వచ్చేంతలో కప్పబడిన వెలుగు ఉంది. చలంగారి భాష ఉపయోగం

ఆయుధంగా చెత్తకి వివాహాన్ని తుడిచిపెట్టి పారేస్తుంది... స్త్రీ పురుష సంబంధం కేవలం లైంగికం. సమాజం అంటూ ఒకటి ఉంది గనుక, ఉండాలి గనుక, ఆ సంబంధాన్ని క్రమబద్ధం చేసే నియమాలు కొన్ని ఉండక తప్పదు. అయితే అవి స్త్రీ పురుష స్వేచ్ఛకు ప్రతిబంధకాలుగా ఉండకూడదు. ఇటువంటి భావాలు ప్రచారం చెయ్యటానికే అనేక కథలూ నవలలూ వ్రాశారు....

భారత కాలంనాటి వివాహ వ్యవస్థ వర్తమాన భారత సమాజంలో లేదు. పూర్తిగా 'మనది' అని చెప్పుకోదగ్గ సంప్రదాయం గాని ఆచారంగాని ఏదీ లేదు. అనేక ప్రభావాల ఫలితంగా ఏర్పడ్డ సమాజ నీతి మనది. అందువల్లనే చలంగారి భావాలకు తెలుగునాట అంత ప్రచారం వచ్చింది" ||

అయినా 'హింసనచణ ధ్వంసరచన' లేనిదే పాతకట్టడాలు కూలనిదే కొత్త నిర్మాణాలు రావు. భారతీయ సాంప్రదాయం లయకారకుడైన రుద్రునికి త్రిమూర్తులలో స్థానం కల్పించింది. ఈ విషయాన్ని మనోయోగి తాత్వికుడు శ్రీ అరవిందులు ప్రకృతిని ప్రేమగా, జీవితంగా, సౌందర్యంగా, శివంగా చూస్తూ ఆమె లోని మృత్యువునుంచి విముఖులు కావటం, భగవంతుని శివునిగా ఆరాధిస్తూ రుద్రునిగా పూజించక పోవటం ఒక బలహీనతగా పేర్కొన్నారు.[12] దుష్టత్వం ఆధారంగా ప్రతికూల వినాశనం కానిదే సృష్టిత్వం సాధ్యం కాదని కూడా శ్రీ అరవిందులు స్పష్టం చేశారు.[13] ఈ దృష్టితో చూస్తే తెలుగు సాహిత్యంలో చలం నిర్వహించిన పాత్ర రుద్రాంశ అనటంలో అనౌచిత్యం ఉండదు.

## రచయిత్రుల నవలలు: కొన్ని విమర్శలు:

ఆధునిక నవలా రచయిత్రుల నవలలను గురించి ఎన్నో విమర్శలు వినవస్తూ ఉంటాయి. జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ విమర్శలన్నింటినీ నాలుగు వర్గాలుగా విభజించవచ్చు.

మొదటి వర్గానికి చెందిన విమర్శలు రచయిత్రుల నవలల్ని ఇతివృత్తానికి సంబంధించినవి. ఈ నవలల ఇతివృత్తం కుటుంబ పరిధిని దాటటం లేదని వంటయింటికి పరిమితమై పోతున్నాయని ఈ విమర్శల సారాంశం.

రెండవ వర్గం విమర్శ రచయిత్రులు వాస్తవాలతో బొత్తిగా సంబంధించని ఊహాకల్పనల్లో స్వప్న జగత్తులో విహరిస్తున్నారని.

మూడవ విమర్శ రచయిత్రులకు సామాజిక స్పృహ లేదు అనేది.

ఇక నాల్గవది రచయిత్రులు సమస్యలను పేర్కొని వదిలేస్తారు తప్ప పరిష్కారాన్ని సూచించలేరనే విమర్శ.

ఈ విమర్శలు ఎంతవరకు సహేతుకమైనవో వివరంగా పరిశీలించ వలసి ఉంది.

## 2 ఇతివృత్తం: కుటుంబగాథలు

చాలా మంది రచయిత్రులు కుటుంబసమస్యలకే మితిమీరిన ప్రాధాన్యమి ఇస్తూ సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలను ఉపేక్షిస్తున్నారని విమర్శ ఒకటి ఉన్నది. అయితే సామాజిక ప్రవాహాలని, సునిశిత పరిశీలనా సామర్థ్యాన్ని లేకపోవటం వల్ల రచయిత్రులు [illegible]

మేయులుబాధలనే కథావస్తువుగా స్వీకరించి తమకు జనాదరణ పెరిగే మార్గాన్ని అవలంబిస్తున్నారని కొందరంటున్నారు." తెలుగు నవలా ప్రపంచాన్ని నవలా రాణులు ఏలుతున్నారు. తెలివిగా ముద్దుముద్దుగా రాజ్యం చేస్తున్నారు. అచ్చైలనుంచి తెలుగు పాఠకుల మీద కొస్తున్నారని" ఒకరంటే [14] ఈ ఆకర్షణం చేత తెలుగు నవలను పాఠకులలో వెనక్కు నెట్టివేసింది. కారణం రాసేవారి అభిరుచులు స్థాయి సాంస్కృతికంగా మనిషి ఒక అర్థనగ్నం వెనక్కు తరిమేసింది" అని కొందరంటున్నారు. [15] రచయిత్రులు కథల పాత్రికేయులు నవలల వ్యాపారంగా పెంచుతున్నారు [16] అనిస్తాంత్రంగా ఎత్తి పొడిచిన వాళ్ళున్నారు. దీనికి కారణం రచయిత్రులు తమకు అందినంత పాఠ్యానికి అనుసరించుకుంటూ, నిత్య పరిచిత స్త్రీల సామాన్య కుటుంబాల వరకూ గ్రహించి మధ్య తరగతి మధ్యతరగతి మనస్తత్వాన్ని చిత్రించాలనుకోవటమని అనుకోవచ్చు. [17]

అయితే రచయిత్రుల నవలలు ముఖ్యాలంకారమైనా ప్రకటిస్తూ వారి అభిరుచి కల్పితాన్ని కాదనం పెట్టిన వాళ్ళు ఎల్లప్పుడు

వెంకటేశ్వర్లన్నారు.[18]

రచయిత్రులందరూ కుటుంబేతర సమస్యలను ఉపేక్షిస్తున్నారనే అపవాదు నిరాధారమని చెప్పక తప్పదు. ఈ నవలల్లోని వైవిధ్యాన్ని ఎత్తి చూపుతూ 'నవల-వనిత' వ్యాసరచయిత్రి వెలిబుచ్చిన అభిప్రాయంతో విభేదించక తప్పదు.

'వీరి నవలల్లో ప్రేమ వ్యవహారాలు కొన్ని, టీనేజర్సుకి ఉద్దేశింపబడినవి కొన్ని, తరాల మార్పుకు అంతస్తుల అంతరానికి అద్దం పట్టినవి కొన్ని; ఉద్యోగం పురుష లక్షణమే గాక స్త్రీ లక్షణంగా కూడా మారుతుంటే ఎదుర్కొనే సాధక బాధకాలను చర్చించినవి కొన్ని. అలాంటి సమస్యలను విడమరచినవి కొన్ని'[19]

అయినా రచయిత్రులు అధికంగా వర్ణాంతర వివాహాలకు, వరకట్నాల ఉపద్రవాలకు ప్రేమ పెళ్ళిళ్ళకు ప్రాధాన్యత నిస్తున్నారన్నది వాస్తవమే.

కుటుంబ సమస్యలకే రచయిత్రులు ప్రాముఖ్యత నివ్వటానికి కారణం వారికి ఇతర సమస్యలను గురించిన అవగాహన లోపించటం కాదు. సమాజంలో స్త్రీకి లభించే స్థానం, ఆదరణ సామాజికంగా వారికి లభించే

గుర్తింపు మీదనే ఆధారపడి ఉంటుందని, ఆర్థిక రాజకీయ ప్రతిపత్తి వల్ల ఈ గుర్తింపు లభించటంలేదని స్త్రీలు తమ అనుభవం ద్వారా తెలుసుకొన్నారు. స్త్రీల స్థానాన్ని కుటుంబ సంబంధాలు నిర్ణయిస్తున్నాయి. వివాహం కాని స్త్రీకి సమాజం స్థానాన్ని కల్పించక పోవటంవల్ల స్త్రీకి వివాహం అత్యంత ప్రధాన సమస్యగా పరిగణించింది. కులమతాల పట్టింపులతో, వరకట్నాల సాధనలతో, అత్తా ఆడబిడ్డల ఆరళ్లతో వివాహం స్త్రీకి ఒక సమస్యగా తయారయింది. పురుషుడికి కుటుంబంలో అధికార స్థానం ఉన్నందువల్ల వారిని వేధించేవి ఆర్థిక రాజకీయ సమస్యలేగాని సాంఘిక సమస్యలు కావు. ఈ వాస్తవ విషయాన్ని సరిగా గుర్తించని పురుషులు తమ సమస్యలే స్త్రీలకు కూడ సమస్యలుగా ఉంటాయనే అపోహతో, స్త్రీలకు కంటకప్రాయంగా పరిణమించిన కుటుంబ సమస్యలను తేలికగా కొట్టి పారేస్తున్నారు. ప్రతి అడుగునా అణచివేతకు లోనవుతున్న స్త్రీ ప్రేమకోసం ఉవ్విళ్లూరటం ప్రేమ ఎంతో అపురూపమైనదిగా భావించటం సహజం. స్త్రీ పురుష సమానత్వం ప్రాతిపదికగా గల మధుర ప్రణయభావన రచయిత్రుల నవలల ప్రముఖమైన ఇతివృత్తం కావటంలో ఆశ్చర్యం లేదు. ఇటువంటి

నవలలు సామాన్య స్త్రీ పాఠకలోకానికి చేరువను, ఉత్సాహాన్ని కలిగించి వారి ఆకాంక్షలకు ప్రతిరూపాలుగా ఉండటంవల్లనే వాటికి అంత ప్రాదరణ లభిస్తున్నది. ఇందులో అసహజంగానీ అనుచితంగానీ అవహేళన చేయ తగింది గానీ ఏదీ లేదు.

కుటుంబ సమస్యలను కథావస్తువుగా స్వీకరించటం సామాజిక అవగాహన లోపించిందనటానికి నిదర్శనం కాదు. సాంఘిక జీవితానికి తద్వారా ప్రపంచ మానవ సమాజ జీవితానికి కుటుంబమే పునాది. ప్రఖ్యాత అమెరికన్ రచయిత్రి బక్లరు సి. అనంతరకాలం సమాజంలో కుటుంబ ప్రాధాన్యతను వివరిస్తూ,

"కుటుంబాలే సమాజ నిర్మాణానికి ఆధారాలు. ఏ సమాజంలో కుటుంబీకులు తమ తమ విధులను నిర్వర్తించరో, ఆ సమాజం నిలకడలేక పోతుంది. ఎందుకంటే కుటుంబాన్ని ఆధారంగా చేసుకొనిమాత్రమే వ్యక్తి సమాజానికి తన ఋణాన్ని తీర్చుకోగలడు. కుటుంబమే వ్యక్తిని సమాజంతో అనుసంధించే సాధనమవుతోంది" అన్నారు.[20]

కుటుంబ ప్రాముఖ్యతను చక్కగా గుర్తించిన ఆత్రేయ మరొకచోట,

"కుటుంబజీవితం కేవలం వంశాన్ని నిలిపే సాధనం మాత్రమే కాదు. ఆనాటి సంస్కృతి సాంప్రదాయాలను తరతరాలకూ వ్యాపింపజేసే వాహిక కూడా. ఈ కారణంచేత కుటుంబ వ్యవస్థ స్థిరత్వంమీదనే సమాజ సుస్థిరత్వం ఆధారపడి ఉన్నది" అని[21] ప్రకటించి,

"అభ్యుదయానికి దారి తీస్తూ ఆనందానికి నిలయమైనవాటికి ఏనాడూ క్షతి ఉండదు. ఇది చరిత్ర నిరూపిస్తోన్న చిర సత్యం - కాబట్టి కుటుంబ వ్యవస్థ కలకాలం నిలిచి తీరుతుంది"[22] అంటూ తమ దృఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

సామాజికంగా ఇంత ప్రాముఖ్యత కలిగి ఉన్న కుటుంబాన్ని గురించి కుటుంబ సమస్యలను గురించి చర్చిస్తున్న రచయిత్రులకు సామాజిక సదవగాహన ఉన్నదని దీనివల్ల స్పష్టం అవుతున్నది.

వివాహ వ్యవస్థ కుటుంబ జీవితానికి మూలాధారం. మనస్తత్వ శాస్త్రజ్ఞులు స్వభావరీత్యానే వివాహ ప్రపంచం బాహ్య

ప్రపంచాన్ని తనలో ఇముడ్చుకొని ఉన్నది"[23] అని తీర్మానిస్తున్నారు. తెగ (Tribe) నిలిచి ఉండటానికి బలంపెంచుకోవటానికి వివాహం అవసరంగా ఉంది కనుకనే వివాహబంధాన్ని తెగలోనిపెద్దలు — వీరే మతగురువులు కూడా — నిర్ణయించేవారు. ఆవిధంగా దంపతుల అన్యోన్య విధేయత మత, జాతి విధేయత మీద ఆధారపడి ఉన్నది. ప్రాచీన రోమ్ లో వ్యాప్తిలో ఉన్న సూత్రం భార్యాభర్తల సంబంధంలోనైన, లౌకిక ధర్మాన్ని అనుసరించి జీవితానికి చెందిన ప్రతి దృక్పథం ఇమిడి ఉన్నది అని నిర్ధారించింది[24] ఈ కారణం చేతనే. ఇందువల్లనే తేలిందేమంటే వివాహవ్యవస్థ కేవలం ఇద్దరు వ్యక్తుల సహజీవనానికి సంబంధించినది మాత్రమే కాక మానవత్వానికి, జాతిభావనకు, మతద్వేగానికి చెందిఉన్నది. ఒకవిధంగా చూస్తే కుటుంబం ఒక చిన్న ప్రపంచం. బాహ్యప్రపంచ సంబంధాలు, ధోరణులు అన్నీ దీనిలో ప్రతిఫలిస్తాయి. 'వివాహాన్ని వ్యక్తిగత విషయంగా భావించేవాళ్ళున్నారు కానీ ప్రధానంగా అది సామాజిక సమస్య' అని డాక్టర్. అనంతరామంగారు చెప్పినమాటలు[25] ఈసత్యాన్ని ప్రతిపాదిస్తున్నాయి. కుటుంబం, వివాహం సామాజికంగా ఎంతో ప్రాముఖ్యత కలవ్యవస్థలు కాబట్టి, స్త్రీల జీవితాల్ని

ఈ వ్యవస్థలే అధికంగా ప్రభావితం చేస్తున్నాయి కాబట్టి, వాటికి సంబంధించిన సమస్యలను కథావస్తువులుగా తీసుకోవడం, రచయిత్రుల సామాజిక అవగాహనకు, వాస్తవిక దృక్పథానికి, తార్కాణం.

భారతీయ సంప్రదాయం కుటుంబానికి ఎంతో ప్రాధాన్యతను కల్పించింది. సామరస్య పూరకమైన మధురానురాగ భరితమైన దాంపత్య జీవితంతో శోభించే కుటుంబంలోనే స్త్రీకి సముచిత స్థానం లభిస్తుంది. భార్యాభర్తలు చక్రాలుగా సాగిపోయే దాంపత్య జీవన రథమే స్త్రీల పాతివ్రత్యాను రక్ష. పురుషుడు ఈ సత్యాన్ని గుర్తించి కుటుంబ జీవితం సుఖప్రదం అయ్యేట్లు ప్రవర్తిస్తే వారికి సమాజంలో తగిన స్థానం లభిస్తుంది. మనస్తత్వ శాస్త్రజ్ఞుల అభిప్రాయంలో భర్త తన భార్యాబిడ్డల పట్ల చూపే బాధ్యతలను భారంగా భావించి వంశ మర్యాదకోసమో, అంతరాత్మ ఒత్తిడి వల్లనో ఆ భారాన్ని భుజానికెత్తుకొన్నాననుకొంటే ఆ వివాహానికి పునాది కొట్టుకుపోయి దానికి రోజులు దగ్గర పడతాయి.[26] దాంపత్య బంధాన్ని కుప్పకూల్చేసేది వివాహ వ్యవస్థ తన భార్యను వివాహబంధంలో పట్టి ఉంచుతుందని ఏ భర్త అయినా అనుకొంటే, అతడు వివాహాన్ని బానిసత్వంగా మారుస్తున్నాడు. బానిస

స్వేచ్ఛతో సంతరించిపోతారు.[27] భారతీయ సాంప్రదాయం భార్యను ధర్మపత్నిగా గౌరవించింది. 'అరయ నఖిలలోకాద్యన కౌషధంబు సురుచిరంబుగ భార్యయ సూవె జగతి' అన్నది మన వారి దృష్టి. ప్రాచీన భారత సమాజంలో స్త్రీలు రాణులుగా యుద్ధరంగంలో పోరాడిన వీరవనితలుగా మాత్రమే కాక వీర ప్రసవినులుగా ఎన్నుకోబడిన ప్రతినిధులుగా కూడా 'ఉండటం సర్వసామాన్య విషయంగా' ఉండేదని ఇప్పటికి మిగిలిఉన్న సాక్ష్యాధారాలు నిరూపిస్తున్నాయని పరిశీలకుల భావన.[28] దీర్ఘకాల దాస్యం ద్వారా యూరోపియన్ స్త్రీలు ఇటీవల సాధించిన హక్కులు, పౌరహక్కులు ఆనాడు భారత స్త్రీలకు ఉండేవి. ఈనాటి మన సమాజంలో కనిపిస్తున్న పురుషాధిపత్యం మన సంప్రదాయాన్ని అనుసరించింది కాదు. స్త్రీలను విద్యా విజ్ఞానాలకు దూరంచేసి వారిని వంటయింటికి బంధించటం ఇటీవల సంభవించిన వికృత పరిణామం. ఈ పరిణామం వల్ల లభించిన అధికారాన్ని వదులుకోవటానికి, మారుతున్న కాలానికి అనుగుణంగా తమ ప్రవృత్తిని మార్చుకోవటానికి పురుషులకు ఇష్టం ఉండదని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.[29] అందువల్లనే కుటుంబ సమస్యలన్నా, వాటిని గురించి రాస్తున్న నవలా రచయిత్రులన్నా పురుషులకు

చులకన భావం ఏర్పడింది.

నిజానికి రచయిత్రులు తమ నవలల్లో వైవిధ్యాన్ని చూపలేదని కుటుంబేతర సమస్యల జోలికి పోలేదని అనటం వాస్తవం కాదు. బీనాదేవి, మాదిరెడ్డి సులోచన, వాసిరెడ్డి సీతాదేవి, లత, కె. రామలక్ష్మి, డా. సి. ఆనందారామం, మాలతీ చందూర్ మొదలైన ఎందరో రచయిత్రులు ఎన్నో సామాజిక ఆర్థిక సమస్యలను తమ నవలల్లో చిత్రించారు. 'పృథ్వీభూమి' కళ్ళుతెరిచి, 'అనయాల అమరు మెట్లు' నవలలు ఆర్థిక అసమానత్వాన్ని గురించి 'సమత' రాజకీయాల ముసుగుల్లో జరిగే అన్యాయాలను గురించి, 'స్త్రీ' 'శృంఖలాలు' ప్రస్తుత సమాజంలో స్త్రీల స్థానాన్ని గురించి చిత్రించాయి.

అంతేకాక ఈనాటి రచయిత్రుల నవలల్లో స్త్రీ పాత్రలు కేవలం సాధ్వీమణులు పతివ్రతాశిరోమణులు కారు. జీవన పోరాటంలో పాల్గొంటున్న వీరవనితలు. సంఘంలో గృహిణులుగా మాత్రమే కాకుండా ఇతరత్రా ప్రత్యేక వ్యక్తిగా తమకు గల వికాసం ఉండాలన్నదే వారి అభిప్రాయం.[30] స్వతంత్ర వ్యక్తిత్వం కోసం పోరాడుతున్న ధీర వనితలుగా ఈనాటి రచయిత్రుల నవలల్లో స్త్రీ పాత్రలు మనకు కనిపిస్తాయి.

మానవులు విడివిడిగా జీవించటంలేదు. వారు కుటుంబం, జాతి దేశం, మతం, మొదలైన సామాజిక వ్యవస్థలలో జీవిస్తున్నారు. ఈ వ్యవస్థలలో స్త్రీ ప్రతిపత్తి దానికి, దాని సమస్యలు దానికి ఉన్నాయి. ఇందులో దేనినీ విడిగా వాటికన్న తక్కువదిగా పరిగణించలేము. కుటుంబ శాస్త్రం కింద పరచటం పురుషాహంకారానికి చిహ్నం తప్పమరేమీ కాదు. ఈ పురుషాహంకారం ఎంత దృఢంగా పాతుకుపోయిందంటే శ్రీ అరవిందులు వంటి వాళ్ళ మతం తత్వశాస్త్రం కూడా దానికి అనుమతిని ఇవ్వవలసి వచ్చింది. అంతేగాక మిల్టన్ వంటి మహాకవి 'అతడు దైవం కోసమే: ఆమె అతనిలోని దైవం కోసం' అనే సూత్రం ద్వారా పురుషాహంకారాన్ని సమర్థించే అంతవరకు పోయింది.[31] కుటుంబ సమస్యలను చర్చిస్తున్న రచయిత్రుల నవలలను తేలికగా తీసిపారేసే ధోరణి ఈ అహంకార ప్రకటనకు ఒక రూపమేనని ఈ చర్చవల్ల తెలుస్తున్నది.

## ఊహా కల్పనలు

రచయిత్రుల నవలల్లో వాస్తవికతకన్న ఊహా కల్పనలకే ప్రాధాన్యం ఎక్కువ అనే విమర్శ ఉన్నది. తెలుగు నవలలు ఆరంభం నుంచీ జీవిత కథల

స్వర్ణకన్యక[32] అని రచయిత్రులది సంస్కరణవాదం, పలాయన వాదం కలగా లయం అని[33], వీరు ప్రారంభించిన ఈ రొమాంటిసిజం తెలుగునవలా సాహిత్యాన్ని దిగజార్చి గడియారాన్ని ఏభై ఏళ్ళు వెనక్కి త్రిప్పింది[34] అని విమర్శకులంటున్నారు. 'అంతకన్న పూర్తైన విమర్శ' మన రచయిత్రులు నవలలు చదివి నవలలు వ్రాస్తున్నారు. సినిమాలు చూసి నవలలు వ్రాస్తున్నారు కాని జీవితాన్ని చూసి రాయటం లేదు. అందుకనే ఇవి వాస్తవిక జీవితానికి దూరంగా, కలల రంగుల స్వప్న స్వర్గలోకానికి చేరువగా 'ఉంటున్నాయి' అనేది[35]. అంతేగాదు రచయిత్రులు ఊహాలోకాల్లో విహరించటానికి కారణం వారికి మేధాశక్తి లేకపోవటంవల్ల, అపారమైన భాషా దారిద్ర్యం వల్ల 'చెప్పదగినది లేక పోవటం' అని భావించే విమర్శకులు కూడా ఉన్నారు[36]. ఈ విమర్శలు బహుశ: కొద్దిమంది విషయంలో నిజమే కావచ్చు. కొంతమంది రచయిత్రుల ఇతివృత్తం పాడిందే పాటగా ఉండి పడికట్టు మాటలతో పసలేని భాషతో వారి నవలలు చాలా తక్కువ స్థాయికి చెందినవి కావచ్చు. చాలామంది రచయిత్రులు ఇలాంటివాళ్ళైనా ఒకే విధమైన భాషను ఉపయోగించి పాఠకులకు విసుగు పుట్టేటట్లు చేస్తున్నమాట కూడా నిజమే కావచ్చు.

"ప్రతికథానాయికా 'గులాబి వెన్నెలా' మెరుస్తుంటుంది. ఆమె భావాలన్నీ 'గువ్వలా' ఎగిరిపోతుంది. 'కన్నీటి ముత్యాన్నిగా కురిపిస్తుంది. ఆమెకు జీవితం 'రంగుల హరివిల్లు'లా కనిపిస్తుంది. 'ఆవేశ కాసే నాలుక' లాగనవుంటుంది. 'పెద్ద అరిందాలా' ఉద్రిక్తమవుతుంది. ఆస్తంతా 'హారతి కర్పూరం'లా హరించుకుపోతుంది. 'పరుగులాంటి నడక' 'యింగమాంటి' 'మనసున్నవార చేసుకోవడం ఉన్నవన్నీ మామూలు విషయాలు"[37]

అయితే 'సినిమాలాంటి కాల్పు' 'ముద్దు ముచ్చట' 'అభంశుభం' లాంటి కొంత పదాలు దాదాపు ఉన్నవన్నీ కనిపిస్తాయి. భాషా విషయంలో రచయిత్రులు ఇంకా పరిశ్రమించవలసి ఉన్న మాట నిజమే. అయితే నవలారచనకి, పాత్ర పోషణకు ప్రాధాన్యత నిచ్చి హృదయాన్ని కదిలించే విధంగా వ్రాసే నేర్పు వారిలో చాలా మందికి ఉందన్న మాట కూడా వాస్తవమే. అయితే ఈ విషయంలో రచయిత్రులనే వేలెత్తిచూపడం సరికాదు. అసలు తెలుగు భాషలోనే ఉత్తమ నవలాసాహిత్యం రాలేదని అభిప్రాయపడే విమర్శకులు

లేకపోలేదు. ప్రపంచ సాహిత్యస్థాయిలో పదిమంది తెలుగు నవలా రచయితల పేర్లు చెప్పవలసివస్తే వారా వీరా అని తడుముకోవలసివస్తుందన్నమాట[38] అక్షరాలా యథార్థం. ఎంతసేపైనా మనకి వినబడుతున్న పేర్లు మాలపల్లి, ఏకవీర, వేయి పడగలు, చివరకు మిగిలేది, అసమర్థుని జీవయాత్ర, అల్పజీవి, కీలుబొమ్మలు, చదువు వంటి పదిపదిహేను నవలలే అనేది కూడా నిజమే[39]. అయినప్పుడు రచయితలు ప్రత్యేకించి రచయిత్రులను ఆక్షేపించవలసిన అగత్యంలేదు. వంద ఏండ్లుగా నవలారచనా వ్యవసాయం తెలుగునాట ముమ్మరంగా సాగుతున్నా రచయిత్రులే కాదు, రచయితలు కూడ ఉత్తమ నవలల్ని అధిక సంఖ్యాకంగా తయారుచేయలేదన్నది తెలిసిన సారాంశం[40]. ఇదంతే కాదనటానికి వీలులేదు. హృదయాన్ని కదిలించి ఉత్తేజపరచగల ఉత్తమస్థాయికి చెందిన నవలలను రచించటానికి రచయిత్రులతోపాటు రచయితలు కూడా పూనుకోవాలనటం సత్యానికి దగ్గరగా ఉంటుంది.

నవలలో ఊహాకల్పనలు, కాల్పనికత, స్వప్నాలకు తావు ఉండరాదు అన్న అభిప్రాయం సమంజసంగా తోచదు. నవల వాస్తవాలనే చిత్రించాలని చెప్పటంలో ఉద్దేశం యథార్థ జీవితంలోకి సూటిగా పోయి దాని అంతర్గత

చూపినవాటిని ఛాయాచిత్రంలాగా ప్రదర్శించటం కాదనే ప్రసిద్ధ విమర్శకుల అభిప్రాయాన్ని గమనించాం.[41] ఈ వాదం ఒకొక్కసారి పొరపొచ్చ కలిగించే నేపథ్యం అశ్లీలము లాంటి విషయాలను వివరంగా చిత్రించినవారిని సమర్థించటానికి ఉపయోగిస్తున్నది నిజం.[42] ఎప్పుడైనా అతి సామాన్యమైన విషయాలను విస్తరించి చెప్పినందుకు రచయితల ముఖ్య ఆశయంగా ఈ వాదం రూపొంది సూక్ష్మదర్శిని లాగా కనిపించే జీవితపు నిజమైన కోత మనకు అందిస్తున్నది.[43] మానవజీవితంలో ఊహలకు, ఆశయాలకి, అపరిచితానుభవాలకి స్వప్నాలకీ కూడా ఎంతో ప్రాముఖ్యం ఉన్నది. వాస్తవాలకే మాత్రమే పరిమితమైన మనుష్యుడు మరో ప్రపంచపు కలలకు ఆనందకే త్రోవను దర్శించలేడు. రాబోయే జగత్తును ఊహించి స్వప్నాలు దర్శించటమే శాశ్వతమైన రచయితలు చేస్తూ ఉంటారు. నిజానికి తన వ్యాఖ్యానంతో మిళితం కాకుండా వాస్తవాలను మాత్రమే అందిస్తే అది రచన అనిపించుకోదు. రచయిత జీవనదృక్పథాన్ని బట్టి, అతని తాత్విక దృష్టి నైతిక భావనను బట్టి అతడు వాస్తవాలకు చేసే వ్యాఖ్యానం ఉంటుంది. ఇదే రచయిత వ్యక్తిత్వం రచనలో ప్రతిఫలించటం అంటే. వాస్తవ వాదాన్ని కళానియమాలలో ఉంచటానికి ఆదర్శం కావాలనీ, కాల్పనికత

మితిమీరకపోకుండా ఉండటానికి కావ్యసత్యం (Poetic Truth) ఉండాలని నేత్తుల అభిప్రాయం. అంటే ఆదర్శ స్వప్నలోని వాస్తవికత నిత్య జీవనంలో పాఠకునికి తాత్కాలిక వినోదాన్ని కల్పించి సమస్యలనుంచి తప్పించుకొని పారిపోవడానికి సహాయం చేసే విపరీత కల్పనలు నిరర్థకమని తేలుతున్నది. 'సుమారు వెయ్యి నవలలు వ్రాసి పాఠకులూ కల్పనా సాహిత్యం పట్ల అధిక ప్రియత్వ కుతూహలాన్ని రేకెత్తించిన కొవ్వలి నవలలు ఇప్పుడు చూస్తామన్నా దొరకవు.'[144] శాస్త్రాలను ఆదర్శంతో సమన్వయం చేయగల నవలలను రూపొందించడానికి రచయిత్రులూ రచయితలూ కూడా కృషి చేయవలసి ఉంది.

ఈ సందర్భంగా రచయితలు రచయిత్రులు గమనించదగిన ముఖ్యాంశం ఒకటి ఉన్నది. కొన్ని కావ్యాలు, నవలలు, నాటకాలు దేశకాల పాత్రాది భేదాలను అధిగమించి సార్వ ప్రజానీకాన్ని ఆకట్టుకోగలుగుతున్నాయి. రెండువేల సంవత్సరాల క్రిందట ఏథెన్సు రోము నగరాలలో ప్రజలను అలరించిన హోమరు కావ్యం ఈనాటికీ లండను, పారిస్‌లలో ప్రశంసా పాత్రమవుతున్నదని, వాతావరణం, ప్రభుత్వాలు, మతం, భాష - ఏటిలో వచ్చిన మార్పులు ఏవీ దాని విలువ భావాన్ని మరుగుపరచలేకపోయాయని ప్రసిద్ధ ఆంగ్ల విమర్శకుడు

పాల్మర్ అంటున్నారు.[45] మన రామాయణ మహాభారతాలు, కాళిదాసు రచనలు ఈ కోవకు చెందినవి. తెలుగులో కన్యాశుల్కనాటకం, మాలపల్లి, వేయిపడగలు ఇటువంటివే. ఈ వర్గానికి చెందిన రచనలకు ఇంతటి విశేష ప్రజాదరణ లభించడానికి కారణాలను ప్రఖ్యాత విమర్శకుడు పాల్మర్ ఇలా వివరించాడు:

> "మహాగ్రంథాలు అసాధారణమైన నిశిత దృష్టి, అనుభూతులతో శక్తితో విశ్వవ్యాప్తంగా శాశ్వతంగా ఆసక్తి కలిగించే విషయాలతో వ్యవహరిస్తున్నాయి. అవి మానవ జీవితానికి చెందిన సామాన్యపు పునాదులకు సంబంధించినవి. జన్మ, చావు, జన్మకాలాలతో ఉండే అనుభవాలు, ఉద్వేగాలు, ఉద్వేగాలు, సంఘర్షణలు, సంతోషాలు దుఃఖాలు. వీటిని కాలం నశింపచేయలేదు; ఆచారం వాటి తాజాతనాన్ని చెడగొట్టలేదు"[46]

వారందరికీ ప్రపంచ దృక్పథ ధృఢత్వం ప్రకాశించకపోయినా, ఆ దృక్పథాన్ని ఎంత శక్తితో మన ముందుంచారో చూచి మెచ్చుకోలేం కాకతప్పదు అని పాలరెనెస్ మాక్ అంటున్నారు.[47] ఇటువంటి ఉత్కృష్టశ్రేణికి చెందిన నవలలను రచించడానికి అధికమైన కృషి రచయితలు చేయ

మలిచి ఉన్నది.

ఊహాకల్పనకు నవలలు ఉన్న స్థానాన్ని తక్కువగా అంచనా వేయకూడదు. ఒక ప్రఖ్యాత ఆంగ్ల విమర్శకుని దృష్టిలో ఒక విధమైన ఊహ జగత్తు నవలకు చాలా విలువైనది: ప్రధానమైనది. మనస్సుకు ఆనందాన్ని విస్తృతిని కలిగించడమే కాక ఉత్కృష్టమైన ఆశ్చర్యకరమైనదానిని మనకు సన్నిహితమైన పరిచితమైన అంశాల ద్వారా అనుభవింప చేస్తుంది.[48] ఈ ఊహాకల్పన పలాయన వాదం కాకూడదు. సమస్యలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను కలిగించటానికి తాను గ్రహించే భావి సమాజాన్ని స్పష్టంగా దర్శింపచేయటానికి ఊహాకల్పన దోహదం చేయాలి.

దీని వల్ల తెలిసేదేమంటే ఊహాకల్పనకు నవలలో ప్రబలమైన స్థానం ఉన్నదని. అనేకా అనేకాలు ఊహాకల్పనలు ప్రతిఫలిస్తాయని ఈనాటి అనేక ప్రసిద్ధ రచయితల నవలలు ఈ విధమైన ఊహాకల్పనలు కనిపిస్తున్నాయని, వీటి వల్ల పాఠకుని మనస్సుకు ఆనందం కలిగి రచయిత ఊహిస్తున్న ఆదర్శానికి ప్రతిస్పందించగలిగిన శక్తిని పొందుతాడు.

## రచయిత్రులు: సామాజిక స్పృహ

రచయిత్రుల నవలల్లో సామాజిక స్పృహ కనిపించదని కొంతమంది విమర్శకులు ఆరోపిస్తున్నారు. సామాజిక స్పృహ అనే పదానికి భిన్నార్థాలు వినవస్తున్నాయి. తమ చుట్టూ ఉన్న సమాజం రచయితమీద, రచయితకి తెలిసినా తెలియకపోయినా, తన ప్రభావాన్ని చూపిస్తుంది. సమాజంలో ఉన్న సమస్యలన్నింటినీ ఒకేసారి నవలలో చిత్రించటం సాధ్యంకాదు కనుక సర్వసాధారణంగా రచయిత ఏదో ఒకటో రెండో సమస్యలను కథావస్తువుగా తీసుకొని వాటిపట్ల తన దృక్పథాన్ని ప్రదర్శిస్తాడు. ఆర్థిక సమస్యను తీసుకొన్నవి మాత్రమే సామాజిక స్పృహ కల నవలలు అనటం కుదరదు. సామాజిక స్పృహ రచయిత తాను ఎన్నుకొన్న సమస్య పట్ల కనబరచే దృక్పథాన్నిబట్టి ఉంటుంది గాని సమస్య స్వభావాన్నిబట్టి ఉండదు. రచయిత్రులు సమాజంలో స్త్రీ ఎదుర్కొంటున్న సమస్యలను తమ నవలలకు కథావస్తువుగా స్వీకరిస్తున్నారు. స్త్రీల వ్యక్తిత్వ వికాసానికి అవరోధంగా పరిగణించబడే సాంఘిక సమస్యలను వేలెత్తిచూపుతున్నారు. వివాహ కుటుంబ జీవితాలకు సంబంధించిన ఎన్నో సమస్యలను వారు చిత్రిస్తున్నారు. సామాజిక సమస్యలపట్ల వారికి కల శ్రద్ధ అవగాహనవల్ల వారికి సామాజిక స్పృహ ఉన్నదని అంగీకరించాలి.

అయితే 'సామాజిక స్పృహ' అనే పదాన్ని ఒక ప్రత్యేకార్థంలో వాడుతున్న వారు కొందరున్నారు. సామాజిక స్పృహ ను సాధారణార్థంలో సమాజం అనేది ఒకటి ఉన్నదని ఆ సమాజాన్ని గురించిన తెలివి జ్ఞానం కలిగి ఉండటం అనే అర్థంలో వాడుతున్నాము. ఈ పదానికి ఇలాంటి అర్థం ఉంది కాదని వీరు అంటున్నారు. "మార్క్సిజం ప్రకారం సమాజాన్ని మార్చిన ఉత్పాదనా సంబంధాలే అది సమాజం యొక్క వర్గ స్వరూపం స్వభావం తెలిపి రాస్తున్నాడా అని చూసి ఆ తర్వాతనే సామాజిక స్పృహ ఉన్నదీ లేనిదీ నిర్ణయించాలి.[49] 'మనం జీవించేది వర్గ సమాజంలో అని అంగీకరిస్తే, సాహిత్య ప్రయోజనం 'ఏదో ఒక వర్గానికి మేలు చేసే ఉండాలని కూడా అంగీకరించాలి. పై వాటికి 'ఔను' అన్నట్లైతే మానవ జాతి భవిష్యత్తు మేలు చేసే ఉన్న దోపిడీ వర్గాన్ని కాపాడే రచన ప్రొగ్రెసివ్ రచన అవుతుందనీ, పీడిత ఉన్న శ్రామిక వర్గ ప్రయోజనాన్ని కాపాడే రచన రియాక్షనరీ రచన అవుతుందనీ ఎవరైనా అంటే దాని కూడా 'ఓ' 'కాదు' అని వీరి నిశ్చితాభిప్రాయం.[50] అంటే సమాజాన్ని గురించిన పరిజ్ఞానం మాత్రమే సామాజిక స్పృహ కాదు. వర్గ దృక్పథాన్ని పురస్కరించుకున్నదే సామాజిక స్పృహ కలిగినదని తేలుతున్నది.

వర్గ చైతన్యాన్ని ప్రతిఫలిస్తే చాలదనీ కార్మికుల్ని ఉద్యమించేట్లు ప్రయత్నాలైతే వర్గశత్రువును ఎండగట్టినట్లైతే తప్పక మార్క్సిస్టులౌతారనే మరొక అభిప్రాయం ఉన్నది.[51] ఈ అభిప్రాయాన్ని అనుసరించి రచనాకౌశలం అనుభూతిని వ్యక్తీకరిస్తే సరిపోదు; వర్గ పోరాటంలో ఉత్ప్రేరక పాత్రను వహించక పోతే అటువంటి సామాజిక స్పృహ లేనట్లే అవుతుంది. దీనిబట్టి సామాజిక స్పృహ అంటే సామాజిక అవగాహన కాదు; వర్గచైతన్య ప్రతిఫలనం కాదు; వర్గ పోరాటపు ప్రేరేపణ. ఈ సిద్ధాంతాన్ని ఆమోదిస్తే వర్గ పోరాటాలు రాజకీయ చర్యలు కనుక సామాజిక స్పృహ ఉన్న రచయిత విధిగా మార్క్సిస్టు రాజకీయ పక్షానికి చెంది ఉండాలి. రాజకీయ పక్షపు పొల్లుపడని రచయితలు' ధనిక వర్గ జీవిత విధానం ఎడల మానసిక దాసత్వం చేస్తున్నట్లే'.[52]

మార్క్సిస్టు పంథాను అనుసరించని రచయితలు పాఠకుల విశేష ఆదరానికి పాత్రం కావటం ఎందువల్ల జరుగుతున్నది అనే ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది. దీనికి సమాధానంగా ఈ విమర్శకులు సామాజిక స్పృహ పాఠకులకు కూడ లేకపోవడం, వారికి కావలసింది కాలక్షేపం, అదీ, వారి అజ్ఞానం

మీద బడి పేరు డబ్బు చేసుకొంటున్న రచయితలు పత్రికల ప్రచారకర్తలు తమ చారిత్రక బాధ్యతను విస్మరిస్తున్నారని అంటారు.[53] ఉన్నతమైన పాఠకులను స్వార్థపరులైన కొంతమంది రచయితలు మోసగించి పబ్బంగడుపుకొంటున్నారని వీరి అభిప్రాయంగా స్పష్టం అవుతున్నది.

మరి ప్రజాసాహిత్యం పట్ల ఇంత అభిమానాన్ని ప్రదర్శిస్తున్న సామాజిక స్పృహ కలిగిన రచనలను పాఠకులు అంతగా పట్టించుకోవటంలేదని వీరు బాధపడుతున్నారు. 'మనం పఠనీయ సాహిత్యం అని కాక పాఠకేస్తున్న సాహిత్యం మన విమర్శలను లక్ష్యపెట్టకుండా అశేష పాఠక హృదయాలపై తిష్ఠవేసి రాజ్యం ఏలుతోందని' వీరి విచారం.[54] అంతేకాక స్త్రీల మీద వరకట్న హింస నవలలు రాస్తున్నారని, ఎక్కువ సంస్కృతులలో పడిన వర్గాల పట్ల నవలల స్త్రీ పాత్రలు ఉండటం మార్క్సిస్టు దృక్పథంగల విమర్శకులు భావిస్తున్నారు.[55]

మార్క్సిస్టు సామాజిక స్పృహ కలిగిన రచనలు ప్రజల ఆదరణకు నోచుకోవటంలేదని స్పష్టమవుతున్నది కనుక దీనికి కారణాలేమిటో తెలుసుకోవాలి. 'సమాజాన్ని గురించి మార్క్సిస్టు రచయితలు చేసే విశ్లేషణ ప్రజలకు రుచించటంలేదు. ఈ విషయాన్ని గురించి ఓల్గా వంటి ప్రఖ్యాత కథారచయిత

పాలగుమ్మి పద్మరాజు గారు మార్క్సిస్టు సాహిత్య సృష్టి అనే వ్యాసంలో లోపాన్ని తెలు గొప్పతనాన్ని తెలియజేస్తుంది. ఈనాటి కథలను గురించి చెపుతూ ఇలా:

"మనుష్యుల్లో రెండే రకాలు - మంచి, చెడ్డ. సామాన్యంగా ధనికులు భూస్వాములు అందరూ చెడ్డవాళ్లు. పేద వాళ్లు అందరూ మంచి వాళ్లు. రాజకీయనాయకులు రాక్షసులు. ఎక్కువ కథలు ఈ 'సత్యం' రుజువు చెప్పడంతో సంరాస్తున్నవి"[56] అంటూ ఇలాంటి రచనల్లో

"ఆదర్శవంతమైన ప్రవర్తన కలిగిన పాత్రలు కూడా కనపడతాయి. పైగా అలాంటి రచనల్లో ఇది తప్పదు అనిపిస్తున్నది.... భూస్వాములు, ధనికులు అందరూ చెడ్డవాళ్లే. వాళ్లల్లో మెరుగైన దృక్పథం ఒక్కటి కనపడదు. అయితే పేదలందరూ మామూలు నిర్వచనం ప్రకారం మంచి వాళ్లు కారు. వాళ్లు ఎన్ని పాపాలు చేసినా మనకి నచ్చుతాయి, తప్పులు"[58]

"కథకుడికి సానుభూతి ఉంటుంది. ప్రతి వ్యక్తి

> ఒకవిశిష్టమూర్తి. అటువంటి వ్యక్తులమధ్య
> సంఘటనల ద్వారా, ఒరిపిడి ద్వారా, కలయిక
> ద్వారా సమాజం మొత్తం ఎలారూపొందుతున్నదో
> చిత్రించటం కథకుడు చేయవలసినపని" అని

కథకుని కర్తవ్యాన్ని నిర్ణయించారు. మార్క్సిస్టు దృక్పథం వ్యక్తులను త్రోసి వేసి వర్గాలను మాత్రమే గుర్తించటం వల్ల, ప్రజలు తమ నిత్య జీవితానుభవంలో ఇది సత్యం కాదని తెలుసుకొన్నందువల్ల, మార్క్సిస్టు సామాజిక స్పృహకు స్పందించటంలేదని నిరూపితమవుతున్నది. సమాజంలో వ్యక్తులకు సమాజానికి ఉన్న క్లిష్టమైన సంకీర్ణమైన సంబంధాన్ని విడమరచి చెప్తుండగా అత్యంత సరళంగా వాస్తవాన్ని చిత్రించటం ప్రజలకు అవాస్తవికంగా కనిపిస్తున్నది.

వర్గచైతన్యమే సామాజిక స్పృహ అంటూ రచయితకు విధిగా అటువంటి సామాజిక స్పృహ ఉండాలనే వాదనతో విభేదించిన రచయిత ఏ సిద్ధాంతానికీ బానిస కాకూడదని భావించే విమర్శకులున్నారు. సామాజిక స్పృహ పేరుతో వస్తున్న అభియోగాలకు కారణం ఆసాహిత్యంలో కనిపించే సామాజిక స్పృహ రాజకీయవాది ఊహించే సామాజిక స్పృహ

కాకపోవటమూ, అది వెంటనే పార్టీ ప్రయోజనాలకు అందిరాక పోవటమూ ఉంటున్నారు ఆర్. ఎస్. సుదర్శనంగారు.[59] ఇంకా దీన్ని విస్తరిస్తూ ఆయన

> 'వారి దృష్టిలోని బంధవిముక్తి సామాజిక ప్రగతి
> రాజకీయ చర్య ద్వారానే జరుగుతుందనే వాడు
> రాజకీయవాది... అతనికి రచయిత తత్వమూ
> సాహిత్య తత్వమూ అవగాహనకు రావు'[60] అని నేడు

తరచు వినవచ్చే సామాజిక స్పృహ రాజకీయపరమైనదని తేల్చారు. ఈ రాజకీయ వాదులకున్న అభిప్రాయాన్ని ఖండించి ఆర్థిక ఉత్పత్తి సాధనాల లాగానే సాహిత్య ఉత్పత్తి సాధనాలను కూడా కైవసం చేసుకొని వీలైతే సాంస్కృతిక విప్లవాన్ని కూడా తీసుకొనివస్తామని రాజకీయవాదుల అభిప్రాయం అనుచితంగా పేర్కొన్నారు. ప్రజ్ఞా పాటవము లోపించిన రచయితలు ప్రజలదృష్టిని ఆకర్షించుకోవటానికి తమ విశిష్టతను చెప్పుకోవటానికి రాజకీయ సిద్ధాంతాలను ఉపయోగించుకుంటున్నారనే ఎంగెల్స్ అభిప్రాయాన్ని ఈ సందర్భంగా మనం గమనించాలి.[61] ఇప్పుడిప్పుడు రాజకీయాలలో పనిచేసే రచయితలు కనిపిస్తున్నారు. అయితే రాజకీయ

వ్యవహారాలమీద వారి ప్రభావం అంతగా లేదుగాని వారిని రచయితలుగా రాజకీయాలు పాడుచేశాయి అని సోమర్‌సెట్ మామ్ ప్రకటిస్తున్నాడు.[62] దీనివల్ల రచయితలకు ప్రత్యక్ష రాజకీయ సంబంధం హానికరమని రుజువు అవుతున్నది. మేధావులు రచయితలు ఎక్కువమంది మార్క్సిస్టు దృక్పథమంటే భయపడుతున్నారనీ దీనికి కారణం సమాజవాదమంటే వ్యక్తిని సమాజానికి తొత్తుగా లొంగదీసుకోవటమే నన్న అపోహ కలిగిస్తూ రావటమేననీ [illegible] భావిస్తున్నారు.[63]

సృజనాత్మక సాహిత్యంపట్ల మార్క్సుకు స్వయంగా ఎటువంటి భావాలుండేవో తెలుసుకోవటం ఈ సందర్భంలో ప్రయోజనకరంగా ఉండగలదు. మార్క్సు ప్రాచీనమూ, నిత్యనూతనమూ విశ్వజనీనమూ అయిన సృజనాత్మక సాహిత్యానికి ప్రత్యేక స్థానం ఇచ్చాడు.[64] సామాజిక స్పృహ కలిగిన సాహిత్యంగా డికెన్స, థాకరే, బాల్జాక్ వంటి రచయితలను మెచ్చుకొన్నాడు.[65] హోమర్, షేక్స్పియర్, దాంతే గొథేలు ఆయనకు అభిమాన రచయితలు.[66] డికెన్స్, థాకరే మొదలైన రచయితలను గురించి మార్క్సు ఇలాఅన్నాడు:

" వీరు కండ్లకు కట్టేటట్లు ధారాళమైన భాషలో చెప్పిన రచనలు

వృత్తి రాజకీయ వాదులు, ప్రచారకులు నీతివాదులు అందరూ కలిసి చెప్పిన దాని కన్నా ఎంతో ఎక్కువ రాజకీయ సాంఘిక సత్యాలను ప్రపంచానికి అందిస్తారు".[67] ఈ మాటలను బట్టి వర్గ చైతన్యం విధిగా సృజనాత్మక రచయితకు ఉండవలసిన అవసరం లేదని మార్క్స్ అభిప్రాయంగా బోధపడుతున్నది. అలాగే బాల్జాక్ గురించి మార్క్స్ ఇలా అన్నాడు:

"షేక్స్పియరు పట్ల మను ఎందుకు చేస్తుందో అందుకే బాల్జాక్ పారిసైట్ లాస్ట్ ను రచించాడు. అదే కాలానికి పూర్తిగా సమాజపు దర్పణమైన కావ్యం"[68]

సృజనాత్మక శక్తి సమాజ వ్యాపారం గాని ఉండక్కర్లేదు ఉత్పత్తి కాదనే ప్రతి రచయితను ఉత్పత్తి సాధనంగా పరిగణిస్తూ వర్గపోరాట స్వభావం అతనికి ఉండి తీరాలనే వాదం మార్క్స్‌కు సమ్మతం కాదని ఆయన వెలువరించిన భావాలు నిరూపిస్తున్నాయి. రచయిత సృజనాత్మక శక్తి పరిధులకు కట్టుబడినది కాక సమాజపు దర్పణమై ప్రతిబింబిస్తే ఒకే సిద్ధాంతానికి రచయితను కట్టిపడవేసేది సామాజిక సత్యాలదని స్పష్టపడుతుంది.

ఈ చర్చ అంతటివల్ల తేలిన సారాంశం తమ మార్క్సు గల

ప్రపంచాన్ని నిశితంగా పరిశీలించి, తమని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తున్న సమస్యలను — ఆడవాళ్ళ కుటుంబ సమస్యలు కాని, స్త్రీలు ఎదుర్కొంటున్న సాంఘిక సమస్యలు కాని - కథావస్తువులుగా స్వీకరించిన రచయిత్రులకి, మార్క్సిస్టు దృక్పథాన్ని అనుసరించక సామాజిక స్పృహ లేదనుకొన్నప్పటికీ, సామాజిక అవగాహన సామాజిక దృక్పథం తెలిసినంతగా ఉన్నాయని అంగీకరించక తప్పదు. మార్క్సిస్టు సామాజిక స్పృహతో శక్తివంతమైన నవలలు వ్రాసిన రచయిత్రుల కొరత చాలవుంది ఉన్నందున రచయిత్రులకు సామాజిక స్పృహ లేదనే అభిప్రాయం నిరాధారమని కూడా ఒప్పుకోవలసివస్తుంది.

## సమస్యా పరిష్కారాలు

రచయిత్రులు తమ నవలల్లో సమస్యలను ప్రదర్శిస్తారే గాని పరిష్కారాలు సూచించరు అనే విమర్శ ఒకటి వస్తూ ఉంటుంది. ఈ సందర్భంలో రెండు ప్రశ్నలు మన ముందు నిలుస్తాయి. ఒకటి: ప్రతి సమస్యకు సరళమైన సూటి అయిన పరిష్కారాలు లభిస్తాయా; రెండు: ఒకవేళ పరిష్కారం స్ఫురించినా దాన్ని స్పష్టంగా నీతిబోధగా ప్రకటించటం నవలారచయిత అవలంబించ వలసిన సరియైన పద్ధతేనా అనేవి ఆ ప్రశ్నలు. అంటే నవలారచయిత

పరిష్కారాన్ని పాఠకులకే వదిలివేయటమో లేదా సూచించటమో చేయాలి లేకపోతే తానుగా పరిష్కారాన్ని వాచ్యంగా ఉపదేశంగా అందివ్వాలా అనేది సమస్య.

ఉత్తమ రచయితలు తమ జీవనదృక్పథాన్ని సంఘటనలు, పాత్రలు వారి ఉద్వేగాలు ఉద్రేకాలు ప్రదర్శించటం ద్వారా సూచిస్తారు. నవలా రచయిత జీవితాన్ని గురించి ఆలోచించే విధానమే ఆతని దారిచూపిస్తుంది. తెలిసీ తెలియకపోయినా ఆతిక్రత్యాన్ని ఎన్నుకునే వటువంటి పాత్ర పోషణలో ఇది సూక్ష్మంగా ఉన్నట్టుగా ఉంటుంది.[69] అలాగే కథావస్తువును ఎంపికచేసి వ్యవస్థీకరించటం వల్లా, కొన్నింటిని ఒత్తి చెప్పటంవల్లా, పాత్ర చిత్రణ కథావికాసం ద్వారా నవలారచయిత సాధారణ పద్ధతిలో జీవితాన్ని గురించి తాను ఏమనుకున్నదాన్ని చూపిస్తాడు.[70] కన్యాశుల్కంలో రచయిత సూటిగా ఏ సమస్యకు గాని పరిష్కారాన్ని చెప్పకపోయినా నాటకం చదవటం ముగించేసరికి పాఠకుడికి సమస్యపట్ల అవగాహన ఏర్పడి పరిష్కారం స్ఫురిస్తుంది. అంతే గాని బాల్యవివాహాలను గురించి కన్యాశుల్కాన్ని గురించి సుదీర్ఘమైన చర్చలు జరిపించి తే ఈ ప్రభావం ఏర్పడదు. సమకాలీన సమస్యలను చిత్రించిన కొన్ని నవలలు శాశ్వత మూలసత్యాలతోకూడ

ప్రవహింపచేయడంవల్ల అవి నిత్యనూతనంగా ఉంటూ చిరకాలం పాఠకుల ఆసక్తిని ఆదరణను చూరగొంటూ ఉంటాయి. ఉన్నవ వారి మాలపల్లి, శ్రీదేవిగారి కాలాతీతవ్యక్తులు, గోపీచంద్ గారి 'అసమర్థుని జీవయాత్ర' రంగనాయకమ్మగారి 'బలిపీఠం' స్త్రీ, బుచ్చిబాబుగారి 'చివరకు మిగిలేది' విశ్వనాథవారి 'ఏకవీర' 'వేయిపడగలు' ఆనందారామంగారి 'సారధ' 'ఆంధ్ర సింహాసనం', 'అర్ధరాత్రి సూర్యోదయం' వంటి నవలలకు లభించిన కీర్తి వారు కనిపెట్టిన పరిష్కారాల వల్ల రాలేదు. తాత్కాలిక వాతావరణంలో ప్రవహింపచేసినా ఈ నవలలో మానవతత్వ మౌలిక విలువలను స్పృశించిన ఉండటం వల్లనే అవి శాశ్వత స్థానాన్ని ఆక్రమించాయి. జీవితం ఎవరి తలాన్నుంచి లోతులకు మనదృష్టిని మళ్ళించటంలోనే వాటి గొప్పతనం ఉన్నది. సమస్యలకు తక్షణ పరిష్కారాలను సూచించే రచనలు 'ప్రచార సాహిత్యం' కిందకు వస్తాయి. రచయిత ప్రచారానికి కాక 'జీవితసత్యాన్వేషణకు కట్టుబడి ఉండాలి.'[71]

ఒకే సమస్యను సమగ్రంగా చిత్రించటంలోనే పరిష్కారం ధ్వనింపబడుతుంది. వైద్యంలో చికిత్సకన్నా రోగనిదానానికే ప్రాముఖ్యత.

సరియైన రోగనిదానం జరిగితే సకాలంలో చికిత్స జరిగినట్లే. అదే విధంగా సమస్యను గుర్తించి దానిని అన్ని వైపులనుంచి పరిశీలించగలిగితే సరైన పరిహారం దొరికినట్లే. కనుక సమస్యలను లోతుగా చిత్రించగలిగే రచయితలు కొంతవరకు పరిష్కారం వైపు ప్రోత్సహించగలుగుతున్నట్లే నని దీనివల్ల స్పష్టం అవుతున్నది.

రచయితలపైన సర్వసాధారణంగా వస్తున్న విమర్శలకు సమాధానాలను ఇవ్వటంలో ఉద్దేశం రచయితలకు సమాజంపట్ల బాధ్యత లేదని చెప్పటం కాదు. కళ కోసమే కళ కాదు; నవల కోసమే నవల కాదు. సినిమాలోకి ఎలాగా నవలకూడా మనోరంజనకోసమే బయటపడేరకమైనా ఒక శక్తివంతమైన సాంఘిక శక్తిగా అది ఎదిగింది.[72] వేరే సందర్భంలో మైకొనే అన్నట్లు "ఈశ్వరుడు రాజకుమారుడికి పెరిబన్ దేవత ఇచ్చిన గుర్రం వంటిది నవల. 'దాన్ని మడిస్తే ఒక మహాశక్తి అటువస్తువు అవుతుంది; తెరిస్తే దాని నీడ కింద సుల్తాను సైన్యాలు విశ్రాంతి తీసుకొంటాయి'."[73] నవలను మనోల్లాసంకలిగించే కాలక్షేప సాధనంగా వాడుకోవచ్చు; మనం ఎదుర్కొంటున్న సాంఘిక, రాజకీయ, ఆర్థిక సమస్యలకు దర్పణంగా ఉపయోగించుకోవచ్చు. అది రచయిత స్థాయిని

బట్టి ఉంటుంది.

ఈనాటి జీవితాలను యద్దనపూడి వారు సాంఘిక సమస్యలను ఇతివృత్తాలుగా గ్రహిస్తున్నారు. స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు సమర్థవంతంగా చిత్రిస్తున్నారు. భార్యాభర్తల అన్యోన్యతతో, తల్లిదండ్రులు బిడ్డల పరస్పరానురాగంతో ఆత్మీయతలు అనుబంధాల స్నేహభావంతో మధుర ప్రేమ వసంతాలు విరిసి కళకళలాడే కుటుంబ వాతావరణం ఏర్పడాలని, అది జరగటానికి వీలుగా సమాజంలో స్త్రీ పురుషుల సాధనం పునర్నిర్మితం కావాలని వీరి నవలలన్నీ సూచితం చేస్తున్న పరిష్కారం. అది సరైన పరిష్కారం కాదని సామ్యవాద సమాజం లోనే ఆ యీ వంటి కుటుంబాలు నెలకొనే అవకాశం లభిస్తుందని అంటే అనవచ్చు. ఏది సరియైన పరిష్కారమో ఏదికాదో చరిత్ర నిర్ణయిస్తుంది.

అసలు నవలలు నాటకాలు వ్రాయటం వల్ల సమస్యలు తీరతాయా అని ప్రశ్నించే వారున్నారు. మానవజాతి ఎన్నో భీకర సమస్యలతో సతమతం అవుతుంటే కథలు నవలలు నాటకాలు వ్రాయటం నిష్ఫలం అని అనవచ్చు[74]. ఈ సంశయానికి సమాధానంగా సోమర్‌సెట్ మామ్ ఇలా జవాబిచ్చాడు.

'లోకము తగలబడిపోయినా మనం రచన కొనసాగించాలి.
ఒక రకంగా నిజాన్ని అంచనా వేయడంలో ఇవ్వాళటి వని
ఇతరులు మనని విమర్శించవచ్చు. ఒకప్పటిలా
పత్రికా వాళ్ళూ మనకు చేతనామ సేవన మనం చేయ
జరిగింది లేదు. పైగా ఈ సంఘటలు మనలో ఉద్రేకాన్ని
రగిలించి మన మనస్సులను భావాలతో నింపుతాయి'[75]

అంటే నవలా రచయిత స్త్రీల సమస్యలను కదిలించి వారి దృక్పథంలో మార్పు కలిగించగలడు; వారిని ఉత్తేజపరిచి కార్యోన్ముఖులను చేయగలడు. ఇది జరగాలంటే పాఠకులు కూడా ప్రతిస్పందించాలి. రచయితలు రాజకీయ వాదుల పని చేయలేరు చేయనక్కరలేదు.

వాసిరెడ్డి సీతాదేవి 'మరీచిక' పరిమళా సోమేశ్వర్ గారి 'చేదు నిజాలు' డి. అనంతరామం గారి 'చీకటి కడుపున కాంతి' ద్వివేదుల విశాలాక్షి గారి 'గ్రామం పిలిచె' 'వైకుంఠపాళీ' మాదిరెడ్డి సులోచన 'జీవనయాత్ర' రంగనాయకమ్మ 'జానకి విముక్తి' 'స్వీట్ హోం' నవలలు స్త్రీల సాంఘిక సమస్యలను చక్కగా చర్చించి పరిష్కారాలను సూచించాయి.

ఈ అధ్యాయంలో చర్చ వల్ల తెలిసిన అంశమేమంటే రచయిత్రులు తమచుట్టూ ఉన్న జీవితంలో ఎదురయ్యే సమస్యలను అవగాహన చేసుకొన్నారు, స్పందించారు. రమ్యంగా శక్తివంతంగా సమర్థంగా వాటిని చిత్రించారు. వాటికి తగిన పరిష్కారాలను సూచించారు. ఆవిధంగా ఆధునిక తెలుగు నవలా రచయిత్రులు తాము నిర్వహించవలసిన పాత్రను సక్రమంగా నిర్వహించటంలో చాలవరకు కృతకృత్యులైనారు.

# రెండవ అధ్యాయం

## నవల: సామాజిక అవగాహన

### స్వరూప స్వభావాలు

క్రిందటి అధ్యాయంలో తెలుగు నవలా రచయిత్రుల రచనాధోరణిని పరిశీలించి వారిని గురించి వస్తున్న ప్రధాన విమర్శలను గమనించి ఆ విమర్శలు ఎంతవరకు సహేతుకమైనవో నిర్ణయించే ప్రయత్నం జరిగింది. ఈ అధ్యాయంలో ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణను పొందిన నవలా ప్రక్రియను గురించి చెప్పటం జరుగుతుంది. నవలకు సంబంధించిన వివిధాంశాలను విమర్శనాత్మకంగా చర్చించి సామాజిక అవగాహనను నవల ఏవిధంగా అభివ్యక్తం చేయగలదో తెలుసుకోవలసి ఉన్నది. సామాజిక వాస్తవాలను ఇతివృత్తంగా తీసుకోవటంలో నవలారచయిత అవలంబించే దృక్పథాన్ని కూడ పరిశీలించవలసి ఉంటుంది.

నవల కల్పనా సాహిత్యానికి చెందిన ప్రక్రియ. వ్రాయబడిన పదాల ద్వారా మానవ జీవితానికి ప్రాతినిధ్యం వహిస్తూ, ఉపదేశము, లేదా వినోదము లేదా రెండింటినీ అందిస్తే ఒక గద్య కాల్పనికమును కల్పనా కథగా

నిర్వచించవచ్చు[1]. నవల అనే పదం ఆంగ్లంలో నావెల్ (Novel) కు ప్రతిరూపం ఈ ఆంగ్ల శబ్దం ఇటాలియన్ పదం Novella కు భ్రష్ట రూపం. ఆ ఇటాలియన్ పదం లాటిన్ Novellus రూపాంతరమైన Novus నుంచి వచ్చింది. Novus అంటే కొత్తది అని అర్థం[2]. కనుక నవల అంటే కొత్తగా వాడుకలోకి వచ్చిన సాహిత్య రూపం అని చెప్పుకోవచ్చు. చాలా చిన్న నవలను Novella లేదా Novelette అని అనిన్నీ వ్యవహరిస్తున్నారు[3]. తెలుగులో చిన్న నవలను 'నవలిక' అని పిలవటం జరుగుతున్నది.

అంతకు ముందున్న సాహిత్యరూపాలకన్న నవలలో ప్రత్యేకత ఉండటం బట్టి ఇటీవలి కాలంలో నవలకు విశేష వ్యాప్తంగా ప్రాచుర్యం, ప్రజాదరణ లభించాయి. ఉదాహరణకు విక్టోరియా హోల్ట్ అనే నవలా రచయిత రచించిన నవలలు సాలీనా 30 నుంచి 40 వేల ప్రతులు అమ్మకం అవుతాయి. మేరీ స్టూఅర్టు నవలలు సాలీనా 95 వేల ప్రతులు బార్బరా కార్ట్ లాండ్ నవలలు సాలీనా 7500 ప్రతులు అమ్ముడుపోతాయి. కొల్లునికి నవలల అమ్మకం సాలీనా 30 మిలియన్ల వరకు ఉంటుంది[4]. తెలుగులో కూడా మిగిలిన సాహిత్య ప్రక్రియలతో పోలిస్తే తెలుగునవలలదే అగ్రస్థానం.

ఇటీవల సంభవించిన విప్లవాత్మకమైన సాంఘిక పరిణామాలలో చదివే వారి సంఖ్య విపరీతంగా పెరిగి పోవటం ప్రముఖంగా పేర్కొనదగింది. పారిశ్రామికీకరణ అతివేగంగా విస్తరించటమే దీనికి కారణం. పారిశ్రామిక సమాజం సాధ్యపడాలంటే ఉన్నత స్థాయిలకు చెందిన సమాచార విజ్ఞానం అవసరం. దీనికి ఒక సామాన్య భాషలో అందరికీ నైపుణ్యం రావాలి. అందువల్లనే ఆధునిక ప్రపంచంలో చదువరుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాజకీయ విప్లవాలు పదిహేడవ శతాబ్దంలో రావటం యాదృచ్ఛిక సంఘటన కాదు. స్వతంత్రమైన విమర్శనాత్మకమైన ఆలోచనా సరళికి చదువగలిగిన శక్తి వృద్ధి కావటానికి సంబంధం ఉన్నట్లు పరిశోధనలు రుజువు చేశాయి. కనుకనే ఎంతో మంది చదువు నేర్చిన శతాబ్దంలోనే ఈ విప్లవాలు సంభవించాయి[5] IAN WATT అనే పరిశోధకుడు కొత్తగా చదువరులైన వారు ప్రధానంగా మధ్యతరగతి వారుగా పేర్కొంటూ చదవటానికి ఏకాంతం అవసరం కనుక పద్దెనిమిదవ శతాబ్దంలో మధ్యతరగతికి చెందిన కొన్ని వర్గాల వారికే ఈ వసతి ఉండటం వల్ల ఉన్నది గనుక వారే ఎక్కువగా చదువరులు అయ్యారని చెప్పటం జరిగింది[6] మరొక విశేషమేమంటే స్త్రీలకు ఈ ఏకాంతం చాలా ముఖ్యంగా పరిగణించింది.

తత్ఫలితంగా నీతి పరుల ఒత్తిడి వల్ల 'మంచి' పుస్తకాలు మాత్రమే చదవగలిగిన స్త్రీలు తమ దృష్టిని నవలలపై పు మళ్ళించారు. స్త్రీలతోపాటు వారి సేవకులు కూడ విపరీతంగా నవలలు చదివేవారు. ఈ కారణంగానే భావోద్వేగ పూరితమైన ప్రణయ మతం (Sentimental Love religion) వర్ధిల్లటం జరిగింది. దీనికి ఆకృతి కల్పనకై రిచర్డ్‌సన్ నవల 'పామెలా' అవతరించింది. తెలుగు నవలా సాహిత్యంలో కూడ ఇటువంటి భావ ప్రకటన గోచరిస్తుంది. కథానాయకుడు నాయికని ప్రేమించుకోవటం, వారి ప్రేమకు ఆటంకాలేర్పడి వారి బాధలు పాఠకుల చేత కన్నీరు కార్పించటం, చివరకు వారి ప్రణయం ఫలించి కథ సుఖాంతం కావటం ఈ నాటి తెలుగు నవలలు చాలా వాటిలో మనకు సాక్షాత్కరించే ఇతివృత్తం. అంతే కాక సంప్రదాయ ప్రమాణాలు విచ్ఛిన్నమై కొత్త సామాజిక ప్రమాణాలు ఏర్పడటం వల్ల, ఈ కొత్త పరిణామాల మీదనే తన జీవితం ఆధారపడి ఉన్న సాంఘిక వర్గాలకు క్రొంగొత్త సాంఘిక ప్రపంచాలను, అపరిచిత సాంఘిక సన్నివేశాలను పరిశీలించే నవల అత్యంత ప్రీతిపాత్రమైంది. ఈ హేతువు లన్నింటి వల్లా నవలలకు విస్తృత పాఠక లోకము విశేష ప్రజాదరణ లభించాయి. నవలలకు సాహితీ ప్రపంచంలో ప్రముఖ

స్థానం లభించింది.

పురాణేతిహాసాలలో వర్ణించిన గాథలలో మానవుడు పరిపూర్ణుడు, వీరుడు, సాహసి, ఉదాత్తుడు. కానీ నేటి నవలలు మానవుణ్ణి సామాన్యుడిగా, అపరిపూర్ణ వ్యక్తిగా చిత్రించి జీవితానికి చెందిన భాగాన్ని వర్ణిస్తున్నాయి. అందుచేతనే అవి ప్రజా జీవితానికి సన్నిహితంగా ఉంటున్నాయి. కథలు కూడ ప్రజాదరణ పొందినా, వాటి పరిధి చాలా చిన్నది కావటం వల్ల నవలలాగా సాంఘిక జీవనాన్ని విపులంగా ప్రదర్శించలేదు. నాటకం పాత్రల సంభాషణల ద్వారానే ఇతివృత్తాన్ని ప్రదర్శించవలసిరావటం వల్ల సామాజిక సమస్యలను చర్చించటంలో దానికి పరిమితులు ఏర్పడుతున్నాయి. నవలకు అటువంటి పరిమితులు లేవు. రచయిత కథ చెప్పుకొనిపోగలడు; అవసరమైనచోట పాత్రలతో సంభాషింపజేయగలడు. నవల ఇంతగా అనువైనది కావటం చేతనే కేవలం వినోదానికే కాక విజ్ఞానాన్ని, వివేకాన్ని, ఉత్తేజాన్ని సామాజిక స్పృహను కలిగించటానికి మేధావుల చేతిలో అది శక్తివంతమైన ఉపకరణంగా రూపొందింది. ఈ కారణంవల్లనే ప్రఖ్యాత నవలారచయిత డి.హెచ్. లారెన్స్ ఈనాటివరకు సాధించిన మానవ భావవ్యక్తీకరణకు నవల అత్యున్నత

రూపం' గా పేర్కొన్నాడు.[8] ఇదే విషయాన్ని గురించి ప్రస్తావించిన వర్జీనియా ఉల్ఫ్ అన్నమాట లివి: "నవలలకు కథాకథనానికీ, హాస్యానికీ, విషాదానికీ విమర్శకీ, సమాచారానికీ, తత్వశాస్త్రానికీ కవితకు స్థానం ఉన్నది. మానవుని విభిన్న మనో ప్రవృత్తులకు, కోరికలకు, అంతర్ద్వంద్వాలకు సంతృప్తి కలిగించేటంత అపార విస్తృతి నవలకి ఉండటంవల్ల నవల అంతగా మనలను ఆకట్టుకొంటున్నది"[9] మరొక ప్రసిద్ధ నవలాకారుడు యి. యం. ఫార్స్టర్ 'నవల సిద్ధరూపంలేని దుర్బలమైన ద్రవ్యం' గా అభివర్ణించాడు.[10] అంటే నవల రచయితకు అంతులేని స్వేచ్ఛనిస్తుంది. రచయిత తన మనోభావాలను, దృక్పథాన్ని ప్రదర్శించటానికి నవల ఎంతగానో తోడ్పడుతుంది. కఠినమైన నియమాలేవీ లేనందువల్ల రచయిత నవలను స్వేచ్ఛగా తనకు నచ్చిన రీతిలో మలచుకో గలడు.

## నవలా శిల్పం

సామాజిక అవసరాలకు నవల ఏ విధంగా ఉపకరిస్తుందో నిర్ధారించటానికి నవలాశిల్పాన్ని విశ్లేషించాలి. నవలా శిల్పంలో ప్రధాన భాగాలు ఇతివృత్తం లేక కథ; పాత్రచిత్రణ; శైలి; విస్తృతి గంభీరత అని నాలుగుగా చెప్పుకోవచ్చు. ఈ నాల్గింటిని వేరువేరుగా విశదీకరించటం అవసరం.

కథ లేక ఇతివృత్తం

కథను వినాలి అనే కోరిక సొంత అస్తిత్వ భావనలాగానే జంతుప్రాయ దశలోని మానవునిలోనే లోతుగా పాతుకుపోయింది.[11] కథాకథనం ఒకటే నవల ప్రయోజనం కాదన్నా నవలలో కథకు ఉన్న ప్రాముఖ్యతను కాదనటానికి వీలు లేదు. నవలాశిల్పంలో ప్రధాన స్థానం వహిస్తున్న ఇతివృత్తానికి ప్రాధాన్యతను నిర్ణయించిన వారు కూడా ఉన్నారు. నవలను ఒక ప్రతిగా కలిపి ఉంచటానికి ఏ ప్రణాళిక అయినా సరిపోతుంది అని ఒక భావన.[12] నాటకం లాగా నవల ఇతివృత్తం మీదనే ఆధారపడి నడిచే అవసరం లేదు. తక్కువ రకానికి చెందిన నవలాకారులే ఇతివృత్తాన్ని పట్టుకొని వేలాడుతారని కూడా ఒక అభిప్రాయం ఉన్నది. నవల సంఘటనల మీద నిర్మాణం కావాలే గాని కాల్పనికత ఆలంబన ఇతివృత్తం మీద కాదు. వర్జీనియా ఉల్ఫ్ దృష్టిలో ఇతివృత్తాన్ని గురించి పట్టించుకోవలసిన పని లేదు. ఇతివృత్తం ఏమీ కాదు.[13] జీవితం కథ చెప్పదు; అది శిల మెదడు మీద ముద్ర వేస్తుంది అంటాడు కోన్‌రాడ్.[14]

నవల ముందుగా, ప్రధానంగా కథ తప్ప మరింకేదీ కాదని నమ్మేవారిలో సామర్‌సెట్ మామ్ ముఖ్యుడు. కథ పొందికగా ఉండాలని

ఆయన నిర్దేశించారు. అవి: (1) సంవిధానం (Coherence) అంటే సంఘటనలను తార్కికంగా సమకూర్చటం (2) సంభావ్యత (Probability) అది నిజంగా జరిగిందని నమ్మకం కలిగించటం (3) సమర్థత (Capacity) అంటే పాత్రల ప్రధాన స్వభావాన్ని వెల్లడించి వికసింపజేసే శక్తి (4) సమగ్రత (Completeness) అంటే ఆది, మధ్య, అంతాలను కలిగి ఉండటం.

కథాకథనానికి ప్రాముఖ్యతలేని నవలారచయితల్లోనూ, చైతన్యప్రవాహం మొదలైన ఆధునిక భావాలమీద ఆధారపడిన ప్రయోగాత్మక నవలలు, సిద్ధాంతచర్చలకు, తాత్త్విక దృష్టికి, ప్రాధాన్యానికే ప్రాముఖ్యతను ఇచ్చే నవలలు వచ్చినప్పటికీ వాటికి ప్రజాబాహుళ్యంలో ఆదరణ లభించలేదు. విస్తృత ప్రజానీకం అభిమానించే నవలల్లో కథ, ఇతివృత్తం ప్రధానంగా ఉంటాయనేది కాదనరాని వాస్తవం. ప్రయోగాత్మక రచనలు నవలాకారుల విజ్ఞానానికి మాత్రమే పరిమితం అయినాయి. సామాజిక స్పృహను కలిగించాలనుకొనే నవలా రచయిత కథ ద్వారానే ఆపని చేయవలసి ఉంటుంది. కథను ఉపేక్షించి నవల ప్రజలకు చేరువకాలేదు అనటం నిర్వివాదాంశం

## పాత్ర చిత్రణ

నవలా శిల్పంలో మరొక ముఖ్యాంగం పాత్రచిత్రణ. తక్కువ స్థాయికి చెందిన నవలాకారులు ఇతివృత్తంతో పెనుగులాడుతారు కాని నిజమైన నవలాకారులు పాత్రలను సృష్టిస్తారు[15]. మానవ వ్యక్తి పైకి కనిపిస్తున్నంత సరళ స్వభావం కలవాడు కాడని, ఎంతో సంక్లిష్టత వైరుధ్యాలతోనూ కూడి ఉన్నాడని ఆధునికుల భావన. సంపూర్ణ మానవ వ్యక్తిత్వాన్ని ప్రదర్శించటానికి పాత్రచిత్రణ ఎంతో సహకరిస్తుంది. నిజానికి గొప్ప నవలలన్నీ గొప్ప పాత్రలను మనకు అందిస్తాయి: ఆ పాత్రలు చిరస్మరణీయాలుగా నిలిచిపోతాయి. తెలుగులో విశ్వనాథ సత్యనారాయణగారి 'ఏకవీర' ధర్మారావు అడివి బాపిరాజుగారి 'నారాయణరావు' 'ఉన్నవ లక్ష్మీనారాయణగారి 'రామదాసు' పాత్రలు అజరామరాలు. ప్రజా హృదయాల మీద చెరగని ముద్ర వేసిన ఎన్నో పాత్రలను ఆధునిక నవలారచయితలు సృష్టించారు. కాలాతీత వ్యక్తులు నవలలో ఇందిర, కల్యాణి పాత్రలను మరపురాని విధంగా శ్రీదేవి తీర్చిదిద్దారు. ముప్పాళ రంగనాయకమ్మ, లత, వాసిరెడ్డి సీతాదేవి సి. ఆనందారామం, యద్దనపూడి సులోచనారాణి, మాదిరెడ్డి సులోచన

వంటి ఆధునిక నవలా రచయిత్రులు ఎన్నెన్నో సజీవపాత్రలను సృష్టించగలిగారు. ఆపాత్రలే వారి నవలలకు ప్రాసంగికం ఉనికి కల్పిస్తాయి. 'మానవ జీవితానికి కేంద్రం అసాధారణ భావాలే కాని సంఘటనలు కావు'[16] అంటూ వర్జీనియా వుల్ఫ్ గొప్ప నవలా రచయితలంతా మనకు చూపించదలచుకొన్న దాని ఏదో ఒక పాత్ర ద్వారానే మనం చూసేటట్లు చేశారు"[17] అని పేర్కొన్నారు. మానవుడు తనను గురించి తాను అనుకొనే దంతా నిజం కాదు. అతని నిజమైన సారం అతని ఉపరితల వ్యక్తిత్వం అయినట్లు కనిపించకుండా ఉంటే అతని చైతన్యాన్ని ప్రభావితం చేస్తుంది. 'నవలనే కథను కల్పించేది ప్రత్యేకత. అలా కాకపోతే అది పత్రికా రచన అవుతుంది.'[18] చరిత్ర కంటికి కనిపించే దానిని వర్ణిస్తుంది గాని నవల మానవుని ఉద్వేగాలను, స్వప్నాలను, సంతోషాలను దుఃఖాలను చిత్రిస్తుంది. దాని ఉన్న జీవితాన్ని దాని మూలాధారం దగ్గర ఉన్నతిలో వర్ణించటమే నవలాకారుని పని. నవలలు సృష్టించిన పాత్రలు నిజజీవితంలో ఉండవు. కారణం వారి సర్వజీవితం మనకు తెలుస్తున్నది. యదార్థజీవితంలోని వారి సంపూర్ణజీవితం మనకు కనిపించదు; తెలియదు. నవలల్లోని పాత్రలు నిజం అనిపించటానికి కారణం అవి మనలాగానే ఉండటం వల్లకాదు. అవి నిజమైనవని మనలను

నిరూపించగలగటం వల్ల. అందువల్లనే 'నవల చరిత్రకన్న విశాలమైనది.'[19]
అయితే పాత్రచిత్రణ కథాకథనాన్ని విడిచి ఉండదు. కథవల్ల పాత్రకు,
పాత్రవల్ల కథకు పుష్టి లభిస్తుంది. సామాజిక స్పృహను ప్రతిబింబించగల
నవలలో సజీవమైన పాత్రలకు అగ్రస్థానం లభిస్తుంది.

## శైలి: రీతి

నవలలో ప్రయోగించవలసిన శైలి, రీతి. వివిధ ఘట్టాల ప్రస్తావించటం అవసరం
నవల పాటించవలసిన ప్రత్యేకమైన శైలి పద్ధతి 'తన్ను విడిచి ప్రత్యేకించి
తనలో ఇముడ్చుకోవటం.[20] ఇది చాలా దుష్కరమైన కార్యం. నవలలో వర్ణించిన
సంఘటనలు తన ముందు ప్రత్యక్షంగా జరుగుతున్నట్లు పాఠకుడు భావించ
టానికి తగినంత ముఖ్యంగా ఉండాలి. ప్రాంతీయతగా సొంత వ్యాఖ్యానాలను దూరంగా
ఉంచటం, పాఠకులందరికీ అందుబాటులో ఉండే రీతిగా పదజాలాన్ని
ప్రయోగించటం అవసరమే అయినా పదప్రయోగ వైచిత్రిని, ధ్వన్యర్థ
విన్యాసాన్ని ప్రతిభగలిగిన నవలాకారుడు వదులుకోలేడు. కేవలం వాడి
మాటలతో రసభావ సమన్వయం సాధించటం సరియైన పద్ధతి కాదు. కవితలో
వాడిన పలుకుసారానికి ప్రాముఖ్యత ఉంటుంది. అయితే అతిశయం

నవలకు అనువైనవిగా ఉండాలి.

కథా కథనం ఉండవలసిన తీరుతెన్నుల్ని చర్చించిన సోమర్సెట్ మామ్ ప్రపంచ ప్రసిద్ధ నవలా రచయితలను గురించి చెప్తూ 'తామనుకున్నవి తాము చెప్పదలచిన కథను సూటిగా చెప్పారు. వారు సంఘటనలను చెప్పుకొంటూ పోయారు. మనోభావాలను కూడా చెప్పుకొంటూ పోయారు, ఉద్వేగాలను వర్ణించారు. ఇలా చేయటానికి వారు ఏ విధమైన సాహిత్య ఇంద్రజాలాన్నీ ఆశ్రయించలేదు. ఈ ఇంద్రజాలమే ఆధునిక నవలలంటే విసుగుపుట్టటానికి కారణం. తమ సూక్ష్మదృష్టితో మనల్ని ప్రభావితుల్ని చేయాలని గానీ తమ ప్రతిభతో మనకు విభ్రాంతి కలిగించాలని గానీ కూడా వారు అనుకొన్నట్లు కనిపించదు' అని పేర్కొన్నాడు.[21] చైతన్యస్రవంతి రీతికి చెందిన నవలలనుగురించి వ్రాస్తూ 'అయినా అది ఒక తెలివైన వినోదాత్మకమైన యుక్తి తప్ప ఇంకేమీ కాదు'[22] అభిప్రాయపడ్డాడు. 'ఏదో ప్రత్యేక సందర్భంలో ప్రత్యేక ప్రయోజనం కోసం ఉపయోగించవలసిన పద్ధతి మీదనే సాంతం నవల ఆధారపడటం వల్ల విసుగు పుట్టిస్తున్నది.' 'నవలలన్నింటి సామాన్యలక్షణం కథ' అని ఫోర్స్టర్ భావించాడు.[23] నవలా రచయిత అవలంబించే శైలి, రీతి కూడా

సమానానికి తీసినట్లుగా ఉండాలని ఈ చర్చవల్ల తేలింది.

విస్తృతి : గంభీరత

నవల ఎంత పెద్దదిగా ఉండవచ్చు, అది తీసుకొనే విషయాన్ని ఎంత గంభీరంగా చిత్రించవచ్చు అనే అంశాలు నవలాశిల్పంలో గమనించదగ్గవి. పాత్రచిత్రణకు పెద్ద విషయాన్ని చెప్పదలుచుకున్నప్పుడు సమాజాన్నంతటినీ ఒకే కాన్వాసుపై వర్ణించదలుచుకున్నప్పుడు నవల బాగా విస్తారంగా ఉండక తప్పదు.[24] అయితే బాగా పెద్దదిగా ఉండటంవల్లనే ఒక నవలకు ప్రయోజనం ఉండదు. కాని ప్రపంచ ప్రసిద్ధమైన చాలా నవలలు చాలా పెద్దవి; అవి చేపట్టిన విషయాలు కూడా చాలా బరువైనవి, గంభీరమైనవి. టాల్‌స్టాయ్ నవల 'War and peace' రష్యా సమాజాన్ని సర్వతోముఖంగా ప్రదర్శించింది. అలాగే బోరిస్ పాస్టర్నాక్ నవల డాక్టర్ జివాగో రష్యన్ విప్లవ కాలంనాటి జీవితాన్ని మన కళ్ళముందు ఉంచింది. మార్గరెట్ మిచెల్ నవల 'గాన్ విత్ ది విండ్' అమెరికన్ అంతర్యుద్ధ పరిస్థితులను వర్ణించింది. తెలుగులో 'వేయిపడగలు' భూస్వామ్య గ్రామీణ నాగరికత పెట్టుబడిదారీ పట్టణ నాగరికతగా మార్పుచెందుతున్న సంధియుగాన్ని చిత్రించింది. 'మాలపల్లి' స్వాతంత్ర్యోద్యమ

కాలంనాటి సంఘాన్ని వివరించింది. అయితే కేవలం విస్తారంగా ఉన్నంతమాత్రాన నవలకు గొప్పతనం రాదు. అవసరంలేకపోయినా నవల పెద్దదిగా ఉంటే విషయం పల్చబడిపోయి గంభీరత దెబ్బతిని నవల తాలూకు సౌష్ఠవం దిగజారుతుంది. పెద్దనవలల్లో కూడా సంఘటితత్వం చెడకుండా రాయగలగటం ప్రతిభావంతులు, టాల్‌స్టాయ్ వంటి 'కొద్దిమంది మాత్రమే.

## నవల – ప్రయోజనం

నవలకు రెండు ముఖ్యమైన ప్రయోజనాలున్నాయి: ఒకటి ఉపదేశము రెండు మనోల్లాసం. ఈ రెండూ పరస్పర విరుద్ధమైనవిగా చాలమంది భావిస్తున్నందువల్ల వీటిని గురించి కొంత వివరించటం అవసరం అవుతుంది.

### ఉపదేశం

నవల ఇవ్వగలిగే ఉపదేశం కూడ మూడు విధాలుగా ఉండవచ్చు: ఒకటి నవల ఒక జీవిత దృక్పథాన్ని సూచించటం రెండు: ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించటం మూడు: ప్రచారం చెయ్యటం

నవల నీతిపాఠాన్ని అందించటానికి ఉద్దేశించబడింది కాదు. అయినప్పటికీ నవలారచయిత జీవితంపట్ల ప్రపంచంపట్ల తనకి కల దృక్పథాన్ని సూచించ

కుండా ఉండలేదు. పరిశుద్ధమైన స్వచ్ఛమైన కళాత్మక శైలి నవలలు కూడా ఏదో ఒక విధంగా జీవితానికి సంబంధించిన తాత్త్విక దృష్టి ఉంటున్నట్లుగా ఉంది తెలుస్తుంది.[25] అయితే నవల సూటిగా నీతిబోధ చేయ కూడదని యత్నం చేసినా విమర్శకులు సమ్మతించినట్లు కనిపించదు. ఆస్కార్ వైల్డ్ తన సమాజ హాస్య నాటకాల 'నవలల్లో మంచి పాత్రలు సుఖాంతంగా చెడ్డ పాత్రలు దుఃఖాంతంగా కనిపిస్తాయి అందువల్లనే అవి కల్పిత కథలైనాయి' అంటాడు.[26] అయినా మరొకచోట 'నీతిని బోధించేవి అనీతిని బోధించేవి అని పుస్తకాలు రెండు తరగతులుగా లేవు. ఉన్నవల్లా బాగా వ్రాసినవి బాగా వ్రాయనివి మాత్రమే'[27] అని పేర్కొన్నాడు. వర్జీనియా వుల్ఫ్ అభిప్రాయం ఇలా:

> 'ఉపన్యాసాలకు భావోద్వేగాలకు ప్రాతినిధ్యం వహించి
> ధర్మోపదేశానికి పూనుకోవటానికి వీలు లేదు, వాటిని
> మనం సంచరించి వాటిని పరిశీలించి ఒక అంచనా
> వేసేంతవరకు మనమే గ్రహించగలిగేటట్లు చేయటం
> కన్న నవలాకారుడు నీతిబోధ చేసే విధానం లేదు'[28]

నవలాకారులు తమ సూత్రాలను మొదట వర్ణనలు అనాదిగా ఆచరించారు. వారు

(1) ఉపదేశకులు బోధకులు (2) స్వచ్ఛమైన కళాకారులు (3) ఈరెండు లక్షణాలూ కలవారు. మూడవ వర్గానికి చెందినవారే అటు సామాజిక ప్రయోజనాన్ని ఇటు కళా వైశిష్ట్యాన్ని సాధించగలరు. విశిష్టమైన వేదాంత ధోరణి కళారూపాన్ని నాశనం చేస్తుందని లారెన్స్ భావించాడు.[29] అయితే ప్రతి కళారూపం లాగా నవల ఒక నైతిక వ్యవస్థ కలిగిస్తూ ఉంటుంది కాని ఆ నైతిక తత్వానికి చెందిన విపర్యస్తత అంతర్లీనంగా ఉండాలి అనికూడా ఆయన పేర్కొన్నాడు.[30] మంచి నవలలన్నీ నీతిని గురించి చెప్తాయి. మనుష్యులు ఏమి చేస్తారో ఎందుకు చేస్తారో దానివల్ల సంతోషాన్ని దుఃఖాన్ని పొందుతుంటారు ఎంతవరకు కృతకృత్యులవు తారో అన్న అంశాలను గురించి మంచి నవల వివరిస్తుంది. ఇవన్నీ నైతిక ప్రశ్నలే ప్రపంచంలో మహోన్నత రచయితలందరూ నైతికవిలువలపట్ల ఎంతో ఆసక్తి చూపిన వారే. అందువల్లనే వారి రచనలు ఉత్కృష్ట సాహిత్యము అంటూ జాయిస్ కేరీ తన దృక్పథాన్ని వ్యక్తం చేశాడు.[31] నవలాకారుడు ఉపదేశించదలచిన విషయాన్ని ఆయన తిరస్కరించి తాను దర్శించిన సత్యాన్ని అందించటానికే గొప్ప కళాకారులంతా రచన చేస్తారని అన్నాడు.[32] అయితే నీతిబోధించటమే నవలా రచయిత పని కాకూడదు. నవల ఒక అనుభూతి కావాలి వాదోపవాదాల

గాక భావోద్వేగపూరితమైన సత్యాన్ని నవల అందించాలని కోరే అభిప్రాయం వెలిబుచ్చారు.[33]

ఈ చర్చవల్ల కొన్ని ఆసక్తికరమైన విషయాలు స్పష్టపడుతున్నాయి. నవల నీతిపాఠాలను తాత్త్విక సూత్రాలను వల్లించదు. అలాచేస్తే అది నీతిశాస్త్రమో వేదాంతగ్రంథమో అయిపోతుంది. నవల ఒక కళారూపం. అందులు సత్యం వాదంద్వారా సాక్ష్యాధారాల ద్వారా నిరూపితం కాదు. ఆ సత్యం మన అనుభవంలో భాగంగా చేసేది కళ. నవలకూడా ఈ కళా ప్రక్రియనే అనుసరించాలి. ఇది స్పష్టంగా ప్రతిపాదించబడిన విషయం. అయితే కళాకారుడు ఏదో ఒక విధంగా నైతిక దృక్పథాన్ని కలిగి ఉంటాడు. తన జీవన దృక్పథాన్ని మనకు అందించాలని ప్రయత్నిస్తాడు. అలాచేయక పోతే నవలా రచయిత సమాజంపట్ల, జీవితంపట్ల తనకుగల బాధ్యతను విస్మరించినట్లే. ఇదికూడా నిర్వివాదాంశమే. అయితే నవలా రచయిత తాత్త్విక దృక్పథం నైతిక దృష్టి, జీవితం పట్ల, ప్రపంచం పట్ల అతనికి ఉన్న అవగాహన, ప్రత్యక్షంగా కాక ఒక రసవత్తరమైన అనుభూతిగా మనకు దర్శన మిచ్చినప్పుడే అతడు ఉత్తమ రచయిత కాగలడు.

## సిద్ధాంత దృష్టి

నవల నైతిక దృక్పథాన్నిగాని సామాజిక అవగాహననుగాని రసానుభూతిగా అందిస్తే చాలదని ఆ నవ దృక్పథానికి ఒక సిద్ధాంతంతో సంబంధం కలగచేసి ఆ సిద్ధాంతం పాఠకుని హృదయానికి హత్తుకొనేలాగా చేయవలసిన బాధ్యత నవలా రచయితకు ఉన్నదని విశ్వసించే వారు కొందరు. సిద్ధాంత దృష్టి లేకుండా కేవల కళా సౌందర్య దృష్టితో నవలలను వ్రాయడం వల్ల ప్రయోజనం లేదని వారి తాత్పర్యం. సామాజిక ప్రయోజనం నవలల ద్వారా సిద్ధించాలని వాదించే వారు ఏదో ఒక సిద్ధాంతానికి నవల కట్టుపడకపోతే ఆ ప్రయోజనం నెరవేరదనుకుంటారు. సోవియట్ యూనియన్‌లో నవల కళాత్మక విలువలని సిద్ధాంత పరమైన పరీక్షకు తొలగించివేసింది. సోవియట్ అధికారులకు అంగీకారమైన జీవిత దృక్పథాన్ని ప్రకటించగల సామర్థ్యాన్నిబట్టి నవల విలువ ఏమిటో అంచనా వేయడం జరుగుతుంది. మార్క్సిస్టు దృక్పథం గల విమర్శకులు నవలలను సిద్ధాంతపరంగానే చూచి దాని విలువను నిర్ణయించడం జరుగుతున్నది. కాని ఆలోచిస్తే ఈ విధానం లోపభూయిష్టమైనదని స్పష్టపడుతుంది. ఫ్రాయిడ్ లేక రచయిత సిద్ధాంతాలు ఏవైనా సరే తీసి పారవేయ్యాండి. అర్థంకాని

మాటు వేసింటాడని అన్నాడు.[35] మరికొంత తీవ్ర వైఖరిగల జోసెఫ్ కాన్రాడ్ తమ కళాసృష్టిలో తమకే నమ్మకం లేని కొందరు తమ రచనలకు కొంత మెరుగు కల్పించడానికి ఒక సిద్ధాంత ప్రమాణాన్ని అవలంబిస్తారు. అది కేవల మేధస్సుకు సంబంధించిన బలహీనత కొన్నిసార్లు కుతంత్రం కావచ్చు. ఈ సాంకేతిక సూత్రాల వెనకదాగి ఉండేది వైజ్ఞానిక పిరికితనం అని విమర్శించాడు.[36] కళను తాత్విక పట్టి సిద్ధాంతం కాక అనుభవాన్ని ప్రతిబింబించటం అభిలషణీయమని విజ్ఞులు అంగీకరించారు. నిజానికి అది సరియైన విధానం కానేకాదు. నిజమైన రచయిత సమాజాన్ని పరిశీలించి, అనుభవించి, తన అనుభూతిని వ్యక్తంచేసినప్పుడు అందులో ఏదో ఒక జీవిత దృక్పథం స్ఫురిస్తుంది అన్నది వేరు విషయం. అయితే రచయిత సిద్ధాంతాన్ని ప్రచారం చేయటంతో సంవాదాలను కుదించి వికృతం చేయటం ఎన్నటికీ జరగదు.

ఈ సందర్భంలో మనం గమనించవలసిన అంశం ఒకటి ఉన్నది. ఆధునిక యుగంలో విజ్ఞాన శాస్త్రంలో త్వరితంగా ఎన్నో పరిణామాలు వచ్చాయి. ఇవి ఇంతవరకూ మనం విశ్వసిస్తూ వచ్చిన అనేక విషయాలను తలక్రిందులు చేశాయి. అలాగే ప్రపంచ యుద్ధాలు మానవులలో నిరాశానిస్పృహలను

కలిగించి మానవత్వం ఉందనే నమ్మకాన్ని పెంచాయి. ఈ కారణాలవల్ల ప్రాచీన కాలానికి చెందిన జీవితపు విలువలు అప్రస్తుతమై ఒక విధమైన అయోమయ స్థితి నెలకొన్నది. రాజకీయాలకు విజ్ఞానశాస్త్రానికి ఆధునికయుగంలో విపరీతమైన ప్రాముఖ్యం వచ్చింది. ఈ తరానికి చెందిన నవలా రచయితలు ఎక్కువ పాలవరకు వీటి ప్రభావానికి లోనుకావటం సహజంగానే జరిగింది. సర్వసర్వత్రా ప్రపంచమంతా అలజడితో అశాంతితో నిండిపోయి ఉండడంవల్ల ఈ పరిస్థితిని చక్కపరచటానికి ఏమి చేయాలి అనే ప్రశ్న ప్రతివారి ముందు, ముఖ్యంగా రచయితల ముందు నిలిచింది. బాధ్యత గల ప్రతి రచయితా ఈ ప్రశ్నను తప్పించుకోలేడు. ఈ ప్రశ్నకు సమాధానాన్ని ఈనాటి రచయిత అన్వేషించ వలసివస్తుంది. మానవీ ఆశయాలలో విధేయతలలో ఏర్పడ్డ సంక్షోభ పరిస్థితి, భక్తి విశ్వాసం కోసం సాగిస్తున్న అన్వేషణను నవలల్లో ప్రతిపాదించారు.[37] కనుకనే ఈనాటి నవలా రచయితలు సమకాలీన సాంఘిక, రాజకీయ ఆర్థిక అనిశ్చిత వాతావరణం వల్ల ప్రభావితులు కాక తప్పదు. అయితే రచయిత ఇందువల్ల ఏదో ఒక సిద్ధాంతంపట్ల నిబద్ధతను కలిగి ఉండటం

వలసిన అగత్యం లేదు.

ప్రచారం

నవల ఒక సిద్ధాంత దృష్టిని ప్రకటించటంతో తృప్తి పడక దాన్ని ప్రచారం చెయ్యాలని సూచిస్తే అది శక్తివంతమైన ప్రచార సాధనంగా రూపొందాలనే ఒక అభిప్రాయం ఉన్నది. కవితను కథను నవలను సాహిత్య ఆవిర్భావాలగా రూపొందిన ఏదో ఒక ప్రయోజనం కోసం ప్రచార సాధనంగా ప్రయోగించటం మనం చూస్తూనే ఉన్నాము. నవలా రచయితకు ఈ విషయంలో ఎటువంటి దృక్పథం ఉండాలి అనేది చర్చనీయాంశమే.

ప్రసిద్ధ పాశ్చాత్య నవలాకారులు కొంతమంది నవలను ప్రచార సాధనంగా వాడుకొన్నారు. ఉదాహరణకు చార్లెస్ డికెన్స్ తన కొన్ని నవలలను ప్రచారం నిమిత్తమే రచించాడు.[38] అయితే ఆయనలోని ప్రచారకుడు తన నాటి రూపాలను తక్కువచేసే పరిధి దాటలేదని విమర్శ ఇస్తే. ఆయనలోని నవలారచయిత దాన్ని ప్రధానంగా సూచన ద్వారా మానవులు అందరూ మానవత్వాన్ని అలవరుచుకోవాలని ప్రబోధించాడు.[39] శక్తివంతమైన సాంకేతికత, పాత్ర, వాస్తవికత్వాల ద్వారా సమకాలీన సమస్యలను బట్టబయలు చేసినా ఆయన వాటికి పరిష్కారాలేంత

మానవతా ప్రమాణాన్ని సమకూర్చగలిగాడు.[40] అంటే నవల ప్రయోజనాన్ని నిర్వహించవలసి వస్తే శాశ్వతమైన విలువలను సాధించగలిగితే దానికి శాశ్వత కీర్తి లభిస్తుంది. తాత్కాలిక సమస్యలనే తీసుకున్నా గ్రహించినా తన ప్రతిభా వ్యుత్పత్తుల మూలంగా రచయిత నవలకు విశ్వజనీనతను చేకూర్చగలడు. మాలపల్లి, కాలాతీత వ్యక్తులు, అసమర్థుని జీవయాత్ర, బలిపీఠం వంటి నవలల ఇతివృత్తం ఆనాటి సామాజిక సమస్యలతోనే ప్రవహించినప్పటికీ మనుష్యుల మధ్యంతరా మానవత్వాన్ని పొందాలనే వాటిలో ఇమిడి ఉండటం వల్లనే అవి చిరంజీవులుగా నిలిచి పోయాయి. తాత్కాలిక సమస్యలను గ్రహించినంత మాత్రాన నవలా రచయిత ప్రచారకుడిగా మిగిలిపోకూడదు. బోధించటమే నవల ఆశయం అయితే అది కళారూపం కాదు. కళ మనకు ఆనందం కలిగించాలి.[41] సృజనాత్మక ప్రేరణ ఒక్కటే చాలదు. మంచి కళారూపాన్ని సృష్టించగల సామర్థ్యం కూడా కావాలి.[42] రచయిత వ్యక్తిత్వం ఆ సామర్థ్యానికి తోడ్పడుతుంది. అతడు చూసే ప్రపంచం మనకు నచ్చకపోవచ్చు కాని దాన్ని అతడు శక్తివంతంగా ప్రదర్శిస్తే మనం అప్రతిభులం అవుతాము.[43]

ఈ చర్చ వల్ల తేలిందేమంటే నవలా రచయిత మొట్టమొదట

నవలా రచయిత సాక్షిభూతుడవాలి. నవలా రచయిత నవలా రచయిత కాకపోతే బాధ్యతను నిర్వర్తించవలసిన అవసరం లేదు. మంచి నవలా రచయిత అయితే సరిపోతుంది. నా అభిప్రాయంలో ఇతడికి కావలసినంత తెలిసి ఉండాలి. ఏదో ఒక విషయంలో ప్రాథమిక స్వాతంత్ర్యం ఉండటం అవసరమే కాని ప్రమాదకరం కూడా కాగలదు.[44]

సారాంశమేమంటే నవలా రచయిత ఒక సిద్ధాంతాన్ని ప్రచారం చేసినా ఒక తాత్త్విక నైతిక దృక్పథాన్ని సూచించినా వాటి వల్లనే అతడు నవలాకారుడు అనిపించుకోడు. తాను అనుభూతి పొందవలసిన వ్యక్తిత్వం, అనుభూతిని రసవంతంగా ప్రకటించగల శక్తి మాత్రమే అతడ్ని నవలా రచయితగా నిలబెట్టడంలో తోడ్పడతాయి.

## మనోల్లాసం

నవలా ప్రయోజనం ఉపదేశం అనుకుంటే నైతిక విషయాలను పరిశీలించాలి. అయితే నవల ప్రధానంగా పాఠకుడికి మనోల్లాసాన్ని లేదా Entertainment ను కలిగించాలని, నవల సాధించవలసిన ముఖ్య ప్రయోజనం ఇదేనని కొందరు భావిస్తుంటారు. మనోల్లాసాన్ని కలిగించటమే ధ్యేయంగా పెట్టుకొన్న

నవలలు పాఠకుని దృష్టిని సమస్యలనుంచి తప్పించి ఒక కృత్రిమ భావనా ప్రపంచంలో అతడు విహరించేటట్లు చేయవచ్చు. అటువంటి నవలలు పలాయన వాదానికి చెందినవి అవుతాయి. అయితే అనేకసందర్భాల్లోనూ నవల స్వప్నం స్వాయత్తమైన సాహిత్య ప్రక్రియలో ఉండవలసిన అంశాలుగా పరిగణిస్తున్నారు.[45] మనోల్లాసం కలిగించినంతమాత్రాన నవలను పలాయనవాదానికి చెందినదిగా భావించటం సరికాదు. జీవితాన్ని మరీ అతిసరళం చేసి చిత్రించినా తాను చూపించినదిమాత్రమే వాస్తవమని పాఠకులను నమ్మించాలని యత్నించినా అప్పుడు అది సాహిత్యపరమైన అవినీతి అవుతుంది గనుక దాన్ని ఖండించాలి. గంభీర సాంఘిక తాత్విక ప్రయోజనాన్ని ఆశించే నవలలకంటే పలాయన వాదానికి చెందిన నవలలు ఉన్నతసాహిత్యప్రమాణాలు లేకపోయినా ఎక్కువ విస్తృతంగా పొందుతున్నాయనేది నిజం.[46] చివరకు మంచి కల్పనాసాహిత్యం అయినా మనోల్లాసాన్ని కలిగించేదే. అయితే దాంతో విజ్ఞానాన్ని అందించి పాఠకుని పరిపక్వుణ్ణి చేయటంద్వారా నెరవేరుస్తుంది.[47] నవలనుంచి పాఠకుడు ముందుగా కోరవలసినది మనోల్లాసాన్ని. ఈ పని చేయలేని నవలకు ఎన్ని సుగుణాలున్నా అది హీనసాహిత్యానికి చెందినదే అవుతుంది.[48] మనోల్లాసం నవలలో ప్రధానంగా

ఉండవలసిన బంధాలను పెంచి బలపరుచు ఎటువంటి సందేహానికి తావులేదు. పాఠకుల ఆసక్తిని కలిగించి, ఉత్కంఠను రేపి, చివరికి తన్మయత్వాన్ని కలిగించటమే మనోల్లాసం. నవల పాఠకునిచే చదివించగలిగి ఉండాలి.

కేవలం మనోల్లాసాన్ని కలిగిస్తూ జీవిత విలువలను ఉపేక్షించే నవల ప్రజాదరణను శాశ్వతంగా కోల్పోతుంది. నవలా రచయితకు ఒక దృక్పథం ఉండాలి. ప్రకృతి దృశ్యాన్ని చిత్రించేటప్పుడు దానికి ఒక విధమైన క్రమపద్ధతి ఏర్పడాలంటే కనపడినదానినంతటినీ చిత్రించటం మార్గం కాదు. ఏదో ఒక దృక్కోణం నుంచి చూసినప్పుడే దాన్ని క్రమబద్ధమైన చిత్రంగా రూపొందిస్తాము. అదేవిధంగా జీవితాన్ని వ్యాఖ్యానించటానికి ఒక దృక్పథం రచయితకు ఉండితీరాలి.[49] కళాకారుడికి ప్రాముఖ్యత స్ఫురణ ఏర్పడుతుంది. అయితే దాని నిజమైన ప్రాముఖ్యతను అతడు గుర్తించాలంటే అతనికి జీవితాన్ని గురించి ఒక నిర్దిష్టమైన భావం ఉండాలి. జీవిత పరమార్థాన్ని కనుగొన్నప్పుడు మాత్రమే రచయిత పరిపూర్ణ కళారూపాన్ని సాధించగలుగుతాడు. ఈ పరమార్థమే అతడు రచించే నవలకు విషయం కావటమే గాక దాన్ని అతడు యథాతథంగా స్పష్టంగా నిష్పక్షపాతంగా అందించాలి.

ఇప్పుడు ఒక విషయం స్పష్టపడింది. నవల వస్తుజ్ఞానాన్ని కలిగించవలసిన అవసరం ఉన్న మాట నిజమే అయినా అది దాని బాహ్య శరీరమే అవుతుంది గాని ఆత్మ కాదు. నవలకు ఆత్మ అది సూచిస్తున్న జీవిత దృక్పథం. ఉన్నతమైన ఆత్మకు సుందరమైన శరీరం లభించినప్పుడే అందం ఆనందం వెల్లివిరుస్తాయి.

నవలా శిల్పాన్ని నవలా(ప్ర)యోజనాన్ని ఇంతవరకు వివరంగా చర్చించడం జరిగింది. నవల సామాజిక ప్రయోజనానికి ఉపకరణం కావాలంటే ఆ ప్రయోజనం ఒక అనుభూతిగా, ఒక విశాల దృక్పథంగా వెల్లడి కావాలి. దానికి నవలా శిల్పం తోడు కావాలి. కేవలం వస్తుజ్ఞానాన్ని కలిగించే నవల ఎంతగా ఉపయోగపడేదైనా ఎక్కువ కాలంపాటు నిలిచి ఉండదు. శిల్పము దృక్పథం - రెంటినీ మేళవించుకొని సమకూర్చిన 'ఉత్తమ రచనను' ఏ ప్రభుత్వమూ నిషేధం చేయలేదు. ఎంత ఉపశాస్త్రము దానిని కించపరచలేదు.[50]

ఇంతవరకు సామాజిక ప్రయోజన నవలల ద్వారా అభివ్యక్తం కావడానికి అనుకూలంగా ఉన్న సాధనాలను పరిశీలించాము. రచయిత సామాజిక ప్రయోజన ఉద్దేశ(ప) వస్తున్న జీవిత దృక్పథాన్ని బట్టి ఉంటుందని

జీవితవ్యక్తిత్వాన్ని వెలువరించటానికి నవలాశిల్పం సాకారం కావాలన్న ఆ విధంగా శిల్పం దృక్పథం విడదీయరాని సంబంధాన్ని కలిగి ఉన్నాయని నిరూపించటం జరిగింది. ఇక మిగిలి ఉన్న ప్రశ్న ఈ సామాజిక అవగాహన స్వరూప స్వభావాలు ఎలాంటివని. అంటే రచయిత సామాజిక అవగాహన ఎక్కడినుంచి దేనిని బట్టి నిర్ణయమవుతుంది అని ప్రశ్నమాట.

## సామాజిక అవగాహన స్వరూపం.

సామాజిక అవగాహన స్వరూపాన్ని గురించి ఇదమిత్థంగా నిర్వచించటం అంత సులభమైనపనికాదు. ఈ సందర్భంలో రెండు ప్రధానమైన ప్రమాణాలు పాటించాల్సి ఉన్నాయి: ఒకటి వాస్తవికత రెండు ఆధునికత.

### నవల - వాస్తవికత

సామాజిక వాస్తవాలను ప్రతిబింబించిన రచన సామాజిక అవగాహన కల రచనగా నిర్వచిస్తే ఈ వాస్తవాలు అంటే ఏమిటో అవగాహన చేసుకోవాలి. వాస్తవికతా వాదానికి ముఖ్యలక్ష్యం సామాన్యప్రజల జీవితాల లో ఆసక్తి చూపటం వారి జీవితాలనుగురించిన ప్రజాస్వామికమైన చింతన. తన ఇంద్రియాలను తీవ్రంగా ఉపయోగించి బాహ్యప్రపంచానికి చెందిన సరియైనచిత్రాన్ని వ్యక్తి తానే స్వయంగా

పట్టణాలకు కాలనేదే వాస్తవికతా వాదానికి ఆధారం. ఇటువంటి ప్రపంచాన్ని ఆవిష్కరించే రూపమే నవల. అది మనకు విభిన్న సాంఘిక తరగతులను తెలియజేస్తుంది.[51] అయితే నవలా వికాసానికి ఆర్థికపైన మార్పులకీ స్పష్టంగా కనబడే సంబంధం ఏదీ లేదు. పంతొమ్మిదవ శతాబ్దంలో నవలారచనలో గొప్ప పరిణామాలు ఫ్రాన్సు రష్యా దేశాలలోనే వచ్చాయి కానీ ఈ రెండు దేశాలు ఇంగ్లండ్ తో పోలిస్తే ఆర్థికంగా వెనకబడ్డ దేశాలే.

నవలను సమాజంతో అనుసంధానం చేయడానికి మూడు ప్రముఖమైన ప్రయత్నాలు జరిగాయి. జర్మన్ తత్వవేత్త హెగెల్ నవల సంపూర్ణ మానవ వృద్ధిని ప్రతిబింబించే గద్య ఇతిహాసంగా పేర్కొన్నాడు. లూకాక్స్ అన్న విమర్శకుడు హెగెల్ అభిప్రాయాలను విస్తరిస్తూ సాంఘిక వైరుధ్యాలను తప్పించుకోలేని పాత్రల కూడలి, వాటిని అధిగమించటంవల్ల ఒక కొత్త పారమార్థికమైన విలువ లభిస్తుందని పేర్కొంటూ నవల కథానాయకుడు పారమార్థిక విలువలను అన్వేషిస్తున్నట్టు చూపే ఒక సాహిత్యరూపంగా భావించాడు. ఇక ట్రిల్లింగ్ నవల సాంఘిక తారతమ్యాలను బట్టి పుట్టిందని, సాంఘిక గమనశీలత (Social mobility) కొత్తగా కనిపెట్టిన సాంఘిక స్థితులను అర్థం

చేసుకొని వాటికి అనుగుణంగా నడుచుకోవటం వల్ల ఉన్న ఇబ్బందులు ఈ సాంఘిక తారతమ్యాలకు ప్రతీకలని వాదించాడు. బాగా సంక్లిష్టమైన సమాజాలు ఏర్పడటం నుంచే నవల జన్మించిందని ఈయన అభిప్రాయం. అంటే సమాజంలో ఆర్థిక పరిస్థితులే కాక ఈ సాంఘిక తారతమ్యాల వల్ల ఏర్పడిన సాంస్కృతిక పరమైన అంశాలు కూడ నవలా రచనకు కారణం అవుతాయని ఈయన విశ్లేషించాడు.

ఈ విధంగా సంపూర్ణ మానవుడి చిత్రించటానికో, ప్రామాణిక సాంఘిక విలువల అన్వేషణకో, సాంస్కృతికాంశాల అవగాహనకో నవలకు సమాజానికి సంబంధం ఉంటున్నదని ఈ ముగ్గురు మేధావులు భావించారు.[52] అయితే వాస్తవాలను ఉన్నవి ఉన్నట్లుగా చిత్రించటం సాధ్యపడదని మానవుడు అనుభవించే ఏ వాస్తవమైనా అతని పరిశీలనలు వ్యాఖ్యానాలతో మిళితం కాకుండా, వాటి వల్ల అతడు పొందే స్పందనలకు వేరుగా ఉండటం నవలకి వీలు లేదని వాస్తవ ప్రపంచాన్ని గురించిన కొత్త సమాచారాలు తెలియచేస్తున్నాయి. అంత మాత్రాన బాహ్య వాస్తవాలకు యథార్థత లేదనటం కూడ సరికాదు. మానవుడు బాహ్య జగత్తును గురించి పొందే అనుభవం మానవుడికంటె వేరుగా

యదార్థానికి ప్రతిరూపమే. ఇదే నవలా రచయితకూ వర్తిస్తుంది. నిష్పాక్షికంగా ఛాయాచిత్రంలాగా నవలా రచయిత వాస్తవాలను ప్రదర్శించటం సాధ్యము కాదు అభిలషణీయము కాదు.

వాస్తవికతావాదాన్ని అనుసరించిన కాల్పనిక సాహిత్యం జీవితంలో న్యాయం లేదు దేవుడని దుష్టులు మూర్ఖులు మాత్రమే నిలుస్తారని చూపిస్తున్నాయి.[53] ఈ నవలలో సాంప్రదాయకంగా వచ్చే కథానాయకుడు కనిపించడు. వీరుడు ధీరుడు, శూరుడు, కష్టాలను లెక్కచేయకుండా ఎదుర్కొనే వాడు అయిన నాయకుడికి ఈనాటి సాహిత్యంలో స్థానం లేదని చెప్పవచ్చు.

వాస్తవికతావాదంలో ఒక విధంగా భాగంగా సహజవాదం (Naturalism) ఆవిర్భవించింది. రాజకీయ, సాంఘిక, ఆర్థిక వాస్తవాలను గాక ఈ వాదం మానవ జీవితంలోని భౌతిక శారీరక అంశాలకు విశేష ప్రాధాన్యతనిచ్చింది. ఈ వాదాన్ననుసరించిన నవలాకారుడు 'ఎమిలీజోలా'. తెలుగులో గుడిపాటి వెంకటచలం 'మైదానం' నవలలో చాలవరకు ఈ పద్ధతిని అనుసరించినట్లు కనిపిస్తుంది. మానవుని కామప్రవృత్తికి సహజవాదం అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చింది. ఎమిలీజోలాను గురించి ప్రఖ్యాత ఫ్రెంచి రచయిత

నిశితంగా విమర్శిస్తూ ఇలా అన్నారు:

> తనను తాను సమాజానికి దూరంగా వర్జించుకొన్న ఈ రచయిత
>
> కాల్పనిక రచయితలమీద తీవ్రంగా దాడిచేసికూడా,
>
> మళ్ళీ వారి అతివిస్తరణ పద్ధతినే తాను అనుసరించాడు;
>
> అయితే అతడు దానిని మరొక విధంగా ఉపయోగించాడు
>
> ఆయన సిద్ధాంతానికి ఆచరణకీ సంబంధం లేదు[64]

ఈ వ్యాఖ్య వల్ల వాస్తవికతా వాదం అందరూ అనుకొనేటంత సుస్పష్టము సరళము కాదని సంక్లిష్టమైన వివాదాస్పదమైన సిద్ధాంతమని విదితం అవుతున్నది. బాహ్య భౌతిక అంశాలతోపాటు అంతరంగిక ఆధ్యాత్మిక అంశాలు కూడా వాస్తవికత కిందకు చేరిపోయాయి. ఏ వాస్తవమైనా నవలలో ప్రవేశించడానికి అది రచయిత వ్యక్తిత్వం ద్వారా ప్రయాణించక తప్పదు; ఆ ప్రయాణంలో అది కొత్తరంగులను పులుముకోక తప్పదు.

## మార్క్సిస్టు దృక్పథం

మార్క్సిస్టు దృక్పథాన్ననుసరించి కేవలం వాస్తవాలను గుర్తించటమే సాహిత్యక అవగాహన కాదు. సమాజం ఒకటి ఉన్నదని అందులోని వివిధ వర్గాలు వివిధ

సమస్యలతో బాధపడుతున్నారని తెలిసినా సరిపోదు. ఆ బాధలు నివారించటానికి పూనుకోవటం సమాజ సంస్కర్తల దృష్టి అవుతుందే తప్ప సామాజిక అవగాహన కాదు. ఈ సమస్యలన్నింటికీ మూలాధారం ఏమో తెలిసినప్పుడు మాత్రమే అవగాహన ఏర్పడుతుంది. మార్క్సిస్టు సిద్ధాంతాన్నిబట్టి సమాజం ధనికులు శ్రామికులు అనే రెండు వర్గాలతో కూడి ఉంది. ఈ వర్గాల మధ్య నిరంతర సంఘర్షణ జరుగుతూ ఉన్నది. దీనిపేరే వర్గపోరాటం. గతి తార్కిక భౌతిక వాదం చారిత్రక వర్గ పోరాటం తెలిస్తే 'పరస్పరం సంఘర్షించిన శక్తులయ చరిత్రను పుట్టిస్తుందని' 'బలవంతులు దుర్బలజాతిని బానిసలను కావించారు' అనే 'వైషమ్యం స్వార్థపరత్వం, కౌటిల్యం ఈర్ష్యలు స్వార్థాలు మాయలతో మారుపేర్లతో చరిత్రగతి నిరూపించినవి' అనే అర్థం అవుతుంది. శ్రమజీవులు [illegible] పారిశ్రామిక ఫలాన్ని ధనిక వర్గం అన్యాయంగా అనుభవిస్తున్నదనే ఈ విషయాన్ని తెలుసుకోవటానికి పీడనకు గురి అవుతున్న శ్రామికవర్గం పక్షాన నిలబడి వారి అభ్యుదయానికి కృషి చేయటానికి సంకల్పించినప్పుడే సామాజిక అవగాహన ఏర్పడ్డట్టు అవుతుందని మార్క్సిస్టుల భావన. ఈ వర్గ సమాజాన్ని గురించిన అవగాహన

వేసేంతవరకూ రచయితకు సామాజిక స్పృహ వేదికే చెప్పాలి. సామాజిక స్పృహ వర్గచైతన్యం ఉన్నప్పుడే వస్తుంది.

ఈ సామాజిక స్పృహ అన్న పదం - అంటే Social consciousness — మార్క్సిస్టులు ప్రత్యేకించి తమ దృక్పథాన్ని నిర్వచించటానికి ఉపయోగించిన సాంకేతిక పదంగా కనిపిస్తుంది. వర్గపోరాటాన్ని బలపరిచే స్పృహ సామాజిక స్పృహ అవుతుంది. ఇది కాకుండా సమాజంలో జరిగే అన్యాయాలను ఎత్తిచూపటం, వాటిని తొలగించాలని కృషి చేయటం సామాజిక దృష్టి - అంటే సమాజసంస్కరణ దృష్టి అన్నమాట. మార్క్సిస్టు దృక్పథంలో సంస్కరణ సమాజస్వరూపాన్ని మార్పు చేయలేదు. విప్లవం మాత్రమే ఆపని చేయగలదు. విప్లవమంటే అగ్రవర్గాలపై తిరగబడి, అణచివేతకు గురి అవుతున్న శ్రామికులు ఆర్థికశక్తులను స్వాధీనం చేసుకోవటం అన్నమాట.

ఈ దృక్పథంతో సాహిత్యాన్ని ముఖ్యంగా నవలను పరిశీలిస్తే శ్రామిక చైతన్యానికి తోడ్పడేదే నిజమైన అభ్యుదయకరమైన సాహిత్యం అవుతుంది. ఈవిధంగా మార్క్సిస్టు సాహిత్య దృక్పథం సాహిత్యానికి

గల నైతిక బాధ్యతను బహిర్గతం చేస్తుంది. సాహిత్యం విలువ దాని అంతర్గత శైలి విలువలను బట్టి కాక అది సమాజం మీద కలిగించే ప్రభావాన్ని బట్టి ఉంటుందని దీనివల్ల స్పష్ట పడుతున్నది. సాహిత్యం

'కదిలేది కదిలించేది

మారేది మార్పించేది

పాడేది పాడించేది

పెనునిద్దుర వదలించేది మునుముందుకు సాగించేది'[56]

కావాలి. 'పొలాలనన్నీ హలాల దున్నీ ఇలాతలంలో హేమం పిండే' కర్షక వీరులకు, గనులు వనులు కార్ఖానాలు పరిశ్రమిస్తూ పరిక్రమిస్తూ ధనిక స్వామికి దాస్యం చేసే, యంత్ర భూతముల కోరలు తోమే కార్మిక ధీరులకు'[57] అండగా రచయిత నిలబడి

'శ్రామిక జీవన సౌందర్యానికి

సమానమైనది లేనే లేదని

కష్టజీవులకు, కర్మవీరులకు నిత్యమంగళం నిర్దేశించాలి.[58]

సాహిత్యానికి మారుతున్న దృక్పథంతోపాటు ప్రస్తుత ఈ ప్రయోజనం పరి

ఆయినదని అంగీకరిస్తే రచయిత బాధ్యత నెరవేరినట్లుగా సరిపోదు. వర్గ పోరాటంలో కవి ప్రత్యక్షంగా పాల్గొనటం తప్పనిసరి అవుతుంది. అంటే సాహిత్యం అధికార రాజకీయ వర్గాలతో ముడిపడి ఉంటుందన్న మాట. నైతిక బాధ్యతకు అధికార రాజకీయ ప్రవాహాలకు దూరంగా మడి కట్టుకొని కూర్చునే సాహిత్యం వ్యక్తి వికాసానికి వినోదానికి పనికి రావచ్చునేమోగాని సామాజిక స్పృహకు సాధనం ఎప్పటికీ కాలేదు.

మార్క్సిస్టు సాహిత్యవిమర్శకులు సాహిత్యానికి ప్రశాంతతాన్ని తప్పించి సామాజిక స్థితిని కల్పించాలని విశ్వసించారు. కాని వారి ఆశయం ఎంతవరకు నెరవేరిందని పరిశీలిస్తే అంతగా అది నెరవేరలేదనే చెప్పాలి. సాంఘిక సందర్భంనుంచి విడదీసి సాహిత్యాన్ని అర్థంచేసుకోలేమన్న వాదం చేయటంతో సాహిత్యంలో గల అంతర్గత లక్షణాలు పనికిరానివైపోయాయి. అందువల్ల రచయితలను ఉపేక్షించి సమాజంలో భాగంగా రచనను పరిగణించటంవల్ల సాహిత్యవిమర్శకు ప్రమాణాలులేకుండా పోయాయి. ఇక సాంఘిక పరిణామంలో చారిత్రక దశలలో వీరికి ఉన్న అభిరుచి విశ్వాసంవల్ల సాహిత్యరచనలనుంచి కావలసిన అర్థాన్ని రాబట్టుకొనే ప్రయత్నం జరిగింది.

ఈకారణంవల్ల సాహిత్య చరిత్రలను వ్యాఖ్యాన పద్ధతిలోకి సిద్ధాంతీకరించింది.[59] సాహిత్యాన్ని ఏదో విధంగా చారిత్రక దశలుగా విభజించాలనే ప్రయత్నమే గాని కవితా ప్రక్రియలను గాని సాహిత్య విలువలను గాని వ్యాఖ్యానపద్ధతిలో చెప్పే ప్రయత్నం జరిగింది.

ఆధునిక సామాజిక శాస్త్రాలకు దర్పణం వంటి మాక్స్ వెబర్ శాస్త్రీయతా దృష్టి కూడా పరిశీలనకు నిలవలేదు. 'మనదృష్టి ప్రసరించిన చిత్రంలో ఏదో ఒక భాగాన్ని కేంద్రీకరించగలమే గాని ప్రతిదాని మీద ఒకేసారి కేంద్రీకరించలేము.. చూడటం అంటేనే వేరుచేసి ఎన్నుకోవటం.'[60] అంటే మాక్స్ వెబర్ 'ఆధునిక సంస్థల' సమాజ శాస్త్రాలను యాదృచ్ఛికంగా కాక నిర్దిష్టమైన స్థానమని అతని వ్యక్తిత్వాన్నిబట్టి అతని(క) జ్ఞానం ఆధారపడి ఉంటుందని చెప్పింది. అంటే సమాజానికి వేరుగా, అతీతంగా, స్వతంత్రంగా ఉన్న అంశం 'ఏదో' మనుషుల 'లోపల' ఉండాలి. ఆ అంశమే సమాజాన్ని అర్థంచేసుకోవాలనే ప్రయత్నంలో అతని కారణం ఉండాలి. దీన్ని మార్క్సిస్టు విమర్శకులు పరిగణించలేము.

అంతేగాక సాహిత్యం సామాజిక శాస్త్రం కాదని కూడా మనం

అంగీకరించాలి. సామాజిక శాస్త్రాన్ని సాక్ష్యాధారాలతో తప్పు ఋజువు చేయవచ్చు. సాహిత్యాన్ని అలా చేయలేము. సాహిత్యం మానవుల ఉద్వేగ ప్రపంచపు ప్రమాణపత్రం. మానవులు 'ఏ విధంగా భావిస్తారో' చెప్పే పత్రంగా దాన్ని చూడాలి. అది మానవ భావనల్ని ఇతరులతో కలిపిస్తుంది. సాహిత్యాన్ని సామాజిక తప్పు ఋజువు చేయటానికి మరొకటేదీ అవసరంలేదు. 'అపారే కావ్య సంసారే కవిరేవ ప్రజాపతిః' అన్న మాట దీన్నే బలపరుస్తున్నది. కాబట్టి సాహిత్యం సామాజిక శాస్త్రంగా నిర్ణయమవడానికి ఋజువు ఉండవలసిన అవసరంలేదు.

ప్రజాసాహితీ ప్రేరకను ప్రభావితం చేయగల అంశాలను చెప్పగలమే గాని ప్రేరకను నిర్ణయించేదేదో తేల్చి చెప్పలేము. సర్వసామాన్య లక్షణాలు ప్రతిభావంతమైన రచయితను స్పష్టంగా కనుగొనడానికి సాక్ష్యాధారాలు లేవు.

ఈ కారణాల వల్ల తేలిన అంశమేమంటే మార్క్సిస్టు దృక్పథం చాలవరకు పరిమితమైనదే అయినా అది సంపూర్ణంగా సాహిత్య స్వరూపాన్ని నిర్ణయించలేదు. ఇటీవల సామాజిక శాస్త్రంలో వచ్చిన పరిశోధనలు మార్క్సిస్టు దృక్పథాన్ని బలపరచటంలేదు.[61] మొదటగా సంఘమే నిర్దిష్ట సాహితీ

రూపాలను నిర్ణయిస్తుందని, సాహిత్యం కేవలం సాంఘిక ప్రక్రియను సూచించే లక్షణం మాత్రమేనని చెప్పే మార్క్సిస్టు విమర్శ సరియైనది కాదు. సంఘం నిర్దిష్ట సాహిత్యరూపాల రూపకల్పనకి దోహదం చేస్తుందే తప్ప నిర్ణయించదు. సంఘశక్తులు సాహిత్యేతరంగా ఏదో ఒక దిశకు నెట్టుకుపోవచ్చు కనుక సాహిత్యాన్ని గురించి అధ్యయనం చేయటం అవసరమే. అంతమాత్రాన సాహిత్యేతరంగా సాంఘిక శక్తుల సృష్టి అని రుజువు కావేమో.

అదే విధంగా ఒక వర్గానికి చెందిన ఆర్థిక ప్రయోజనాలకి దాని సాహిత్యానికి మధ్య యాంత్రిక సంబంధం ఉంటుందనే మార్క్సిస్టు భావ కూడా సరైనది కాదు. మనం చెప్పగలిగిందల్లా ఒక వర్గం కొన్ని లక్షణాలను గుణాలను కలిగి ఉంటుందని, ఆ గుణాలను సులభంగా కళాత్మకమైన సాహిత్య సంస్కృతిగా మార్చుకొనడానికి అవకాశం ఉన్నదని మాత్రమే. అయినంతమాత్రాన కుదురుతుందా జరగదా, జరిగినా విభిన్నమైన నిర్దిష్టరూపాన్ని వహిస్తుందా నిర్ణయించాలంటే రచయితను పరిశీలించాలి.

అలాగే మార్క్సిస్టు భావన ఆధునిక ప్రపంచాన్ని కేవలం వర్గపోరాటంగా చూస్తున్నది. సాహిత్యానికి కూడా అదే దృష్టి ఉండాలని

కొంటున్నది. సామాజిక శాస్త్ర పరిశోధనలు దీనిని బలపరచటంలేదు. ప్రతి గ్రామంలోకీ కరగంద్వారా లభించిన అధిక సంశ్లిష్టత వల్ల సమాజం నగరీయంగా మార్పు చెందిందని, వర్గపోరాట సిద్ధాంతాలు వదులుకొన్నా ఈ పరిస్థితి మార్పు ఉండదని ఈ పరిశోధనలు ఋజువు చేస్తున్నాయి. అందువల్ల ఆనాటి సమాజాన్ని వర్ణించటానికి 'వర్గపోరాటం' అనే భావం అనవాశ్యం కాదని తెలుస్తున్నది.

ఈ చర్చవల్ల సంప్రదాయ మార్క్సిస్టు దృక్పథం సమగ్రమైనది కాదని వర్గపోరాటం చారిత్రక దశల మీద ఆధారపడిన సాహిత్యవిమర్శ కూడ సమగ్రం కాదని స్పష్టపడుతున్నది. సమాజంలోని భిన్నవర్గాలు, వారి ప్రయోజనాలు కొంతవరకు సాహిత్యాన్ని ప్రభావితం చేసినా నిరపేక్ష సాహిత్యరూపాలనుగాని, సాహిత్య ప్రేరణను గాని అవి నిర్ణయించలేవని గ్రహించాలి.

సామాజిక అవగాహన అనే పదానికి ఇప్పుడు నిర్వచనాన్ని ఇవ్వవచ్చు. సామాజిక దృష్టిని కలిగించే సమస్యలను గురించిన పరిజ్ఞానం, సామాజిక స్వభావం కలిగించే సమాజ నిర్మాణ పరిజ్ఞానం రెండూ కలిపి సామాజిక అవగాహన అవుతుందనటం సమంజసం.

# ఆధునికతావాదం

ఇటీవల కాలంలో విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలు విస్తరించిన పరిశోధనల కారణంగా సమాజాన్ని గురించిన అవగాహనలో భావమార్పులు వచ్చాయని గమనించటం జరిగింది. ఈ మార్పులు, మారిన సృష్టి దృక్పథం సమాజాన్ని గురించిన కవికి కలిగించిన అవగాహన సత్యమైన దేశ ఒక సందేశానికి ఆధారం కలుగచేశాయి. పారిశ్రామిక సమాజంలో అంతర్గతంగా వచ్చిన మార్పులు మారిన సృష్టి దృక్పథం పరిశీలించటంలో విఫలమైనట్లు కనిపిస్తున్నది. తన Sociology of Literature అనే గ్రంథంలో John Hall ఈ గ్రంథాన్ని నిశితంగా లోతుగా పరిశీలించి, పందొమ్మిదవ శతాబ్దాంతంలో పారిశ్రామిక సమాజంలో మూడు తరగతులకు చెందిన మార్పులు వచ్చాయని పేర్కొన్నాడు.[62] అవి: కళాకారుని స్థితిలో మార్పు కలిగించినవి, సమాజంలోనే మొత్తంమీద సంభవించిన విస్తారమైన మార్పులు, వైజ్ఞానిక వాతావరణంలో కలిగిన మార్పులు.

కళాకారుని స్థితి:

మానవతా వాదులైన వేదాంతులకు ఔన్నత్యానికి విలువ తగ్గిపోయిన పరిస్థితి ఏర్పడటంవల్ల కళాకారులు ప్రజల అభిరుచులను దాటి ఎంతో ముందుకు

పోయినా మని భావించారు. తమ తోపాటుగా అభిరుచులకు తగిన కొంతమంది యువ
వారు శ్రద్ధ చూపటం వల్ల, కళాసృష్టికి సంబంధించిన సమస్యల మీదనే విశాలంగా
మొగ్గు చూపటం వల్లా వైయక్తిక ప్రజ్ఞకు ప్రాధాన్యత లభించి Avant-garde అన్న
పేరు మోస్తున్న ప్రయోగాత్మక కళా విధానం జనించింది.

సమాజంలో వచ్చిన మార్పులు:

ఆధునికత ఒక సాంకేతిక ఉద్యమంగా అంటే పట్టణ ప్రాంతాలకు చెందిన ఉద్యమంగా వచ్చింది. ఆధునికులు పెట్టుబడిదారీ విధానానికి వస్తున్న నిరాసక్తత కావటంతో పట్టణ జీవితం చాలా సంక్లిష్టంగా కనిపించింది. అత్యవసరంగా సమాజ వ్యవస్థను గురించి తమకు లోబడి ఉన్న అనేక భావాలు నిజం కావని స్పష్టమైంది. సమాజ శాస్త్రవేత్తలు, సమాజాన్ని మార్చగలిగే వర్గాలుగా వర్గీకరించటం పరిశీలనకు నిలిచేది కాదని తెలుసుకున్నారు. సమాజం కేవలం బాహ్య నిస్పందనే కాదు దాని వెనుక మానసిక వర్గాలున్నాయని కూడా వారు గ్రహించారు. దీనివల్ల సామాజిక అవగాహనలో కూడా మార్పు వచ్చింది.

వైజ్ఞానిక వాతావరణం

పైరెండింటి వల్లా వైజ్ఞానిక వాతావరణం కూడా మార్పు పొందక తప్పలేదు.

మేధావులు చేసేటంత దానికి భిన్నంగా సామాన్యమానవుని అస్తిత్వం చాలా సంక్లిష్టమైనదని తేలిపోయింది. అందువల్లనే ప్రఖ్యాత మనస్తత్వశాస్త్రవేత్త ఫ్రాయిడ్ (Freud)కు ఎంతగానో ఆదరణ లభించింది. ఆధునిక కళాకారులు ఆశించినట్లు ఫ్రాయిడ్ మానవ మనస్సులోని లోతైన అంతశ్చేతనత్వ విశ్లేషణను స్పష్టం చేశాడు. దీనికి తోడు నా కళాకారుడు సృష్టికర్త అని తనకాలానికన్నా ఎంతో ముందుంటాడని ఒక భావం బలపడి తత్ఫలితంగా కొన్నిసార్లు అరాచకవాద స్వైరయము కనిపించాయి. దీనివల్ల సాహిత్యానికి కొంతవరకు హాని ఏర్పడింది.

ఈ మూడు విధాలైన మార్పులను వాస్తవికతావాదం గ్రహించక పోవటంవల్ల అది అందిస్తోంది సామాజిక ప్రయోజనం ఎంతవరకు యథార్థం అనే సందేహం బలపడింది.

ఒకే ఉద్యమంగా వ్యాపించిన ఈ ఆధునికతావాదాన్ననుసరించిన సాహిత్య రచనల లక్షణాలను పరిశీలించవలసి ఉన్నది. ముందుగా వీరి రచనలు సంప్రదాయవాస్తవికతావిధానాలకు పరిమితం కాలేదు. మానవతైతత్వ పరిశీలనకే పెరిగినవాటిని మానవుని దుఃఖానికి అతని సామాజిక స్వభావమే కారణంగా కనిపించటం జరిగింది. తన స్వభావాన్ని కొంతవరకు మనసాంతరాని

సంఘం క్రమపద్ధతిగా నడవదని మనుష్యుడు గ్రహించాడు. ఆధునిక రచనలు ఈ మారిన సామాజిక అవగాహనను ప్రతిబింబిస్తున్నాయి.

రెండవది మానవ చైతన్యంపట్ల ఏర్పడిన ఆధునిక దృక్పథం వల్ల దాని అనుభవాన్ని గ్రహించటంకోసం ఒక కొత్త పద్ధతుల్ని వాడుకలోకి తేవలసి వచ్చింది.

చివరగా, మానవుడి నిత్యజీవిత చైతన్యమూ పరిమితమైనదని తెలియటంతో పందొమ్మిదవ శతాబ్దానికి చెందిన కథకుడి సర్వజ్ఞత్వం మీద నమ్మకం సడలిపోయింది.

అంటే ఆధునికతావాదం ఒక అనిశ్చితత్వానికి ప్రవర్తించింది. ఈ అనిశ్చితత్వమే మార్పునే వాస్తవికతావాదం మీద ఉన్న ఆకర్షణ తగ్గిపోవటానికి కారణం. అంత మాత్రాన ఆధునికతా దృక్పథం వాస్తవికతను పూర్తిగా నిరాకరించిందని అనటం సమంజసం కాదు. ఆధునిక నవలకూడా వ్యక్తి సమాజాన్ని గురించే తెలియజేస్తున్నది కాని దీనిలో ఉన్న సంక్లిష్టతను గుర్తిస్తున్నది. మన అనుభవాన్ని వర్ణించటంలో అధికావసరమైన వాస్తవికతను బట్టే దాని ప్రభావం ఉంటుంది. చాలావరకు వాస్తవిక ఆధునిక నవలలమధ్య

సామాన్యంగా వెళ్ళిపోతాయి.

అయితే ఆధునిక నవలలు కథాకథనానికి ప్రాధాన్యత ఇవ్వటం పోతుందని ADORNO తన వ్యాసం లో The Locus Standi అనే తన వ్యాసంలో పేర్కొన్నాడు.[63] ఆధునిక నవలలలో మనుష్యులు పూర్తిగా ఏకాకి అయిపోయారు. అందువల్ల 'ఉపరితల వాస్తవికత' (Surface Realism) ను వదలిపెట్టక తప్పదు. ఆకారణంగా సూటిగా కథను చెప్పటానికి వీలుపడదు. అందువల్ల ఆధునిక కళారూపం ఒక 'higher fun' లక్ష్యాన్ని పొందవలసివస్తుంది అని ఆయన భావించాడు. కాని ఇతని అభిప్రాయంతో మార్క్సిస్టు విమర్శకులు ఏకీభవించ లేదు. కథాకథన కళను సాంతం తొలగించివుంచుతూ మానవ సంబంధాలను మార్పులు లేకుండా ADORNO చెప్పినంత సంక్లిష్టత ను ప్రతిబింబించే రచన కేవలం సాధ్యం ఉన్నత వర్గాలవారికే పరిమితమై సాహిత్యంలో సంక్లిష్టతను దెబ్బతీస్తుందని మార్క్సిస్టులు వాదించారు.[64]

ఈ అభిప్రాయాల మీద జరిగిన చర్చ వల్ల తేలిన విషయం సామాజిక చైతన్యాన్ని నవలారచనకు మూలమైనా సామాజిక చైతన్యాన్ని అంటే ఏమిటో నిర్వచించటం మాత్రం అంత సులభం కాదు.

సంస్కరణ దృష్టి గల సామాజిక దృక్పథంగాని, మార్క్సిస్టు దృక్పథానికి చెందిన వర్గచైతన్య సామాజిక స్పృహగాని సామాజిక ఉద్యమాల ద్వారా ఉంటుందని చెప్పలేము. అలాగే ఉన్నత వర్గాల స్త్రీ సంఘాల ప్రభావిత ఉద్యమం కూడా సామాజిక ఉద్యమాలకు తోడ్పడుతుందని చెప్పలేము. ఈ దృక్పథాలతో ఏ సామాజిక యథార్థాన్ని తెలియజేసే స్పందన వర్ణించటం కూడా కష్టసాధ్యమైనది. నిజమైన సామాజిక ఉద్యమాలతో సామాజిక దృష్టి, సామాజిక స్పృహ, ఆధునికత కలిసి సమగ్రంగా సహజీవనం చేయాలని ఉన్నప్పుడే సామాజిక యథార్థానికి చెందిన సమగ్ర ఉద్యమ భూమికి విస్తృతి కలదని విశ్వసించటం సమంజసం. సాహిత్య సమాలోచనం సంకుచితం కాకుండా ఉండాలంటే సామాజిక ఉద్యమాల విశాలమైన దృక్పథాన్నివ్వక తప్పదు

# మూడవ అధ్యాయం
# నవలా వస్తువిశ్లేషణ

—

సామాజిక అవగాహనను కలిగించి పెంపొందించటం సాహిత్య ముఖ్య (ప్ర)యోజనంగా, విశ్లేషించి నవల సాధించవలసిన లక్ష్యంగా క్రిందటి అధ్యాయంలో నిర్ణయించటం జరిగింది. సంస్కరణాభిలాషుల సామాజిక దృష్టికి గాని, మార్క్సిస్టు వాస్తవికతావాదుల సామాజిక స్పృహకు గాని సామాజిక అవగాహన పరిమితం కాదని, వ్యక్తికీ వ్యక్తులకు మధ్య వ్యక్తికీ సంఘానికీ మధ్య ఏర్పడి ఉన్న సంబంధాలను గురించిన అవగాహన సామాజిక అవగాహన అవుతుందని చెప్పుకోవచ్చు. ఈ విధంగా చూస్తే సామాజిక అవగాహన భిన్న విధాలైన సామాజిక దృక్పథాలను ఇముడ్చుకొన్న సమన్వయ భావంగా రూపొందుతుంది.

కళాకారుడికీ సమాజానికీ చాలా సన్నిహితమైన సంబంధం ఉన్నదనటంలో విప్రతిపత్తి లేదు. కళాకారుడు తన కళారూపానికి చెందిన గతి (Tempo) ని, ధ్వనిని (Tone) తీవ్రతను (Intensity) సమాజం

నుంచే స్వీకరిస్తాడని చెప్తూ ప్రఖ్యాత విమర్శకుడు హెర్బర్ట్ రీడ్ ఇలా అంటాడు:

> But the individual character of the artist's work depends on more than these: it depends on a definite will-to-form which is a reflection of the artist's personality, and there is no significant art without this act of creative will.[1]

అంటే సమాజం ప్రేరణ కలిగించవచ్చు: స్ఫూర్తి నివ్వవచ్చు. సామగ్రిని సమకూర్చవచ్చు కాని విలక్షణంగా కళను ప్రకాశ ప్రతిష్ఠ చేసేది కళాకారుని వ్యక్తిత్వం. ఈ సంకల్పన చేయాలన్న తపన ఇచ్ఛ కళాసృష్టికి తపని పునాదిగా ఉంటుంది. ఈ ఇచ్ఛను ప్రకటించడానికి తను ఎటువంటి పరికరాన్నైనా స్వీకరిస్తాడు. ఒక కాలంలో కొండగుహాలలోని గోడలు మరొక కాలంలో దేవాలయాలను భవనాలను మరొక సమయంలో కాన్వాసును తన ఇచ్ఛా ప్రకటనకు వాడుకొంటాడు. అందుచేత ఏ కళారూపాన్నైనా రెండు వైపులనుంచి పరిశీలించాలి: ఒకటి కళాకారుని వ్యక్తిత్వం, రెండు

అతడికి ఇచ్చే ప్రకటనకు అవకాశం కలిగించిన సాంఘిక వాతావరణం. సాహిత్య రూపాలను పరిశీలించటంలో వాటి ప్రయోజనాన్ని అంచనా వేయటంలో కేవలం సామాజిక దృష్టి మాత్రమే సరిపోదు. వ్యక్తుల పాత్రను కూడా ప్రధానంగా గమనించవలసి వస్తుంది.

ఈనాటి ప్రపంచ ధోరణులను గురించి మేధావులు, తాత్త్వికులు ఎంతో కలవరం చెందుతున్నారు. భౌతిక శక్తి, శాస్త్ర విజ్ఞానం, సంపద ఎంతగానో ఈ కాలంలో వృద్ధి పొందుతున్నాయి కాని ప్రభుత్వాలూ వ్యక్తులూ కూడ జీవితంలో మనకు ఎదురవుతున్న బలవత్తరమైన వైజ్ఞానిక నైతిక సమస్యలకు పరిష్కారాన్ని కనుక్కోవటంలో విఫలులైనారని చెప్పవలసివస్తున్నది. జ్ఞానం విలువలనుంచి, శక్తి అంతర్దృష్టి నుంచి వేరైపోయింది. నార్మన్ కజిన్స్ ఆవేదనతో ప్రస్తుత పరిస్థితిని శక్తివంతమైన మాటలలో ఇలా వర్ణిస్తారు

"We have been living half a life. We have been developing our appetites - but we have been starving our purposes. We have been concerned with bigger salaries, bigger television screens

bigger cars - and now with bigger missiles - instead of with the big ideas on which our lives and freedoms depend"[2]

మనం బ్రతుకుతున్న సంవత్సరాలలో: ఆత్మస్థైర్యం పెంచుకోవటానికి బదులు ప్రయోజనాలను మానుకుంటున్నాం. పెద్ద పెద్ద తాలూకు గురించి, పెద్ద పెద్ద భవనాలను గురించి, పెద్ద కార్లను గురించి - ఇప్పుడు పెద్ద పెద్ద క్షిపణులను గురించి ఆలోచన చేస్తున్నాము కాని మన జీవితాలు స్వేచ్ఛ ఆధారపడి ఉన్న ఉన్నత భావాలను పట్టించుకోవటం లేదని ఐసెన్‌హోవర్ విచారం ప్రకటిస్తున్నాడు. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న మానసిక ఉద్రిక్తత ఆందోళనకు కారణాన్ని అన్వేషించటంలో నిరు పమాన శైలిని కల్పించిన మనస్తత్వశాస్త్రవేత్త ఐజెంకు ఇంగ్లండు ప్రముఖమైన ఒక శాస్త్రవేత్త ఆధారాన్ని సాక్షంగా చెప్పి వెలిబుచ్చారు:

'There has been a deterioration of personal, political and social morals'[3]

రాజకీయ, వ్యక్తిగత సాంఘిక నైతిక ప్రమాణాలు క్షీణించిపోతున్నా

అతడు అభిప్రాయపడి యున్నాడు. ఈనాటి ప్రపంచం మహాప్రవాహంలోని పడవ లాగా జీవితంయొక్క అలల తాకిడికి అటూ ఇటూ ఒరుగుతూ ముందుకు పోతున్నది. 'ఎప్పుడు ఏ విపత్తు రాగలదో' అని కలత చెందుతున్న వేదాంతులు ప్రకటించిన కొన్ని అభిప్రాయాలను పరిశీలించటం జరిగింది. దీనివల్ల ఆధునిక ప్రపంచం ఎంతటి దుర్భర సమస్యలను ఎదుర్కొంటున్నదో విదితం అవుతుంది.

దాదాపుగా అన్ని దేశాలలో అన్ని మానవ సమాజాలలో ఇదే పరిస్థితి గోచరిస్తున్నది. దీనికి నివారణోపాయం ఏమిటో తెలుసుకోవాలి. మన కర్మాగారాలు, బ్రహ్మాండమైన ఉత్పత్తులు, డబ్బు, బాంబులు, ప్రయోగ సాధనాలు, అణుశక్తి, అంతరిక్ష పరిశోధనలు ఈ ప్రపంచాన్ని మెరుగుపరచి దానిమీద మానవుడికి అధిక నియంత్రణ కలిగించటంతో సమస్య ఉపశమించబడదు. కాని మానవస్వభావాన్ని గురించి మానవుడు జీవిస్తున్న సంపూర్ణవ్యవస్థ స్వభావాన్ని గురించి సరియైన దృక్పథం అలవరచుకోవటంతో పాటు, మానవుడి కోరికలకు అతీతంగా ఉన్న ధర్మవ్యవస్థ మీద ఆధారపడిన విలువలు లేకుండా ఈ ఆశయం నెరవేరదు.

ఈ ప్రపంచం ఏమి కాబోతున్నది అనేది మనకు నమ్మకం ఉన్న విలువల్ని పునర్నిర్మించుకోగలిగిన తెలివి, బాధ్యత, ధైర్యం, పట్టుదల ఉన్నాయా అనే నాటి మానవునికి ఉన్న ప్రశ్నకు సమాధానాన్ని బట్టి ఉంటుంది. ఈనాటి ప్రపంచం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులు తొలగాలంటే మానవుని చైతన్యంలో సమూలమైన మార్పు రావాలి.

చైతన్యంలో రావలసిన ఈ మార్పు దానంతట అదే రాదు. సామాజిక పరిస్థితుల్లో మార్పు వచ్చినప్పుడు దానికి అనుగుణంగా చైతన్యంలో మార్పువస్తుంది. కాని సామాజిక పరిస్థితులలో మార్పులు స్వప్రయత్నంతో కృషితో మానవులే తేవలసి రావాలి. అయితే మానవుని నిర్ణయానికి పునాది అతని విశ్వాసాలు. Harold H. Titus ఈ విధంగా అంటారు

Communism as we know it would
probably not have come into being
if Marx had not laid its foundation
in his philosophy; once men accepted
his ideas, it was almost inevitable

That these ideas should be expressed in action.[4]

భావాలే ప్రవర్తనను నిర్ణయిస్తాయని కాక మారుతున్న తన భావాలను వెల్లడించి ఉండకపోతే ఈనాటి కమ్యూనిజమే ఉద్భవించి ఉండేది కాదని ఈ రచయిత భావిస్తున్నాడు. భావానికి బాహ్యావస్తువులకీ ఉన్న సంబంధం వివాదాస్పదమైనప్పటికీ మానవ జీవితంలో భావాలు నిర్వహించే పాత్రను తక్కువగా ఉపేక్షించటానికి వీలులేదు. భావాలతో వ్యవహరించే సాహిత్యానికి అందుచేతనే మానవ చైతన్యంలో మార్పు తీసుకొని రాగల శక్తి ఉన్నది.

అయితే సాహిత్యానికిగాని మరే యితర కళారూపానికి గాని అదివరకే లేని భావాలను సృష్టించగల శక్తి ఉన్నదా లేదా అనే ఆసక్తికరమైన ప్రశ్న. Arthur Miller తన నాటక సంకలనానికి పీఠిక రాస్తూ ఎంత గొప్ప నాటకరచయిత అయినా తన నాటకంలో భావాలకు తానే సృష్టికర్త కాదు అని స్పష్టం చేస్తున్నాడు. విజ్ఞానశాస్త్రజ్ఞులు తాత్వికులు నూతనభావ ప్రష్టలుగా ప్రసిద్ధిపొందారు గాని రచయితలకు

అవసరం లేదని వ్రాశాడు. ఆయన ఇంకా ఇలా అంటున్నాడు:

> 'Surely there is no known philosophy which was first announced through a play, nor any ethical idea'[5]

క్రైస్తవ మతం కాని, డార్విన్ సిద్ధాంతం కాని, మార్క్సిజం కాని ఇంకే కొత్త సిద్ధాంతమైనా కాని ఋజువులూ ప్రమాణాల మూలంగా నిరూపణ అయింది. అవి ఆమోదానికి రావటానికి ఎన్నో సంవత్సరాలు, తరాలు పరిశీలించి, పరిశోధించి, వాదోపవాదాలు చేయవలసి వచ్చింది. మొట్ట మొదట ఏ కొత్త భావమైనా ఉన్మాదం లాగా కనిపిస్తుంది. ఎందుకంటే పాత భావాలు స్వార్థ ప్రయోజనాలకు అనుకూలం కావటం వల్ల, వాటిని వ్యవస్థీకరించి ప్రచారం చేసే పూజారులు కొత్త భావాన్ని తిరస్కరిస్తారు. అంతవరకు నమ్ముతూ వచ్చిన ఎన్నో విశ్వాసాలను ఈ కొత్త భావం తారుమారు చేస్తుంది. అందుచేత 'ఏ సాహిత్య రూపమైనా ఇంత అపనమ్మకాన్ని ఎదుర్కొని నిలబడలేదు' గనుక తాజా భావసృష్టి చేయగల శక్తి సాహిత్యానికి లేదని మిల్లర్ వాదించాడు.

'స్త్రీ నమ్మకం ఈ కారణాల వల్ల తప్పు; సత్యం అంటే ఈ విధంగా ఉంటుంది' అనే వివాద పద్ధతిలో సాహిత్యరూపం ప్రవర్తించలేదు. కల్పితమైన కొత్త భావం 'ప్రదీనా సర్' అధిక సంఖ్యాకులకు అవమానకరంగా కనిపిస్తుంది. వారి భావాల మీద నమ్మకాలమీద అది దెబ్బతీయటమే ఇందుకు కారణం. వారు ఇంతకాలం ఆరాధిస్తూ వచ్చిన దానిపట్ల, అది దైవమే కానీ, విజ్ఞానశాస్త్రమే కానీ, ధనమే కానీ, ఆచారంగానీ కొత్త భావం వారికి తోస్తుంది. ఎంత చక్కగా రాసిన ప్రైనాసర్, ఒక కొత్త భావాన్ని ప్రవేశపెట్టిన సాహిత్య ప్రక్రియ అంతరించక తప్పదు. బెర్నార్డ్ షా ప్రకటించిన భావాలు ఆ కాలంనాటి సామ్రాజ్యవాదులకు ఆగ్రహాన్ని కలిగించే ఎంతో కొత్త విషయాలు. అలాగే ఇబ్సెన్, షా, స్ట్రిండ్ బర్గ్, చెకొవ్ కూడా కొత్త భావాలను కనిపెట్టినట్లు చెప్పలేము.

అయితే సాహిత్య ప్రక్రియలన్నీ ఎల్లప్పుడూ కూడా పాత భావాలనే పాటించేవిగా వెలువరిస్తున్నాయనటం సాహసం అవుతుంది. ప్రజ్ఞావంతులైన మహారచయితలపట్ల అపచారం చేసినట్లే అవుతుంది. ఇదివరకే ఆవిర్భవించిన ఇంకా ప్రచారం

లేకిరాని భావాలను సాహిత్య రూపాలు ప్రకటిస్తూ ఉంటాయి. వాటి విషయంలో ఇదివరకే కొంత కృషి జరిగి ఉంటుంది. ఆ కృషిని సాహిత్యేతర విజ్ఞాన శాఖలు నిర్వహించి ఉంటాయి. ఒక సారి బయట పడిన భావం ఒక భావనగా, అనుభూతిగా, ఉద్రేకంగా మారిపోతుంది. అది భావరూపంలో ఉండదు. కాబట్టి సాహిత్యం దీనితో వ్యవహరించ గలుగుతుంది. మార్క్స్ సిద్ధాంతం మార్క్స్ ప్రకటించినప్పుడు అది ఒక వినూత్న భావంగా ఉన్నది. కాని ఇప్పుడు అది ఒక అనుభూతి. అందు చేతనే దానికి సాహిత్యం కళారూపాన్ని ఇవ్వగలిగింది. సామాజిక అవగాహన కలిగించినవని చెప్పుకొనే నవలలు, తదితర సాహిత్య రూపాలు ఇదివరకే వ్యాపించి ఉన్న ఇంకా ప్రచారంలోకి రాని నూతన భావాలతో వ్యవహరిస్తాయని, వాటంతట అవే వినూత్న భావాలను సృష్టించవని ఇందువల్ల స్పష్టపడుతున్నది.

ఇదే నిజమైతే కొత్త కొత్త సాహిత్య ప్రక్రియలు రావటం వల్ల ప్రయోజనం ఏమీ లేదనే దురభిప్రాయానికి ఆస్కారం ఏర్పడుతుంది. పాఠకులలో భావోద్వేగాన్ని కలిగించి తద్వారా మనిషికీ మనిషికీ మధ్య

మనుషులతో మనిషికి మధ్య కొత్త సంబంధాలు కలిగే మార్గాన్ని ఏర్పరచటం సాహిత్యం నిర్వహించే కార్యం. Arthur Miller నాటకాన్ని గురించి అన్న ఈ క్రింది మాటలు నవల కు కూడా వర్తిస్తాయి

'Drama is akin to the other inventions of man in that it ought to help us to know more, and not merely to spend emotions'[6]

నవల కేవలం మనలో ఉద్రేకాలను రెచ్చగొట్టే సాధనం కాదు. మానవుడు కనిపెట్టిన వాటన్నింటిలాగే ఇది కూడా మనం ఇంకా ఎక్కువ జ్ఞానాన్ని పొందటానికి సహాయ పడాలి. సమాజాన్ని గురించి సమాజానికీ మనిషికీ ఉన్న సంబంధాన్ని గురించి మనకు ఎక్కువ అవగాహన కలిగే విధంగా నవల ఉండాలి. మన అవగాహనను పెంపొందింపజేసే శక్తి నవలకు ఉన్నది కాబట్టే H. G. Wells తన 'The Contemporary Novel' అన్న గ్రంథంలో ఇలా అంటాడు.

'it is the only medium through which

We can discuss the great Majority of the problems which are being raised in such a bristling multitude by our contemporary social development"[7]

అటు హృదయానుభూతిని ఇటు మేధాశక్తిని కూడా ఆమోద్యం కాగల సాహిత్య రూపం నవల అనటం అతిశయోక్తి కాదు. అందుకే మనకు తెలిసిన ప్రకృతికి వివరించటానికి సాంప్రదాయాని ఎన్నో విషయాల పట్ల అవగాహనతో కూడిన కొత్త చైతన్యాన్ని సృష్టించటానికి కొత్త సాహిత్య ప్రక్రియలు ఉద్భవిస్తూ ఉంటాయి. నవల కూడా అందుకే ఆవిర్భవించింది.

ఈ విధానం భావాన్ని భాష సహజంగా వ్యక్తం చేయటంలో ఎన్నో సాధక బాధకాలున్నాయి. A.E. CLAEYSSENS అనే రచయిత సాహిత్య విమర్శకుడు JAMES AGEE అనే ప్రముఖ రచయిత రచనలను గురించి చెప్తూ, AGEE ఈ విధానం భావం భాషకు ఉన్న శక్తికి అతీతంగా ఉన్నట్లు భావించాడని పేర్కొన్నాడు. ఈ విషయాన్ని స్పష్టం చేస్తూ AGEE ఇలా

అన్నదాని ఆయనమాటలను ఉటంకించటంద్వారా చెప్పవచ్చు

"How many of the Salient and Casual Passages in our experience Carry a Value, Joy, Strength, beauty, wholeness, radience equal ~~to~~ in Their Worthiness as a Part of human experience to the greatest works of art? ... The best art manages, in The Very Process of digesting Them into art, to distort falsify and even to obliterate Them"[8]

మన నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే ఎన్నో విషయాలు మానవ అనుభూతుల భాగంగా మహా కళారూపాలతో సమానమైన విలువ కలిగి హర్షాన్ని, బలాన్ని, అందాన్ని, సంపూర్ణతను, తేజస్సును కలిగి ఉంటాయి. కాని వాటిని కళారూపాలుగా చేసుకొనే ప్రక్రియలో అవి వికృతమైపోయి అసత్యరూపాన్ని పొందుతాయి: అసలు అవి మాసిపోవచ్చుకూడా. అంటే

ఎంత గొప్ప కళాఖండమైనా జీవితానుభవాన్ని యథాతథంగా ప్రకటించగలది కాదనే ఈ సాహితీ విమర్శకునితో ఏకీభవించక తప్పదు. అయితే జీవితానికీ సాహిత్యానికీ మధ్య ఉన్న ఈ అగాధాన్ని తొలగించి రెంటినీ ఏకం చేయటానికే రచయిత ఉద్యమించాలి.

సాహిత్యాన్ని జీవితంతో ఏకం చేయాలంటే రచయిత సమాజంలోగాని తాను ఎదురయ్యే వాటికే ఉదాసీనభావానికి లోనుకాకూడదు. రచయిత కళాకారుడుగానే గాక మానవుడిగా వ్యవహరించాలి. కళాకారుడిగా సమాజాన్ని లోతుగా నిశితంగా పరిశీలించి సమాజంలోని వ్యక్తుల బాధలను తెలుసుకోవచ్చు. కాని మానవుడిగా తానూ ఆ బాధలను లోతుగా చూసినా తెలియని సత్యాన్ని అతడు గ్రహించాలి. ఈనాటి రచయితలు జీవితాన్ని విస్మరించి తాము ఆకాశం నుంచి ఊడిపడిన దేవతలలాగా తమ చుట్టూ ఉన్న మనుష్యులంతా రాక్షసులలాగా చిత్రిస్తూ నైతికంగా తామేదో ఉన్నతులమైనట్లు భావిస్తూ ఉంటారు. ఈ రచయితల మానసిక తత్వాన్ని వర్ణిస్తూ A.E. CLAEYSSENS ఇలా రాస్తాడు.

"It has become customary for an author

to construct a position of literary defiance from attitudes of indiscriminate hostility to society and its values. He derives his predictable voice from an amalgam of the fashionably negative views of his time. Consequently his literature issues not from privately discovered convictions, but from a casually assumed stance of moral and intellectual superiority to his audience"[9].

ఈనాటి రచయితలు, ముఖ్యంగా తమకు నా మౌలిక లేనగా పాన ఉన్నది సంబంధపడే రచయితల రచయిత్రుల ప్రైవాస్యాలను చాలా జాగ్రత్తగా, శ్రద్ధగా పరిశీలించి అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. తాను కొన్ని భావాలను కలిగి ఉన్నంత మాత్రాన తన వ్యక్తిత్వమే మారిపోయిందని, తన పాఠకులకన్నా తాను అధికుడనని రచయిత గర్వపడటం సమాజంపట్ల దాని విలువల పట్ల విచక్షణారహితంగా విరోధ భావాన్ని ప్రదర్శించటం తగనిపని

పోనీ తాను చెప్పదల్చిన విరోధభావాలు తాను స్వయంగా పరిశోధన చేసి తెలుసు కోవటంవల్ల ఏర్పడినవైతే ఇబ్బంది లేదు. కాని గ్రంథాలలో చెప్పినట్లుగా తనకాలంనాటి వ్యతిరేక భావాలను వెల్లడించటం ఒక ఫ్యాషను కావటంవల్ల రచయిత ఆవిధంగా ప్రవర్తిస్తే జీవితానికి సాహిత్యానికి, తనకూ పాఠకుడికి మధ్య సంబంధం ఏర్పడదని రచయిత గ్రహించాలి. రచయితకూ, రచయిత చెప్పదల్చిన కథావస్తువుకు, పాఠకులకు మధ్య నిజమైన సంబంధం ఏర్పడాలంటే, తాను ఇతరులనుంచి ఆశిస్తున్న ఉన్నత ప్రమాణాలకు తాను ఉదాహరణప్రాయంగా ఉండాలి. రచయిత తాను ఆదర్శప్రాయుడుగా ఉండటానికి మించిన సాహిత్య శక్తి ఏదీ లేదు. 'సాత్వికుడవే కావ్యమే' అనటంలో ఇమిడి ఉన్న ఉద్దేశం ఇదే అయి ఉంటుంది. సమాజంపట్ల తనచుట్టూ ఉన్న మనుషుల పట్ల ప్రసాదాన్ని పెంచుకొని, వారి గోరంత తప్పులను కొండంతగా చిత్రిస్తూ, తాను కూడా ఒక మానవ వ్యక్తి అనే సత్యాన్ని విస్మరించే రచయితకు సామాజిక ప్రయోజన ఉద్దేశ్యం కాదని ఈ చర్చ వల్ల స్పష్టపడుతున్నది. AGEE యే చెప్పినట్లు, కళాకారుడు యదార్థంతో వ్యవహరించటంలో ఉద్దేశం కేవలం కళాకారుడికి ఘనత తేవటంకాదు.

తను స్వీకరించిన యదార్థానికి ఘనత రావటం.[10] కెమేరా చేయవలసినది ఉన్న ప్రపంచాన్ని ఉన్నట్లుగా గోచరింపచేయటం. ప్రతి యదార్థ వస్తువులో కావ్య శక్తి నిక్షిప్తమై ఉంటుంది. దాన్ని గ్రహించి ఉన్నదాన్ని ఉన్నట్లుగా ప్రదర్శించటం రచయిత కర్తవ్యం. 'కాదేదీ కవిత కనర్హం, ఔనౌను శిల్ప మనర్ఘం .... దొరకదటోయ్ శోభాలేశం, కళ్ళంటూ ఉంటే చూసీ, వాక్కుంటే వ్రాసీ'[11] అని చెప్పిన శ్రీశ్రీ ఈ అభిప్రాయాన్ని ధ్వనిస్తున్నారు. ఇటువంటి రచయితల దృక్పథంతో సమర్థించవలసిన అవసరాన్ని నొక్కి చెబుతూ CLAEYSSENS వ్రాసిన మాటలు సర్వదా మననం చేయదగినవి.

'... So many younger novelists reject the world around them as absurd, if not insane. These writers construct distorted versions of a deranged universe or conduct bizarre tours into wholly private voids. But when a writer genuinely begins to believe that reality is no more than

he says 'it is, when he understands the world only in terms of himself he ends by constricting and diminishing both.'[12]

రచయిత తాను చెప్పేది మాత్రమే యదార్థమనీ తనకు తెలిసినదే ప్రపంచమనీ నమ్మటం ప్రారంభిస్తే అందువల్ల తానూ తన ప్రపంచమూ రెండూ కుంచించుకుపో క్షీణించిపోతాయి. వారి రచనలవల్ల జీవితంలోనూ సాహిత్యంలోనూ కూడా ఉన్నతమైన విశ్వాసాలు విలువలు మనకు ఉన్న నమ్మకం పునర్నవం కావాలి. ఈ నిశ్చయాలన్నీ నవలతో సహా కళాసాహిత్య ప్రక్రియలన్నింటికీ వర్తిస్తాయి.

ఇంతవరకు జరిగిన చర్చ తాత్పర్యాలన్నింటినీ క్రోడీకరిస్తే

కొన్ని ముఖ్యమైన నిశ్చయాలు లభిస్తాయి. సామాజిక అనుభవానికి ఉపకరణంగా నవల తన ప్రయోజనాన్ని సాధించాలంటే దాని ప్రాతిపదికగా ఉండవలసింది అనుభూతి తప్పనిసరిగా ధోరణి కాదు. రచయిత సామాజిక పరిణామాలు సృష్టించలేడు; రచయితలనే రూపకల్పన చేయాలని లక్ష్యం ఉంటుంది. అదే ఆ రచనా వ్యాసంగానికి ప్రేరణనిస్తుంది. రచయిత వ్యక్తిగత భావాలకు అతీ

పట్ల మనుష్యులపట్ల ద్వేషాన్ని పెంచుకో కూడదు. తనకి తెలిసినదే సత్యం అనే సంకుచిత దృష్టికి తావియ్యకూడదు. జీవితం పట్ల తనదంటూ ఒక దృక్పథాన్ని కలిగి ఉండటం సహజమే. కాని ఒక సిద్ధాంతమో ఒక రాజకీయ పక్షమో విశ్వసిస్తున్నదే జీవిత పరమార్థంగా భావించకూడదు. ఉన్నంతవరకు మంచి రచయిత తన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకొని తాను వ్యక్తం చేస్తున్న భావాలకే కట్టుబడి తాను ఉదారంగా ప్రవర్తించాలి. ఆవిధంగా జీవితానికి కళకూ సన్నిహిత్యత సాధించాలి. చారిత్రక నవలలు, వైజ్ఞానిక నవలలూ, కేవలం మనోల్లాసం కోసం వ్రాసే నవలలు, ఉన్నత ఆదర్శాల సంఘటనల వల్లించే పాఠకులకు సంభ్రమం కలిగించే నవలలు, అలాగే అపరాధపరిశోధన నవలలు, వ్రాసే రచయితలకు ఈ సూత్రం వర్తించినా వర్తించకపోయినా సామాజిక ప్రయోజనం కోసమే నవలా రచన చేపట్టిన రచయితలూ, రచయిత్రులు ఈ సూత్రాన్ని దృష్టిలో ఉంచుకోక తప్పదు. ఇతర నవలల్లో కూడా పైకి కనిపించకపోయినా సామాజిక దృక్పథం ఇమిడి ఉండక తప్పదు. ఉదాహరణకు నిజమైన ప్రేమల సామాజిక దృక్పథం పూసలలో దారం లాగా వ్యాపించి ఉంటుంది. కాని ప్రత్యక్షంగా ఎటువంటిదేదీ కనిపించదు

కాబట్టి రచయిత వ్యక్తిత్వం ఎంత ప్రస్ఫుటంగా గోచరించకపోవచ్చు. సామాజిక ఉపన్యాసంలో, సంపూర్ణ నిర్దిష్టంగా పరిశీలించి ఒక దృక్పథాన్ని ప్రదర్శించవలసిన రచయిత ఇంతవరకు చెప్పుకొన్న విషయాలను గమనించి అనుసరించటానికి ప్రయత్నం చేయవలసి ఉంటుంది.

## నవలా వస్తువు

సామాజిక ఉపన్యాసానికి తోడ్పడ వలసిన నవలకు వస్తువు ఏ విధంగా ఉండాలో నిర్ణయించటం ఇక్కడ అవసరం అవుతుంది. నవలను ఒక వ్యక్తితో పోల్చితే నవలాశిల్పం దాని దేహం; వస్తువు దాని ప్రాణం; రచయిత కున్న జీవిత దృక్పథం అవగాహన దాని ఆత్మ. ఈ మూడూ సమకూడినప్పుడే నవలకు సంపూర్ణ వ్యక్తిత్వం ఏర్పడుతుంది. శిల్పానికి మాత్రమే ప్రాధాన్యతనిస్తూ ప్రయోగాత్మక రచనలు ఇటీవల వెలువడుతున్నాయి. వస్తువు, దృక్పథం కొరవడిన రచనలు నిర్జీవ ప్రతిమలు గానే మిగిలిపోతాయి. అవి ప్రజలకు చేరువ కాలేవు, సామాన్య ప్రజలు ఆదరించరు. శిల్ప చమత్కారాలను ఆనందించే ఏ కొద్దిమందో ఉన్నత వర్గాల వారికో పరిమితమైపోతుంది. దృక్పథం, శిల్పం లేని వస్తువు రసహీనంగా ఉంటుంది. శిల్పము వస్తువు

ఉప్పెగాలేని నవల కేవలం వృత్తాంతంతోనే రాణించలేదు. అప్పుడది ఒక సిద్ధాంతం తప్ప ప్రచారానికి పనికి వస్తుందేమో గాని సాహిత్యాత్మకమైన నవలగా నిలించదు.

ప్రసిద్ధ నవలాకారులు తమ విషయ వస్తువులను శిల్పపద్ధతులలో భిన్నమార్గాలు అవలంబించారు. కొంతమంది శైలి సాధారణంగా ఉండవచ్చు, మరికొందరిది అలంకారిక భాషలో సుందరంగా ఉండవచ్చు. మరొకరి భాష ద్వారా ప్రవాహంగా సాగిపోవచ్చు. అలాగే పాత్రచిత్రణలో కథాసంవిధానంలో ఒక నవలకు మరొక నవలకు చాలా తేడా ఉండవచ్చు. కాని గొప్ప నవలలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఒక సత్యం స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది. ఈ నవలలు జీవిత ఉపరితలంలో తేలియాడే అల్పవిషయాలను వస్తువుగా స్వీకరించవు. జీవిత సారానికి చెందిన ఉద్వేగాలతో, సంఘర్షణలతో, సమస్యలతో అవి వ్యవహరిస్తాయి. అందువల్ల అవి గ్రహించిన వస్తువులకే ఎంతో ఘనమైన విలువ స్పష్టమైన మానవత్వ పరమార్థం ఇమిడి ఉంటాయి. అవి ఆషామాషీ రచనలు కావు. చిత్తశుద్ధి, గాంభీర్యం, ఉదాత్తత వానికి సహలక్షణాలై ఉంటాయి. నవల జీవితాన్ని గురించిన అవగాహనను పెంపొందింపజేయగలిగే దాని వస్తువు విశ్వ

జనజీవనస్ఫూర్తిదిగా ఉండాలి. జీవితాన్ని సమగ్రభరితంగా తీవ్రతకలదిగా నైతిక సామర్థ్యాలతో చేస్తున్న విషయాలను నవల పరామర్శించాలి. ఈ యుత్తరకాలం బాహ్యదృష్టికి సుస్పష్టంగా కనిపించే వాటికే నవలవస్తువు కాకుండదని అంటాడు. మహారాజుల చరిత్ర అయినా నిరుపేదచరిత్ర అయినా నవల వెలికితీసినాకే స్థాన పొందుతుంది. జీవితంలోని వివిధ ఘట్టాలకు నవల సమగ్రంగా పరిగణించ వలసిన పనిలేదు. జీవితానికి చెందిన సంపూర్ణ స్వరూపాన్నికూడా నవల కథావస్తువు నాటేసుకోవచ్చు. తాను ఆశించే ప్రయోజనం, అంతే సామాజిక అవగాహనకు తోడ్పడటం, వెరవేరతనానికీ నవలకు విస్తృతితో పాటు లోతుకూడా ఉండాలి. ఇదంతా అది ఎన్నుకొన్న కథావస్తువునుబట్టి ఉంటుంది.

దీనినిబట్టి ప్రయోజనాత్మకమైన నవల మనోజ్ఞతను కలి గించదని, కలిగించకూడదని కాదు. మామూలుగా రీతిసామాన్యంగా కనిపించే కథ రచయిత ప్రతిభ మూలంగా ఎంతో ప్రయోజనం ప్రాముఖ్యత కలదిగా రూపుదిద్దుకోవచ్చు. స్వతహాగా వస్తువు గొప్పదైనా ఆకర్ష సామాన్యంతో పనిలేదు. స్వతహాగా కాక రచయిత నేర్పువల్ల కాని

వస్తువు ప్రాధాన్యత పొందవచ్చు. ఏ విధంగా సమకూడిన ప్రతి ప్రయోజనాత్మక నవలలో ప్రధానంగా కనిపించే లక్షణం దాని కథా వస్తువు ఉత్కృష్టమైనది, శక్తివంతమైనది, విశ్వజనీనమైనది కావటం.

వస్తువు గొప్పదైనంత మాత్రాన నవల గొప్పది కావలసిన నియమం ఏదీ లేదు గాని వస్తువు గొప్పదనం వల్ల నవల గొప్పదిగా రూపొందే అవకాశం ఉన్నది. ముడిసరుకు మంచిది కానప్పుడు ఎంత గొప్ప పనివాడైనా నాణ్యత గల వస్తువును తయారు చేయలేడు. రత్నాన్ని సాన పెట్టి అది మెరిసిపోయేటట్లు చేయగలం గాని మామూలు రాతిని సానబెట్టి ప్రయోజనం లేదు. అయితే ముడిసరుకు ఎంత మంచిదైనా, దానికి నదితత్వమే అయినా దానిని నేర్పుగా ఉపయోగించుకొనే ప్రజ్ఞ లేకపోతే ఫలితం శూన్యమే అవుతుంది. ప్రజ్ఞావంతుడు కాని రచయిత ఉత్తమ కథా వస్తువును స్వీకరించినా అతని రచన కేవలమై పరిహాసపాత్రం కావటం గాని చదువరులకు విసుగుపుట్టించటం గాని జరగవచ్చు. సర్వసామాన్య మైన ఇతివృత్తమైనా సరే అందులోని సంభావ్యతలన్నింటినీ ఉపయోగించుకొని ప్రజ్ఞావంతుడైన రచయిత ఆసక్తిదాయకమైన, ఉత్తేజకర

పాత్రపైన నవలను సృష్టించవచ్చు. అస్పృశ్యతను గురించి వ్రాసిన వారెందరో ఉన్నారు గాని మాలపల్లి వంటి నవలను రామదాసు వంటి పాత్రను సృష్టించిన వారెంత మంది! మోపసాంను అనుసరించి ఎందరో తమ కథలలో ప్రదర్శించారు గాని గిరీశం సీతారామమూర్తి వంటి వారిని మనం ఎన్ని నవలల్లో చూడగలము! కాబట్టి ఒక నవల విజయం సాధించాలంటే కథా వస్తువుతో పాటు శిల్పచాతుర్యంతో కూడా ఉత్తమ స్థాయికి చెందినవి అయి ఉండాలి.

నవలా వస్తువును గురించి చర్చ విధిగా రచయిత వ్యక్తిత్వాన్ని చిత్తశుద్ధిని ఉపేక్షించకూడదు. రచయితకు కావలసిన అతి ముఖ్యమైన లక్షణం చిత్తశుద్ధి. ఏదో ఒక అభిప్రాయాన్ని ముందే ఏర్పరచుకొని దాన్ని బలపరచే అంశాల కోసమే అన్వేషించటం విజ్ఞాన శాస్త్రంలో లాగానే నవలా రచనలో కూడా కూడనిపని. హేతువాదానికి అంతుపట్టని ఎన్నో మర్మాలు జీవితంలో ఉన్నాయి. జీవితం నిరాధారితమూ ఆధారితమూ నిశ్చయించి చెప్పలేము. మానవుడు అతనిమీద పనిచేస్తున్న శక్తుల సమాహారం: అలాగే అతనిలో ఉన్న మానసిక శక్తుల మొత్తం కూడాను.

బహుశః ఏటిని కొలమానం చేయగల పరికరాలను సాధనాలు మనం కనుగొన వచ్చు. ఆవిధంగా మానవుని నిగూఢమైన సమస్తాన్ని మనం తెలుసుకోగలరేమో. ఏర్పడవచ్చు. అయినప్పటికీ Miller అన్నట్లు,

'Yet an innate value, an innate will, does in fact posit itself as real not alone because it is devoutly to be wished, but because, however closely he is measured and systematically accounted for, he is more than the sum of the stimuli and is unpredictable beyond a certain point'[13]

మానవునిని మనం ఎంతగా కొలమానం చేసి వివరించగలిగినా తెలియని సహజసిద్ధంగా 'ఉన్న' 'శక్తి' వల్ల కొంతవరకే అతనిని గురించి నిర్ధారించి చెప్పటానికి వీలవుతుంది. ఆ తరువాత అతని తత్త్వం మనకు అర్థం కాదు. కాబట్టే 'We are made and yet are more than what made us'[14] నిర్మించిన మనం నిర్మింపబడ్డమాట నిజమే కాని మనను నిర్మించిన దానికన్న మనం మించి ఉన్నాము. అందువల్ల రచయిత బాహ్య(?) పరిశోధనలకు

సృష్టాన్ని గురించి ఆలోచించక పోయినా పరమసత్యమని ఎల్లకాలము అదే శాశ్వత సత్యంగా నిలిచిపోతుందని భ్రమపడకూడదు. ఇది నవలా రచయిత చిత్తశుద్ధికి ప్రథమ నిదర్శనం.

రచయిత చిత్తశుద్ధికి మరొక నిదర్శనం ఉన్నది. నిజంగా తనకు తెలిసిన విషయాలను మాత్రమే అతడు వర్ణించాలి కాని వ్యక్తిగతంగా తనకు అనుభవంలో లేని సంగతులను ఎత్తుకోకూడదు. ప్రఖ్యాత విమర్శకుడు Hudson ఈ సందర్భంలో ఇచ్చిన ఉదాహరణ ఈ విషయాన్ని చక్కగా స్పష్టం చేస్తుంది. ప్రసిద్ధ నవలా రచయిత్రి జేన్ ఆస్టిన్‌కు ఒకామె తాను వ్రాసిన నవల వ్రాతప్రతిని చూపించిందట. అందులో పోర్ట్‌మన్ దంపతులు ఐర్లాండు దేశానికి ప్రయాణమై పోవలసి ఉంది. అది చూసి జేన్ ఆస్టిన్ ఇలా అన్నదట

'పోర్ట్‌మన్ ఐర్లాండు పోతే పోనీ. నీకు అక్కడి పద్ధతులేవీ తెలియవు గనుక వాళ్ళతోపాటు నువ్వు కూడా పోక పోవటం మంచిది. లేకపోతే అక్కడి విషయాలను గురించి అసత్యాలు చెప్పే ప్రమాదం ఉంది.'

సాధారణంగా రచయితలు కొంతమంది తమకు పరిచితం కాని విషయాలను వర్ణించ టానికి ఉపక్రమించటం మనం చూస్తూనే ఉంటాము. ఆర్థర్ హెయిలీ వంటి మరికొ రచయితలు తమ నవలల్లో ప్రస్తావించే విషయాలను గురించి సరియైన సమగ్ర జ్ఞానాన్ని ప్రదర్శిస్తారు. అవి నవలలుగా ఆసక్తికరంగా ఉండటమే గాక విజ్ఞాన భాండాగారాలుగా కూడా ఉంటాయి. ఇదే విధంగా స్టాన్లీ గార్డ్నర్ వ్రాసిన అపరాధ పరిశోధక నవలల్లో కోర్టు వ్యవహారాలు చదువు తుంటే న్యాయశాస్త్ర విషయాలెన్నో మనకు తెలిసి మన జ్ఞానం వృద్ధి అవు తుంది. కనుక రచయిత తనకు స్వయంగా తెలియని లేక అనుభవంలో లేనివి అయిన విషయాలను నవలల ప్రస్తావించక పోవటం అతని చిత్త శుద్ధికి మరొక నిదర్శనం. అయితే ఈ నిర్ణయానికి ఒక ముఖ్యమైన సవరణ అవసరం అవుతుంది. తనకు ప్రత్యక్షంగా అనుభవంలో లేని విషయాలను రచయిత వర్ణించదలుచుకొంటే ఆ విషయాలను గురించి సమగ్ర పరిజ్ఞానాన్ని సంపాదించాలి. గ్రంథపఠనం ద్వారా, తెలిసినవారితో సంభాషించి వారు చెప్పే సంగతులను గమనించటం ద్వారా, కొంతవరకు ఊహించటం ద్వారా అతడు ఆ మేరకు జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చు.

రచయితకు చెప్పే అధికారం చెప్పినదానికి ప్రామాణికత సిద్ధిస్తాయి. హడ్సన్ చెప్పినట్లు 'రాబిన్సన్ క్రూసో' నవలలో ఉత్తమపురుషైన వివరాలలో కూడా ఏ చిన్న పొరపాటు కనిపించదు. ఆ నవలా రచయిత ఎంతో కాలం ఏకాంత ద్వీపంలో నివసించాడా అనే భ్రమ ఆ నవల చదువుతుంటే కలుగుతుంది. కాని నిజానికి ఆ రచయిత ఎన్నడూ సముద్రాన్ని చూచినవాడు కాదు. ఇక ఏకాంతద్వీపం మీద నివసించిన చిన్న అనుభవం కాదు. తనకు ప్రత్యక్షానుభవంలో నిజంగా లేకపోయినా, ఉన్నంత ప్రామాణికంగా పాఠకులకు నమ్మకం కలిగేటట్లుగా వ్రాయగల ప్రజ్ఞను రచయిత అలవరచుకోవాలి.

చిత్రీకరణతో పాటు రచయితకు విధిగా ఉండవలసిన మరొక గుణం కథాకథన చాతుర్యం. పాఠకుని ఆసక్తిని ఉద్రేకాన్ని రేకెత్తేట్లు కొనసాగే విధంగా రమ్యంగా కథ చెప్పటం సామాన్యమైన నేర్పు కాదు. నన్నయ్యగారు తీసుకొంటే గ్రంథారంభంలోనే 'సారమతిం కవీంద్రులు ప్రసన్న కథాకలితార్థయుక్తిలో నారసి మేలునా' భారతాన్ని రచిస్తున్నానని చెప్పారు. కథను ప్రసన్నంగా చెప్పటంలోనే నవలారచయిత కళాకౌశలం స్పష్టపడుతుంది. కథాకథనమే రచయిత ఉపజ్ఞకు మెరుగులిస్తాయి.

ఇంతవరకు జరిగిన పరిశీలనలో స్పష్టపడిన ముఖ్యాంశం ప్రయోజనాత్మకంగా ఉండదగిన నవలకు వస్తువు ప్రాణంవంటిది. వస్తువు సహజంగా ఉదాత్తమైనదైనా కాకపోయినా రచయిత తనప్రజ్ఞాపాటవంతో దానిని ఉత్తమంగా రూపొందించగలడు. రచయిత విశాలదృష్టి, చిత్తశుద్ధి, కథాకథన చాతుర్యం - వీటివల్ల నవలకు రాణింపు కలుగుతుంది. నవల సామాజిక ప్రగమనాన్ని పెంపొందించే ఉపకరణంగా రూపొందటానికి వస్తువు యోగ్యమైనదిగా ఉండాలి.

## రచయిత్రుల నవలల్లో వస్తువు

ఇంతవరకు మనం చెప్పుకొన్న నవలావస్తువును గురించిన సామాన్య లక్షణాలను దృష్టిలో ఉంచుకొని తెలుగు రచయిత్రులనవలల్లో కథావస్తువును గురించిన పరిశీలనకు ఉపక్రమించాలి. ఇంతకు ముందు ఒకటో అధ్యాయంలో తెలుగు నవలారచయిత్రులు స్వీకరించిన కథావస్తువు కుటుంబసమస్యలకు స్త్రీల సాంఘిక ప్రతిపత్తికి సంబంధించి ఉన్నదని చెప్పటం జరిగింది. పురుషులు విశ్వమానవ సమస్యలనుగురించి ఆర్థిక రాజకీయ సమస్యలను గురించి వ్రాస్తుంటే స్త్రీలు కేవలం తమస్త్రీ జాతికే చెందిన, అందులోనూ

తమ కుటుంబాలలో పరిమితమైన కథావస్తువును ఎన్నుకొంటున్నారనేది వాస్తవం కాదని తీసిపారవెయ్యటానికి వీలులేదు. అయితే వారు ఇలా చేయటానికి కారణాలేమిటో ఏ పరిస్థితులు వారి దృష్టిని సాంఘిక సమస్యలకే కట్టిపడవేస్తున్నాయో కనుక్కోవాలి. ఒకటి, స్పష్టంగా కనిపిస్తున్న కారణం, డా॥ కె. లలితగారు 'నవల-మహిళ' వ్యాసంలో పేర్కొన్నది:

> 'గత 20 ఏండ్లుగా రచనలు కొనసాగిస్తున్న రచయిత్రులు తమకు అందని విచిత్ర కల్పనల జోలికి పోకుండా తమకు నిత్య పరిచితమైన సామాన్య గృహ వాతావరణాన్ని గ్రహించి మధ్యతరగతి మనస్తత్వాన్ని సమస్యల్ని ప్రధానంగా చిత్రిస్తున్నారు.'[16]

లలిత గారి వాక్యాలవల్ల కొన్ని గంభీరమైన విషయాలు సూచితం అయ్యాయి. ఆర్థిక రాజకీయ మానవతా సమస్యలు రచయిత్రులకు పరిచితమైనవి కావనే అంశం ఒకటి; సామాన్యగృహ వాతావరణం

నిత్య పరిచితం కనుక దానినే వారు గ్రహించారనే దినపరాకత; రచయిత్రులు మధ్యతరగతినుంచి వచ్చిన వారు కావటంచేత వారి నవలల్లో అంతరగతి మనస్తత్వమే ప్రతిబింబిస్తున్నదనే అంశం ఇంకొకటి మూడు కారణాలు స్పష్టపడుతున్నాయి. డా॥ లలిత గారు మరొక ముఖ్యమైన కారణాన్ని కూడా వారివ్యాసంలో ప్రస్తావించారు.

> 'ఈ విశాల విశ్వంలోని విజ్ఞానశాస్త్ర
> వివిధ విన్యాసాల కన్న సంసారంలోని
> ఎత్తుపల్లాలను స్త్రీ బాగా అవగాహన
> చేసుకుంటుంది. అందుకే స్త్రీల సున్నిత
> హృదయాలకు, అదివారి ఆవేదనలకు
> ప్రస్తుత సమాజంలో స్త్రీ స్థానాన్ని
> చిత్రించటంలో వీరు కృతకృత్యులైనా
> రనవచ్చును.'[17]

లలితగారు మెత్తమెత్తగా స్త్రీలకు విజ్ఞానశాస్త్ర పరిచయంలేదని వారి అవగాహన సంసారంలోని ఎత్తుపల్లాలను దాటిపోలేదని

స్త్రీలను సమర్థించటానికి ప్రయత్నించారు. రచయిత్రుల ఈ పరిమిత దృష్టికి వారు సామాజిక పరమైన కారణాలు చూపక, వైజ్ఞానికంగా స్త్రీల వెనుకబడినతనమే వారి నవలలను గృహ వాతావరణానికి బంధించి పెట్టినట్లుగా భావించారు. ఇదే నిజమైతే కుటుంబ, గృహ, సమస్యల్ని చిత్రించటం వెనుకబడిన తనంగాను, ఇతర సమస్యలను గ్రహించటం ముందుకు పోవటంగాను అనుకోవాల్సివస్తుంది. అంటే రచయితల ఆధిక్యతను - కారణం ఏదైనాగాని - అంగీకరించవలసివస్తుంది.

రచయిత్రులు గృహవాతావరణాన్ని ప్రధానంగా - ప్రధానంగా ఉంచటానికి కారణం కాదనుకుంటే రచయిత్రులు మాలతీ చందూర్, బీనాదేవి, మాదిరెడ్డి సులోచన వంటి వారు ఇతర సమస్యలను కూడా తమ నవలల కథా వస్తువుగా ఎన్నుకొన్నారు - గ్రహించటంలో ఉన్న విశేషాన్ని రెండు పక్షాల నుంచి పరిశీలించాలి - ఒకటి రచయిత్రుల వైపునుంచి రెండు పాఠకుల వైపునుంచి.

రచయిత్రులకు విద్యా విజ్ఞానాలు కొరవడినందు వల్లనే కుటుంబ సమస్యలను తమ నవలల ఇతివృత్తంగా స్వీక

ఇస్తున్నారన్నది పరిశీలించవలదు. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారే 'స్త్రీలను అనుసరించే నేను నేర్చుకున్నాను తెలుగు భాష. ప్రయోగ విజ్ఞానం కూడా స్త్రీలవల్లనే నాకు అలవడింది'[18] అన్నారంటే స్త్రీలను తక్కువగా అంచనా వేయటం సబబు కాదు. అంతేకాక,

> 'తన సమస్యల గురించి ఆలోచించుకోగల
> శక్తి యువతరానికి ఇప్పుడు స్త్రీలలో
> చాలా పెరిగింది. దీని ఫలితాలలో ఒకటి
> స్త్రీలు కలం పట్టటం'[19]

రెండో అభిప్రాయమే బాగుంది. సమాజంలో మనుష్యులంతా ఉమ్మడిగా ఎదుర్కొనే సమస్యలువేరు; స్త్రీలు ప్రత్యేకంగా ఎదుర్కొంటున్న సమస్యలు వేరు. స్త్రీల సమస్యలు పురుషులకు అవగాహన కావటం చాలా కష్టం. అట్లా అవగాహన చేసుకున్న వారు చాలా కొద్దిమంది.

> 'ఆనాడు స్త్రీలు ఎదుర్కొనే సమస్యలు
> బహుముఖంగా ఉన్నాయి. తన
> బలహీనత, తన అసహాయత, తన అందం

ఇన్ని అపోహలకు హేతువులవుతున్నాయి. సంప్రదాయపు కుటుంబ చట్రంలో అందరికన్నా నలిగిపోతున్నవారు స్త్రీలు. సమాజంలోని బాధ పైన పురుషుడు ఆమెకు కల్పించే సమస్యలు తక్కువేమీ కావు. మధ్యతరగతి కుటుంబాలలో విచిత్ర భావం మరింతగా కనబడుతుంది. దీని ఫలితమే ఈ నవలలు[20] అన్న కోడూరి శ్రీరామమూర్తిగారి మాటలు అక్షరాలా నిజం.

అసలు సంగతేమంటే విద్యావంతురాలైనా, ఆర్థికంగా స్వతంత్ర ప్రతిపత్తి సంపాదించినా, రాజకీయంగా ఓటుహక్కు ఉన్నా స్త్రీకి విముక్తి కలగలేదన్నది ప్రతిరోజు మనకు వినిపించే వరకట్నాల చావులే ఋజువు చేస్తున్నాయి. విద్యావంతురాలైనా, ఉద్యోగినియైనా ఆడపిల్ల డబ్బుపోసి వరుణ్ణి కొనుక్కోవాల్సిరావటం, ఆతరవాత కూడా అతడి అడుగులకు మడుగులొత్తుతూ అటు వంటింటి పనీ సంసార బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇటు ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తూ

సతమతం కావటం స్త్రీకి విముక్తి కలగలేదనే సత్యాన్ని చాటి చెప్తున్నాయి. రాజకీయ ఆర్థిక పరమైన మార్పులు సాంఘిక సంబంధాలలో కూడా అప్రయత్నంగానే మార్పులు తీసుకొనివస్తాయన్న ఆశ అడియాసగా మిగిలిపోయింది. ఆత్మానుభవంతో స్త్రీలు ఈ మహత్తరమైన సత్యాన్ని గ్రహించారు. సంఘ సంబంధాలు సాంస్కృతిక అంశాలను బట్టి ఉంటాయే గాని ఆర్థిక వ్యవస్థలను బట్టి కాదనేది - మార్క్సిస్టు సిద్ధాంతం కాదన్నా సరే - మనకళ్లముందు కనిపిస్తున్న సత్యం.

'ఇది పురుషాధికారం పట్టం గట్టుకున్న
ప్రపంచం. స్త్రీని తనతో సమానంగా చూడగల
దృష్టి పురుషుని కింకా పట్టుపడలేదు' అంటే కాదనే ధైర్యం ఎంతమందికి ఉంటుంది! పురుషుడికి సాంఘిక సంబంధాలు అడ్డంకి కాదు. భర్తగా, తండ్రిగా కుటుంబంలో పురుషునిదే అధికార స్థానం. శ్రీ అరవిందులవంటి తత్వవేత్త కూడా పురుషుడు స్త్రీని తన సొంత ఆస్తిగా భావిస్తున్నాడని వ్రాయటం స్త్రీ ఎదుర్కొంటున్న

నిస్సహాయ పరిస్థితి ఎటువంటిదో బోధపడుతుంది. శ్రీ అరవిందుల మాటలివి.

> 'We have to travel altogether away from the old notion of the right of property of man in man which still lurks in the human mind where it does not possess it. The track of this notion is all over our past, the right of property of the father over the child, of the man over the woman, of the ruler or the ruling class or powers over the ruled, of the State over the individual.'[22]

మనిషిని మనిషే ఆస్తిగా పరిగణించే పరిస్థితులలో స్త్రీకి సంఘంలో లభించే స్థానం ఎటువంటిదో వేరే చెప్పవలసిన అవసరం లేదు.

సాంఘికంగా అధికార సాధనాలున్న పురుషుడు. ఎదురాడనివి అధికత దానికే యసమస్యలు. అతని పురోభివృద్ధికి అవే ఆటంకాలు కాబట్టి అతని దృష్టి అంతా వాటి మీదనే లక్ష్యం అయి ఉంటుంది. కుటుంబం గృహ వాతావరణం, వివాహం మొదలైన సాంఘిక వ్యవస్థలూ, ఆచారాలు సాంప్రదాయాలూ అతని పక్షానే ఉన్నాయి. స్త్రీని సౌందర్య దేవతగా, ప్రేమమూర్తిగా, మాతృదేవతగా పొగడ్తలతో ముంచెత్తినంత మాత్రాన స్త్రీని తనతో సమానంగా అంగీకరించినట్లు కాదు. బెర్ట్రాండ్ రస్సెల్ అన్నారిలా:

'మనుష్యులకు ఒక విచిత్రమైన మనస్తత్వం ఉంది. అదేమిటంటే తాము బలంగా అణగద్రొక్కిన వ్యక్తుల వున్న మంచి తనాన్ని మెచ్చుకోవడం. చాలా దేశాలలో ప్రజలు కన్న స్త్రీలను చాలా అణచిపెట్టారు. స్త్రీని సౌందర్యాధిదేవత అంటారు. ఆధ్యాత్మిక దృక్పథంలో ఆమెదే ముందుస్థానం అని అంటారు. తల్లిగా భార్యగా ఆమెస్థానం అనుపమమైనది అంటారు.

> ఉన్నత కుటుంబాలలోని, స్వామినీలు ఉంటారు.
> ఇంతా చేసి మీకు ప్రముఖుల [illegible] తరువాత
> పేర్లు ఇస్తాం. మీకు [illegible] ఇవ్వం
> అని అంటాం. ఇది ఎలాంటిదంటే, [illegible]
> దగ్గర [illegible] భూమి [illegible]
> అటు విశేషమైన స్త్రీత్వం ఎంతో గొప్పది అని
> సాక్షరతం ఉంటుంది."[23]

ఈ అంశాన్ని గురించి చర్చను ముగించే ముందు ఇదే విషయంలో నవలా రచయిత(త్రి) వర్జీనియా వుల్ఫ్ అన్న మాటలను ఉదహరించక తప్పదు

> " — Imaginatively she is of the highest importance, practically she is completely insignificant. She pervades poetry from cover to cover – she is all but absent from history. She dominates the lives of kings

and conquerors in fiction – in fact she was slave of any boy whose parents forced a ring upon her finger. Some of the most inspired words, some of the most profound thoughts in literature fall from her lips. In real life she could hardly read, could scarcely spell, and was the property of her husband."[24]

ఈ వాక్యాలు నిజజీవితంలో స్త్రీ కి ఉన్న విలువ ఎటువంటిదో నిర్మొహమాటంగా కుండబద్దలుకొట్టి నట్లు చెప్తున్నాయి. పాశ్చాత్య దేశాల సంపర్కం మూలంగా మనం స్త్రీకున్న ఔన్నత్య సూచనల మాటెలాఉన్నా, భారతీయ సాంప్రదాయం సంఘంలో స్త్రీకి ఇచ్చిన నిర్దిష్టమైన గౌరవం కూడా ఆధునిక సమాజంలో అంతరించి పోయింది.

స్త్రీలకు స్వాతంత్ర్యం తమకు ఉన్నదైనా గుర్తింపు చాలా తక్కువ. అధికార రాజకీయ పరంగా ఎన్ని మార్పులు వచ్చినా సంఘంలో తమకు పురుషులతో సమానమైన స్థానం రాదని వారు గుర్తించారు. కుటుంబ సంబంధాలలో, వివాహవ్యవస్థలో మార్పుల కోసం ప్రత్యేకమైన కృషి అవసరమని స్త్రీలు తమ హక్కుల కోసం పోరాడటమే దీనికి మార్గమని నిర్ణయించుకొన్నారు. స్త్రీలకు పురుషులకన్న అంతర్బుద్ధి (Intuition) అధికంగా ఉంటుంది. మనస్తత్వ శాస్త్రవేత్తల అభిప్రాయం కూడా దీన్ని బలపరుస్తున్నది. ఒక ప్రఖ్యాత మనస్తత్వవేత్త ఇలా అంటున్నారు:

> This oneness this being 'in' and not only 'with' things enables women to 'know' things, understand things intimately and living, by what one usually calls intuition certainly not by reason or intellect but partaking of their existence. Hence women are so often

Sure when much more intelligent men hesitate, are right in a simple and humble way where far superior men go helplessly astray'.[25]

ఎంతో తెలివితేటలు మేధాశక్తి ఉన్న పురుషులు తటపటాయిస్తుంటే విషయాలలో తప్పుదోవ పట్టే విషయాలలో కూడ జ్ఞానం మేధాశక్తి అంతగా లేని స్త్రీలు తమకు సహజంగా సంక్రమించిన అంతర్బుద్ధి సహాయంతో నిశ్చితమైన అవగాహన వ్యక్తపరచగలరు అని పై వాక్యాల సారాంశం. ఈ పరిజ్ఞానం వల్లనే ఉమ్మడి సమస్యలు పరిష్కారమైనంత మాత్రాన తమ సమస్యలు పరిష్కారం కావని వారు గుర్తించారు. జన సంఖ్యలో దాదాపు సగం ఉన్న స్త్రీల సమస్యలు తీరనప్పుడు ఆర్థిక రాజకీయ పరిణామాలవల్ల సమాజం మాత్రం ఏవిధంగా మెరుగవుతుంది అని పురుషులు కూడ ఆలోచించ వలసి వస్తుంది. స్త్రీ మనుగడకు ఉపద్రవంగా పరిగణించిన సమస్యలు కుమార్తెగా, ఇల్లాలిగా, తల్లిగా ఆమె ఎదుర్కొంటున్న సమస్యలు. వివాహం

స్త్రీ జీవితంలో ఒక పెద్ద మలుపు తీసుకొనివస్తుంది. కూతురుగా ఉన్న వ్యక్తి హఠాత్తుగా కోడలుగా మారిపోతుంది. ఈ మార్పుతోనే ఆమె జీవితం స్వర్గం అవుతుందో నరకం అవుతుందో తేలిపోయే దశ సంప్రాప్తిస్తుంది. సర్వసామాన్యంగా వివాహం ఆమె వ్యక్తిత్వాన్ని అణగదొక్కి ఆమెను బానిసగా మార్చివేస్తూ ఉంటుంది. అవివాహితలై స్వతంత్రంగా జీవించదల్చుకునే స్త్రీలకు సామాజిక వాతావరణం ఏ మాత్రము అనుకూలంగా ఉండటంలేదు. ఇక ఉద్యోగినులైన స్త్రీలకు ఎదురవుతున్న సమస్యలు ఎన్నో ఉన్నాయి. అడుగడుగునా స్త్రీ తాను స్త్రీ కావటం మూలంగానే ఎన్నో ఇబ్బందులకు గురికావటం తప్పటం లేదు.

కొంతవరకు ఈ సమస్య ఆధునిక ప్రపంచానికే ఎక్కువగా చెందినదని సాంప్రదాయసిద్ధంగా వ్యవహరిస్తున్న సమాజాలలో వివాహం సామరస్యంతో కూడి ఉంటున్నదని శాస్త్రవేత్తలు కొంతమంది అభిప్రాయపడుతున్నారు. వారి అభిప్రాయం పూర్తిగా యదార్థం కాకపోయినా దానిలో కొంత సత్యం లేకపోలేదు. వారి ఉద్దేశంలో

The crisis of marriage which is supposed to exist in these days is not a crisis of marriage as such but only the effect of a far more general crisis, which consists in disintegration of the concept of humanity, in a deterioration of the genuine national spirit into militant nationalism and in a cooling-off of religious fervour'.[26]

ఓంటాక్ ప్రకారం,

Life as a whole and marriage in particular were felt as moral and super-individual tasks. The sense of resting in the security of a higher will and of fulfilling the duties rooted in a tradition of a thousand year old, humbly accepted, made these

## Marriages Joyous and Safe'[27]

మానవత్వం, జాతీయతాభావం, మత సంబంధమైన ఉత్సాహం సామాజిక సామరస్యతకు పునాదులిస్తాయి. ఈ మూడూ క్షీణించిపోవడంతోనే ఒక సాధారణ సంక్షోభ స్థితి ఏర్పడింది. వివాహ వ్యవస్థలో కనబడుతున్న సంక్షోభం ఈ సాధారణ సంక్షోభంలో భాగం. ఇవి వైఫల్యాలు సూచిస్తున్నవి. అంతే గాక వివాహ వ్యవస్థలో భద్రతాభావం సంతోషం లోపించాయని కూడా వైఫల్యాల వల్ల స్పష్టపడుతున్నది. ఈనాటి ఆధునిక రాజకీయ వికాసం ఎంత వృద్ధి చెందినప్పటికీ వివాహ బంధానికి భద్రతను చేకూర్చక పోగా ఆ బంధం స్త్రీ వ్యక్తిత్వాన్ని హరించి పురుషాహంకారానికి బానిసను చేస్తున్నది. భార్యను సహధర్మచారిణిగా, ధర్మపత్నిగా పరిగణించి గౌరవించవలసిందిగా చేసే దిశ నేటి సమాజంలో లేకుండా పోయింది. పరస్పర అవసరాలు తీర్చుకునే ఒక ఏర్పాటుగా మాత్రమే వివాహవ్యవస్థ మిగిలిపోవడంతో సాంఘికంగా అధికారసాధనంలో ఉన్న పురుషుడి అవసరాలకు ప్రాధాన్యత లభించింది. స్త్రీల ఆశలు ఆకాంక్షలు ఆశయాలు వెనక్కి నెట్టివేయబడుతున్నాయి. ఈ సత్యాన్ని

గ్రహించని రచయిత్రులు సమాజంలో స్త్రీకి ఉన్న స్థానాన్ని కూడా ఏకపక్షంగా అర్థంచేసి దానినే తమ నవలల్లో స్త్రీ స్వాతంత్ర్యాన్ని విశదీకరిస్తున్నారు.

ఇక్కడ గమనించవలసిన మరొక విశేషం ఉన్నది. స్త్రీలు సామాజికంగా ఎదుర్కొనే సమస్యలు పరిష్కారం అయితే లాభపడేది స్త్రీలు మాత్రమే కాదు. సమాజం సాంతం బాగుపడుతుంది. సామాజిక సంబంధాలు కొత్త పునాదుల మీద పునర్నిర్మాణం అవుతాయి. తాము సంపాదించిన సాంఘిక వ్యక్తిత్వం పూర్తిగా వికాసం చెందే విధంగా వివాహ వ్యవస్థలో మార్పులు వస్తాయి. అటువంటి మార్పులవైపు నేటి సమాజం పురోగమిస్తున్నది. కొత్త విలువల మీద కొత్త పునాదుల మీద సమాజ జీవితం పునఃప్రతిష్ఠితం కాబోతున్నది. రచయిత్రులలో వెల్లివిరుస్తున్న ఈ చైతన్యం రాబోయే నవ సమాజానికి ఆహ్వానం పలుకుతున్నది. కొత్త విలువలు ఇంకా స్పష్టంగా రూపం ధరించక పోయినా వాటి కోసం తీవ్రమైన అన్వేషణ ప్రారంభం అయింది. ఈ అన్వేషణ జరిపే అర్హత స్త్రీలకు మాత్రమే ఉన్నది. వారిలో ఎందుకు అవసరమయ్యే

స్ఫూర్తికీ, స్త్రీ స్వేచ్ఛకీ, ఉద్యమానికి కదలిక కలిగించారని ముందుకు నడిపించ వలసిన బాధ్యత రచయిత్రుల మీద ఉన్నది. ఎంతమంది హేళనచేసినా, ఆడవాళ్ళు ఒక చేత్తో పకోడీలు వేస్తూ మరో చేత్తో నవలలు రాస్తున్నారంటూ మొగవాళ్ళు వ్యంగ్యంగా విమర్శలు కురిపించినా రచయిత్రుల అభ్యుదయం ఆగదు. ఎందుకంటే అది ధృఢమైన సామాజిక యథార్థం మీద ఆధారపడి ఉండటమే కాక రాబోతున్న నవసమాజానికి మంగళహారతి వెలిగిస్తున్నది.

అయితే రచయిత్రులు తమ కర్తవ్యాన్ని జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా నిర్వహించకపోతే వారి ఉద్యమానికి విఘాతం రావచ్చు. ఈనాడు స్త్రీల హక్కులను గురించి ఆందోళనపడుతూ వారి పక్షాన నిలబడి పోరాటం సాగిస్తున్న రచయిత్రులు కొంతమంది ఆధునికతా భావాన్ని పెంపొందించి పురుషులను దుర్భాషలాడి దూషించటమే పనిగా పెట్టుకున్నారు. పాశ్చాత్య దేశాలలో ఆమధ్య తలెత్తిన 'Womens' Lib' ఉద్యమంలాంటిదే ఇదీను. ఇది కోడూరి శ్రీరామమూర్తిగారు 'ఒన్నుల్లో విశృంఖలరూపం దాల్చిన స్త్రీ విమోచనోద్యమ ప్రభావం.'[28] భార్యాభర్తలమధ్య సంబంధం

మిల్లు ఉద్దేశ్యానికి కావలసింది మధ్య ప్రేమ సంబంధం ఉండటం కాదు.[29] ఈ సంబంధం పరస్పర స్త్రీ సమానత్వంతో కూడి ఉండి భార్యాభర్తల వ్యక్తిత్వ సంపూర్ణ వికాసానికి దోహదం చేసేదిగా ఉండాలి. ఈనాడు ఇలాంటి వాతావరణం లేనప్పుడు నిజమైనగాని మనం చేయవలసిన ప్రయత్నం ఈ వాతావరణాన్ని తిరిగి నెలకొల్పటానికే గాని శాశ్వతంగా దాన్ని విచ్ఛిన్నం చేయటానికి కాదు. తీవ్ర ఘర్షణతో కూడిన కసి, ద్వేషం, అయిన దానికీ కానిదానికీ పురుషులను అసహ్యపడటాలతో నిందించటం, వీటి వల్ల స్త్రీలకు జరిగే మేలు కన్నా కీడే ఎక్కువ. అని రచయిత్రులు గమనించటం అవసరం. వారి ఆవేదన అర్థవంతమైందే కాదు; వారి ఆగ్రహం కూడా సహజమే. అయితే ఆగ్రహావేశం వల్ల సమస్యలు పరిష్కారమవుతాయనిగాని దూషణ వల్ల మనసు తిరిగి పోయిగాని కరిగిపోయిగాని పురుషులు స్త్రీలకు సముచిత స్థానాన్ని కట్టబెడతారని గాని ఆశించటం బేలతనం తప్ప మరేమీ కాదు. పాతకాలం మారి కొత్త కాలం అవతరించబోతున్న ఈ సంధియుగంలో రచయిత్రులు నిర్మాణాత్మక వైఖరిని, విశ్లేషణా పూర్వకమైన సానుభూతిని, విశాల దృక్పథాన్ని అలవరచు

కోవటం ఎంతైనా అవసరం.

ఆత్మన్యూనతా ధోరణిని, నిరాశాత్మక దృష్టిని ప్రదర్శించే రెండు నవలలను తులనాత్మకంగా ఉదాహరణలుగా తీసుకోవచ్చు. మొదటిది సుప్రసిద్ధ రచయిత్రి ముప్పాళ్ల రంగనాయకమ్మగారి 'స్వీట్ హోం' నవల. రెండవది ద్వివేదుల విశాలాక్షిగారి 'మారిన విలువలు' నవల.

స్వీట్ హోంలో కథానాయిక విమలకు పురుషులను దూషించటం తప్ప స్త్రీల సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలను చూపించే అవసరం ఉన్నట్లనిపించదు. విమల ప్రయోగించే వాక్యాలకు మచ్చుతునక ఇది:

> 'ఓసీ స్త్రీ జాతీ, నీ మొగుడు ఎక్కడ నిలబడమంటే
> అక్కడ నిలబడు. అతని వెనకాలే పెంపుడు
> కుక్కలాగా తిరుగు. దయతో ఎంగిలి బొచ్చెల్ని
> వేస్తాడు తిను. కోపంతో కాలి దెబ్బ తింటూ
> పడి ఉండు.'[30]

భార్యపై ఎంత దయా లేని ఈ వాక్యాలవల్ల అర్థంకాదు. భార్య భర్తకు ఎదురుతిరిగి తన అధికారాన్ని భర్తమీద రుద్దటం పరిష్కారంగా భావిస్తున్నది. కాని ఇది

పరిహారంగా దాని(ని) పెంచటానికి ఆప్త ప్రయత్నం ప్రకటించలేదు.

శ్రీ ద్వివేదుల విశాలాక్షిగారి నవల 'మారిన విలువలు'. లో కట్టిన లేజుకే భార్యనిపెంచుకోవాలని తెలుసు(కు)న్నా కట్టిన పెళ్ళికొడుకుకు ఎదిరించిన జానకి అంటుంది:

'నేను ఇతన్ని పెళ్ళిచేసుకొన్నది నా పెద్దవాళ్ళ తిండికి
నా ఉద్యోగం చాకిరీ చేసి వాళ్ళుపెట్టే ఎంగిలిమెతుకులు
తినడానికి కాదు — ఆపాటి ఓర్పు ఉంటే, ఆపాటి
చాకిరీ చేస్తే పొట్ట నింపుకోగలను.' తల్లిదండ్రులతో అంటుంది

'నేను పుట్టాక పుట్టింటి దగ్గరే వుండటానికి
నేను మీ ఇంట పుట్టిన పాపానికి
మీరు నా పెళ్ళికొన్న దానిని అంతకన్నా'

వివాహితా జానకికి ఎంత తెగింపు ఉన్నదో గమనించాలి. విలువ కట్నం ఇచ్చి పెళ్ళి కట్టుకుంటే గాని స్త్రీ ఎంపిక వ్యక్తులు చూడరు. ఏమైనా: ఇప్పటి ఆమె లాంటి ఉండవలసిన అవసరం లేక పోవటమే అందుకు కారణం కావచ్చు. జానకి మాత్రం నిర్భయంగా తన దృష్టితో స్త్రీ స్వతంత్రంగా తన కాళ్ళ మీద

తానునిలబడాలనే పరిపూర్ణ మార్గాన్ని సూచిస్తున్నది. ఆమెకు తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలనే పట్టుదల తప్ప పురుషుల పట్ల ద్వేషాన్ని ప్రదర్శించాలనే తాపత్రయం లేదు. ఆత్మన్యూనతా లేదు, ఆత్మాధిక్యతా లేదు. ఆమెకు ఉన్నది ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానం. ఆత్మన్యూనత ఎంత ప్రమాదకరమో ఆత్మాధిక్యత కూడా అంతే ప్రమాదకరం. శరత్ బాబు రచించిన 'శేషప్రశ్న' లో కమల, మల్లిక పాత్రలను పరిశీలిస్తే ఈ దృక్పథాలలో తేడా స్పష్టంగా బోధపడుతుంది. మల్లిక ఆత్మన్యూనతా ప్రవృత్తికి కమల ఆత్మస్థైర్యానికి ప్రతినిధులుగా కనిపిస్తారు.

ఇంతవరకు జరిగిన చర్చవల్ల తేలిన అంశం, స్త్రీలు కుటుంబ సమస్యలను గృహ వాతావరణాన్ని తమ నవలల వస్తువుగా తీసుకోవటం వారికి సామాజిక అవగాహన ఉన్నదనటానికి నిదర్శనం గాని లేదనటానికి కాదు. వారు చేపట్టిన స్త్రీ విమోచన ధ్యేయం పురుషుల పట్ల ద్వేషాన్ని పెంచేదిగా కాక స్త్రీలకు సమాజంలో సముచిత స్థానాన్ని సంపాదించి పెట్టేదిగా ఉండాలి.

ఇంతవరకు రచయిత్రులు కుటుంబగాథలను వస్తువుగా

గ్రహించటానికి కారణాలను రచయిత్రుల పత్రాల్నుంచే పరిశీలించాము.
ఇప్పుడు పాత్రల పరిస్థితుల్నుంచి ఈ విషయాన్ని గమనించటం అవసరం.

రచయిత్రుల నవలలను విమర్శనా దృష్టితో పరిశీలిస్తే వారు మధ్యతరగతి మహిళనే ఎక్కువ చిత్రించారు ఇది జగద్విదితం. పరిశ్రమల స్థాపన గ్రామాలలో కుటీర పరిశ్రమలని నాశనం చేసి పరిశ్రమలు పట్టణాలకు తరలిపోవటం జరిగింది. అంతవరకు ఉత్పత్తిలో పాలుపంచుకుంటున్న స్త్రీలకు ఆ అవకాశం లేకుండాపోవటమే గాక వారు ఇంటిపట్టున ఉండిపోవలసిన అవసరం ఏర్పడింది. పారిశ్రామికీకరణ వల్ల పెంపొందిన సాంకేతిక విజ్ఞానం ఫలితాలు కలిగినా వారు ఉద్యోగావకాశాల్నుంచి చేజిక్కించుకోలేకపోయారు, ఇంటిపట్టున ఉండిపోయిన స్త్రీలు విద్యావిజ్ఞానాలకు దూరమై తమకు తెలియకుండానే పురుషునిపై ఆధారపడిన స్త్రీ స్వాతంత్ర్యతను కోల్పోయారు. ఈ మార్పు మూలంగా స్త్రీ పరిస్థితి

'Man standing forward to conquer new worlds, woman following wearily behind with a baby in her arms'[31] అని చెప్పబడింది.

భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం వల్లా, స్వాతంత్ర్యానంతరం స్త్రీ విద్యా వ్యాప్తికి అవకాశాలు రావటం వల్లా స్త్రీలు విద్యావంతులై వారికి జాగృతి కలిగింది. సమాజంలో తమ స్థానాన్ని వారు పరిశీలన చేసుకొని, ధనమే ప్రధానమైన విలువగా ఉన్న పారిశ్రామిక సమాజంలో తాము చేస్తున్న సేవకు విలువ లేదని గ్రహించారు. అందువల్ల వారూ ఉద్యోగాలలో ప్రవేశించి ఉత్పత్తిరంగంలో పురుషులతో పాటు సమాన బాధ్యతలు స్వీకరించాలని తహతహ లాడసాగారు. కాని వారిని అడుగు ముందుకు వేయనీయకుండా గృహం, కుటుంబం, వివాహం సంకెళ్లుగా బంధించి ఉంచటంతో నిరాశా నిస్పృహలకు లోనైనారు. వారి ఆవేదనలకు ఆకాంక్షలకు రూపకల్పన చేయగలిగిన సాహిత్యంకోసం ఉవ్విళ్లూరటం ప్రారంభించారు. అంతవరకు వచ్చిన సాహిత్యమంతా - దీనికి ఉపకారాలు లేకపోలేదు కాని అవి చాలా తక్కువ - స్త్రీని భార్యగా, తల్లిగా, కుటుంబినిగా చిత్రిస్తూ గృహిణిగా స్త్రీని గొప్ప చేస్తున్నదే కాని ఆమె పురుషునితో సమానంగా ఉత్పత్తిరంగంలో ప్రవేశించాలనే ఆశయానికి ప్రోత్సాహకరంగా లేవు. వారి మనోభావాలను ప్రతిబింబించి, వారు కోరుకొన్నవిధంగా

ముందుకు పోవటానికి ప్రస్తుతకాలే అవరోధాలను గుర్తించి తమ మనుగడను సిద్ధించే మార్గాన్ని సూచించే రచనల కోసం వారు పరితపించిపోసాగారు.

పురుష రచయితలు ఈ అవసరాన్ని తీర్చలేకపోయారు. వారి దృష్టి ఆర్థిక రాజకీయ మానవతా రంగాలకు విస్తరించిందే తప్ప సామాజిక సంబంధాలు స్త్రీలకు సంకెళ్ళుగా పరిగణించిన సంగతి వారికి పట్టలేదు. సోషలిజం, ప్రజాస్వామ్యం, సర్వ మానవ స్వాతంత్ర్యం మొదలైన ఆదర్శాలు నినాదాలు స్త్రీల వరకూ రాలేకపోయాయి. ప్రాచీన గ్రీకు దేశాలలో ప్రజాస్వామ్యం, బానిసతనం సమానంగా నడిచినట్లే నేటి సమాజంలో ఉన్నతోన్నతాదర్శాలు స్త్రీల సాంఘిక అసమానత్వం పక్కపక్కనే ఉంటున్నాయి. ఈ పరిస్థితుల్లో పురుష పుంగవులు రచించిన సాహిత్యం వల్ల అనేకవిధాలైన ఆగచాట్లకు లోనవుతున్న స్త్రీ లోకానికి ఊరట కలిగించలేదు.

స్త్రీల సమస్యలకే ప్రాధాన్యత నిస్తూ, పురుషుల కోపానికి నిరసనకు తిరస్కారానికి లోనవుతున్నా లెక్కచేయకుండా, రచయిత్రులు

వివాహం సంప్రదించుట వరకట్న సమస్య, పురుషాధిక్యత మొదలైనవాటితో విద్య ఉద్యోగాలు చేసే స్త్రీల ఇబ్బందులు, కుటుంబ భారాన్నంతా ఒంటి చేతి మీద నెట్టుకు రావలసిన పరిస్థితివల్ల కలిగే బాధలు, అత్తల ఆడబడుచులు పెట్టే ఆరళ్ళు, అనుక్షణం నిత్యజీవితంలో ఆడది ఎన్నో వింత అనుభవాలు. ఆమె వ్యక్తిత్వానికి ఈనాటికీ ఎక్కడైనా పరిగణన లేక పోవడం, లాంటి ఎన్నో సమస్యలు రచయిత్రుల నవలలకు ఇతివృత్తంగా రూపొందాయి. 'ఉదాహరణకు వి.వి.యస్. అచ్యుతవల్లి గారి నవల' ఇదేనా న్యాయం' కావాలని ఉద్యోగస్తురాలైన మాలతిని పెళ్లి చేసుకొన్న రాజనాథం మాలతి తల్లిదండ్రులను చూడవలసిన బాధ్యత కన్నా తన చెల్లెళ్లకు తాను పెళ్లి చేయవలసిన బాధ్యతను ఎక్కువగా భావించి ఆమెడబ్బును తాను వాడుకోవాలని చూస్తాడు. స్త్రీ ఉద్యోగస్తురాలైనా సరే సాంఘికంగా ఆమె మీద పెత్తనం భర్తదే అనిచెప్పటం ఈ నవల ఉద్దేశం. అలాగే బీనాదేవి గారి 'పుణ్యభూమి కళ్ళుతెరు' నవలలో సింహాచలం కొడుకుని చావబాదుతాడు. అప్పుడు రాజమ్మ అన్నమాటలు : 'అసలెన్నకు తెలుసా ఎందుకు కొట్టానో

.చేవిరెప్పిన కొడుకు మెతుకులకంటె స్త్రీవలే ఎక్కువ తన్నాయని అనిశి అర్థం చూసినావు... నీ కొడుకు ఆచారం కొడుకు పుట్టిందా అని ఎన్ని క్లి ఉండాలో నీకు తెలుసా? జవాబు నీకు తెల్దు. నాకు తెలుసు. మొదట అన్నాని పండక్కు తిన్నాడు. లక్ష్మమ్మ పిన్ని పెట్టితే తిన్నాడు. ఆ రెండు పెట్టినాది? మనకు తేడని ఎట్టినాది. పండగప్పుడు పిల్లాడు వస్తుండ కూడదని ఎట్టినాది".[32] రాజమ్మ నోటి మీదుగా దీనావి అనిపించక రే మాటలు మగవాడి బాధ్యతారహిత వర్తనాన్ని రాజమ్మ నిస్సహాయస్థితిని కళ్ళకు కట్టించాయి. నిత్యజీవితంలో ఇంత స్పష్టంగా కనిపించకపోయినా నాగరికత ముసుగులో ఈ బాధ్యతారాహిత్యం ఈ నిస్సహాయస్థితి మారు వేషాలతో మాయ మాటలతో చలామణీ అవుతూనే ఉన్నాయి.

ఈ విధంగా రచయిత్రులు స్త్రీల ఆవేదనలు ఆకాంక్షలు ప్రతిబింబిస్తూ రచనలు చేయటం వల్ల వారి రచనలు స్త్రీ పాఠకులను అమితంగా ఆకర్షించటంలో ఆశ్చర్యం లేదు. ఈ నవలలు కొంతవరకు వారిని నిద్ర నుండి లేపి కర్తవ్యోన్ముఖులను చేశాయంటే కాదనేవారుండరు.

స్త్రీల ఆవేదనలే కాక ఆకాంక్షలకు కూడా రచయిత్రుల నవలలు

పోటీ తత్వం ఏర్పడతాయి. స్త్రీ కేవలం పురుషునితో యుద్ధం చేయటానికే పురుషులను ద్వేషించటానికే ఆరాటపడుతున్నారనే వారి మనస్తత్వాన్ని విదేశీ కేవలం ప్రతీకార వాంఛ గానే అనుకోవటం తప్పు. కొంతమంది రచయిత్రులు ఈ అవగాహనతో స్త్రీ పురుషుల మధ్య వర్గ పోరాటాన్ని చిత్రిస్తున్నారు. స్త్రీ కోరుతున్నది పురుషుని అణగద్రొక్కి తాను ఆధిపత్యం పొందాలని కాదు. స్త్రీ పురుష ఇద్దరూ సహచరులుగా కలిసి ముందుకు సాగాలని తనకు పోటీగా ఇద్దరి బాధ్యతలు కావాలని స్త్రీ వాంఛిస్తున్నది. దీనివల్ల స్త్రీ తనను పురుషతత్వము కూడ ఆవశ్యకతను ఒప్పుకుంటారు. స్త్రీ మనస్తత్వాన్ని గురించి పరిశోధన జరిపిన ఒక శాస్త్రవేత్త ఇలా అంటున్నారు:

> Women cannot live alone, they must belong to someone or something; this togetherness is their way of existing, and taken away from these contacts they wither like love-birds, isolated they feel

senseless and silly. Artificial contacts like those provided by any sort of occupation, may, but need not, be a temporary solace. They are certainly no remedy for this loneliness"[33]

స్త్రీకి ఒంటరితనం సంతృప్తి కలిగించదు. తాను ఎవరికో గాని దేనికో గాని చెంది ఉండాలని ఆమె కోరుతుంది. ఉద్యోగం తదితర వ్యాసంగాలు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగించవచ్చుగాని దానిని నివారించలేవు అని ఈ శాస్త్రవేత్త అభిప్రాయపడుతున్నాడు. అంటే స్త్రీ సహచర్యాన్ని ప్రేమను ఆకాంక్షిస్తుంది. మధుర ప్రణయానుభూతికి నోచుకోక ఆమె దృష్టిలో వికాసం ఉండదు. అందుచేతనే నేటి స్త్రీలు ప్రణయానుభూతి ప్రధానవస్తువుగా ఉన్న నవలలను కూడా అధికంగా ఆదరిస్తున్నారు. ఆ నవలలు వారి ఆకాంక్షలకు ప్రతిరూపాలుగా ఉంటున్నాయి.

ఇంతవరకు రచయిత్రుల నవలలు స్త్రీలకు అత్యంత ఆదరపాత్రాలు కావడానికి కారణాలు వివరించటం జరిగింది. తమ

హృదయావేదనకే గాక ఆకాంక్షలకు కూడా పంచే తమ సమగ్ర వ్యక్తిత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కారణంచేత రచయిత్రుల నవలలు స్త్రీలకు ప్రతిపాత్రం అవుతున్నాయి. సామాజికంగా స్త్రీలకు సముచిత స్థానం లభించే వరకు రచయిత్రులు స్త్రీల సమస్యల మీదనే ఎక్కువ శ్రద్ధ కనపరచటం జరుగుతుంది, జరగాలి.

## రచయిత్రుల నవలల వర్గీకరణ.

సామాజిక అవగాహనతో రచయిత్రులు వ్రాసిన నవలలన్నీ ఒకే తరగతికి చెందినవి కావు. ఆశయం ఒకటే అయినా వస్తువుల కూడా సారూప్యత ఉన్నా తాను ప్రతిపాదిస్తున్న లక్ష్యాన్ని సాధించటానికి రచయిత్రి సూచిస్తున్న విధానాన్ని బట్టి ఆ విషయంలో ఆమెకు ఉన్న దృక్పథాన్ని బట్టి నవలలను కొన్ని వర్గాలుగా విభజించటానికి అవకాశం ఉన్నది. ఈ విభజన వల్ల ఆయా నవలల్లో ప్రతిబింబించిన సామాజిక అవగాహన పొందిన విశిష్ట రూపాన్ని గ్రహించేందుకు వీలు కలుగుతుంది.

సాధారణంగా నవలలు ప్రధానంగా ఉన్న ఇతివృత్తాన్ని బట్టి

నవలల్ని విభజించటం కష్టం. కథ ప్రధానంగా ఉన్న నవలలు, పాత్ర చిత్రణ ప్రధానంగా ఉన్న నవలలు, చారిత్రక నవలలు, ఒక తరం సంస్కృతిని గురించిన నవలలు అనే విభజన పాఠకులకు ఉన్నది. ఇటీవలి కాలంలో జనాదరణ సాహిత్యం (Popular Literature) వ్యాప్తిలోకి వచ్చింది. ఇందులో అపరాధ పరిశోధక నవలలు, 'క్రైం' నవలలు ముఖ్యమైనవి. ఇలాంటి విభజన మన ప్రస్తుత ప్రయోజనానికి అంతగా సహకరించదు. సామాజిక అవగాహనతో వ్రాసిన నవలలను మాత్రమే పరిగణించటంవల్ల కథాకథన పాత్ర చిత్రణ నవలలు తప్పనిసరిగా మన పరిశీలన పరిధిలోకి రావు.

సామాజిక అవగాహన ఏదో ఒక విధంగా ద్యోతకం అవుతున్న రచయిత్రుల నవలల్ని స్థూలంగా ఆరు వర్గాలుగా విభజించ వచ్చు: అవి,

ఒకటి, వ్యక్తి సంస్కరణ ముఖ్యంగా భావించే ఆదర్శవాద నవలలు

రెండు, ప్రణయానికి ప్రాధాన్యత నిచ్చే ప్రేమగాథలు

మూడు, సమాజ సంస్కరణ గురించి ప్రస్తావించే సంస్కరణవాద నవలలు

నాలుగు. సాముహికసమస్యలను లేవనెత్తిన మార్క్సిస్టు వాద సామ్య వాద నవలలు

అయిదు. రాజకీయ సమస్యలను ప్రముఖంగా చిత్రించిన రాజకీయ నవలలు

ఆరు. కొత్త కొత్త ప్రయోగాలను అవలంబించిన ప్రయోగాత్మక నవలలు

ఈ రకమైన విభజన వల్ల ఆయా తరగతులకు చెందిన నవలలు తమ చుట్టూ ఉన్న జీవితాన్ని, సమాజాన్ని ఏ విధంగా అవగాహన చేసుకొన్నాయో, అవి గుర్తించిన సమస్యలు పరిష్కారాలు ఏమిటంటివో, వాటిలో ప్రదర్శితమైన దృక్పథం ఏమిటంటిదో వివరంగా, లోతుగా పరిశీలించటానికి వీలవుతుంది. ఆధునిక తెలుగు రచయితల నవలల్లో ప్రతిఫలించిన సామాజిక అవగాహనను సమగ్రంగా వర్ణించటం సాధ్యపడుతుంది. ఈ వర్గీకరణ పరిశీలనా సౌలభ్యం కోసమే చేసిందితప్ప ఒక వర్గానికి చెందిన నవలలు మరొక వర్గానికి చెందిన లక్షణాలు బొత్తిగా లేవని చెప్పటానికి వీలు లేదు. ఆయా నవలల్లో

ప్రముఖంగా కనిపిస్తున్న లక్షణాలను బట్టి వాటిని విభజించటం జరిగింది. సామాజిక ఉద్యమాలలో వచ్చిన విభిన్న శైలీ ధోరణులను అధ్యయనం చేయటమే ఈ వర్గీకరణ ప్రధానోద్దేశం.

ఆదర్శవాద నవలలు

సర్వసాధారణంగా ఆదర్శవాదం అంటే బాహ్య దృశ్య జగత్తు కన్నా వేరుగా ప్రాధాన్యం ఉన్నదనే విశ్వాసం. విశ్వానికి ఒక అర్థము ప్రయోజనము ఉన్నాయని ఈ సిద్ధాంతం నమ్ముతుంది. ఇందులోనూ అనేక శాఖలున్నాయి. ఆధునికులు చెప్పిన Personalism లేదా Personal Idealism - అంటే వ్యక్తి వాదం లేదా వ్యక్తి ఆదర్శవాదం. ఈ వాద సారాంశాన్ని తెలుసుకోవాలంటే ఈ క్రింద ఉదాహరించిన వాక్యాలు చాలవరకు తోడ్పడతాయి.

Reality is a system of personal selves; hence it is pluralistic. Personalities emphasize the reality and the worth of individual people, moral values and human freedom ... the proper goal

goal of life is a perfect society of selves who have achieved perfect personalities through struggle..... Since personality has greater value than anything else, society must be so organised as to give each person fullness of life and of opportunity"

ఈ వాక్యాలను జాగ్రత్తగా పరిశీలిస్తే వ్యక్తిత్వమే ముఖ్యమైనదని సమాజ వ్యవస్థ ప్రతి వ్యక్తికీ పూర్ణ జీవితాన్ని అవకాశాలను కల్పించాలని ఈ వాద సారాంశంగా బోధపడుతుంది. ఆదర్శాన్ని చెప్పని వ్యక్తివాదాలే కాబట్టి వ్యక్తిత్వ సాఫల్యత సామాజిక వ్యవస్థకు ధ్యేయం కావాలి. ప్రత్యేకంగా ఒక ఆదర్శానికి కట్టుబడక మన ప్రబోధించకపోయినా, వ్యక్తి వికాసానికీ వ్యక్తి పరిపూర్ణతకీ ప్రముఖ స్థానాన్ని కల్పించే వాదాలను ఆదర్శవాద వాదాలుగా ప్రవచించటం జరిగింది. వ్యక్తి తన సామర్థ్యాన్ని పెంపొందించుకోగలిగితే, పూర్ణ సంకల్పాన్ని కలిగి

ముందుకు సాగగలిగితే సమాజం అవరోధం కాదనే అభిప్రాయం ఈ నవలల్లో వ్యక్తం అవుతుంది. ఇటువంటి నవలలు సమాజంలో ఉన్న లోపాలను గ్రహిస్తాయి. అవి వ్యక్తికి ఎటువంటి బరువు సమస్యలు సృష్టిస్తున్నవో చెపుతాయి. అందుచేతనే వాటికి సామాజిక దృక్పథం ఉంటుంది. అయితే వ్యక్తి సమర్థుడు ఆదర్శవంతుడు అయిన వ్యక్తికి ఇవి అధిగమించరాని అవరోధాలుగా ఆదర్శవాద నవల భావించదు. విశ్వాసం, పట్టుదల, కృషి, నిజాయితీ మొదలైన నైతిక గుణాలకు ఈ నవల అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది.

ఇటువంటి నవలకు ఉదాహరణగా శ్రీమతి మాలతీ చందూర్ వ్రాసిన భూమిపుత్రి నవలను తీసుకోవచ్చు. సంగ్రహంగా ఈ నవలలో కథ ఇది.

కనకదుర్గ రామకృష్ణ మరదలు. పెదమేనమామ ఈశ్వరయ్య రామకృష్ణని బి.ఏ. చదివించి తన కూతురు సరస్వతి నిచ్చి పెండ్లిచేయాలనుకొంటాడు. కనకదుర్గ అక్కని పాడుచేసి కూతురిని దిక్కులేనిదానిని చేసి

కొట్టు మూశాడు. ఈశ్వరయ్య వాళ్ళ అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని వాళ్ళకు మిగిలిన ఇల్లుకూడా కాజేసి వాళ్ళని తన ఇంట్లో వంట పనులు ఇంటిపనులు నియమించాడు. రామకృష్ణకు దుర్గ అంటే ఇష్టం. ఇప్పుడు దుర్గకు తన భవిష్యత్తు ఏమిటి అనే ప్రశ్న ఎదురైంది. పరిస్థితులకు దాసోహం అనకుండా ఒకరోజు పొద్దున్నే రామకృష్ణ దగ్గరకు పోయి తన్ని ఒప్పించి స్నేహితుల సహాయంతో తన్ని పెండ్లాడుతుంది. రామకృష్ణ చదివే కాలేజీ ఆవరణలో పూరిగుడిసెలో ఉంటున్న లోకవరాణిని ఆశ్రయించి తనపై మనసు చూరగొని తన ఇంట్లో కాపురం పెడుతుంది. డైరెక్టర్ సంగీత రావుగారి అభిమానాన్ని సంపాదిస్తుంది. ప్రిన్సిపాల్ వెంకట్రావు దుర్గ ఆత్మనిష్ఠ పిల్లలతో ఎటువంటి మార్పుతో నగనివస్తుందో చూచి ముగ్ధుడవుతాడు. సంఘంలో ఉన్నతసామాజికంలో ఉన్నతులు

పోస్టువ్ డాక్టరు దుర్గ వ్యక్తిత్వంతో ఆకర్షించబడ
తాడు. బి.ఇడి పూర్తి చేసిన రామకృష్ణని దుర్గకి
లెక్చరర్ సంగీత రావు ఉద్యోగ ఇంటర్వ్యూకి పంపిస్తాడు.
అతనికి వ్యతిరేకంగా ఉన్న పరిస్థితులను తన వ్యక్తిత్వ
బలం చేత దుర్గ అనుకూలంగా మార్చుకోగలిగింది.

దుర్గ ఆత్మవిశ్వాసానికి మచ్చుతునక ఈ క్రింది సంభాషణ.

దుర్గ 'పెదనాన్నవాళ్ళు కాదంటే చదువుమాన్పించవచ్చేమోనని
నా మార్కులు ఫస్ట్ ఉండాలి'

రామకృష్ణ: 'పెళ్ళయితే వెంటనే చేసుకోవచ్చు. ఆతరువాత సమస్యలు!'

దుర్గ: 'నేను నాన్నను ఒప్పించుకుంటాను

రామకృష్ణ: ఇంత జరిగాక మీ మామయ్య నిన్ను పంపుతాడంటావా

దుర్గ: పంపడు చెప్పినా వినడు. మొదటి నుంచి నీ చదువు
మీద ఖర్చు చేసింది కక్కమని కూడా అడగవచ్చు.

రామకృష్ణ 'దుర్గా ఆతరువాత ఎలా?'

దుర్గ 'ఏదంతా నాకు వదిలేయమన్నానా? నాదగ్గర ఉన్న డబ్బులు

న్నాయి."

ఇక్కడ దుర్గ జీవితంలో వచ్చిన అనుకూల ప్రతికూల మార్పులకి దుర్గ వ్యక్తిత్వమే కారణం. ఏ ఆధారమూ లేని దుర్గ ఈ ప్రపంచంలో తనదంటూ ఒక స్థానం సంపాదించుకోవడానికి, మనిషిగా నిలదొక్కుకుని జీవితం గడపడానికి పడే తాపత్రయం. క్రమ ఆమె అభివృద్ధితో పాటు ఆమె చుట్టూ ఉన్న మనుషుల్లో కూడా మంచి మార్పు తీసుకొని వచ్చింది. తాను బాగుపడుతూ ఎందరినో బాగు చేసింది. వ్యక్తులు సామాజిక అవరోధాలను అధిగమించగలవని ప్రబోధిస్తున్న ఈ నవల ఆదర్శ వాద నవలలకు చక్కని ఉదాహరణ.

అలాగే మాలతీ చందూర్ మరో నవల 'రాగం-అనురాగం' విపరీత పరిస్థితులను ఎదిరించి పట్టుదలతో ఉన్నత స్థితికి చేరిన వ్యక్తులు రాముడు మహేశ్వరి అనే వారి గాథ. ఆమెవే రచనలు 'ఏమిటీ జీవితాలు' సుశీల వ్యక్తిత్వాన్ని; 'కలల వెలుగులో' పద్మలత నిష్కల్మష ప్రేమను చిత్రించాయి.

ఈ నవలల్లో సమాజంలోని అనేక సమస్యలని

లోని పాత్రను చిత్రించటం జరిగిందికాని ఆ వ్యక్తి సామర్థ్యానికి పరీక్షగా సూచించబడాయి. అంతేగాక సమాజంలో ఈ లోటు పాత్ర ఉండే కేవలం వ్యక్తులకు ఆత్మవిశ్వాసం వున్నపుడు ఉంటే సంఘపరిస్థితులతో నిమిత్తం లేకుండానే తమ జీవితాలను తాము కోరుకొన్న రీతిలో మలుచుకోవచ్చునని ఈ నవలలు మనకు అందిస్తున్న సందేశం. అందుకనే ఇవి ఆదర్శవాద నవలలు

## ప్రేమగాథలు

స్త్రీ పురుషుల మధ్య ప్రణయం కథావస్తువుగా వచ్చిన నవలలు చాలా ఉన్నాయి. అయితే ఇవి పూర్వకాల ప్రబంధాలలాగా నాయకా నాయకుల ప్రేమగీతాలకే పరిమితమైపోలేదు. ఈ తరగతికి చెందిన నవలలు ప్రేమలకు విఘాతం కల్పిస్తున్న సామాజిక పరిస్థితులను కూడా చర్చిస్తూ ఉంటాయి. అందువల్ల వీటిని పూర్తిగా ప్రేమగాథలుగా వర్ణించటానికి కొంత సందేహించవలసి వస్తుంది. అయినప్పటికీ ఈ కోవకు చెందిన నవలల్లో నాయిక అడ్డంకులన్నింటిని దాటి తాను ప్రేమించిన వానిని పెండ్లాడి తలదాచుకోవటంతో కథ ప్రేమాంతం

సుఖాంతం అవుతుంది. ఒకానొక ప్రసిద్ధ నవలలో చెప్పిన చివరి సన్నివేశం ఈ క్రింది విధంగా [illegible]:

ప్రీతి అతని గుండెల్లో తల దాచుకుంది.

'అంకుల్ 'ఏమన్నారో తెలుసా?' అంది

'ఏమన్నారు?'

'భార్యాభర్తల మధ్య అనురాగం గంగానదిలా ఉండాలట!

'పవిత్రమైన గంగానదిలో, ఎన్ని కల్మషాలు వచ్చినా దానికి వాటి మురికి ఎలా అంటదో, అలాగే కాపురంలో ఎన్ని కలతలు సమస్యలు, అపార్థాలు వచ్చినా, వాటంతట అవే కొట్టుకు పోవాలి తప్ప, అనురాగానికి మాలిన్యం అంటకూడదుట' భార్యాభర్తల మధ్య ఆ 'అనురాగ గంగ' ప్రవహిస్తుంటే ఇద్దరూ ఆ ప్రవాహానికి చెరొక ఒడ్డులవ్వాలట!"

ప్రీతి చెబుతుంటే శరత్ చంద్ర చేతులు మరింత దగ్గర అయి, ప్రీతిని ఇంకా గుండెలకి చేర్చుకొని నొక్కి పెట్టాయి.

"నిజం ప్రీతీ! నిజం! నిజంగా నిజంసుమా' అతని కంఠం

ఆర్తిగా ఆర్ద్రతతో పలికింది

ప్రీతికి ఆశ్చర్యంతో, ఉద్వేగమనస్సుతో ఒక

భావంతో బంధింపబడి నట్టుగా, తనకి "నేను"

అనే వునికి మర్చిపోయి అతనిలో విలీనం అయినట్టుగా

అనిపించింది."

ఈ నవలా కథా క్రమంలో ఈ మధుర ప్రేమకు ఎన్నో అపార్థపు తుఫానులు, అవాంతరాల భూకంపాలు, అడ్డంకుల అగ్నిజ్వాలా తారసిల్లుతాయి. అయినా ప్రీతి శరచ్చంద్రుల ప్రేమ గంగానదిలాగా, కల్మషాలన్నింటికీ కడిగివేసుకొని స్వచ్ఛంగా ప్రవహిస్తుంటూ కథ పవిత్ర ప్రేమకు విజయధ్వానం లందిస్తూ ముగుస్తుంది.

శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి 'అగ్నిగంగ' నవలను ప్రేమగాథలకు ప్రతినిధిగా తీసుకోవచ్చు. ఈ నవలలో కథ సంగ్రహంగా ఇది.

మహీధరరావుగారి గారాలకూతురు ప్రీతి తనతండ్రి

స్నేహితుడు లాయర్ ప్రకాశ్ దగ్గర ఉద్యోగం ఉ
శరత్ ను ప్రేమిస్తుంది. అతడూ శ్రీలతని ప్రేమిస్తాడు.
ఇంతకుముందే శ్రీలత వివాహితుడ్ని ప్రేమించి అతడు
మోసగాడని బయట పడటంతో ఆమె ప్రేమకు
స్వస్తి చెబుతుంది. శరత్ తండ్రి జగన్నాథం
దుర్మార్గుడు హంతకుడు. శ్రీలత కలవారి
అమ్మాయి అని తెలిసి తాను హంతకుడన్న
విషయం శ్రీలతకి చెబుతానని ఆగకుండా
ఉండాలంటే తనకు డబ్బివ్వాలని జగన్నాథం
బెదిరిస్తాడు. చివరకు ఎన్నంతపన్నిచేసి శ్రీలతకి
శరత్ మీద అసహ్యం పుట్టేటట్లు చేస్తాడు.
శ్రీలత తనను ఉపేక్షించుకుంటుంగా శరత్
శ్రీలతకి తెలియకుండానే ఆమె ఆస్తి స్వాధీనపరాల
చక్రం తిప్పే దాయాదుల పన్నాగంనుంచి ఆమె
ఆస్తిని కాపాడతాడు. తనతో సహకరించటం

లేదన్న ఆగ్రహంతో జగన్నాథం జీవితం
శరత్ కారుకి కుదిరిన సందువల్ల శరత్ కు
దెబ్బలు తగిలాయి గాని జగన్నాథం చనిపోయాడు.
ప్రీతి నిజం తెలుసుకొని తండ్రి హంతకుడని శరత్
వుంది తనకి చెప్పక పోవటంలో వేరే దురు
దేశమూ లేదని గ్రహిస్తుంది. చివరికి వారిద్దరి
సమాగమంతో కథ ప్రేమ కథగా ముగుస్తుంది.

ఇందులో ఉపకథగా వసంత, మహీధరరావు కోడలను అత్త మొగుడూ కట్నం తేలేదని కిరసనాయిలు పోసి నిప్పంటించి చంపేసిన వృత్తాంతం ఉన్నది. అయినా ప్రధాన ఇతివృత్తం ప్రీతి శరత్‌ల ప్రేమ వృత్తాంతమే కనుక ఇది స్త్రీ సమస్యా నవల అనటంలో ఔచిత్యమేమీ లేదు. లోగడ చెప్పినట్లు స్త్రీల హృదయావేదనను గాక ఆకాంక్షను ప్రతి బింబిస్తున్న నవలగా 'అనురాగ గంగ'ను పరిగణించాలి. పరస్పర ప్రేమతో కూడిన దాంపత్యజీవితం ఎన్ని ఒడిదుడుకులైనా తట్టుకొని నిలబడగలదని సచ్ఛీలమైన ప్రణయమే స్త్రీ పురుషుల మధ్య

బంధించాలని, ఆస్తిపాస్తులూ అంతస్తులూ దానికి విఘాతం కాబ కూడదని చెప్పే ఈ నవల సామాజిక దృక్పథాన్ని వెల్లడి చేస్తున్నది. సరియైన సమాజంలో భార్యాభర్తల సంబంధాలు అనురాగపు పునాది మీద నిలబడాలని ప్రబోధిస్తూ ఈ నవల సామాజిక దృక్పథాన్ని వెలువరిస్తున్నది. ఆమె దేవరాజ నవల ~~[illegible]~~ 'నీరాజనం' మేనక హరికృష్ణల ప్రేమ వృత్తాంతాన్ని వర్ణించింది.

## సంస్కరణవాద నవలలు

సమాజంలో ఉన్న అనేక దురాచారాలనీ దుష్ట సంప్రదాయాలనీ చూపిస్తూ వాటిని నిర్మూలించాలని ధ్యేయంతో వ్రాసిన నవలలు సంస్కరణ వాద నవలలు అవుతాయి. మానవ ప్రవృత్తిలోని మంచి కన్న చెడుకే అధికంగా ఈ కోవకు చెందిన నవలలు ప్రదర్శిస్తూ ఉంటాయి. చెడు కూడా ప్రపంచ అస్తిత్వంలో భాగమే అని తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ విల్లర్ ఇలా అంటారు:

> I posit no metaphysical force of evil
> which totally possesses certain individuals

nor do I deny that given infinite wisdom and patience and knowledge any human being can be saved from himself. I believe merely that, from whatever cause, a dedication to evil, not mistaking it for good, but knowing it as evil, and loving it as evil, is possible in human beings who appear agreeable and normal."

చెడు అని తెలిసి కూడా, చెడునే ప్రేమిస్తూ చెడుకే అంకితమై ఉండటం చాలా మామూలుగా అందరికీ సమ్మతంగా కనిపించే వాళ్లలో కూడా సాధ్యమే అని మిల్లర్ భావిస్తున్నాడు. అంటే, వివేకం, ఓర్పు, జ్ఞానం అపారంగా ఉన్నప్పుడు ఏ మనుష్యుడైనా తనను తాను రక్షించుకోగలడు అనికూడా అతడు అంటున్నాడు. సంఘంలో జరుగుతున్న అన్యాయాలను చూస్తుంటే, మనిషిని మనిషి పీడుతున్న చిత్రహింసని గమనిస్తుంటే

ఇది నిజమే అనిపిస్తుంది ఒకప్పటి బాల్యవివాహాలు, కన్యాశుల్కాలు వితంతువులను నిర్లక్ష్యంగా చూడటం, అంటరానితనం ఈనాటి వరకట్నాలు, స్త్రీలు అన్యాయానికి అనుమానాలకు గురికావటం, ఉద్యోగినులు పడుతున్న పాట్లు మొదలైన వాటిని చూస్తుంటే దుర్మార్గానికే తమ జీవితాలను అంకితం చేసిన వాళ్ళున్నారన్నమాట నిజమే అనిపిస్తుంది. ఇంతటి భయంకర రూపం దాల్చిన ఘోర దురాచారం 'సతి' సంగతి చెప్పనక్కరలేదు. రాజా రామమోహనరాయ్ నుంచి మహాత్మా గాంధీ వరకు ఎంతోమంది ఈ సాంఘిక దురాచారాలను నిర్మూలించటానికి ఎనలేని కృషి చేశారు. సాహిత్యం వారి ఈ ఉద్యమానికి ఎంతగానో తోడ్పడింది. రచయితలు కూడా ఈ దురాచారనిర్మూలనానికి నడుంకట్టి నవలా రచనద్వారా స్త్రీలోకంలో జాగృతిని కలిగించారు. ఎంతోమంది రచయిత్రులు ఎన్నో నవలలను ఈ విషయాన్ని గురించే వ్రాశారు. ముప్పాళ రంగనాయకమ్మ, వాసిరెడ్డి సీతాదేవి కావలిపాటి విజయలక్ష్మి, ద్వివేదుల విశాలాక్షి, [illegible], సి. ఆనందారామం, లత, మాలతీచందూర్ గార్లు ఈ రచయిత్రులలో పేరు పొందిన

కొనియాడింది. ఇటీవలి కాలంలో కొత్తగా రచనారంగంలో అడుగుపెట్టిన వారెందరో సాంఘిక దురాచార నిర్మూలనం ఇతివృత్తంగా ఉన్న నవలలు వ్రాస్తున్నారు.

ముప్పాళ రంగనాయకమ్మ గారి 'స్వీట్ హోమ్' నవల కేవలం సంస్కరణ దృష్టికి మాత్రమే పరిమితమైనది కాదు. భానుమతిని వివాహం చేసుకొన్న రాజశేఖరం దుర్వ్యసనాలలో పడి భార్యని బిడ్డని నిర్లక్ష్యం చేస్తూ ఆమె ఆత్మహత్యకు కారణం అవుతాడు. ఆవిధంగా భాను కలలన్నీ పేకమేడలై పోతాయి. ముందు మాటలో రచయిత్రి 'భాను వర్గ భేదాలు కలిగిన సమాజంలో స్త్రీగా పుట్టింది. పురుషాధిక్యత గల పక్షపాత సమాజంలో స్త్రీగా పుట్టింది' అని[38] ప్రధాన సమస్యను వర్గ సమాజానికి ముడిపెట్టినా ఈ నవలలో చర్చించింది స్త్రీ పురుషుల మధ్య ఉన్న అసమానతల సమస్యనే. పురుషుడు 'ఏ వెధవపని చేసినా చెల్లుబాటు కావటం పురుషుని దురహంకారానికి స్త్రీ బలికావటం ఇందులో కథావస్తువు

కావలిపాటి విజయలక్ష్మి గారి 'అపశృతులు' 'ఉద్యోగస్తురాలైన భార్య తన మీద అనుమానపడే భర్త వల్ల అనుభవించే ఇబ్బందులను బాధలను

చిత్రిస్తున్న నవల. శ్రీనివాసరావు తన భార్య రమ అందంతో మోజ్లో కట్టం
శాపమనుకొని' గా ఉండటం సరదాగా నవ్వుతూ ఉండటం నేర్పాడు. అతను
కాపాడుకోలేని తన అధికారానికి తలవంచి తలదించే భార్య. రమ
తనసమయం చూసి తన ఉద్యోగానికి రిజైన్ చేసి పట్నంలో వెళ్ళి వ్యాపారం
ప్రారంభించటమేగాక ఒక పట్నం అమ్మాయి శాంతను వివాహమాడతాడు.
ఆమెతో మూడో తనానికి పడలేదు. నోములూ వ్రతాలలో పడి తనను నిర్లక్ష్యం
చేస్తున్నదని బాధపడ్డాడు. రమకు పుట్టిన బిడ్డ తన బిడ్డ కాదని చెప్ప
నీచ స్థితికి వచ్చాడు. తరువాత రమకు మాత్రం రాధ శ్రీనివాసరావుకు హోటల్లో
తెలియకుండా కలిసి రాధ యాక్సిడెంట్ లో తన తల్లిరమ చనిపోయిన సంగతి
తనను విశ్వనాథ్ కి వేశ్యావృత్తిలో దించటానికి ప్రయత్నించిన సంగతి చెప్తు
తుంది. శ్రీనివాసరావు పశ్చాత్తాపంతో మనసు మార్చుకొని రాధను ఇంటికి
తీసుకొని వచ్చి మేనల్లుడికి ఇచ్చి పెండ్లి చేయటంతో కథ ముగుస్తుంది.
ఈ దేశ వారికి వివాహాలను నరక కూపాలుగా మార్చుతున్న భర్తల అమానుష
పిశాచాన్ని రచయిత్రి వర్ణించింది. గృహ వాతావరణాన్ని కలుషితం
చేసే ఈ దుష్ట మనః ప్రవృత్తికి మగవారు స్వస్తి చెప్పాలన్నది సందేశం. ఈ

నవల మారిపోతున్న నేటి సామాజిక పరిస్థితుల్లో ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలు ఎదుర్కొంటున్న ప్రతిబంధకాలను ప్రతిబింబిస్తున్నది.

౫. ఆనందారామం గారి 'తుఫాను' సమాజంలోని ఒడిదుడుకుల వల్ల సామాన్యుల సంసారాలు ఎలా విపత్తులకు లోనవుతున్నాయో విడమరచి చెప్తున్న కథ. కన్నవారి మనసారా ప్రేమించి ఆమెను పొందలేక, రాజకీయాలలో రాటుదేలిన మాధవయ్య పన్నిన పన్నాగాలకు తట్టుకోలేక ప్రాణాలు పోగొట్టుకున్న సీతారామరాజు; మూఢ సంప్రదాయాలకి అర్థంలేని ఆచారాలకీ విలువనిస్తూ మానవత్వ విలువలని పరిరక్షించని నైష్ఠిక కుటుంబానికి కోడలుగా వెళ్లి, అక్కడ ఇమడలేక ఇల్లు వదిలి వచ్చి, బెస్తగూడెంలో పాఠశాల నడిపి బెస్తవారిలో చైతన్యం తీసుకొని వచ్చి సాంఘికంగా భర్తను విడిచిపెట్టిన స్త్రీగా జీవితం కొనసాగించలేక సముద్రంలో దూకిన మాధవి ఈ నవలలో ప్రధానపాత్రలు. అటు పేదవాళ్లు పడే బాధలను ఇటు స్వతంత్రాభిప్రాయాలున్న స్త్రీలు అనుభవించే కష్టాలను కూడా ఈ నవల వర్ణించింది. మబ్బులు, చినుకులు, గాలివాన, తుఫాను అనే పేర్లు ఈ నవలలోని విభాగాలకు

రచయిత్రి చెప్పిన తీర్పు. చివరకు ఈ సామాజిక 'తుఫాను' కెరటాన్ని, సీతారాఘవుడిని, మాధవిని - అంటే పిల్లలందర్నీ తన పొట్టన పెట్టుకున్నది. ఈ నవలలో ఒక విశేషమేమంటే విప్లవ భావాలకు ప్రతీకయైన 'కుర్రోళ్ళు' చెప్పే విప్లవ భావాలను మాధవి పాత్ర ద్వారా రచయిత్రి తిరస్కరించటం.

ఈ వ్యవస్థ బాగుండదంటారు ఆ కుర్రాళ్ళు చేసిన ప్రశ్నకు
మాధవి ఇలా సమాధానం చెబుతుంది.

'అలా అనుకోలేదు... అన్యాయాలకి కారణం సిద్ధాంతాలలో
ఉన్న లోపం కాదు. సిద్ధాంతాలలోనే లోపం ఉన్నప్పుడు
ఆ సిద్ధాంతాల మీద తిరగబడి విప్లవం తేవాలి కానీ
లోపం ఆచరణలో ఉన్నప్పుడు రావలసింది సాయుధ
విప్లవం కాదు నైతిక విప్లవం'[39]

అంతేగాక మరొక చోట మాధవి విప్లవాన్ని గురించి అన్నమాటలు:

ఇంత మంది విప్లవం అని అరుస్తున్నా ఇంతవరకు
ఎక్కడెక్కడ ఏవో దాడులు తప్ప సంపూర్ణ విప్లవం

రావటంలేదెందుకని?.. సిద్ధాంతంలో 'ఉన్న నిర్దిష్టత ఆచరణలో

'ఉండటంలేదు. అదే ప్రధానలోపం'

ఈ నవల సమాజంలో ఉన్న సమస్యలని గుర్తిస్తున్నది. పరిష్కారాలని

నిస్సందేహంగా సూచిస్తున్నది. కాని దానికి మార్గం సాయుధ విప్లవం

కాదు, నైతిక విప్లవం అంటున్నది. సాయుధ విప్లవం నైతికం కాదనీ,

నైతిక విప్లవం సాయుధం కాదనీ సంఘర్షణ దృక్పథాన్ని ఈ నవల

ప్రతిబింబిస్తున్నది. సిద్ధాంతం ఆచరణలోకి ఎందుకు రాలేక

పోతున్నదో, అక్కడక్కడ జరుగుతున్న దాడులు సంపూర్ణ విప్లవంగా

రూపొందటానికి బాధ్యులెవరో రచయిత్రి కనుక్కోవటానికి ప్రయత్నం

చేయలేదు. సమాజంలో కనకం, సీతారాముడు, మాధవి వంటి

వ్యక్తులు ఏవిధంగా బతికిపోతున్నారో ఈ నవల విస్పష్టంగా వర్ణిం

చటమేగాక ఈ ఆధునిక సమాజంలో కూడా ఛాందస నమ్మకాలు ఆచారాలు

ఎలా కొనసాగుతున్నాయో ఎత్తిచూపించింది. మాధవి అన్న బసవరాజ్

కులాంతర వివాహం చేసుకున్నాడని మాధవిని ఆచారాల పేరుచేసిన

మహాలక్ష్మమ్మకు 'సైడింగ్'లో బయటిమీద భోజనం, వాకిట్లో పెళ్లియం

సాంప్రదాయ విరుద్ధంగా కనిపించలేదు. పెళ్ళివయసు దాటిన కుమార్తె మగపిల్లలతో తిరుగుతుంటే ఆచారం అడ్డురాలేదు – ఎందుకంటే ఎవరైనా కూతురిని ప్రేమించి ఏ వయసులో పెళ్ళి చేసుకొంటారనే ఆశ. కాని పూర్వ కాలపు పద్ధతులు మార్పుకొంటే తన ఆధిపత్యం తగ్గిపోతుందని పురోహితులకున్న భయం. పాతకాలంలో ఇమడలేక కొత్తదాన్ని పూర్తిగా ఒప్పుకోలేక తాము ఇరకాటంలో పడి ఇతరులను కూడా ఇరకాటంలో పెడుతున్న ఈనాటి సాంప్రదాయ పరుల 'హిపాక్రసీ' ని కూడా ఈ నవల బట్టబయలు చేసింది.

సంస్కరణ వాదానికి చెందిన నవలలు, ప్రతిభావంతులైన బహుళ సంఖ్యలో ఉండటం వల్ల ఆ వాదానికి చెందిన ముఖ్యమైన రచయిత్రులు వ్రాసిన మూడు నవలలను ఉదహరించటం జరిగింది. అనవరతం భర్తలు పెట్టే హింసలన్నీ భరిస్తూ నోరువిప్పలేని స్త్రీలు, ఉద్యోగిని ఐనా భర్త అవమానాలు అవమానాలను భరిస్తున్న స్త్రీలు, దురాగతాలకు దురాచారాలకు బలి అవుతున్న స్త్రీలు ఈ నవలలో ముఖ్యపాత్రలుగా కనిపిస్తారు. స్త్రీలు ఎదుర్కొంటున్న ఎన్నో చిక్కు సమస్యలను రచయిత్రులు చర్చించి

పరిష్కారాలు సూచించారు. ఈ రచయిత్రులకి ఉన్న సామాజిక అవగాహన ఈ నవలల ద్వారా వెల్లడి అవుతున్నది.

## సామ్యవాద నవలలు

ఈ కోవకి చెందిన నవలలు తీవ్ర వాద ధోరణిని అవలంబిస్తాయి. ఇదివరకే చెప్పుకున్నట్లు 'సామాజిక అవగాహన' అనే సామాజిక దృక్పథం సామాజిక స్పృహ రెండూ ఇమిడి ఉన్నాయి. సామాజిక సమస్యల పరిజ్ఞానం సామాజిక దృక్పథాన్ని తెలియజేస్తుంది. సామాజిక స్పృహ అన్నది కేవలం మార్క్సిస్టు సాహిత్య దృక్పథాన్ని మాత్రమే తెలిపే పదం. సమాజం ధనికులు శ్రామికులు, పీడకులు-పీడితులు అనే రెండు వర్గాల సంఘర్షణ అని ఈ రచయితా రచయిత్రులు పీడితులు పీడకుల చేతుల్లో అన్యాయానికి ఏ విధంగా గురి అవుతున్నారో చిత్రించి పీడితుల పక్షాన నిలవాలనీ ఈ సామాజిక స్పృహ బోధించే సిద్ధాంతం. ఈ రెండు వర్గాల సంఘర్షణకు పరిష్కారం వారి దృష్టిలో రాజీ గాని కేవలం సంస్కరణ గాని కాదు. సాయుధ పోరాటం ద్వారా పీడక వర్గాన్ని కూలద్రోసి పీడితులు అధికారాన్ని చేజిక్కించుకోవటం ఒక్కటే

ఈ ఉద్యమాలకే అక్రమాలకే ఎదురుగా. అంతేకాదు, ప్రజాపోరాటాల వల్ల సాహిత్యం కూడా కొత్తదనాన్ని పొందుతుందని కూడా వీరంటారు.

> ఆనాడు ఆంధ్రదేశంలో వచ్చిన తెలంగాణా
> పోరాటం, ఈనాడు సాగుతున్న శ్రీకాకుళం
> పోరాటాలు రచయితల్ని కేవలం ప్రభావితుల్ని
> చేయడమే కాకుండా, కొత్తరచయితల్ని సృష్టించు
> కొని క్రొత్తరకం సాహిత్యానికి తెరతీశాయి.
> తెలంగాణా పోరాటమే లేకపోతే గంగినేని
> "ఎర్రజెండాలు" రచించుండేవి కాదు!
> శ్రీకాకుళపోరాటమే లేకపోతే 'చాప' వంటి
> విప్లవకథలు వచ్చివుండేవి కావు. 'ఇప్పుడే వీస్తున్న'
> గాలి' వీస్తూ ఉండేది కాదు.'[40] అని వీరి సిద్ధాంతం.
> "మనకెంతో 'అవసరమైన'" విశిష్టమయిన 'విప్లవ'"
> కథలు రావాలి!"[41] అనికూడా వీరిచ్చే పిలుపు.

ఈవిధమైన సామాజిక స్పృహతో నవలలు రాసిన రచయిత్రులు చాలమంది

ఉన్నారు.

ఈ కోవకు చెందిన నవలల్లో వాసిరెడ్డి సీతాదేవి 'మరీచిక' ను ఉదహరించవచ్చు. సాయుధ ప్రజాపోరాటం ఒక్కటే పీడిత ప్రజల విముక్తి? మార్గం అని ప్రబోధిస్తూ ఈ నవల సాయుధ విప్లవం ప్రజాసమూహాన్ని ఆకర్షించలేక పోవటానికి కారణాలు వివరిస్తుంది. లక్ష్యసిద్ధి లేక పెడమార్గం పట్టిపోతున్న యువతరాన్ని కూడా ఈ నవల విమర్శించింది. ఈ నవలలో ఇద్దరు యువతుల జీవితాలని సమాంతరంగా చిత్రీకరించింది. వారు సంపన్న కుటుంబంలో పుట్టి పెరిగిన శబరి, మధ్యతరగతి కుటుంబానికి చెందిన ప్రతిభ. శబరి సంపన్నుల నాగరిక సమాజంలో కనిపించే పాశ్చాత్య జీవన శైలిని భరించలేక పోతుంది. 'నాటీ! బోర్! స్టుపిడ్, డిన్నర్లు పలకరింపులు, ఎవరి గొప్ప వాళ్ళు చెప్పుకోవటం - ఒకరిని గురించి మరొకరు పొగడటం - విస్కీ తాగి కూలిపోవటం - నవ్వు రాకపోయినా పెద్దగా నవ్వటం. ఒక క్షణం విశ్రాంతి లేదు సుఖం లేదు - అంతా నాటకీ - పాశ్చాత్యం'[42] అని బాధపడిపోతుంది. ఆమెకు కావలసింది ప్రేమ, కొత్త ప్రపంచం అద్భుత ప్రపంచం. విసుగుపుట్టి ఆమె ఇల్లు విడిచి పారిపోయి జానీ ని

హిప్పీల స్నేహంలో తానుకూడ హిప్పీగా మారిపోతుంది.

> 'ఈ కుళ్ళిన సమాజపు కంపు భరించలేక ఈ
> సమాజంలో ఇముడలేక సమాజంలో జరిగే
> అన్యాయాలకు అక్రమాలకు తట్టుకోలేక సమాజాన్ని
> ఎదిరించి నిలబడే శక్తిలేక దూరంగా పారిపోయి
> చెట్టూ పుట్టా పట్టుకుని తిరిగే వాళ్ళు హిప్పీస్'[43]

సామాజికమైన బాధ్యతలకు దూరమైన వీరి నిర్లిప్తతపైన అంతాన్ని పొందుతుంది. ఇక ప్రతిభ సత్యం అనే విప్లవకారునితో చేరి సాయుధ పోరాటంలో పాల్గొం టుంది. రాయుడు భూషయ్యల మీద దాడి జరిపిన దళాన్ని పోలీసులు ఎదురుకాల్పులు జరిపితే సత్యం గాయపడతాడు. అతని దళంలో ఉన్న ద్రోహులు కొందరు ముందే పోలీసులకు దాడి సమాచారాన్ని తెలియ జేస్తారు. ఆవిధంగా సత్యం సాగించిన సాయుధ పోరాటం కూడా విఫలం అవుతుంది. వీళ్ళు జరిపిన దాడిలో రాయుడు భూషయ్య మరణిస్తారు. రాయుడు తన 'పిలకపిల్ల ప్రేమలతే మనసు వృక్షం పడిపోదని' భూషయ్య తల 'ప్రజలు నా మాటల మత్తులో ఇన్నంతకాలం గింజలకోసం తిండికోసం నామీద

ఆధారపడినంతకాలం సమస్యలన్నీ అపరిష్కృతంగా ఉంటుంది. స్త్రీలను సొంత మార్పుతో విముక్తి కాదని ప్రజల సమష్టి పోరాటం వల్లే వ్యక్తి నిర్మూలనం వల్ల, వర్గ నిర్మూలన కాదని ఈ నవల ప్రతిపాదిస్తున్నది.

> 'వెళ్ళు! ఇక్కడ్నుంచి గ్రామం కు వెళ్ళు వెళ్ళిపోయి
> మంచి మనుష్యుల మధ్యకు వెళ్ళు. గ్రామాల్లో ఉన్న వాళ్ళ
> కులతత్వం కు వెళ్ళు. వాళ్ళూ ఒకే వర్గానికరు. వీరిత
> ప్రజలు విప్లవ చైతన్యాన్ని మేలుకొలుపు. వాళ్ళ నుండేల్లా
> విప్లవాగ్ని రగిలించు... ఆ అగ్నుల నుంచే వర్గపోరాటం
> పుట్టి విస్తుంది. ఆ వర్గ పోరాటమే సాయుధ పోరాటానికి
> నాంది అవుతుంది ... వర్గశత్రువులు ఆ విప్లవాగ్నిలో
> పడి మాడిపోయి నశించి పోతారు. ఈ దోపిడీ
> వ్యవస్థ అంతరిస్తుంది. సామ్యవాద సమాజంలో
> మనిషి మనిషిగా బతుకుతాడు. మనిషి మనీషి అవుతాడు' 44

అని సత్యం చేసిన ప్రబోధమే ఈ నవలా రచయిత ప్రదర్శించిన ఆదర్శం. ఈ తో పాటే వెంకటేశ శక్తివంత మైన నిర్మాణ లక్షణాలు కనిపిస్తాయి. అందులో

ముప్పాళ రంగనాయకమ్మ గారి 'జానకి విముక్తి' బీనాదేవి గారి 'పుణ్య భూమీ కళ్ళుతెరు' వాసిరెడ్డి సీతాదేవి గారి 'వెన్నెల మండుతోంది' వంటి ప్రముఖ నవలలున్నాయి. ఈ నవలలన్నీ సామాజిక స్పృహతో రాసిన నవలలకు విలువైన తార్కాణాలు

## రాజకీయ నవలలు

రాజకీయ సమస్యలని ప్రధాన కథావస్తువుగా తీసుకొని వ్రాసిన నవలలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. సమాజ పురోగతిలో రాజకీయాలకు ఉన్న ప్రాధాన్యతను కాదనటానికి వీలులేదు. ప్రభుత్వ పాలనలు కూడా వేరే నియంతృత్వ వ్యవస్థలో రచయితలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడిచేయటం సాధ్యంకాదు. అభిప్రాయ ప్రకటనా స్వేచ్ఛ ఉన్న రాజకీయ వ్యవస్థ రచయితల సృజనాత్మక శక్తులకు దోహదం చేస్తుంది. కాబట్టే నిరంకుశత్వానికి వ్యతిరేకంగా రచయితలు, కవులు కలంపట్టి సమరం సాగించిన దృష్టాంతాలు ప్రపంచ చరిత్రలో ఎన్నో కనిపిస్తాయి.

తెలుగు రచయిత్రులు కూడ రాజకీయ ప్రభావాలకు లోనై ఆనాటి రాజకీయాలను విమర్శనాత్మకంగా పరిశీలించసాగారు

నేటి రాజకీయ పోకడల పట్ల వారిలో సరైన సరళత్వ అసంతృప్తి
వ్యాపించి ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రజాసేవకు అంకితమై సమాజాన్ని ప్రగతి
పథంలో నడిపించవలసిన ప్రభుత్వాలు కుట్రలకు కుటిల తంత్రాలకు నిలయాలై
పదవీ కాంక్షకు అధికార దాహానికి పాల్పడుతున్నాయని వీరు ఆందోళన
పడుతున్నట్లు వీరి నవలలు తెలియజేస్తున్నాయి.

వాసిరెడ్డి సీతాదేవిగారి 'రాబందులు - రామచిలుకలు' చాల
వరకు నేటి రాజకీయాల వైఖరిని తెలియజేసింది. అదేవిధంగానే సి.
ఆనందారామం గారి 'మరో ముందడుగు' రాజకీయాలమూలంగా విద్యార్థుల
ఏవిధంగా చెడిపోతున్నది వివరించి చెప్పింది.

మరో ముందడుగు లో యాదవదేవ్ రాజకీయవాది. మయూరి తండ్రి
ప్రభాకర్ కూడా రాజకీయ వాదిఅయినా విశాల భావాలు కలవాడు. తన
కొడుకువల్ల మయూరికి అన్యాయం జరిగిందని తెలుసుకొని ఆమెను తన
కోడలుగా చేసుకొంటాడు. అంతకు ముందే యతీంద్ర మయూరిని ప్రేమించి
న యువకుడు. షాక్ లో 'ఉండి' జీవితం మీద విరక్తి కలిగిన మయూరి
యతీంద్ర రాకతో మామూలు మనిషి అవుతుంది. యాదవదేవ్ తన

దురాగతాలను సమర్థించి వారిని రక్షించటానికి తన పలుకుబడిని ఉపయోగిస్తాడు. తన కుమారుల దుష్కృత్యాలను బయటపెట్టిన యతీంద్ర కత్తితో పొడిపిస్తాడు. రాజకీయనాయకులు తమ స్వప్రయోజనాలు సాధించుకోటానికి ఎంతకైనా తెగబడతారని ఈ నవల స్పష్టం చేస్తున్నది.

## ప్రయోగాత్మక నవలలు

మామూలుగా నవలలు సామాజిక సమస్యలని చిత్రించటానికి సామాజిక వాతావరణాన్ని, మనిషి జీవితంలో కనిపిస్తున్న వ్యక్తుల్ని, సాధనంగా తీసుకుంటాయి. దీనికి భిన్నంగా పౌరాణిక పాత్రలను పౌరాణిక వాతావరణాన్ని కథావస్తువుగా తీసుకొని ఆధునిక రాజకీయ సామాజిక సమస్యలను చర్చించిన ఒక వినూత్న ప్రయోగాన్ని సి. ఆనందారామంగారు 'ఇంద్ర సింహాసనం' అనే నవలలో చేశారు. ఈ నవలకు పీఠిక వ్రాసిన డాక్టర్ సి. నారాయణరెడ్డి ఈ నవలలో కనిపిస్తున్న నూత్న ప్రయోగ రూప విధానాన్ని గురించి ఇలా వ్రాశారు.

'పౌరాణిక విషయాలను తీసుకుని ఆధునిక వ్యవస్థకు సరిపడేటట్లు చిత్రించే సంవిధానమిది.

> ఈ విధానాన్ని టి.యస్. ఇలియట్ 'not only of the pastness of the past, but of its presence' అన్నాడు. గతాన్ని మృతంగా తోసేయక, అమృతంగా మన్నులో కలపేయక వర్తమానం ఎక్కిన కళ్ళతో చూసి, గతంలోని మంచిని వెలికి తీసి దాన్ని నేటి సాంఘిక వ్యవస్థకు సమన్వయించి చూపే మార్గాన్ని డా|| అనంతా రామం అనుసరించింది'

ఈ నవలలోని పాత్రలు ఇంద్రాణి, యయాతి, దేవయాని, శర్మిష్ఠ, శుక్రాచార్యుడు. శర్మిష్ఠ యయాతిని ప్రేమించటంతో ఈ నవల ప్రారంభమవుతుంది. శర్మిష్ఠ తండ్రి వృషపర్వుడు వీరిద్దరి ప్రణయాన్ని తన రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని అనుకున్నాడు. ఇంద్ర సింహాసనాన్ని ఆక్రమించిన నహుషుడు ఋషులమీద దేవతలు దండయాత్ర చేయకుండా ఆపేటట్లు యయాతి తనపట్ల బద్ధుడై ఉపయోగించేటట్లు చేయమని వృషపర్వుడు శర్మిష్ఠను బలవంతంచేస్తాడు. ఆమెను స్వర్గానికి యయాతి దగ్గరకు పంపుతాడు.

ఈలాగా జరిగేవి నహుషుడి కొలువులో యయాతికి నారదుడితో ఇలాంటి సంఘటనలు సన్నివేశం ప్రారంభించింది. అష్టదిక్పాలకులను [illegible] [illegible] నారదుడు. యయాతి తన [illegible] ఇంద్రుని సహాయంతో కలుసుకుంటారు. యయాతి తన [illegible] లో ఉండగా చూసిన ఋషి వాయువు వారిని పట్టుకొని నహుషుడికి అప్పగించారు. కానీ నహుషుడు యయాతిని బంధించక తప్పలేదు. [illegible] యయాతికి విముక్తి కలిగి జయంతుడి విముక్తికి దారితీస్తుంది. నహుషుడ్ని పదవీభ్రష్టుడ్ని చేయడానికి ఇంద్రుడికి నారదుడు కలిసి చేసిన కుట్ర అంతా వివరంగా ఈ నవలలో వర్ణించటం జరిగింది. స్వర్గం అంటే [illegible] కామనా రాజకీయాలు పదవీ వ్యామోహాలు విడిపోయి ఉన్న ప్రదేశమనీ రచయిత్రి సూచించింది.

> 'స్వర్గం లోని వారందరూ శారీరకంగా సుఖాలు
> అనుభవిస్తున్నారు కానీ, వాళ్ల మనసులు మాత్రం
> అనేక అల్లకల్లోలలతో కుళ్లి పోయి ఉన్నాయి. ఈ
> రకంగా స్వర్గంలో ఉండి కూడా నరకమే అనుభవిస్తున్నారు.

> నరకంలో ఉన్న సత్యాన్ని ద్వేషించే వారు స్వర్గంగా
> కీర్తిస్తూ భావిస్తారు తాము నమ్మిన సత్యాలనే
> ఆచరిస్తూ ఆత్మ స్థైర్యంతో నరకంలోను సహితం
> స్వర్గాన్ని సృష్టించుకో గలుగుతున్నారు. ఏది స్వర్గం
> ఏది నరకం?[46]

జీవుడే స్వర్గం పొందటానికి నరకం అనుభవాల కోసం కాల్పనిక ఆకారం చేసే ప్రయాణ కథలే ప్రతీకలుగా చిత్రించబడ్డాయి. సమాజంలో సతీ భ్రష్టుడైన యయాతికి ఇష్టాలకు అంతులేని సుఖదుఃఖం, మాయా మోహాలు, విద్రోహాలు వెంట రాజకీయ సామాజిక వాతావరణాన్ని ప్రతిబింబిస్తున్నాయి. సుత్రాముని పుత్రికా వ్యామోహం, దేవయాని శాప సంతాపం, యయాతి దేవయానులకు జరిగిన వర్ణాంతర వివాహం, చిత్రకేతుడు విచిత్ర రథుడో పార్టీలు మార్చటం, శర్మిష్ఠ మృదుశీలం కోనవలెను పర్యంచబడిన కొన్ని విషయాలు. యయాతి వృద్ధాప్యాన్ని పూరుడు స్వీకరించటంతో 'దేశం కోసం ఇంత త్యాగం చేసిన మహా వీరుడైన పూరుడు నా తర్వాత హస్తినా పురానికి రాజుగా ప్రకటిస్తున్నాను' అంటాడు యయాతి. చివరకు

నహుషుని పతనం ఇంద్రాణి సింహాసనాన్ని అధిష్ఠించటం, దేవయాని పుత్ర భార్యలతో కలిసి తపస్సుకు వెళ్ళిపోవటంతో కథ ముగుస్తుంది. నవలచివ్వరివరకు ఇంద్రాణి స్త్రీలకు చేసిన స్త్రీవాదం ఈనాటి నాగరికతల రచయిత్రి ఆకాంక్ష స్త్రీ ఈ జగాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నది.

ఇది అంతే. ఇంద్ర పదవులకి వచ్చినవాళ్ళు తప్పతాగా లాటుతారు. ఇంద్ర సింహాసనం విశ్వానికి ఏకఛత్ర అధికార దాహాన్ని కల్గిస్తుంది. కేవలం మనుష్యుల్ని కోపం అహంకారంతో పదవి కోసం, పదవి నిలుపుకోవటం కోసం, కొన్ని పనులూ, పదవి ఉందనే అహంకారంతో మరికొన్ని పనులు చేయరాని పనులన్ని చేస్తారు. స్వార్థంతో యాగాలను రక్షించటానికి బదులు తపించాలని చూస్తారు. అసూయతో మళ్ళీ స్త్రీల అణుగుబాటూ, యుద్ధాలూ మొదలవుతాయి. కల్పవృక్షాలతో, అప్సరసలతో, కుబేరులతో, స్వర్గా భోగభాగ్యాలు మితిమీరి రక్తంవరకు చరిత్ర ఇంతే. విశ్వ

కల్యాణం నిజంగా జరిగేవారికి మెలకువ లోనే భూమి మీద సాధనంతే య్యాడి. ఇది సాధనం కానంత వరకూ "ఇంద్రసింహాసనం" మీద ఎవరున్నా అంతే"[47] ధనిక స్వామ్యం సామ్యవాదం మొదలైన భావాలకు ఈ నవలల్లో ప్రతీకలు న్నాయి. ధనిక స్వామ్యం నశించి సమసమాజ స్థాపన జరగాలనే సందేశం ఈ నవలల్లో ప్రస్ఫుటమవుతుంది. పౌరాణిక పాత్రలను, పౌరాణిక వాతావరణాన్ని ఈనాటి సమస్యలు స్ఫురింపజేసేటట్లు వర్ణించటం ఒక విశిష్ట విధాన ప్రయోగం ఒక కొత్త మలుపు.

## సారాంశం

ఇంతవరకు ఆధునిక నవలారచయిత్రుల నవలల వర్గీకరణను వివరంగా పరిశీలించటం జరిగింది. ఈ వర్గీకరణవల్ల, కొన్ని ముఖ్యమైన అంశాలు బయటపడుతున్నాయి. రచయిత్రుల నవలలు కేవలం కుటుంబగాథలకు ప్రేమాయణాలకు పరిమితమైపోయాయన్న విమర్శ నిరాధారమని తేలింది. సామాజిక దృక్పథంతో, సామాజిక సమస్యలతో వ్రాసినవారూ, రాజకీయాలను చర్చించినవారూ, ప్రయోగాత్మక దృష్టి కలవారూ రచయిత్రులలో ఉన్నారని వారి నవలలను విశదంగా పరిశీలించటంవల్ల తేలింది. అంతేకాక

రచయిత్రులకు సామాజిక అవగాహన లేదనే అపప్రథకు కూడ ఆధారం లేదని ఈ పరిశీలన రుజువు చేస్తున్నది. చివరగా రచయిత్రుల సమస్యా పరిష్కారాలను సూచించలేరనే విమర్శ కూడ సరికాదని వెల్లడి అయింది.

రచయిత్రులు నిర్వహిస్తున్న ఈ సాహిత్యోద్యమం రాబోవు కాలంలో మరింతగా విస్తరించి సామాజిక చైతన్య వ్యాప్తికి ఇతోధికంగా తోడ్పడగలదని నిస్సందేహంగా రుజువవుతున్నది.

# నాలుగవ అధ్యాయం

## గొప్ప నవలలు: వాటి లక్షణాలు

—

ఇంతవరకు రచయిత్రుల నవలల్లో కథా వస్తువును విశ్లేషించి రచయిత్రులు వెల్లడించిన జీవిత దృక్పథాన్ని బట్టి వారి నవలలను వర్గీకరించటం జరిగింది. అయితే రచయిత్రుల లేఖినుల నుంచి అనుదినం అసంఖ్యాకంగా వెలువడుతున్న నవలలన్నింటి సాహిత్య ఒకటి గానే ఉన్నదని చెప్పలేము. రచయిత్రి లేక రచయితకు తన రచనను గురించి ఉన్న అభిప్రాయం ఏదైనా ఒకసారి అది బయటకు వచ్చిన తరువాత సామాజికమై పోతుంది. దాని మంచి చెడులను బేరీజు వేసి దానికి సమాజం మీద కల ప్రభావాన్ని తెల్పవలసినది విమర్శకులు, పాఠకులు. ఆమాటకు వస్తే రచన చేసిన రచయిత. రచయితగా తన రచన చదువుకోలేడు. రచనపూర్తి అయిన

తరవాత ఏది జరిగేది అప్పటి కప్పుడే తెలుసుకొని పాఠకుడు విసిగి పోతాడు ; రచయితగా 'ఓడాడు'. రచన చేస్తున్నంత సేపే అతడు రచయిత. కాబట్టి రచన బాగోగులను అది సాధించిన ప్రయోజనాలను పరిశీలించి నిర్ణయించవలసినవాడు పాఠకుడు, సహృదయుడైన సాహిత్య విమర్శకుడు.

కొన్ని నవలలు ప్రజలను విశేషంగా ఆకట్టుకొని, విస్తృత ప్రచారాన్ని పొంది గొప్ప నవలలుగా సాహిత్య ప్రపంచంలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకొంటాయి. అటువంటి నవలలను దేశకాలపాత్ర భేదాలతో నిమిత్తం లేకుండా ప్రజలు మళ్ళీ మళ్ళీ చదివి స్ఫూర్తి పొందుతూ ఉంటారు. ఏవి గొప్ప నవలలు అనే విషయంలో అభిప్రాయ భేదాలకు అవకాశం ఉన్నప్పటికీ కొన్ని నవలలు గొప్పవిగా నిలిచిపోతాయనటం అందరూ అంగీకరించిన విషయం. టాల్‌స్టాయ్ వార్ అండ్ పీస్; డికెన్స్ డేవిడ్ కాపర్‌ఫీల్డ్, సోమర్‌సెట్ మామ్ ఆఫ్ హ్యూమన్ బాండేజ్, విశ్వనాథ వారి వేయిపడగలు, ఉన్నవ వారి మాలపల్లి శ్రీ ఓబిరాలాంటి అమృతాలు చాలా ప్రసిద్ధి పొందిన ఉత్తమ నవలలుగా

కీర్తింపబడుతున్నాయి. గొప్పనవలలుగా శాశ్వత కీర్తిని పొందుతున్న నవలలకు అటువంటి ఖ్యాతి రావటానికి ప్రజా హృదయాల మీద అవి చెరగని ముద్ర వేయటానికి కారణాలేమిటి అన్నది సాహితీ పరులందరికీ ఆసక్తి కల ప్రశ్న. ఉత్తమ నవలల లక్షణాలేమిటో ఆ నవలలను రచించిన రచయితలకు, రచయిత్రులకు ఉన్న ప్రత్యేకమైన అర్హత ఏమిటో తెలుసుకోవటానికి ప్రయత్నించటం చాలా ముఖ్యం. నవలారచనా ప్రమాణాలు నిర్ణయించటానికి, సమాజానికి సాహిత్యానికి ఉన్న సంబంధాన్ని తెలుసుకోవటానికి ఈ పరిశీలన ఎంతగానో తోడ్పడుతుంది. తెలుగులో ఇటువంటి పరిశీలన దాదాపు జరగలేదనే చెప్పాలి. ఈ పని జరగనందుకు విచారాన్ని వెలిబుచ్చుతూ డా. డి. లలితగారు తమ నవల-మహిళ వ్యాసంలో ఇలా వ్రాశారు.

Jane Austin వ్రాసిన ఆరే ఆరు నవలలు
ఆ ఆంగ్లేయిని రచనకి పైబడిన వ్యాఖ్యానాల పుస్త
కాలున్నవి... Charles Bronte తన 2 నవలను

ప్రచురించడంలోనే విమర్శలవెల్లువ ఆమెను
ముంచెత్తింది.... మరి మనలో అలాకాదు
కదా ఎన్నో నవలల్ని వ్రాసిన రచయిత్రులున్నారు.
లత వంటి రచయిత్రుల్ని గురించి కూడా
పట్టుమని పది వ్యాసాలు కనిపించవు." [2]

రచయితల నవలలను గురించి ఎంతో విమర్శనా సాహిత్యం వెలువడింది గాని రచయిత్రుల నవలలను గురించి ఎవరూ అంతగా పట్టించుకున్నట్లు కనిపించదు. నవలలను గురించి వ్రాసిన వారు కూడా 'ఆంధ్ర నవలా పరిణామము' 'తెలుగు నవలా వికాసాలు' 'తెలుగు నవల నూరు సంవత్సరాలు' అంటూ సమిష్టిగా నవలలన్నింటిని గురించి వ్రాశారే గాని వ్యక్తిగతంగా రచయిత్రుల నవలలను గురించి పరిశోధన చేసినట్లు కనిపించదు. నవలారచనను గురించి విమర్శనా సాహిత్యం కూడ వెలువడటం అభిలషణీయం.

తెలుగు రచయిత్రుల నవలలను పరిశీలించి, అవి పోతున్న పోకడలను సమీక్షించి వాటి లక్ష్యాలను నిర్ణయించటం ఎంతగానో

ప్రాముఖ్యత గల కార్యం. తెలుగు నవలాకారులు రచయిత్రుల సాహిత్య రచనా వ్యవసాయం తీరుతెన్నులు సమగ్రం కావడానికి ఇటువంటి పరిశీలన అవసరం అవుతుంది. ఈ లక్షణాలన్నీ గొప్ప నవలలుగా ప్రజలు అంగీకరించిన వాటిని చూస్తేనే అవగాహన అవుతాయి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు 'సమాలోచనం' 'తెలుగు కథారచయితలు' మొదలైన విమర్శనాత్మక పరిశీలనా గ్రంథాలను వెలువరించటం హర్షించదగిన విషయం.

'ఉత్తమ కథారచనకు ఉండవలసిన లక్షణాలను వివరిస్తూ ఇరివెంటి కృష్ణమూర్తిగారు 'తెలుగు కథారచయితలు' పుస్తకం పీఠికలో ఇలా వ్రాశారు.

> రసస్ఫోరకమైన రచన, పాఠకులను ఆలోచనాధీనులను చేయగలిగే రచన, ప్రాపంచిక జీవితానుభవానికి చాలా సమీపంగా ఉండే రచన, వివేకోదయానికి ఉపస్కారకంగా ఉండే రచన ఇప్పుడు 'ఉత్తమ సాహిత్యమనిపించుకుంటున్నది. '

ప్రక్రియను సృష్టించిన దలాదు మొక్కల రచయిత
ఆలోచనలకు తాత్త్వికమైన భూమిక ఉండాలి.
జన సామాన్యంలో ప్రాచుర్యంలో ఉన్న భాషతోనూ
సజీవ కాలంతోనూ, ప్రజల బతుకులతోనూ
ఆటవి సంతోనూ చరిత్ర పరిచయం ఉండాలి.
వాళ్ళు చెప్పేది చెప్పాలనే కుతూహలం ఉండాలి.
ఇతివృత్తంలోనూ, కథనకౌశలంలోనూ, భాషా
విన్యాసంలోనూ కొత్తదనం చూపెట్టగలిగినప్పుడే
రచనకు పూనుకోవాలి. అయితే ఈ లక్షణాలన్నీ
ఉత్తమ సాహిత్య కళాసృష్టికి. కథారచయిత కూడా
ఈ లక్షణాల పరిధిలో వ్యవహరించవలసినవాడే."[3]

ఈ సుదీర్ఘమైన వాక్యాలలో కృష్ణమూర్తిగారు కథారచయితకు ఉండవలసిన సామాన్య లక్షణాలను వివరించి చెప్పారు. అయితే ఇవేవీ కథా లక్షణాలుగా చెప్పటానికి వీలులేదు. ఉత్తమ కథలను అధ్యయనం చేసి వాటి స్వరూప స్వభావాలను నిశితంగా లోతుగా పరిశీలిస్తేగాని ప్రయో

జన కరమైన లక్ష్యనిర్ణయం జరగదు.

ఒక రచన గొప్పదిగా పరిగణించబడుతున్నదన్నప్పుడు అది రచనలో ఉన్న గుణాలను బట్టి జరిగిందా, సామాజిక పరిస్థితుల వల్ల జరిగిందా లేక ఈ రెండింటి సమ్మిళితం వల్ల జరిగిందా అనేది కూడా ఒక మంచి ప్రశ్న. రచనలోని గుణాలు అంటే రచయిత ఎన్నుకొన్న వస్తువు, దానిని మలచిన తీరు, అవలంబించిన శిల్పం, సూచించిన దృక్పథం లేదా ఉపదేశం. సామాజిక పరిస్థితులు అంటే ఆనాటి సమాజంలోని ఆశలకు ప్రతిస్పందించిన అంశాలు. రచన విశిష్ట లక్షణాలను కలిగి ఉండకపోతే తాత్కాలికంగా పాఠకులు దానిని ఆదరించినా అది నిలబడదు. ఈ సందర్భంలో ప్రఖ్యాత విమర్శకుడు హడ్సన్ అన్నమాటలలో ఏకీభవించని వారుండరు.

"Beyond the question of our pleasure in a given piece of literature, there lies therefore the further question of the justification of that pleasure and the quality of it"[4]

భిన్న నవలకు ఉన్నాయన్నీ ఒక నవల మనల్ని ఆనందింపజేసినంత మాత్రాన సరిపోదు. అందునుంచి మనం పొందిన ఆనందం సమర్థనీయమేనా? దాని సాహిత్యత ఎలాంటిది అన్న ప్రశ్నలు వస్తాయి. మనం ఆనందించలేని రచనలో ఎన్నో గొప్ప లక్షణాలుండవచ్చు. దాని గొప్ప గుణాల వల్లనే దాన్ని మనం ఆనందించలేక పోవచ్చు. ఎందుకంటే దాన్ని ఆనందించటానికి ఎంతో శ్రమతో కూడిన ప్రయత్నం కావాలి. ఏకారణంచేతనైనా మనం ఆ ప్రయత్నం చేయటానికి ఇష్టపడక పోయినట్లైతే, అంతకంటె తక్కువ తరగతికి చెందిన వాటితోనే మనం సరిపెట్టుకోవచ్చు. కానీ ఈ నిమ్న సాహిత్య రచనలతో తృప్తిపడటంవల్ల మన సంస్కారం వృద్ధి కాదు. అందుచేతనే

Our personal pleasure is one thing and
our estimate of our personal pleasure
another[5] అని అంగీకరించక తప్పదు. అంటే మన

వ్యక్తిగత ఆనందం వేరు ఆ ఆనందాన్ని మనం అంచనా వేయటం వేరు.

మన అభిరుచుల్ని ప్రమాణాలుగా ఎన్నితేరాయన్నా వ్యక్తికీ కొన్ని రచనలు సర్వజనామోదాన్ని పొందగలిగిన ప్రత్యే

సామాన్య లక్షణాలు కలిగి ఉంటాయి. వాటినే ఉత్తమ శ్రేణికి చెందిన రచనలుగా ఉత్తమ కళాఖండాలుగా పరిగణించడం జరుగుతుంది. వాటి విలువ సర్వజనాంగీకారమైన రుజువు (అయినా) యిది కాలం పట్టి వాటికి అగ్ర స్థానం లభిస్తుంది. వాటి మనుగడ కలకాలం సాగుతుంది. వాటిని చదివిన వారందరికీ ఒక విధమైన అనుభూతి కలుగుతుంది.

తాత్కాలికంగా ఒక వెలుగు వెలిగిన పుస్తకాలు కాలగర్భంలో కలిసిపోతాయి. తాత్కాలికంగా ఇంత జనాదరణ లభించడానికి కారణమైన అంశాలే దాని శాశ్వతత్వానికి అవరోధాలవుతాయి. కాని శాశ్వతత్వాన్ని సంపాదించుకొన్న గ్రంథాలు తమకాలానికి సందేశాన్నిస్తాయి: ఆ తరువాత కాలంవారి ఆసక్తిని కూడ చూరగొంటాయి. అవి తమకాలాన్ని అధిగమించి మనగలగటానికి కారణం, వెలువడ్డ అవి తాత్కాలికమైన ప్రాంతీయమైన విషయాలను బట్టి జనాదరణ సంపాదించినప్పటికీ, వాటిలోని ఏవో అంశాలు ఆ తాత్కాలిక విషయాలు అంతరించిపోయిన తర్వాత కూడ, ఆనందాన్ని కలిగించి కదిలించి ఉత్తేజపరచగలిగిన లక్షణాలను కలిగి ఉండటమే. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొనే కాబోలు

బుచ్చిబాబు,

'కథ కెరటంగా కనపడాలి. ఆ కెరటం వెనక సముద్రం హోరు వినబడాలి'[6] అన్నారు.

అంటే ఆయన ఉద్దేశంలో కెరటం తాత్కాలిక సాంఘిక విషయం; హోరు శాశ్వతంగా కొనసాగే అంశం. గొప్ప రచనల్లో కెరటాలు హోరు కలిసి ఉంటాయి. కొత్త కెరటాలు వచ్చినా హోరు అలాగే మోగుతూ ఉంటుంది. మామూలు రచనల్లో కెరటాలే తప్ప హోరేమీ ఉండదు. అప్పుడు కెరటం పడిపోవటంతో దాని జీవితం కూడా పరిసమాప్తం అవుతుంది.

ఈ పరిశీలన వల్ల తెలుస్తున్న విషయం:

'That there is a considerable amount of literature which we may regard as lying outside the region of personal opinion, and the greatness of which has been proved.'[7]

హడ్సన్ చెప్పిన పై మాటల వల్ల వ్యక్తిగత అభిప్రాయాలతో

నిమిత్తం లేకుండా తమ గొప్పతనం సందేహాలకు తావు లేకుండా రుజువైన సాహిత్యం ఉన్నదని స్పష్టపడుతున్నది. తెలుగు నవలా రచయితల నవలలూ కూడ తమ గొప్పతనాన్ని రుజువు చేసుకొన్నవి చేసుకొంటున్నవి కూడా ఉన్నాయి. అటువంటి వాటన్నింటిని రాబోయే అధ్యాయంలో కూలంకషంగా పరిశీలించటం జరుగుతుంది.

మరి 'ఈ గొప్ప' నవలల్ని సమీక్షించి వాటి లక్షణాలను నిర్ధారించటం వల్ల నవలా విమర్శకు కలిగే ప్రయోజనం ఏమిటి అనే ప్రశ్న తలఎత్తుతుంది. గొప్పనవలలు కాలాన్నితట్టుకొని నిలబడటం వల్ల గొప్పవి కావటం నిజమే కావచ్చు. కాని ఆ గొప్పతనం ఈనాటి రచనల మంచిచెడులను అవగాహన చేసుకోవటానికి ఏవిధంగా మనకు తోడ్పడుతుంది? ఈనాటి నవలలు ఎంతకాలం నిలబడతాయో ఇప్పుడే ముందుగా చెప్పటం సాధ్యంకాదు. అందువల్ల కాలానికి నిలబడే గుణం వాటికి ఉన్నదో లేదో తెలియటం ఎలా? ఈ ప్రశ్న చాలా ప్రాముఖ్యత కల ప్రశ్న. దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

గొప్పనవలలు అనబడేవి సాహిత్యరంగంలో ఒక ఉన్నత స్థానాన్ని సంపాదించుకొన్న రచనలు. ఈనాటి నవలలను వాటి గుణదోషాలను అవగాహన చేసుకోవటానికి ఈ గొప్పనవలలు ప్రమాణనిర్ణయ సాధనాలుగా పనికివస్తాయి. అంతే ఈ నవలలను నమూనాగా తీసుకొని రచయితలు ఇకముందు నవలలు వ్రాయాలనిగానీ, వారు తమ ప్రతిభావిశేషం వల్ల కొత్తదారులు తొక్కటానికి వీలులేదనిగాని అర్థం కాదు. జీవితాన్నించే సాహిత్యం పుట్టుకురావాలిగాని ఎవరో అదివరకే వ్రాసిన రచనను అనుకరిస్తూ రాకూడదు. ఇక్కడ రెండు సంగతులను మనం సర్వదా జ్ఞాపకం ఉంచుకోవాలి. సమకాలీన సాహిత్యాన్ని ప్రమాణీకరం కల్పించే పాశ్చాత్యులను బట్టి ప్రమాణాలను పరిగణించకుండా బాధ్యతారహితంగా తమకు తోచినట్లు సమీక్షించే విమర్శకుల అభిప్రాయాలను బట్టి అంచనా వేయటం ఎంత పొరపాటో, కేవలం గొప్పనవలల నమూనాలు బట్టి, గతించిన కాలం నాటి ప్రమాణాలను బట్టి సంకుచితంగా యాంత్రికంగా అంచనా వేయటం కూడా అంతే పొరపాటు. గొప్పనవలల లక్షణాలను వివేచించటంలో ఉద్దేశం అదికాదు. ప్రఖ్యాత విమర్శకుడు Hudson

ఈ విషయాన్ని గురించి వెల్లడించిన ఆర్నాల్డ్ మైన అభిప్రాయంతో ఏకీభవించవలసి ఉంటుంది.

What I mean, and all that I mean, by saying that we can use these acknowledged master-pieces as standards of comparison is this: as their qualities are not matters of speculation, but as we believe, of fact – as their greatness has been proved, – we can by analysis of them discover something at least of what constitutes essential greatness, power and beauty in literature and can utilise the knowledge so gained in a practical way in our examination of the merits and defects of other pieces of literature belonging to the same general

Class.

కొన్ని రచనలు గొప్పవి అని సాహితీప్రపంచమంతా అంగీకరించింది. వాటిని గురించిన అనుమానాలకు ఏమాత్రం తావు లేకుండా వాటి గొప్పతనం రుజువై పోయింది. అటువంటి రచనలను విశ్లేషించి చూడటం వల్ల సాహిత్యంలోని గొప్పతనానికి, శక్తికి, సౌందర్యానికి ప్రధాన లక్షణాలు తెలుస్తూ మనకు బోధపడతాయి. ఈ విధంగా మనం సంపాదించిన జ్ఞానం తక్కిన రచనల గుణదోషాలను పరిశీలించటంలో తోడ్పడుతుంది అని మాథ్యూ ఆర్నాల్డ్ భావిస్తున్నాడు. ఈ అభిప్రాయం ఎంతో హేతుబద్ధమైనది మాత్రమే గాక సాహిత్య విమర్శలో ముఖ్యంగా నవలా పరిశీలనలో ఎంతో ఆచరణాత్మక ప్రాముఖ్యత కలదని వేరుగా చెప్పవలసిన పని లేదు. గొప్ప నవలల పరిశీలన వల్ల మనకు చేకూరగల ప్రయోజనం, నవలా ప్రక్రియ బాగోగులను నిర్ణయించడానికి తోడ్పడే ప్రమాణాలను నిర్ణయించటం. ఈ ప్రమాణాలు విమర్శకుల అభిమాన దురభిమానాలను బట్టి గాని, గతించిపోయిన ప్రమాణాల యథాతథ యాంత్రిక అనుకరణను బట్టి గాని కాకుండా, గొప్పగ్రంథాలుగా సర్వజనాదరణ

పొందిన ఉత్తమ రచనల పరిశీలన ద్వారా లభించిన ప్రమాణాలు అయి ఉండాలనేదే ఇంతవరకు జరిగిన చర్చవల్ల తేలిన సారాంశం.

ఒక రచన 'గొప్పది' కావటానికి దాని గుణాలు మాత్రమే గాక సామాజిక సందర్భం కూడా కారణం అవుతుందని ఇంతకు ముందు చెప్పటం జరిగింది.

'కవితా విప్లవాలు కేవలం కవుల వల్లరావు. కవులు కవితా విప్లవానికి వైయక్తిక కారణాలుగా (Subjective factor) గా ఉపకరిస్తారు. వస్తుకారణంగా (objective factor) సందర్భం లేదా సమాజస్థితి అన్నమాట ఉంటుంది. కవితా విప్లవాలు ఈ రెండు కారణాల పరస్పర చర్య వల్ల వస్తాయి'[7]

అని చెప్పిన వెల్చేరు నారాయణరావు గారు ఈ అభిప్రాయాన్ని ప్రకటించాలని ఉద్దేశించినట్లు కనిపిస్తుంది. ఆయన కవితా విప్లవాల గురించి చెప్పింది ఉబరి పైన మార్పులతో గొప్పరచనలకు కూడా వర్తిస్తుంది. నారాయణ రావుగారు కవితా పద్ధతుల్లో వచ్చిన మార్పులన్నింటిని విప్లవాలుగానే

జమకట్టారు. సామాజిక సందర్భం అంటే పాఠకుల మనోభావాల వైఖరి గా అనుకొంటే ఒకరకం విశ్వజనీనమైన గౌరవాన్ని ఆదరాన్ని పొందటానికి సామాజిక సందర్భం తప్పకతోడ్పడుతుందని అంగీకరించి తీరాలి. అయితే సామాజిక సందర్భం అంటే ఏమిటి అనే విషయంలో భేదాభిప్రాయాలకు తావు ఏర్పడుతుంది.

'ప్రతియుగమూ ఆయుగంలోని వస్తూత్పత్తిరీతుల
ప్రభావం వల్ల నిర్ణీతమవుతూంటుంది. ఆయుగంలోని
ఆలోచనలూ ఆదర్శాలూ కళలూ సాహిత్యమూ
సమష్టి కూడ ఆ యుగధర్మాన్నిబట్టి రూపొందు
తాయని' ప్రతిపాదించే సంప్రదాయ మార్క్సిస్టు ధోరణి

కొంతవరకు ఈ ప్రశ్నకు సమాధానాన్ని చెప్పాలనియత్నించింది. కాని మార్క్సిస్టు దృక్పథంతో సాహిత్యవిమర్శ చేసే వారికి కూడా ఈ దృక్పథం

'బహుక్లిష్టమైన తాత్త్విక ప్రతిపాదనని
యాంత్రికంగా సాహిత్యానికి వర్తింపజేయ
టం' గా తోచింది. ఆ కారణంగానే వారివారు ప్రశ్ని

పుష్టి.

> సాహిత్యం ఉపరితల వ్యవస్థలో భాగమే అయినా అది స్వయంగా ఒక వ్యవస్థ కూడా. సాహిత్యంలో మార్పులకి అత్యంతికంగా పునాది వ్యవస్థలోని మార్పులు కారణమైనా, ప్రత్యక్షంగా వాటికి సాహిత్య వ్యవస్థలోని ఒక అంతర గతితర్కం (Inner dialectic) కారణం. ఈ మార్పులు జరిగే విధానం కూడా ఒక పద్ధతిని అనుసరించి ఉంటుంది![10] అని తీర్మానించారు. అంతేగాదు, 'సాహిత్య పరిణామంలో అంతర్గతమైన సూత్రాలు తెలిసినంత మాత్రాన సాహిత్యం నడిచే వేగంగాని, మార్గం గాని నిర్ణయించలేము'[11] అని కూడా వారు ప్రకటించారు.

అంటే సాహిత్యపు పోకడలని ఆర్థిక వ్యవస్థల మార్పులతో అన్వయించి చెప్పటం కుదరదని, సాహిత్యానికి దానికి చెందిన ఒక అంతర తర్కం ఉన్నదనే దీనివల్ల స్పష్టపడుతున్నది. సాహిత్య రచనలకు ఆర్థిక

సిద్ధాంతాలని ఉన్నవి ఉన్నట్టుగా మార్గంగా వర్తింపచేయాలని ప్రయత్నించే వారు ఈ సంగతిని దృష్టిలో ఉంచుకోవటం అవసరం.

'సామాజిక సంబంధం మారటం మూలంగా
స్త్రీల అభిరుచులు మారాయి. వాళ్ళ కోసం
కొత్తరకమైన కవిత్వం రూపొందింది' అని చెప్పగలిగిన

వేత్తలు నారాయణరావుగారు,

'అయితే సామాజిక సంబంధంలో వచ్చిన
మార్పులకీ, సాహిత్యంలో వచ్చిన మార్పులకీ
ఉన్న బాంధవ్యం ఇంకా వివరంగా పరిశీలించ
వలసి ఉంది. అప్పుడుగాని సాహిత్యం పరి
ణమించే మార్గాన్ని అవగాహన చేసుకోవటం
గానీ స్పష్టంగా నిర్ణయించడానికి వీలుండదని
పేర్కొని చెప్పారు. అది ఈ పుస్తక పరిధిలో
భాగం కాదు. అందుచేత సూత్రాలపై సూచన
మాత్రం చేసి ఊరుకున్నాను' అని సరిపెట్టుకోవటం జరిగింది[12]

అంటే సామాజిక సందర్భానికి సాహిత్యానికి ఉన్న నిజమైన సంబంధం ఏమో స్పష్టం కావటం లేదన్నమాట.

మరికొన్ని గ్రంథాలు దేశ కాల భాషా సాంస్కృతిక భేదాలను అతిక్రమించి ప్రజాహృదయాలను ఆకట్టుకొంటున్నాయంటే దానికి కారణమేమిటి అనే ప్రశ్న అలాగే ఉండిపోయింది. సామాజిక సందర్భంగాని, ఆర్థిక సామాజిక వ్యవస్థలలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులుగాని ఈ గ్రంథాల ప్రభావాన్ని ఇసుమంతకూడా తగ్గించలేకపోయాయి అనేది స్పష్టంగా కనిపించే సత్యం. హోమర్ ఇలియడ్, వాల్మీకి రామాయణం టాల్‌స్టాయ్ వార్ అండ్ పీస్ మొదలైన గ్రంథాలు ఇటువంటివే. వాటిలోనూ ఆనాటి సామాజిక వాతావరణమే ఆనాటి జీవితంలో అంశాలే కథావస్తువుగా ఉన్నది. ఉదాహరణకు రామాయణం ఒక రాజకుమారుడు, తన భార్యను అపహరించిన లంకాధిపతి రావణుని సంహరించి తన భార్యను తిరిగి తీసుకురావడమే కథ. అయినా అది ఈనాటికీ కూడా భారతీయులకే గాక విదేశీయులను కూడా విపరీతంగా ఆకర్షిస్తున్నది. దీనికి రెండు కారణాలు చెప్పుకోవచ్చు. Hudson మాటల్లో చెప్పవలెనంటే ఒక

జీవితం తెలిపిన గ్రంథాలు - అవి కావ్యాలైనా నాటకాలైనా కథలైనా - ప్రవహించేది,

"with the things which are universally and permanently interesting - with experiences, motives and passions, the struggles, joys and sorrows, which belong to the common foundations of human life, everywhere and at all times"

సర్వకాలాలలోను సర్వత్రా మానవ జీవితానికి పునాదులుగా ఉండే అంశాలకు చెందిన అనుభవాలు, ఉద్దేశాలు, ఉద్వేగాలు, సంఘర్షణలు, సుఖదుఃఖాలు - వీటిని గొప్ప రచనలు ప్రవహింపజేస్తాయని చెప్పుకోవచ్చు. ఇది ఒక కోణం. మరొకటి Daniel Bell అనే విమర్శకుడు సంస్కృతికి ఇచ్చిన నిర్వచనాన్ని బట్టి ఉత్పన్నం అవుతుంది. సంస్కృతిని అతడు ఇలా నిర్వచించాడు

I would define culture as the modalities

of response by sentient men, to the core questions that confront all human groups in the consciousness of existence: how one meets death, the meaning of tragedy, the nature of obligation, the character of love – these recurrent questions which are, I believe, cultural universals, to be found in all societies where men have become conscious of finiteness of existence. Culture thus, is always a 'recorso'. Men may expand their technical powers. Nature may be mastered by scientific knowledge. There may be progress in the instrumental realms. But the existential questions remain. The answers may vary and do....

All cultures thus "understand" each other because they arise in response to common predicaments".[14]

పై వాక్యాలలో ఎంతో గంభీరమైన లోతైన అర్థం దాగివున్నది. ప్రపంచంలో సంస్కృతులన్నింటికీ కొన్ని అత్యంత ప్రధానమైన ప్రశ్నలు ఎదురవుతాయి. అవి మృత్యువును ఎలా అర్థం చేసుకోవటం, తీవ్ర విషాద సంఘటనల అర్థం, పరస్పర బాధ్యతల స్వభావం, ప్రేమ లక్షణం అనేవి. ఈ ప్రశ్నలకు వచ్చే ప్రతిస్పందన సాక్షి సంస్కృతి అవవచ్చు. మానవుడు సాంకేతికపరంగా, విజ్ఞాన శాస్త్ర రంగంలో ఎంత ముందుకు పోయినా పరికరాలలో అభివృద్ధి రావచ్చు కాని అస్తిత్వానికి సంబంధించిన అతిప్రధాన ప్రశ్నలు అలాగే మిగిలి పోతాయి. సమాధానాలు వివిధంగా ఉండవచ్చు ఉంటాయి. అన్ని సంస్కృతులూ ఈ సామాన్య భావాత్మక పరిస్థితులకు ప్రతిస్పందనలుగా వస్తాయి కనుక అవి ఒకదానినొకటి 'అర్థం చేసుకొంటాయి' అని పై వాక్యాల సారాంశం. అస్తిత్వానికి చెందిన అతిప్రధాన కీలక ప్రశ్నలు ప్రతి సంస్కృతిలోను ఒకటి గానే ఉంటాయి. ఆ ప్రశ్నలలో

వ్యవహరించే సంస్కృతులు దేశ, భాషా, ఆచార వ్యవహార భేదాలను, ఆర్థిక సామాజిక రాజకీయ వ్యవస్థలను అధిగమించి పరస్పరం కలుసుకొంటాయి.

దీని వల్ల సాహిత్య పరంగా మనకు ఒక సత్యం నిరూపితమవుతుంది సంస్కృతుల ప్రధాన మౌలిక సమస్యలను స్వీకరించిన సాహిత్య రూపం కూడా భిన్న మానవులను ఆకర్షించి అందరినీ ఆకట్టుకొంటుంది. నవ్యనవలల ప్రశస్తికి ఇదొకటే కారణం.

రచయిత్రులు తెలుగులో వ్రాసిన నవలలు కొన్ని నవ్యనవలలుగా పేరు పొందటానికి ప్రేరేపించే కారణాలు. రచయిత్రుల నవలల్లో ఉత్తమమైన వాటిని పరిశీలిస్తే - ఈ పరిశీలన రెండో అధ్యాయంలో జరుగుతుంది - వాటన్నింటికీ నాలుగు సామాన్య లక్షణాలు కనిపిస్తున్నాయి. అవి.

1. సమకాలీన సమాజ ఆశయాలకు ప్రతినిధులుగా ఉండి ఒక స్పష్టమైన నిర్దిష్టమైన దృక్పథం కలిగి ఉండటం
2. సమస్యలను చర్చించటంలో చిత్తశుద్ధి కలిగి ఉండటం
3. సృజనాత్మక కళాత్మక వైశిష్ట్యం - అంటే కథా సంవిధానం, పాత్రపోషణ లతో కూడిన రచనా శిల్పం ఉత్తమశ్రేణికి

చెంది ఉండటం.

4. విశ్వజనీనతను కలిగి ఉండటం. ఏ ఒక్క వర్గానికో ప్రాంతానికో సంప్రదాయానికో పరిమితం కాకుండా ఉండటం.

ఈ నాలుగు లక్షణాలను వివరంగా పరిశీలించటం ఇక్కడ జరగవలసినది:

1. నిర్దిష్ట సామాజిక దృక్పథం

ఒక సిద్ధాంతానికి కట్టుబడిగా వుండక పోయినా గొప్ప నవలలన్నీ ఒక నిర్దిష్ట సామాజిక దృక్పథాన్ని తప్పక కలిగి ఉంటాయి. ఈ రచనలు కేవలం మనోల్లాసాన్ని కలిగించేవిగా కాక కాలక్షేపానికి పనికివచ్చేవి మాత్రంగానే ఉండవు. జీవితాన్ని గంభీరమైనదిగా పరిగణించి జీవిత సత్యాలను ఆవిష్కరించాలనే తాపత్రయం ఈ గొప్ప రచనలలో అంతటా కనిపిస్తూ ఉంటుంది. రచయిత తన గొప్ప తనాన్ని ప్రదర్శించాలనో లేక పాఠకుని ప్రశంసలు పొందాలనో ఆశిస్తున్నట్లు కనిపించదు. జీవితానికి సంబంధించిన మౌలిక ప్రశ్నకు సమాధానాన్ని అన్వేషించటం తనకు నచ్చిన సమాధానాన్ని కళాత్మకంగా నిరూపించటం గొప్ప నవల లక్షణం

అందిస్తుంది. ఈ లక్ష్యం వల్లనే ఇటువంటి నవలలు గతానికి కన్న విలక్షణమైన విశిష్టమైన ప్రత్యేకత కలిగి ఉంటుంది.

అయితే ఇక్కడ మరొక ముఖ్య విషయం మన దృష్టికి రాక తప్పదు. గొప్ప నవలలు వ్రాసిన రచయితలు గొప్ప విజ్ఞాన వేత్తలు పండితులు అనటానికి వీలు లేదు. వారి నవలల్లో మనకు ప్రత్యక్షమయ్యేవి వారి పాండిత్యం గాని వైజ్ఞానిక దీప్తి గాని కావు. అంటే రచయితలకు విజ్ఞానం లేదని గాని ఉండకూడదని గాని చెప్పటం తాత్పర్యం కాదు. ఇక్కడ గమనించవలసింది వాళ్ళ నవలలకు వచ్చిన ప్రఖ్యాతి కేవలం ఆ నవలలు వాళ్ళు ప్రదర్శించిన పాండిత్యాన్ని బట్టి వచ్చింది కాదు. వారికి గల జీవిత దృక్పథాన్ని బట్టి సామాజిక దృష్టిని బట్టి వారికా ప్రశస్తి వచ్చిందనటం అందరూ గుర్తించిన సంగతి. చాలా మంది గొప్ప రచయితలు సిద్ధాంత తత్వవేత్తలు కారు. ప్రఖ్యాత ఆంగ్ల రచయిత విమర్శకుడు సామర్సెట్ మామ్ గొప్ప నవలాకారులను గురించి అన్నమాటలు ఈ సందర్భంలో మనం గమనించాలి.

The feel strongly, even Passionately

They have imagination, keen observation and an ability to put themselves in the shoes of the characters of their invention, to rejoice in their joys and suffer with their pains and finally they have a faculty for giving with force and distinctness body and shape to what they have seen, felt and imagined"[15]

గాఢంగాను ఏదేని సంఘటనను భావించగలశక్తి, ఊహాశక్తి, పరిశీలనా శక్తి, తాము సృష్టించిన పాత్రల సుఖదుఃఖాలలో తాము కూడా ఆ సుఖదుఃఖానుభవాన్ని పొందగలశక్తి, తాము చూచిన, భావించిన, ఊహించిన దానికి నిశ్చితంగానైనా విస్పష్టమైన ఆకృతిని కల్పించగలశక్తి, మహా రచయితలలో కనిపించే లక్షణాలుగా మామ్ వర్ణించాడు. పరిశీలన, అనుభూతి, ఊహ అనే మూడింటినీ గొప్ప రచయితల లక్షణాలుగా ఆయన

నిరాకరించారు.

గొప్ప నవల జీవితానుసరించిన విమర్శను అంటే ఒక రకంగా ప్రత్యేక దృక్పథాన్ని అందించి తీరుతుంది. అదొక ప్రత్యేక మతసూత్రాన్ని రాజకీయ ఆర్థిక సిద్ధాంతాన్ని లేక అటువంటి దింకేదైనాన్ని ప్రచారం చెయ్యకపోవచ్చు. అలాంటి ప్రచారం నవలా ప్రయోజనానికి అనువైనది కాకపోవచ్చు. కాని మాథ్యూ ఆర్నాల్డ్ అన్నట్లు కవిత్వం ఎప్పుడును జీవిత విమర్శ కాక తప్పదు. నవల కూడా అంతే. కథ, శిల్పాల వీటి వెనుక దాగి ఉండి పాఠకుని అంతర్నేత్రంలో పట్టుకోగలిగే రచయిత ప్రదర్శించిన జీవిత దృక్పథమే అవుతుంది.

జీవిత దృక్పథమే గొప్ప రచనల ప్రధానంగా కనిపిస్తుందన్న మాటకు దానికి మిగతా విలువలేవీ ఉండవని అర్థం కాదు. ఆ రచన ప్రతిబింబించే దృక్పథాన్ని అవగాహనకు ఆదర్శాన్ని గ్రహించలేని వారికి కూడా అందుబాటులో ఉండే ఆనందాన్నిచ్చే అంశాలు కూడా అందులో ఉండాలి. గురజాడ అప్పారావుగారు తన రచనలను గురించి చెప్పిన మాటలు చూస్తే ఈ విషయం స్పష్టపడుతుంది.

"తెలుగులో నవ్య రీతులకు, నూతన ప్రమాణాలకు
ప్రయత్నించిన మొదటి కవి నన్నెచోడుడే.... శేషేంద్ర
సాంఘిక దృక్పథంతో దర్శించి కథా, కవితా రూపంలో
దాని తత్త్వాన్ని అనువదించడానికి ప్రయత్నించారు.
వారి కథలవల్ల, ఈ విధంవల్ల కొన్ని ఆదర్శాలు
ఉన్నాయి. వాటిని సంస్కృతిపరులు మాత్రం
అర్థంచేసుకొని హర్షించగలరు. సంస్కృతి
శాస్త్రాలు కావ్యకథా సంవిధాన శాస్త్ర ధోరణులను
గమనించి అంతటితో సంతృప్తి పడతారు"[16]

సంస్కృతిపరులకు సంస్కృతి శాస్త్రాలకూ కూడా తన రచనలలో ఆనందం కలిగించే విషయం ఉన్నదన్నారు అప్పారావుగారు. వారికి తన దృక్పథం వేరే శాస్త్రధోరణి. నన్నయగారు కవీంద్రులు ప్రసన్న కథా కవితార్థ యుక్తి ఇతరులకు అక్షరరమ్యత దొరికేటట్లుగా భారతాన్ని రచించారని చెప్పినట్లే ఉన్నది గురజాడ వారు చెప్పుకోవటంతోపాటు. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారి కథలను సమీక్షిస్తూ డాక్టర్ చామర్తి

కనకయ్య,

'శాస్త్రిగారి సాంఘిక కథలలోని వస్తువులు సమస్యలు కొన్ని నేటికి పాతబడినా, వాటిలో ప్రదర్శితమైన సామాజిక దృక్పథం, ముందుచూపు, రచనాకౌశలం ఆ కథలను కలకాలం క్రొత్తగా 'ఉంచుతాయి' అన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.[17]

సామాజిక దృక్పథం, ముందుచూపు రచనాకౌశలం శాశ్వత రచనల గుణాలుగా కనకయ్యగారు భావించినట్లు స్పష్టపడుతున్నది.

ఆధునిక తెలుగు రచయిత్రుల నవలలో కొన్ని ఈ విధమైన సామాజిక నిర్దిష్ట దృక్పథాన్ని శక్తివంతంగా అందించగలిగాయి. జీవిత వృత్తంలో కథనంలో పాత్ర చిత్రణలో సంభాషణలో వర్ణనలో భాషాశైలిలో సహజత్వం ఉట్టిపడే రచనలు, ఇప్పటికీ తమ విలువని సందేశానికి లోపరాకుండా రుజువు చేసుకొన్న రచనలు ఎన్నో తెలుగు నవలా రచయిత్రుల లేఖినుల నుండి వెలువడ్డాయి. 'మంచి రచన చదివాక బాగా భోంచేసినట్లుండాలి' అన్న ఆరుద్ర గారి ఆశయం

నెరవేర్చగలిగిన రచయితలు మనకు చాలమంది ఉన్నారు.

## 2. చిత్తశుద్ధి

శిల్ప నవలలన్నింటిలో కొట్టవచ్చినట్లు కనిపించే మరొక ముఖ్యమైన గుణం రచయిత చిత్తశుద్ధి. ఒక విధంగా ఇది రచయిత వ్యక్తిత్వంతో ముడిపడి ఉన్న అంశం. తాను దర్శించి అనుభవించిన దానిని మాత్రమే రచయిత తన నవలలో ప్రతిబింబింపచేయాలి. తనకు అనుభవంలోకి రాని విషయాలను చూపిస్తే ఆ నవలకు ప్రామాణ్యత సిద్ధించదు. అది పాఠక హృదయాలకు హత్తుకోదు. కొంతమంది సన్నకారు రచయితలు ఇతరుల అనుభవాలను తమవిగా ప్రదర్శించాలని ప్రయత్నిస్తారు. కాలక్షేపం కోసం వినోదం కోసం రచనలు చేసేవారూ ధనార్జన కోసమో ప్రచారం కోసమో వ్రాసేవారు తమ రచనలకు చిత్తశుద్ధి నిజాయితీ లోపించాయనే అంశాన్ని పట్టించుకోరు. రచనా శాస్త్రాలను ఏకరువు పెట్టటం చిత్తశుద్ధి అనిపించుకోదు. తాను దర్శించిన సత్యాలు తన అనుభూతి ద్వారా నవలలో ప్రవేశించాలి.

రచయితకు సామాజిక అవగాహన, దృక్పథం ఉన్నా

ఆ దృక్పథానికి నవతారూపాన్ని ఇవ్వగలిగిన చిత్తశుద్ధి నిజాయితీ కలిగి ఉండాలి. ఈనాటి ఎంతో మంది రచయితలు రచయిత్రులు సిద్ధాంతాలను పక్కనపెట్టటం లేకపోతే ప్రసిద్ధ నవలలు అనుకరించి వ్రాయటం, ప్రజాసామాన్యం పాల్గొంలేకుండుకు లోకసామాన్య విషయాలను అల్పవిషయాలను తమ రచనలకు వస్తువుగా స్వీకరించటం చేస్తూ ఉంటారు. ఈ చిత్తశుద్ధికి ఒక తరగతి విమర్శకులు 'కమిట్మెంట్' అంటే నిబద్ధత అని వ్యవహరిస్తున్నారు. 'కమిట్మెంట్' లేక నిబద్ధతను మార్క్సిష్టు దృక్పథంగల విమర్శకులు రచయితకు వర్గ పోరాట సిద్ధాంతం మీద ఉన్న విశ్వాసానికి ఆవిశ్వాసానికి రచనా రూపం ఇవ్వాలనే నిశ్చయానికి పర్యాయంగా వాడుతున్నారు. దీన్ని వీరు బాహాటంగా రాజకీయాలతో ముడిపెడుతున్నారు.

ప్రస్తుత కాలంలో నిబద్ధత రాజకీయంకాక తప్పదు.
నిబద్ధతావాదం సాహిత్యాన్ని రాజకీయమయం
చేస్తున్నదనే విమర్శకు నిబద్ధుల సమాధానం ఇది.
మనకాలంలోని సమస్యలన్నింటికీ రాజకీయ సమస్య

ఒకటంటే మూలభూతమైనరూపం. అందుచేత రాజకీయాల్ని తప్పించుకోవడం అంటే వాస్తవికతని తప్పించుకోవడమే!'[18] అని వేల్చేరు నారాయణరావు గారు చెప్పిన సిద్ధాంతం. అయితే రాజకీయాలు లేకపోతే దానికి అర్థం ఏమిటో వారు చెప్పకుండా దాటవేశారు. వేదాంతం మన పూర్వులే విడిచిపెట్టారు. కాని పురాణం సుబ్రహ్మణ్య శర్మగారు కుండ బద్దలుకొట్టి,

'సాహిత్యం అంటే అద్దంలో ప్రతిఫలనాలు కాదు
క్రొత్త మానవ వ్యక్తిత్వ ప్రతిష్ఠాపన"
"వీరు చెప్పే ప్రజాస్వామ్యాన్ని, వీరి అహింసను
వీరి ఆదర్శాలు బూటకాలను, వీరి బూటకపు
సాహిత్యాన్ని వీరి నియంతృత్వాన్ని చీల్చి
చెండాడేటానికి కథలు నవలలు, కవితలు
వ్యాసాలు ఎవరైన వ్రాస్తే వాళ్ళే సాంఘిక స్పృహ
ఉన్న రచయితలు అవుతున్నారు"[19]

అని చెప్పారు. వీరిని బట్టి తప్పైనా పై ఉదాహరణలో

వేరే చెప్పవలసిన గత్యంలేదు. సాహిత్యానికి రాజకీయాలతో అందులోనూ పార్టీ రాజకీయాలతో ఉంటే చెత్త నిబద్ధత ఏవిధంగా చూసినా చిత్తశుద్ధి లేనిదే అవుతుంది. ఒక పార్టీ (కి) మొగ్గటాలకు మానవ జాతి ఆదర్శాలకు తేడా చూడని దృష్టి సాహిత్యాన్ని దాని అంతర్గత గతితర్కాన్ని బట్టి గాక దానికి బాహ్యంగా ఉన్న పార్టీ రాజకీయాల దృష్టితో వివేచించటం ఏ దృష్టితో చూసినా న్యాయంతో కూడింది కాదు. కేవలం ఒక సిద్ధాంతాన్ని గుడ్డిగా నమ్మటం చిత్తశుద్ధి కాదు.

ప్రఖ్యాత కళా విమర్శకుడు హెర్బర్ట్ రీడ్ అన్న మాటలు ఈ సందర్భానికి చక్కగా అన్వయిస్తాయి.

What we really expect in a work of art is a certain personal element - we expect the artist to have, if not a distinguished mind, at least a distinguished sensibility. We expect him to reveal something to us

'That is original - a unique and private vision of the world.'

అంటే కళాకారుడు విశిష్టమైనా శక్తి కలిగి ఉండకపోయినా ఇబ్బంది లేదుగాని విశిష్ట భావనా శక్తి తప్పనిసరిగా అతనికి ఉండాలి. తాను స్వయంగా మొదటిసారిగా అనుభవించకపోతే దాన్ని వెల్లడిచేస్తే అతనినుంచి మనం ఆశించేది. ప్రత్యేక లక్షణమైన వ్యక్తిగతమైన తన ప్రపంచ దర్శనాన్ని అతడు మనకు అందిస్తాడని ఆశిస్తాము. ఇతరుల దృక్పథంతో చూడని ఒక యథార్థాన్ని అతడు ప్రపంచంలో దర్శించాలి. దాన్ని అనుభవించాలి. ఆ అనుభవాన్ని మనకు అందించాలి. ఇది అందరూ చేయలేని పని. గొప్ప రచయితలు, కళాకారులు, తత్త్వవేత్తలూ చేయగలిగిన పని. ఇది కళాకారుని నిజాయితీ లేదా చిత్తశుద్ధి అంటే కాదనటానికి వీలులేదు. చాలామంది సాధారణ రచయితలు ఇతరుల అనుభవాన్ని తమదిగా వర్ణిస్తూ గొప్ప రచనలను అనుకరిస్తూ ఉంటారు. ఎన్నో చిత్రవిచిత్ర చమత్కారాలూ కల్పనలూ చేసి అది తమ 'ఒరిజినాలిటీ' కి నిదర్శనంగా చూపుతూ ఉంటారు. ఒక్క వైచిత్ర్యం గొప్ప రచనల్లో కనిపిస్తే కనిపించ

వచ్చినా మోగాని ఉక్తి వైచిత్రి వల్ల, భాషా చమత్కారాలవల్ల ఒక రచన గొప్పది అయినట్లు సాహిత్య చరిత్ర రుజువు చెయ్యటంలేదు. ఏదో కృత్యధర్మాలే తప్ప తాను చెప్పాల్సింది అంటూ ఏదీ లేకపోయినా సరే పాడిందే పాటగా కవిత్వం రాస్తున్న కవులనుద్దేశించి కుందుర్తి గారు అన్న మాటలు ఈ సందర్భంగా స్మరించాలి:

> 'ఈనాడు ప్రణయ కవిత్వం వ్రాసినా, అభ్యుదయ కవిత్వం రాసినా పాడిందే పాటగా కనిపిస్తున్నది. ఎంత సేపటికీ ప్రకటనశీల (Expression) శిల్పం (Technique) లో సమేతంగా ఉపయోగం జరుగుతున్నది. కాని యథార్థ జీవిత చిత్రణకు ప్రయత్నం జరగటంలేదు'.[21]

వేరే మాటల్లో చెప్పాలంటే చిత్తశుద్ధి లోపం. దానితో పాటు శక్తిలోపం కూడా. తాను దర్శించిన సత్యాన్ని వెలువరించాలనే తపన తప్ప రచనకు మరింకేది కారణమైనా సరే అది గొప్ప రచన కాదు. కుందుర్తిగారి మాటలు కవిత్వానికే కాదు నవలలకూ వర్తిస్తాయి. శిల్ప చమత్కారాల వెనక దాగిఉ

తమ చిత్రపటం ఛాయాచిత్రం కన్న ఎక్కువ విలువైనదిగా చెప్పుకొన
యోగ్యతగా చలామణి కావటానికి సామాన్య లక్షణాలు ప్రకటిస్తూ
ఉంటారు. తమ కాలంనాడు ఆధారంలేని ఏదైనా 'సాధన యుక్తంగా' ఉన్న
అభిప్రాయాలకి రూపాన్నిచ్చే లక్షణం అనుకరణ లక్షణం. కొన్ని లక్షణ
అభిప్రాయాలు సంబంధాన్ని కోల్పోయిన మనుష్యులను ఆలోచింపజేస్తాయి.

శాస్త్రాలకు 'ఉన్నవి ఉన్నట్లు' చిత్రించటమే నిజాయితీగా ని
భావించటంకూడా పొరపాటు. ఒకే విధంగా చూస్తే అది కూడా చిత్ర
కళ ఛాయాచిత్రకళ తారాస్థాయికి చేరుతుంది. ప్రకృతి దృశ్యాల చిత్రాలను
గురించి Herbert Read చెప్పినట్లు అన్నా ఫోటోగ్రాఫుల కన్నా,
నవలలో సహజ - వర్ణిస్తాయి.

But as a matter of fact not even
a savage would be deceived into thinking
the photograph an adequate substitute
for the work of art. Nevertheless, it is not
easy to explain this preference without

involving ourselves in a complete theory of aesthetics. Most simply we might say that the artist in painting a landscape (and it is true of whatever the artist does) is not wanting to describe the visible appearance of the landscape, but to tell us something about it. That something may be an observation or emotion which we share with the artist, but more often it is an original discovery of the artist's which he wishes to communicate to us. The more original the discovery is, the more credit we shall give the artist, always assuming that

he has the technical skill sufficient
to make his communication clear
and effective".

ఈ సూచికలు వివరణవల్ల స్పష్టపడుతున్నదేమంటే కళాకారుడు తనకే సొంతమైన, తనదే అయిన ఒక నూతన దృక్పథాన్ని శక్తివంతంగా మనకు అందించాలి. అప్పుడే అతడు గొప్ప కళాకారుడు అవుతాడు. ఈ ప్రమాణాన్ని నవలకు కూడా వర్తింపచేస్తే నవలా రచయిత (రచయిత్రి) తాను చూపిన వాస్తవాలను యథాతథంగా పుస్తకంలోకి ఎక్కించడం కాక తాను ఏర్పరుచుకున్న దృక్పథాన్ని - అది తనకి మెదడుకి సాధికారకమైనది అయి ఉండాలి - ప్రదర్శించాలని తెలుస్తున్నది. ఆ ప్రదర్శనలో తాను చూపిన వాస్తవాలను సహాయకంగా వాడుకోవచ్చు. అందుకే Culler వాస్తవికతావాదం లేక సాహిత్య ఆచారాలు (conventions) ఒకటి అన్నాడు.[23] కాబట్టి వాస్తవాల పట్టిక గొప్ప సాహిత్యప్రక్రియలో ఉండవలసిన అంశం కాదని చిత్రకారుడి లక్ష్యానికి అది చిహ్నం అనే ఈ చర్చవల్ల తెలుస్తున్నది.

చిత్రకుడిని గురించి చర్చ ముగించే ముందు ఒక ప్రశ్న తలెత్తుతుంది. పాత్రల ఆధారంగా చిత్రించే చిత్రకుడి లక్షణంగా దాన్ని చెప్పినట్లు పాత్రలను కాకుండా 'నేలవిడిచి సాము చేయటం' గొప్ప నవల లక్షణంగా భావించే ఆచారం ఏర్పడవచ్చు. కేవలం దృశ్యాలు, కల్పనలు, చమత్కారాలు, శిల్పం మాత్రమే గొప్ప నవల మంచి యోగ్యతలు అని అనుకోవటం సరికాదు. కొంత మంది 'చిన్న' రచయితలు తమ పరిశీలనలో తేలిన వాటిని ఆధారంగా చేసుకొని జీవిత వృత్తాలను నిర్మిస్తూ ఉంటారు. తాము వర్ణిస్తున్న వాటిని గురించిన పరిజ్ఞానం వారికి బాధ కలిగించదు. అనేక నిజమైన రచయితలు ఊహ కల్పించలేరు ప్రారంభంలో తమ గ్రంథంలో చేసిన వర్ణనలను ఉపసంహరిస్తూ రచన సాగిస్తారు. ఏదేమైనా తాము స్వయంగా జీవితాన్ని పరిశీలించి తెలుసుకోవటానికి ప్రయత్నించరు. తాము ఇంతకు విషయాలను గురించిన ప్రామాణిక సమాచారాన్ని సేకరించాలన్న కోరిక కూడా వీరికి ఉండదు. ఈ సందర్భంగా Hudson ఇలా అంటాడు

It is often said that every man
might produce at least one interestinig

novel 'if he would only write faithfully of what he has known and felt for himself; but it is curious fact that in the vast majority of cases this is the last thing that the would-be novelist thinks of doing'

గొప్ప రచయితలు సహజంగా జీవితాన్ని పరిశీలించి తమ చుట్టూ ఒక దృక్పథాన్ని ఏర్పరచుకొంటుండగా, సామాన్యరచయితలు తమకు తెలిసిన దానిని తమ అనుభూతికి అందినదానిని వదిలిపెట్టి ఇతరుల రచనలను అనుకరిస్తూ ఇంకొకరు వాడుకొన్న భావాలనే తమ నవలకు ఆధారంగా స్వీకరిస్తూ రచనలు సాగిస్తారు. అందువల్లనే వాటికి చిత్తశుద్ధి లోపించిందని చెప్పటం జరుగుతున్నది.

ఇంతవరకు చెప్పిన సంగతులవల్ల స్పష్టం అవుతున్న దేమంటే గొప్ప నవలలకు చిత్తశుద్ధి (ప్ర) ముఖ్యలక్షణంగా కనిపిస్తుంది. ఇది ఒక సిద్ధాంతాలకు నిబద్ధతనా?, వాస్తవాలను యథాతథంగా

చిత్రించటంగాని, తాత్వికంగా తనకు నచ్చిన చెప్పిన అభిప్రాయాలను వెలువరించటంగాని. కానీ సహజంగా తనకున్న జీవిత దృక్పథాన్ని శక్తివంతంగా ఉండటానికి ప్రయత్నించినప్పుడే రచయిత గొప్ప రచయిత అవుతాడు: రచనలను గొప్ప రచనగా ఉంచుతుంది. ఈపని చేయటం ప్రారంభించుండికో సాధ్యపడుతుందనుకునే గొప్ప నవలలు కొన్నింటిపై ఉన్నాయి.

## 3 రచనాశిల్పం

రచయిత్రికి స్పష్టమైన సామాజిక అవగాహన జీవిత దృక్పథం ఉండవచ్చు. ఆ అవగాహనను వెలువరించటానికి ప్రకృతి నిక్షిప్తం చేయగల అనుభవాలు ఆమె సొంతం ఉండవచ్చు. అయితే దృక్పథము, చిత్తశుద్ధి మాత్రమే నవల గొప్పదనానికి పునాదులు కాలేవు కొన్ని సందర్భాల్లో. ఊహించటంవల్ల రచయిత్రి రాస్తున్న నవలకు ప్రామాణికత లభించే అవకాశం తగ్గుతుంది. అంతమాత్రంలోనే నవల ప్రజా హృదయాలను ఆకర్షించలేదు. నవలను పొందించే రచనాశిల్పం వల్లనే రచయిత దృక్పథం అనుభూతి చక్కగా శక్తివంతంగా పాఠకుల హృదయంలోకి ప్రవేశించగలుగుతాయి. లేకపోతే ఆ భావాలు

గా, అంటే వైజ్ఞానిక తత్వ్వచర్చలుగా అభిప్రాయాలుగా హేతువాదంగా పాఠకుని మేధస్సుకు కదిలిస్తాయేగాని హృదయానికి హత్తుకోలేవు. హృదయ సంబంధం లేని రచన కళారూపం ఎన్నటికీ కాలేదు. అందువల్లనే నవలారచనగాని మరే యితర సృజనాత్మకమైన కళగాని హృదయానుభూతికి చెందింది అయి ఉండకతప్పదు.

'అమోఘ, మగాధ, మచింత్య, మమేయం
ఏకాంత, మద్వైతం
త్రైలోకమై శాశ్వతమైన దివ్యానుభవం
బ్రహ్మానుభవం' వెలిగించకతప్పదు. ఈ మాటలు

ప్రధానంగా కవి తానుభవాన్ని గురించి చెప్పినవే అయినా తరువాత మార్పులతో గొప్ప నవలలు చదివినప్పుడు కలిగే అనుభూతిని వర్ణించటానికి కూడా వర్తిస్తాయి. కవి లేదా రచయిత పొందిన ఈ అనిర్వచనీయమైన అనుభూతిని పాఠకునికి అందించటానికి కావలసిన ప్రజ్ఞనే శిల్పంగా నిర్వచించవచ్చు. శిల్పాన్ని కేవలం వైజ్ఞానిక వ్యాపారంగా నిర్వచించటం సరికాదు. విజ్ఞానికి శిల్పానికీ అనుభవానికీ అవినాభావ సంబంధం ఉంది

తెలుస్తుంది. హృదయానుభూతి లేకుండానే రచన సాగించేవారు, ఇప్పటికి ఏమీ లేకపోయినా రచించాలని తాపత్రయపడేవారు శిల్పాన్నే ముఖ్యానికి ప్రవర్తకంగా పరిగణించి, అలంకారికులు విమర్శకులు ప్రతిపాదించిన శిల్ప పద్ధతుల సహాయంతో అప్పక అనుసరించాలని తెలిపే భావశక్తితో కొన్ని విచిత్ర శిల్ప విన్యాసాలను సృష్టించాలని రచనలు చేయడం జరిగింది. అటువంటి శిల్ప ప్రధాన రచనలు పాఠకునికి కుతూహలాన్ని రేపవచ్చు; రచయిత శిల్ప చాతుర్యం పట్ల ప్రశంసా భావాన్ని కలిగించవచ్చు. అంతే గాని కేవల శిల్పం తనంతట తానుగా పాఠకుని హృదయానుభూతికి కారణం కాదు. మరి అయితే అది రచయిత పొందిన అనుభూతిని పాఠకునికి చేరవేసే సాధనం అంతే. శిల్పాన్ని అటువంటి సాధనంగా రూపొందించుకోగల ప్రతిభ వల్లనే కొన్ని రచనలు 'గొప్ప' రచనలవుతున్నాయి Herbert Read చెప్పినట్లు,

> 'Form.... is not in the actual Practice of artists an intellectual Product. It's rather emotion directed and defined

> and when we describe art as
> 'The will to form' we are not
> imagining an exclusively intellectual
> activity, but rather an exclusively
> instinctive one'.

ఈ వాక్యాలలో ప్రతిపాదించిన అంశం ఎంత సూటిగా యదార్థాన్ని తెలియజేస్తున్నదో గమనించదగినది.

అయితే అనుభూతి దానంతటదే శిల్పంగా రూపొందుతుందనటం కూడా హేతుసమ్మతం కాదు. రచయిత అనుభూతి పొందటం ఒక వ్యాపారం. అయితే ఆ అనుభూతిని ఒక నిర్దిష్ట లక్ష్యం వైపుకు మళ్ళించి స్పష్టంగా నిర్వచించటం - అంటే దానికి ఆకృతిని కల్పించటం మరొక వ్యాపారం. అనుభూతి వల్లనే ఆకృతికి ప్రాణం వస్తుంది కాని ఆకృతిలేని అనుభవం అవాఙ్మానస గోచరంగా అతీంద్రియంగా మిగిలిపోతుంది. ఈ ఆకృతి కల్పన పైనే రచనాశిల్పం కాబట్టి గొప్ప రచయితలు అవలంబించిన శిల్పాన్ని పరిశీలించి కొన్ని సామాన్య లక్షణాలను ఏకత్రం చేసుకోవటం ఇప్పుడు

చేయవలసిన పని.

రచనాశిల్పాన్ని స్థూలంగా కథా సంవిధాన పద్ధతి, పాత్ర చిత్రణ, శైలి అని మూడు విభాగాలుగా విభజించవచ్చు. కథను ఇతివృత్తంగా మలుచుకోవటంలో రచయిత చూపే ప్రజ్ఞ, కథను నడిపించిన తీరు మొదలైన అంశాలను కథాసంవిధానంగా చెప్పవచ్చు. రచయిత సృష్టించిన పాత్రలు, వాటి సంభాషణలు, ఆ పాత్రలను నిర్వహించిన తీరు ప్రయోజనం ఇత్యాదులు పాత్రచిత్రణ కిందకు వస్తాయి. రచయిత ప్రయోగించిన భాష, రచనలో స్పష్టత, సరళత, గ్రాహ్యత, పదజాలం వంటి అంశాలు శైలిలో భాగాలుగా ఉంటాయి.

కథా సంవిధానం:

అధమ వర్గానికి చెందిన నవలా రచయితలు ఇతివృత్తానికి ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తారనీ నిజమైన నవలా రచయితలు పాత్రలను సృష్టిస్తారనీ అంటూ ఉంటారు.[27] అంటే పాత్రలను నిర్లక్ష్యం చేస్తూ కేవలం కథా వస్తువుకీ కథా గమనానికీ సంఘటనలకు ప్రాధాన్యతనివ్వటం సరియైన పని కాదని అభిప్రాయం. అయితే సంఘటనలు లేనిదే

పాత్రల స్వభావాలను మనస్తత్వాలను వర్ణించటం సాధ్యం కాదు. నవల కథ చెప్పటం వరకే పరిమితం కాకూడదని 'ఇంకా కొన్ని రాండ్' జీవితం కథ చెప్పదు. అది వెంటనే మీద ముద్రవేస్తుంది' అన్నారు. ' నవల కొన్ని పరిస్థితులనే దృశ్యాలను సృష్టిస్తుంది కాని ఇతివృత్తం దానికి ప్రాధాన్యం కాదు అనే వారున్నారు.[28] ఇతివృత్తమే ముఖ్యమనే వారికీ పాత్ర చిత్రణమే ముఖ్యమనే వారికీ జవాబుగా Hudson ఇలా తెల్పుతున్నారు.

'... the personal reaction to circumstances will always remain a central consideration. Incident is thus rooted in character and is to be explained in terms of it. One point to be kept in view therefore, in the examination of a novel is the degree of closeness with which plot and characters are interwoven.'[29]

ఇతివృత్తము పాత్రలు విడదీయరాని అనుబంధంగా ఉండిపోయినప్పుడే నవల అత్యున్నత స్థాయికి చేరుతుంది. ఇందులో ఏ ఒక్కదానికీ అతి ప్రాధాన్యత

లభిస్తే ఆ నవలకు విస్తృత ప్రజాదరణ వచ్చే ఆస్కారం ఉండదు. చెప్పేదేమంటే, కథాకథనం ఇతివృత్తం నవలకు ప్రాముఖ్యత చేకూర్చగల అంశాలు

నవలా రచయిత సృష్టించిన పాత్రలలో పాఠకుడికి ఆసక్తి ఏర్పడి వారు చివరకు ఏమవుతారో తెలుసుకోవాలన్న ఉత్కంఠ జనిస్తుంది. ఇతివృత్తం ద్వారానే పాఠకుల కోరిక నెరవేరుతుంది. కథకు కూడా అది ముఖ్య అంశం ఉండాలి. ఇతివృత్త ప్రాధాన్యతను వివరిస్తూ ఈ సందర్భంగా సామర్‌సెట్ మామ్ అన్న మాటలివి:

> The chief use of a plot is one that many people do not seem to have noticed. It is a line to direct the reader's interest. That is possibly the most important thing in fiction, for it is by direction of interest that the author carries the reader along

'from page to page and it is by direction of interest that he induces in him the mood he desires'.[30]

పాఠకుని ఆసక్తికి పథనిర్దేశం చేసి ప్రతి సంఘటనకు తగిన మలుపులకు నడిపిస్తూ చదివించగల శిల్పమే ఇతివృత్తం. ఇతివృత్తమే ఉత్కంఠను కల్పిస్తుంది. పాఠకుడు కుతూహలాన్ని అణచుకోలేక తర్వాత చదివింపజేసేది కూడా ఇతివృత్తం నడిపే విధానమే. E.M. Foster కథ విషయాన్ని గురించి చర్చిస్తూ, నవల కాలక్రమం పైనే ఆధారపడి జీవితంలో కూడా విలువలను కూడా చిత్రించాలని, కేవలం కథ మొదలు విలువలను మాత్రమే వర్ణిస్తుందని చెప్పారు. Life in Time and Life by Values అన్న రెండింటి సమన్వయం ద్వారా నవల ప్రాశస్త్యాన్ని గ్రహించగల విధానాన్ని తెలుపుతుంది.[31]

కథ విస్తృతంగా నవలా రచయిత తన జీవితానుభవాన్ని బట్టి కూడా నవలా సౌందర్యం ఆధారపడి ఉంటుంది. కథ విస్తరించేకొద్దీ రసం రంజించటం మానవ స్వభావంలోనే ఒక భాగంగా కనిపిస్తున్నది. ఎంతో

మేధావులు వైజ్ఞానికులు కూడా ఉపరాధపరిశోధక నవలలు చదివి ఆనందించటం చేస్తుండటం గమనిస్తున్నది.[32] కథ చెప్పటం అనేది సహజసిద్ధంగా వచ్చే కళ కాని మేధాశక్తివల్ల వచ్చేది కాదు. అలెగ్జాండర్ డ్యూమా కథ చెప్పేకళను చెప్పగల నవలాకారులలో ప్రపంచసాహిత్యంలోనే అగ్రుడు. అతని కథ చెప్పేతీరు పాఠకులను ఇట్టే ఆకర్షిస్తుంది. కథ చెప్పటంలో కాని పాఠకుడు ఆకథాగమనాన్ని అనుసరించటంలోగాని శ్రమ ప్రయత్నం ఉన్నట్లే కనిపించదు. సునాయాసంగా ఎత్తైన కొండ కొన నుంచి జాలువారే నెలయేటి ప్రవాహంలాగా డ్యూమా కథ సాగిపోతుంది. ఈ కథాకథనం నవలలోని అన్ని భాగాలతో సామరస్యత కలిగి ఉంటేనే నవల రాణిస్తుంది. ఇక కథ ఇతివృత్తంగా మలచినప్పుడు ఇతివృత్తం ఎంత బిగువు లేకుండా ఉండవచ్చు; చాలా బిగువుగా ఉండవచ్చు. బిగువుగా లేని ఇతివృత్తంలో సంఘటనలు విడివిడిగా ఉంటాయి. వాటన్నింటినీ ఏకం చేసేది కథానాయకుడు ఒక్కడే ఉంటాడు. బిగువైన ఇతివృత్తం ఇందుకు భిన్నంగా ఒకదానితో ఒకటి సన్నిహితంగా సంబంధించిన సంఘటనలతో కూడి ఉంటుంది. ఇతివృత్తం ఏ విధంగా ఉన్నా గొప్ప నవలల్లో

దానికి రెండు ముఖ్యలక్షణాలు ఉండితీరతాయి. మొదటిది ఇతివృత్తంలో ఎప్పుడైనా కృత్రిమత్వం కనిపించదు; సహజంగా నడుచుకున్నట్లే అనిపిస్తుంది. రెండవది అది నిజంగా జరిగి ఉంటుందని లేదా కనీసం జరిగి ఉండే ఆస్కారం ఉందని పాఠకుడు నమ్మగలిగినట్లుగా ఇతివృత్తం మలచబడుతుంది. ఏ మార్గంలో సాధించినా, అంటే ఇతివృత్తం బిగువుగా ఉన్నా కొంత సడలింపుతో కూడి ఉన్నా, తప్పనిసరిగా ఈ రెండు లక్షణాలను అంటే సహజత్వం నమ్మదగినదిగా ఉండటం అనే లక్షణాలను కలిగి ఉంటుంది.

కథ చెప్పటంలో సాధారణంగా ప్రయుక్తం అవుతున్న పద్ధతులు మూడు: ఒకటి కథన ప్రక్రియ: అంటే ప్రత్యక్షంగా సూటిగా కథ చెప్పటం. రెండు: ఆత్మకథా ప్రక్రియ: ఇందులో కథ ఉత్తమ పురుషలో సాగుతుంది. మూడు: సమాచార పత్ర ప్రక్రియ లేక 'డాక్యుమెంటరీ'. లేఖలు, డైరీలు మొదలైన వాటి ద్వారా కథ నడిపించే విధానం. ఈ మూడింటిలో దేనికి ఉన్న బాగోగులు దానికి ఉన్నాయి. ఏదో విలక్షణమైన ప్రత్యేకమైన ప్రయోజనం ఉంటే

తప్ప ఆఖ్యాన పద్ధతిని అనుసరించటమే ప్రశస్తం. గొప్ప నవలా కారులంతా ఇదే పద్ధతికి అవలంబించారు.

## పాత్ర చిత్రణ

నవలా శిల్పానికి ప్రాణం పాత్రచిత్రణ. గొప్ప నవలలకు అవి సృష్టించిన పాత్రలను బట్టే ప్రఖ్యాతి రావటం అందరికీ తెలిసిన విషయమే. రచయిత అందించదలచిన అనుభూతిని బట్టి అతడు సృష్టించే పాత్రల స్వభావం ఆధారపడి ఉంటుంది. పాత్రలు సజీవ మూర్తులుగా స్వతంత్ర వ్యక్తిత్వం కలవిగా ఉన్నప్పుడే అవి పాఠకులకు ఆమోదయోగ్యంగా ఉంటాయి. తమ స్వభావాలలో సంక్లిష్టత కల పాత్రలే వాస్తవానికి దగ్గరగా ఉంటాయి. సరళంగా ఒకే నమూనాలో ఉండే పాత్రలు (Typal Characters) గొప్ప నవలలో కనిపించవు. ప్రతి పాత్రలోనూ స్వభావ సంక్లిష్టత, వైరుధ్యం కనిపిస్తాయి. ఆ పాత్రలు అనుభవించే సుఖదుఃఖాలలో పాఠకుడు పాలు పంచుకొంటాడు. ఆ పాత్రలలో తాను లీనమైపోతాడు.

పాత్ర చిత్రణలో సృజనాత్మక ప్రతిభకు, కౌశలానికి ఉన్న తేడాను గుర్తించాలి. సృజనాత్మక ప్రతిభ కల రచయిత సృష్టించిన

పాత్రలకు స్వతంత్ర ప్రతిపత్తి లభిస్తుంది. సృజనాత్మక ప్రతిభ కల వారికి తమ ప్రతిభ పనిచేసిన తీరు తమకే తెలియకుండా పోతుంది. ఇది మనస్సుకు అందుపట్టని ఒక మర్మంగా అనిపిస్తుంది. థాకరే తన పాత్రలను గురించి,

> 'I don't control my characters; I am in their hands, and they take me where they please' అన్నాడు.[33]

తాను సృష్టించిన పాత్రలు తన అధీనంలో లేవని తానే వాటి అధీనంలో ఉన్నానని అవి వాటికి ఇష్టమైన చోటికి తన్ను తీసుకుపోతాయని దీని భావం. ప్రపంచసాహిత్యంలో అనితరసాధ్యంగా నిలిచిపోయిన పాత్రల విషయంలో ఈ అనుభవం నిజంగానే కనిపిస్తుంది. ఒక పాత్రను భావించి రూపకల్పన చేసిన క్షణం నుంచి రచయిత ప్రతిభ రచయితకు తెలియకుండానే ఆ పాత్రను నడిపే బాధ్యతను స్వీకరిస్తుంది. కేవలం కౌశలంతో నిర్మించిన పాత్రలు బుద్ధిపూర్వకంగా తెలిసి చేసే ప్రయత్నం వల్ల సిద్ధించినవి. అవి ఎంత పరిపూర్ణమైనవిగా కనిపించినా కృత్రిమ లక్షణాలు వాటికి ఉంటాయి

కాని జీవితాల సామ్యానికి అందుకోలేరు. గొప్ప నవలల్లో కనిపించే పాత్రలు ఈ విధమైన స్వతంత్ర ప్రతిపత్తికలిగి ప్రవర్తిస్తాయి.

ఒక పాత్ర పాఠకుడికి నమ్మకం కలిగించలేదు అంటే రచయిత వ్యక్తిత్వంలో ఆ పాత్రకు ప్రతిబింబించిన లక్షణాలు లేక పోవటమే. రచయిత వ్యక్తిత్వానికి పాత్రచిత్రణకు ఎంతో సన్నిహిత సంబంధం ఉన్నదని సామర్‌సెట్ మామ్ భావిస్తున్నాడు. ఆయన అభి ప్రాయంలో రచయిత ఒక వ్యక్తి కాడు; ఎంతో మంది వ్యక్తుల సమ్మేళనం. రచయిత 'అనేకం' కాబట్టే అనేక పాత్రలను సృష్టించగలడు. రచయితలో ఎన్ని వ్యక్తిత్వాలుంటే రచయిత అంతగొప్ప వాడవుతాడు.[34] ఈ బహువిధ వ్యక్తిత్వం వల్లనే ఒక్కొక్కప్పుడు కళాకారుడి జీవితానికి రచయిత కళాకృతికి మధ్య వైరుధ్యం కనిపిస్తూ ఉంటుంది. తనలో 'లేని' వ్యక్తిని వర్ణించాలంటే రచయిత పరిశీలన మీదే,

'he has had to fall back on observation
and so has only described, not begotten.'
The writer does not feel with; he feels in

"It is not sympathy that he has, that too often results in sentimentality; he has what the psychologists call empathy"[35]

ఈ వాక్యాల వల్ల చాలా విస్మయాత్మకమైన అంశాలు సూచితం అయ్యాయి. రచయిత సృష్టించే పాత్రలు తనలోని వ్యక్తులవే కావాలి. అంటే ఏదైన విధంగా ఆ పాత్ర స్వభావం తన స్వభావంలో అంతర్గతంగా ఉన్నదే అయి ఉంటుంది. అప్పుడే రచయిత పాత్ర 'తో' సానుభూతి చెందటం కాదు జరిగేది. అలా అయితే లభించే ఫలితం అర్థం లేని ఆవేశం. రచయిత పాత్ర 'లా' జీవించి భావిస్తాడు. దీనిని 'ఎంపతీ' అని మనస్తత్వశాస్త్ర వేత్తలు వ్యవహరిస్తారు. తనలో లేని వ్యక్తిని చిత్రించటానికి రచయిత ఎన్ని కొన్ని ప్రయత్నిస్తే అతడు సజీవవ్యక్తిని వర్ణనకే కాని సృష్టించలేడు. ఇది చాలా శ్రద్ధగా ఆలోచించవలసిన సిద్ధాంతం. ఈ సిద్ధాంతానికి పాఠకులకి వివరిస్తూ మామ్ ఇలా అంటాడు.

"It may be that we are all ~~[illegible]~~ of us

a bundle of mutually contradictory selves but the writer, the artist, is deeply conscious of it. With other men, the life they lead makes one side of them predominant, so that, except perhaps in the depths of subconscious, it ends by being the whole man. But the painter, the writer, the saint, is always looking in himself for new facets; he is bored at repeating himself and seeks, though he may be without actually knowing it, to prevent himself becoming one-sided. He never gets the opportunity to grow into a self-consistent, coherent creature"[36]

ఆయన దృష్టిలో మనందరమూ పరస్పర వైరుధ్యాలతో కూడిన వ్యక్తిత్వాలు

ఉన్నాయి. ఈ సంగతి కథాకారులకు అత్యాశ్చర్యంగానే తెలుసు. సామాన్యుల జీవనవిధానం వారిలో ఉన్న ఏకైక వ్యక్తిత్వమే ప్రబలంగా వ్యవహరించేటట్లు ఉంటుంది. రచయిత, ఆధ్యాత్మికుడు, చిత్రకారుడూ కొత్త వ్యక్తిత్వాల కోసం తమ లోపలికి దృష్టి ప్రసరిస్తారు. ఒకే విధంగా ఉండటం వారికి విసుగు పుట్టించి ఏకపక్షంగా ఉండకుండా ఉండాలని ప్రయత్నిస్తారు. వారిక గల ఒకే వ్యక్తిగా రూపొందే రచనా కాలం కొంతకాలానికి కానే కాదు. షేక్స్పియర్ వంటి వారికి ఇలాంటి బహుముఖ వ్యక్తిత్వాలున్నాయని అందుచేతనే ఆయన సృష్టించిన పాత్రలు సజీవంగా లోకసామాన్య భూమికలకు అతీతంగా ఉన్నాయని మనం ఊహించాలి.

ఈ విమర్శకు రచయిత వెలిబుచ్చిన అభిప్రాయాలతో సొంతం ఏకీభవించినా ఏకీభవించకపోయినా, ఆయన చెప్పిన మాటలలో నిగూఢంగా ఉన్న సత్యాన్ని మాత్రం కాదనలేము. తాను సృష్టించే పాత్రలు తన వ్యక్తిత్వం లోనించి పుట్టుకు రావాలి. బయటి వ్యక్తులను చూసి వర్ణిస్తే సరిపోదు. [illegible] విశ్వనాథ సత్యనారాయణ వందల పాత్రలను సృష్టించినా అనన్యసామాన్యంగా సజీవంగా కల్పించటానికి వారి పుట్టుక సాధనం ప్రయోగ రచయితల వ్యక్తిత్వం

కావటమే అందుకు కారణం. మిల్టన్ చెప్పినట్లు

'A good book is the precious life-blood of a master spirit, embalmed and treasured up on purpose to a life beyond life'

ఒక మహానుభావుని ఆలోచనల జీవనధారకు చెందినదే మంచి పుస్తకం. దానికి శాశ్వతత్వాన్ని కల్పించటానికి దానిని కావాలనే గ్రంథరూపంలో భద్రపరచటం జరిగిందని మిల్టన్ వాక్యాల సారాంశం.

పాత్రచిత్రణ సూటిగా ఉండవచ్చు లేదా నాటకీయంగా ఉండవచ్చు. మొదటి పద్ధతిలో రచయితా పాత్రలను తానే వర్ణిస్తాడు. రెండవ పద్ధతిలో సంభాషణ ద్వారా ప్రవర్తన ద్వారా పాత్రలే తమ స్వభావాన్ని తాము వెల్లడించుకుంటాయి. రచయిత తానుగా పాత్రలను గురించి చెప్పడు. పాత్రల అంతరంగ జీవితాన్ని, ఉద్వేగాల ఉద్వేగాల సంక్లిష్టతను తెలియజేయటానికి కొందరు నవలా రచయితలు ప్రత్యేక పద్ధతిని అనుసరించారు. ఆధునికులు నాటకీయతకు అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. నాటకానికి ఉన్న నిబంధనలు నవలకు వర్తించవు కనుక నవలా రచయిత తన స్వేచ్ఛను

పోగొట్టుకొని నాయిక మృత్యువాత పడి ఉండవలసిన అవసరంలేదు. నవ్య నవలలు రెండు పద్ధతులనూ తమ ప్రయోజనాలకు అనుగుణంగా ఉపయోగించుకున్నాయి.

పాత్ర చిత్రణలో నవలా రచయిత అవలంబించే పద్ధతి ఏదైనా అతనికి ముఖ్యంగా మానవ స్వభావాన్ని గురించిన విశాల సన్నిహిత జ్ఞానం కావాలి. మానవ స్వభావం వర్తించే విధానాలు ఉద్వేగాలు ఉద్రేకాలను గురించి నిశితంగా పరిశీలన ఉండాలి. సృజనాత్మకశక్తి, నాటకీయ సానుభూతి ఉండాలి. అవి ఉంటే అతడు కల్పించే పాత్రలు నిజం అనిపిస్తాయి. ఇతివృత్తం కోసం కొన్ని సంఘటనలను సృష్టించటం కోసం పాత్రల స్వభావాన్ని తారుమారు చేయటం, పాత్రలు తర్కసంగతంగా కాకుండా తమ ఉద్వేగాలను మార్చుకోవటం సాధారణ రచనలలో కనిపిస్తూ ఉంటుంది. ఇతివృత్తమూ పాత్రలు ఒకదానితో ఒకటి సంబంధించినవి కనుక ఒకదానికోసం మరొకదానిని నష్టపరచటం సరియైన పద్ధతి కాదు. నవ్య నవలలన్నింటిలోను ఈ రెండింటి మధ్య సామరస్య పూర్వకమైన సమతూకం చెడకుండా ఆద్యంతమూ కనబడుతుంది.

## 4. శైలి

రచయిత ప్రత్యేక వ్యక్తిత్వానికి అద్దం లాగా ప్రతిబింబించే అంశం. రచయిత రచనలో ప్రయోగించబడిన శైలి. ఏదైనా ఒక వాక్యసముదాయాన్ని చూసి ఇది ఫలానా రచయిత వ్రాసినది అయి ఉంటుంది అని మనతో చెప్పించగలిగిన గుణమే శైలి. 'Style is the man' అని ఆంగ్లంలో ఒక నానుడి ఉన్నది. ఒక రచయిత శైలి లాగా మరొక రచయిత శైలి ఉండదు. శైలి వల్లనే గ్రంథానికి రచయిత ముద్ర వస్తుంది. పదాల ఎంపిక, వాటి మలుపు, వాక్య నిర్మాణం, వాటి ప్రత్యేక లయ ఊపు ఇవన్నీ రచయిత వ్యక్తిత్వంతో అంతః ప్రేరణ( Instinct )గా ముడిపడి ఉంటాయి. అందుచేతనే ఇది నూటికి నూరుపాళ్ళు వ్యక్తిగత లక్షణం. తాను చెప్పదలచినది తనదే అయినప్పుడు దాన్ని చెప్పే తీరు కూడ తనదే కావాలి. గొప్ప రచయితలందరూ తమకు తాముగా ఒక ప్రత్యేక శైలిని రూపొందించుకొన్నవారే.

శైలిలో ప్రధాన భాగం ఆక్రమించేది భాష. రచయితకు భాష మీద కొంత వరకైనా అధికారం ఉండాలి. ఆధునిక రచయిత్రులు, రచయితలు చాలామంది భాష పట్ల తగినంత శ్రద్ధ చూపటం లేదనేది

తరచు వినబడే విమర్శ. భాష అందరికీ సామాన్యమే అయినా, రచయిత తాను వాడే భాషను చేతనైనంత గ్రహించినా దానికి తన రచనల్లో ఒక విలక్షణ వ్యక్తిత్వాన్ని ఆపాదిస్తారు. నిత్యనూతన శబ్దాలు వివరాలకే తన ప్రయోజనాన్ననుసరించి కొత్త భావాలను కలుగజేస్తారు. అందువల్లనే నిత్యనూతనమైన భాషకూ రచయిత ప్రయోగించే భాషకూ చాలా తేడా ఉన్నట్లుగా కనిపిస్తుంది. రచయిత ప్రయోగించే భాష కేవలం అతడు నేర్చుకొన్నది మాత్రమే కాదు. అతని జీవితం వ్యక్తిత్వం అతడు వాడే భాషను ప్రతిఫలిస్తాయి. అందువల్లనే చాలవరకు రచయిత శైలి అతని వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది.

కొంతమంది రచయితలు తాము ఉద్దేశించిన అర్థాన్ని పాఠకులకు అందించటంలో విఫలులౌతూ ఉంటారు. దీనికి కారణం వారి శైలిలో స్పష్టత లోపించటం. చాలవరకు అస్పష్టత ఆలోచనలో శుద్ధి లేకుండటం వల్ల వస్తుంది. స్పష్టంగా వ్రాయటం ఎలాగో తెలుసుకోవటానికి వారు శ్రమపడరు. దానికోసం ప్రయత్నించి కృషి చేయరు. అంతేగాక అస్పష్టత ఉన్నత భావాలకు చిహ్నమని

'తెలగా' జనానికి అందుబాటులో లేకపోవడమే తమ భాష గొప్పతనమని కొంత మంది అనుకుంటారు. గొప్ప రచయితలు ఇలాంటి ప్రలోభాలకు లొంగరు. వారు స్పష్టత కోసం కృషి చేస్తారు, స్పష్టతకే ప్రాధాన్యత నిస్తారు. గొప్ప నవలలన్నిటిలో స్పష్టత ప్రధానంగా కనిపిస్తుంది.

స్పష్టతతో పాటుగా ఉండవలసిన మరొక ముఖ్యమైన గుణం సౌలభ్యత లేదా సరళత. ఆడంబర పదప్రయోగం, వాడుకలో లేని మాటలు పూల పదాలను ప్రయోగించటం, అలంకారిక భాషనే వాడుక చేయటం సరళతను చెడగొడతాయి. సముద్ర తరంగాలలాగా దూసుకొని వచ్చే వాక్యాలు వినటానికి బాగా ఉంటాయేగాని వాటి అర్థం మీదికి మన దృష్టిని పోనీయవు. అదీగాక ఈనాటి సాధారణ జన జీవితాన్ని వర్ణించటానికి కావలసింది సరళమైన భాషగాని జటిలమైన భాష కాదు. గొప్ప రచయితల నవలల్లో భాష చాలా సరళంగా ఉంటుంది. సరళంగా వ్రాయటం చాలా తేలిక అని కొందరు అపోహ పడవచ్చు. కానీ ఎంతో శ్రమకోర్చిగాని వల్లగాని సరళత్వాన్ని సాధించలేదని సోమర్ సెట్ మామ్ అంటున్నాడు. భాషా వైదగ్ధ్య ప్రదర్శనకు

ఎంత కృషి అవసరమో సులభశైలిలో వ్రాయడానికి కూడా అటువంటి కృషి అవసరమని చాలా తక్కువ మంది గ్రహిస్తారు. గొప్ప రచయితలు తమ శైలితో పాఠకులను ఆకర్షించాలని ప్రయత్నించరు. వారి భావశబలత, వారి ప్రతిభా పాటవం పాఠకులను ఆకట్టుకుంటాయన్న ప్రత్యేకించి వారికై వెదుక్కోరు. డాక్టర్ జాన్సన్ ఎడిసన్ గురించి వ్రాస్తూ అన్నమాటలు ఈ సందర్భంలో గమనించదగినవి.

> "whoever wishes to attain an English style, familiar but not coarse, and elegant but not ostentatious, must give his days and nights to the volumes of Addison"[38]

శైలికి ప్రాశస్త్యం తెచ్చే మాధుర్యం (Euphony) మరొక ముఖ్యలక్షణం. కేవలం అనుప్రాసలవల్ల ప్రాశస్త్యం సిద్ధించగలదనుకోవటం పొరపాటు. మాటలకు తూకం ఉన్నది: గుణం ఉన్నది: ఆకారం ఉన్నది. వీటిని తెలిసి చూడటానికి వినటానికి కూడా ఇంపుగా ఉండేటట్లు రచయిత వాక్యాలను

39

రాయాలి. వాక్యాలను సరిచూసుకొని సొగసుగా పరిపూర్ణమైనవిగా ఉండేటట్లు రచయిత వాటిని ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలి. కొన్ని నవలలో వాక్యనిర్మాణం ఎంతో పొందికగా పొంకంగా ఉంటుంది. యాంత్రికంగా ఊతపదాలను ప్రయోగించటం జరగకుండా జాగ్రత్త పడాలి. సౌలభ్యం, సరళత, స్వాభావికత చెడకుండానే ఆసక్తిదాయకంగా రచనసాగిస్తే అది పరిపూర్ణమైన రచన అవుతుంది. మంచినవలలో కష్టపడి వ్రాసిన వాక్యాలు కనిపించవు. అంతా అనుకోకుండా యాదృచ్ఛికంగా జరిగిపోయినట్లే అనిపిస్తుంది. అంతే రచయిత మంచినవలకోసం శ్రమపడలేదని అర్థం కాదు. ప్రతిపదాన్ని జాగ్రత్తగా మళ్లీ మళ్లీ పరిశీలించి వ్రాసిన రచయితల రచనకూడా చదివేవారికి అప్రయత్నంగా వ్రాసిన భావం కలుగజేస్తుంది.

ఆధునిక రచయితలు పూర్వసాహిత్యాన్ని చదవటంవల్ల తమకు భాషాపరంగా కలిగే లాభం ఉండదని భావిస్తూ ఉంటారు. కాని ఆ అభిప్రాయం సమంజసమైనదికాదు. తనకాలంనాటి వాడుక భాషకే రచయిత గ్రహించటం మంచిదే. వార్తాపత్రికలు చదవటంవల్ల ఈనాటి పదప్రయోగ విధానం బాగా పట్టుబడే మాట కూడా వాస్తవమే. అయితే

వ్రాస్తే పత్రికల భాషలో వ్యక్తిత్వం ఉండదు. అన్నిపత్రికలలోనూ దాదాపు ఒకటే శైలి ఒకటే భాష ఉంటాయి. తన వ్యక్తిత్వానికి సరిపోయే విధంగా రచయిత పత్రికా భాషను మలచుకొని ఉపయోగించుకొని దానికి వ్యక్తిత్వ్య కల్పించాలి. ప్రాచీన కాలం నాటి ఉన్నత గ్రంథాలను ఆధునిక రచయితలు అధ్యయనం చెయ్యటం చాలా అవసరం అంటూ 'మామ్'

"The writer can only be fertile if he renews himself and he can renew himself if his soul is constantly enriched by fresh experience. There is no more fruitful source of this than the enchanting exploration of the great literatures of the past" అని వ్రాసియున్నారు.

ఈనాటి రచయితలు తమ సొంత శైలిని వ్యక్తిత్వాన్ని ప్రస్ఫుటం చేయాలంటే వారు ఎక్కువ సంఖ్యలో గ్రంథాలు చదవాలని ఉద్బోధిస్తూ 'మామ్' వారు ఆపనిచేయాలంటే అధికంగా సృష్టించగలిగిన సామర్థ్యం వారిలో ఉండాలి.

దానికోసం వారి అంతరాత్మకు వినూత్నానుభవాలు కలుగుతూ పరిష్కృతి కలిగించాలి. అటువంటి పరిణతి అనుభవాల ప్రాచీనసాహిత్య అవలోకనం వల్ల సిద్ధిస్తుంది అనే అభిప్రాయాన్ని వెలువరించారు. గొప్ప రచయితల రచయిత్రుల నవలలను పరిశీలిస్తే వారికి అటువంటి నిత్యనూతనానుభవాలు కలుగుతూనే ఉన్నాయని, ఆ విషయంలో వారు తగినంత శ్రద్ధ వహించాలని బోధపడుతుంది.

రచనాశిల్పాన్ని గురించిన ఈ చర్చ వల్ల కవి హృదయం శక్తివంతంగా పాఠకుని హృదయాన్ని చేరగలిగే విధంగా వెల్లడి కావటానికి రచనాశిల్పం సాధనమని స్పష్టపడింది. కవి హృదయానుభూతి సామ్రాజ్యానికి రచనాశిల్పం ముఖద్వారం. ముఖద్వారం దగ్గరనే పాఠకుడు విముఖుడై వెనక్కి వెళ్లి పోగూడదు: ఆకర్షితుడై ముందుకు పోయే విధంగా ఉండాలి. రచయిత ఎంతో నిపుణతో, నేర్పుతో రచనాశిల్పాన్ని కమనీయ సమర్థ సాధనంగా మలుచుకోవాలి. కథను సమకూర్చుకొని దానికి ఆదిమధ్యాంతాలను ఏర్పరచి అనేక రీతులలో దానిని క్రమబద్ధం చేయాలి. కథాసంవిధానానికి సరిపోయే పాత్రలను నిర్మించి తన

శక్తి వల్లా భావనా బలంవల్లా వాటిని ఎన్నేసమూర్తులుగా స్వయంప్రతిపత్తి కలవిగా తీర్చిదిద్దాలి. తన ఆశయం సంపూర్ణంగా సిద్ధించటానికి నైతి ఎంతగానో తోడ్పడుతుందని గ్రహించి తన వ్యక్తిత్వానికి తగిన నైతికని బుద్ధిపూర్వక ప్రయత్నంతో నిర్మించుకోవాలి. చక్కని భాష, సౌలభ్యత, ప్రసన్నత, స్పష్టత కలిగిన శైలి మంచి రచనకు బంగారానికి అబ్బిన తావి లాగా ఉంటుంది. ప్రపంచ పరిశీలనతో పాటు ప్రతిభా సామర్థ్యం ఉన్న లోచనగుణం ఉండుట తోడ్పడుతుంది. ప్రతిభా వ్యుత్పత్తులు రెండూ సమపాళ్లుగా సాగే రచన విలక్షణ విశిష్టమై కలకాలం నిలిచిపోతుంది. గొప్ప నవలల్లో ఈ లక్షణాలన్నీ కొట్టవచ్చినట్లు కనిపిస్తూ ఉంటాయి.

## విశ్వజనీనత

గొప్ప నవలలను గురించిన చర్చ వాటి అత్యంత ప్రముఖ లక్షణమైన విశ్వజనీనతను గురించి చెప్పనిదే పూర్తికాదు. సర్వసాధారణంగా గొప్ప నవల కలిగించే హృదయానుభూతి, అది అందించే సందేశము సర్వ మానవ జాతికే తప్ప ఏదో ఒక వర్గానికో మతానికో కులానికో జాతికో అయి ఉండదు. అది కలిగించే అనుభూతి మానవులందరికీ అందుబాటుల

ఉంటుంది. నన్నయ్యగారు మహా భారత సంహితా రచన బంధురమైంది 'జగద్ధితం' కోసం అంటే అర్థం లేదు. 'ఉపదేశం కావ్యప్రయోజనాలలో ఒకటిగా' కాంతాసమ్మిత యా ఉపదేశయుజే' అనే వాక్యంలో మమ్మటుడు పరిగణించాడు. ఈ 'ఉపదేశం సర్వసామాన్యులకూ ఉద్దేశించబడి సర్వ ప్రపంచానికీ పనికివస్తేది. కావ్యరచన, నవలారచన, ఏదైనా ఈ లక్ష్యాన్ని కనక ఉంటుంది. దీనికే విశ్వజనీనత అనవచ్చు.

అయితే ఒక నవల విశ్వజనీనంగా ఉండాలంటే సంఘం అంతటినీ వస్తువుగా స్వీకరించవలసిన అవసరం లేదు. అందుచేత

'It is a segmented spirit that is expressed, the spirit of an age group, social group, or racial group and not the spirit of an entire society in a particular phase of history' అన్న

మాటలు కేవలం నవలను చక్కగా నిరూపిస్తున్నాయి. నవల సమాజంలో ఏదో ఒక భాగానికే ప్రాతినిధ్యం వహిస్తుంది. అప్పటి తరానికి, ఒక సాంఘిక వర్గానికి లేదా ఒక జాతికి చెందిన ప్రభావాన్ని అది ప్రతి

బింబిస్తుంది. సమాజాన్నిసాంతం ప్రదర్శించటం నవలకు సాధ్యం కాదు; ఒక వేళ సాధ్యపడినా దానివల్ల కలిగే మేలు లేదు. అయినప్పటికీ నవల విశ్వజనీనమైన అనుభూతిని అందిస్తుంది. నవలలో ప్రధాన వస్తువు పూర్వంలాగే ఇక ముందు కూడా సామాజిక జీవితంలో ఇమిడి ఉన్న మర్మాలతో వ్యవహరిస్తుంది.

> 'In the past as in the future, the individual's exploration of the mysteries of social life will probably remain the central concern of the novel'.[42]

సామాజిక జీవితం దాని రహస్యాలూ పూర్తిగా ఈనాటికీ అంతుబట్టాయని చెప్పలేము. సమాజనిర్మాణాన్ని సమాజగతిని వివరిస్తూ విశ్లేషిస్తూ ఎన్నో సిద్ధాంతాలు వచ్చాయి, వస్తాయి. అయినా మానవసమాజం ఇంకా ఒక అంతుబట్టని ప్రశ్నగా మిగిలిపోతూనే ఉన్నది. సర్వదేశాలలో, సర్వకాలాలలో సమాజాన్ని గురించి అవగాహన చేసుకోవాలనే కోరిక ఆసక్తి ఆలోచనాపరులైన వారందరి హృదయాలలోను చోటు చేసుకొన్నాయి.

నవల ఆవిర్భవించటంలో ఈ విధమైన సమస్యలను చర్చించటానికి ఒక శక్తివంతమైన చర్చావేదిక లభించింది. విమర్శకులు సమాజాన్ని ఇలా నిర్వచిస్తున్నారు.

> 'Society is the process of associating in such ways that experiences, ideas, emotions values are transmitted and made common. To this active process, both the individual and institutionally organized may truly be said to be subordinate.'[43]

భావాలనీ, ఉద్రేకాలనీ, విలువల్ని అనుభవాల్ని అందించి అందరికీ సర్వ సామాన్యం అయ్యే విధంగా ఉండే ఉమ్మడి కలిసి ఉండటమే సమాజం అని ఈ మాటల వల్ల స్పష్టపడుతున్నది. ఈ విలువలూ, భావాలూ అనుభవాలు ఉద్రేకాలూ సమాజ జీవనంలో ఉద్భవించి వ్యాపించే మానసికమైన అంశాలు. వీటి లక్ష్యాలు, గతి, గమ్యం వీటికి సంబంధించి వ్యక్తులు సమాజము నిర్వహించవలసిన పాత్ర ఇవన్నీ ఆలోచనాపరులను ఆకర్షిస్తున్న

సమస్యలు. ఇటువంటి సమస్యలు దేశ కాల పాత్రలను బట్టి వేరు వేరుగానే ఉన్నప్పటికీ, మళ్లీ అందరూ ప్రతిస్పందించే మౌలికమైన అంశాలు కూడా చాలా ఉన్నాయి. ఆ విధంగా కాకపోతే ఒక దేశం లేక ఒక భాషలో ప్రాచీన గ్రంథాలు మరొక దేశంవారికి మరొక భాషా సంస్కృతికి చెందినవారికి 'అర్థం' అయ్యేది ఏదీ ఉండదు. మహాకవుల రచనలు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను ఉర్రూతలూగిస్తున్నాయంటే, తాత్కాలిక అంశాలు కాక శాశ్వతమైన విలువలు ఆ రచనలలో ప్రతిబింబించి ఉండాలి. వీటినే శాశ్వత విలువలు అని వ్యవహరిస్తూ ఉంటారు. ఈ శాశ్వత విలువల శాశ్వతత్వాన్ని గురించి శాస్త్రవేత్తలలో భిన్నాభిప్రాయాలున్నప్పటికీ మానవుడు ప్రతిదినం ఎదుర్కొనే జీవిత సమస్యలకు పరిష్కారాలు ఈ శాశ్వత విలువల ద్వారానే అవలంబనల వల్లనే లభిస్తుందని అందరూ అంగీకరించిన సత్యం. ఈ సత్యాన్నే వెల్లడిచేస్తూ ఒక మేధావి అన్నమాటలు గమనించదగ్గవి:

"That is, the human being is so constructed that he presses toward fuller and fuller being and this means pressing toward

What most people call good values, towards serenity, kindness, courage, knowledge, honesty, love, unselfishness and goodness'.[44]

సాధారణ మానవులు, సాధారణ కళాకారులు చేయలేని మానవునిలోని ఈ ప్రేరణను గమనించలేరు. షేక్స్పియర్ వంటి విశ్వకవులకు తెలుసుకోవాలని మానవుడు పడుతున్న ఈ ఆరాటాన్ని శాస్త్రజ్ఞులు, మానవతావాదులు, మత ఆధ్యాత్మిక వేత్తలు, ఎందరో అర్థం చేసుకొనటానికి ప్రయత్నించారు. వాటన్నిటికంటె శాశ్వతమైన ఈ విలువలని గ్రహించటమే విశ్వజనీనత. గొప్ప నవలలు, గొప్ప కళాఖండాలు ఈ విశ్వజనీనతను ముఖ్యలక్షణంగా కలిగి ఉంటాయి. అందువల్లనే అవి యావత్ప్రపంచ సామాన్యప్రజలకు ఉత్తేజాన్ని కలిగించగలుగుతున్నాయి.

ఇక్కడ రెండు విషయాలను పరిశీలించటం అవశ్యకం. అందులో మొదటిది: విశ్వజనీనతను ప్రతిబింబించాలంటే తాత్త్వికవిషయాలజోలికి పోకూడదు అనేది: రెండవది వర్తమాన సమస్యలను గ్రహించటంవల్ల విశ్వజనీనత మరుగుపడుతుంది అనేది. ఈ రెండూ నిరాధారమైన, ప్రశ్న

దృష్టికి చెందిన భావాలు శాశ్వతంగా మనం భావించే విలువలను గురించి మనకు కలిగే అనుభవం తాత్కాలిక జీవితాంశాలను పరిశీలించటం వల్లనే కలిగింది. దైనందిన జీవితాన్ని అవగాహన చేసుకోకుండా శాశ్వత మనకుంటున్న విలువలు అర్థం కావు. Hunter Mead అనే కళా విమర్శకుడు ఎంతో చక్కగా ఈ విషయాన్ని వివరించాడో ఈ క్రింది వాక్యాలు రుజువు చేస్తున్నాయి.

> It is through daily, even hourly use of this perpetual awareness and aesthetic sensitivity that life is genuinely and permanently enriched. .... many persons of acute sensitivity find the larger part of their abundant aesthetic satisfaction in the common pattern of everyday living.[45]

మన నిత్య జీవితంలో తారసిల్లే దైనందిన విషయాలన్నీ సౌందర్యపూరకాలే. ఒక్కొక్కప్పుడు కళాస్వాదం ద్వారా మనకు కలిగే సౌందర్య భావనానుభూతి నిత్యజీవితానుభవం ద్వారా కలుగుతుంది. అందుకే కాబోలు శ్రీశ్రీ మహాకవి 'హీనంగా

చూడకు దేన్నీ, కవితావు యమునా ఏదన్నా' అని ప్రశ్నిస్తాడు. నిజమై నవలాకారులయితే నిత్యజీవితాన్ని దైనందిన సంఘటనలనే వర్ణిస్తూ ఉంటారు. శాశ్వతమైన విలువలు అనే వాటిని గురించి వారు ప్రత్యక్షంగా ఏకరువు చెప్పరు. కాని ఆ సంఘటనలను వారు (ఆ) వర్ణించిన తీరులో, మనం మన సంకుచిత వ్యక్తిత్వాలను అధిగమించి జీవితాన్ని గురించిన ఒక కొత్త అవగాహనను, ఒక కొత్త విలువల స్పృహని పొందగలుగుతాము. సాహిత్యకారులయితే శాశ్వత విలువలని వర్ణించగలరేగాని మనలో అనుభవింప చేయలేరు; నిజమై కవులయితే శాశ్వత విలువలని అంతగా ప్రత్యక్షంగా వర్ణించక పోయినా మనం వాటిని అనుభవించేటట్లు చేస్తారు. అందుచేత విశ్వజనీనత తాత్కాలిక సంఘటనలకు దూరంగా ఉండదని, తాత్కాలిక సంఘటనల నుంచేవిశ్వ జనీనత మనకు అనుభవంలోకి వస్తుందని నిర్ధారించ వచ్చు.

ఇక విశ్వజనీనత వర్తమాన సమస్యలకు సంబంధించి ఉండదనేది కూడా దురభిప్రాయమే. డాక్టర్ వేస్త్రిల నారాయణరావు గారు అన్నట్లు,

'మానవ జీవితపు శాశ్వత పరమార్థాలు వేరే

> విడిగా చూడకూడదు. వర్తమాన సమస్యల ద్వారానే
> వాటిని తెలుసుకోవటం సాధ్యం.[46]

అయితే చారిత్రక నవలా స్రష్ట ఉద్దేశించవలసిన పని లేదు. ఏ కాలంలోనైనా ఏ కాలంనాటి నైనా మహా రచయితలంతా ఇదే పని చేశారు. A Tale of Two Cities అనే నవలలో డికెన్స్ ఫ్రెంచి విప్లవ కాలంనాటి సంఘటనలనే వర్ణించాడు. కాని ఆ పుస్తకం చదవటం పూర్తి అయ్యేసరికి పాఠకుడు తాత్కాలిక వర్తమాన సంఘటనల ద్వారానే వాటిని అధిగమించి ఆ విప్లవం మానవజాతిని ఎంత ప్రోత్సాహంగా కలవరంగా కాలరాయబోయిందో గ్రహించి తలుచుకుంటాడు. నారాయణరావుగారు కవిత్వానికున్న నిత్య వర్తమాన కాలికతను ఎంతో యుక్తాయుక్తంగా ప్రస్తావించారు. అయితే బాహ్య ప్రపంచానికి యదార్థతను అంగీకరించే మార్క్సిస్టు సిద్ధాంతం పట్ల గౌరవం ఉన్న వీరు బాహ్య ప్రపంచ యదార్థతను త్రోసిపుచ్చే అస్తిత్వవాదం పట్ల కూడా ఆకర్షితులై ఉండటం విచిత్రమే.

ఇక్కడ తేలిన విషయమేమంటే విశ్వజనీనత గొప్ప రచనలకు ఆధార లక్షణం అయినప్పటికీ అది ప్రత్యక్షంగా రచనలో కనిపించదు.

భావవైశాల్యాన్నిబట్టీ, హృదయాన్ని స్పృశించగలశక్తిని బట్టీ – ఇంత లోతైన స్త్రీత్వసౌందర్యాన్నిబట్టి తాత్కాలిక వర్తమాన సన్నివేశాల మూలంగానే విశ్వజనీనత సంతరించుకుంటుంది. అలాగాక ఒక రకం తాత్కాలిక వర్తమానాలతో ఆరంభించి, విస్తరించి, ముగిస్తే అది ప్రచార సాహిత్యమే అవుతుంది: దాని తాత్కాలిక ప్రయోజనంనెరవేరగానే లేదా అది చేపట్టిన సమస్య అంతరించగానే అంతర్ కూడా కాలగర్భంలో కలిసిపోతుంది. 'విశ్వజనీనత' అన్నది ఒక రకం చదివిన తర్వాత (చదువుతున్నప్పుడైనా సరే) పాఠకుడు పొందే అనుభూతి. మాటలద్వారా వర్ణనద్వారా దాన్ని ప్రదర్శించటానికి జరిగేది 'అయ్యవారిని చేయబోతే కోతి' కావటం.

ఇంతవరకు గొప్పనవలల ప్రధాన లక్షణాలు నాలుగింటిని వివరంగా పరిశీలించటం జరిగింది. రచయిత వ్యక్తిత్వం, చిత్రీకరణ, నైపుణ్యం, విశ్వజనీనత అనే యీ నాలుగు లక్షణాలు. ఏ గొప్పనవలను పరిశీలించినా ఈ గుణాలు మనకు గోచరిస్తాయి. చివరగా ఒక నవల గొప్పతనం నిర్ణయం అయ్యేది పాఠకుడి వల్ల గాని రచయిత వల్ల కాదు. రచన చేయటంలో రచయిత సృజనాత్మక ప్రేరణకు సంతృప్తి లభిస్తుందేమో ఆంతర్యాల

రచనకు వెలుపల ఉన్న వారు పాఠకులు లేక శ్రోతలు అంటూ సామర్సెట్ మామ్,

'The work created may be good art or bad art. That is a matter for the layman to decide. He forms his decisions from the aesthetic value of the communication that is offered to him. If it yields escape from the reality of the world he will welcome it, but is very likely at best to describe it only as minor art; if it enriches his soul and enlarges his personality he will rightly describe it as great'[47] అంటాడు. ఈ మాటల్లో మామ్ సాహిత్య రచనకు ఉండే ప్రయోజనాన్ని సంగ్రహంగా శక్తివంతంగా పేర్కొన్నాడు. ''it enriches his soul and enlarges his personality' అనే మాటలు చిరస్మరణీయాలు. కావ్యరచన పాఠకుని ఆత్మను పరిపుష్టం చేస్తుంది; వ్యక్తిత్వాన్ని విస్తృత పరుస్తుంది. అప్పుడు ఆ కావ్యరచన

అవుతుంది. ఇలాంటి సమస్యలనుంచి పాఠకుని దృష్టిని కొద్దికాలంతప్పించు ప్రశాంతిని కల్పించేరచన కాలక్షేప రచన అవుతుంది. పాఠకునికి ఇదికూడా అవసరమే. సమస్యలనుంచి కొద్దిసేపు దూరంగా ఉంచటంకూడ ఇతనికి అవసరం కావచ్చు; ఆ విధంగా లభించిన విరామం ఇతని మెదడు పదును కావటానికి తోడ్పడుతుంది. ఆవిధంగా పాఠకుని మరిపించగలగటంకూడ తక్కువ కళ కాదు. ఇటువంటప్పుడే పాఠకుడు ఇటువంటి కాలయాపాన్ని అంతర్ముఖ్యత కలదిగా పరిగణించడు. ఇతని వ్యక్తిత్వాన్ని పెంచి ఇతని ఆత్మను సుసంపన్నం చేసే రచనకే ఇతడు విలువైనదిగా పరిగణిస్తాడు.

ఆధునిక తెలుగు రచయిత్రులు పుంఖానుపుంఖాలుగా నవలలు వ్రాస్తున్నారు. వారికి మేధాశక్తి లేదనీ భావదారిద్ర్యం అపారమనీ ఏమీ చదవకుండా చేసిన విమర్శ కొన్ని నవలల విషయంలో నిజం కావచ్చునేమోగాని అన్నింటికీ ఈ విమర్శ వర్తించదు. రచయితల నవలలు కూడా చాలవరకు దీనికి భిన్నంగా లేవు.

రచయిత్రుల నవలలు కొన్ని 'బాగున్నావి' అనిపించుకోదగ్గవి ఉన్నాయి. తెలుగు సాహిత్యానికి చెప్పుకోదగ్గ నవలారచయిత్రులు ఎందరో

ఉన్నారు. సునిశిత పరిశీలనాశక్తి, భావవైశాల్యం ఉన్నతవ్యక్తిత్వం ప్రతిబింబించే నవలలను రచయిత్రులు వ్రాశారు. వారు ప్రధానంగా సామాజిక అవగాహనను వెల్లడించే రచనలనే చేశారు. సాంఘిక సమస్యలనే ఇతివృత్తంగా స్వీకరించారు. ప్రపంచోద్యమాలను గురించి గానీ, రాజకీయ ఆర్థిక స్వరూపాలను గురించి కానీ వారు వ్రాయని మాట నిజమే. అంతమాత్రం చేత పురాణం సుబ్రహ్మణ్యంగారన్నట్లుగా

'సొంత బాధలు సొంత గొడవలు వెళ్లబోసుకోడానికి
మురికి కీర్తి పొందడానికి మూసకాలువల్లా'

వీరి నవలలు వినియోగపడుతున్నాయని భావించటం సత్యదూరమే అవుతుంది. రచయిత్రి తన సొంత గొడవనే చెప్పి తన నవలలు వ్రాసిన దాఖలాలేదు. అలా అయితే సామర్‌సెట్ మామ్ 'ఆఫ్ హ్యూమన్ బాండేజ్'ని కూడా ఆయన సొంత గొడవక్రిందనే జేసి పారవేయవలసి వస్తుంది. రచయిత్రులు ప్రధానంగా స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలని గురించి, స్త్రీల అభిరుచులు ఆశయాలను గురించి, సమాజంలో స్త్రీకి ఉన్న స్థానం గురించి మాత్రమే విశేషంగా చర్చించారంటే అది

చాలవరకు వాస్తవాన్ని చెప్పినట్లే అవుతుంది. దీనికి కారణం బహుశ: డా. కె. లలితగారు సంగ్రహించినట్లు కనబడుతుంది.

> 'నవలాకారునకు సునిశిత పరిశీలన, మానవ స్వభావపు ఆకళింపు ముఖ్యావసరము. ఈ రెండింటికి మన సమాజంలో రచయిత్రులకు అవకాశం తక్కువగా ఉన్నది. పురుషునకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు స్త్రీకి అన్నివిషయాలలో లేవు. ఆమె పదిస్థలాలకు వెళ్లి పలువురిని కలుసుకొని తనరచనకు అవసరమైన విషయాన్ని సేకరించుకోలేదు. అందువలననే ఈరచనలలో లోకానుభవం సన్నగిల్లడం. స్త్రీల రచనలలో నవ్యత, వాస్తవిక దృక్పథం సమాజనైతిక్యం శిల్పాదులు లోపించడానికి కారణం స్త్రీ పురుషులతో సమానస్థాయిలో మెలగుకోలేకపోవడమే' [50]

అంటే స్త్రీకి పురుషునికి ఉన్నంతగా బాహ్యప్రపంచంతో సంబంధం లేక పోవడం రచయిత్రులుగా వారు కొంత ఇబ్బందిని ఎదుర్కోవడానికి

కారణాలే కావచ్చు. ఇటువంటి అవకాశాలు లభించి ఉంటే రచయిత్రుల రచనలు ఇంకా ఉన్నత సాహిత్యవిలువలు కలిగి ఉండేవి అనేది కూడా సరైన అభిప్రాయమే కావచ్చు. కాని ఒక విషయం ఇక్కడ మరుగుపడుతున్నది. స్త్రీలు తమ నవలల్లో పేర్కొన్న కుటుంబ సాంఘిక సమస్యలు కూడా సామాజిక సమస్యలే. తమను బయటికి రానీయకుండా, గృహవాతావరణానికే పరిమితం చేసిన పరిస్థితులను కూడా వారు సద్వినియోగం చేసుకొన్నారన్నది మనం విస్మరించకూడని పరమసత్యం. ఈ విషయం ఇదివరకే చర్చించబడింది కనుక మళ్లీ దానిని ఇక్కడ విస్తరించటం పునరుక్తి కాగలదు.

తెలుగు రచయిత్రుల సామాజిక అవగాహనకు అద్దంపట్టే గొప్ప నవలలు ఆరింటిని రాబోయే అధ్యాయంలో కూలంకష అనుశీలనం కోసం గ్రహించటం జరిగింది. అవి:

మాలతీ చందూర్ గారి 'కలలవెలుగు'

ముప్పాళరంగనాయకమ్మగారి 'బలిపీఠం'

వాసిరెడ్డి సీతాదేవిగారి 'మట్టిమనిషి'

బీనాదేవిగారి 'పుణ్యభూమీ కళ్ళుతెరు'

పి. శ్రీదేవిగారి 'కాలాతీత వ్యక్తులు'

సి. ఆనందారామం గారి 'శారద'

ఈ అధ్యాయంలో పేర్కొన్న నాలుగు ప్రమాణాలు, అంటే దృక్పథం, చిత్రీకరణ, శిల్పం, విశిష్టతలను బట్టి, మొదటి అధ్యాయంలోని నవలల వర్గీకరణను బట్టి ఈ నవలలను ఎంపిక చేయటం జరిగింది. తెలుగు కాల్పనిక సాహిత్య ప్రపంచంలో దేదీప్యమానంగా ప్రకాశించే మణిపూసలవంటివి ఈ నవలలు. వీటి అనుశీలనం తెలుగు రచయిత్రుల సామాజిక అవగాహనను స్పష్టంగా వివరిస్తుంది.

అయితే ఒక్క సంగతి. ఈ నవలల స్థాయిని అందుకొన్న నవలలు మరేవీ లేవనిగానీ, ఈ రచయిత్రులు కన్నా మిగిలిన రచయిత్రులందరూ తక్కువవారనిగానీ ఉద్దేశం కాదు. లత, మాదిరెడ్డి సులోచన, యద్దనపూడి సులోచనారాణి, పవని నిర్మలప్రభావతి, కె. రామలక్ష్మి, విమలా రామం, ద్వివేదుల విశాలాక్షి మొదలైన ప్రసిద్ధ నవలా రచయిత్రులు ఎందరో ఉన్నారు. వీరు తమ రచనల ద్వారా స్త్రీ జనానికే గాక, సాహిత్య

లోకానికే కొత్త స్ఫూర్తిని కలిగించారు. అనుశీలనకు స్వీకరించిన నవలా రచయిత్రులే రచించిన ఉత్తమ నవలలు ఎన్నో ఉన్నాయి. మాలతీ చందూర్ గారి 'భూమిపుత్రి', 'రాగం అనురాగం'' 'ఎన్నిమెట్లెక్కినా' నవలలూ, రంగనాయకమ్మగారి 'స్త్రీ' 'స్వీట్ హోం' 'జానకి విముక్తి'; వాసిరెడ్డి సీతాదేవి 'ఊరితాడు' 'సమత'; ఆనందారామంగారి 'అర్థరాత్రి సూర్యోదయం, ఇంద్రపింవర్షనం, చీకటి కడుపున కాంతి, కొడాంవొతెన్నెక గన్న నవలలు. వాటిని చూసి కొనసాగే పరిశీలనం ఉద్దేశం మరొకటింకాదు. ఈ సిద్ధాంత వ్యాసం రచయిత్రులను వారి నవలలను పేరుపేరునా పేరొని పరామర్శించాలనే లక్ష్యాన్ని కుదుంకుతో లేదు. తెలుగు నవలా రచయిత్రుల సామాజిక అవగాహనను ప్రదర్శించటమే ఇక్కడ చేయదలుచుకొన్నది. అందుచేత రచయిత్రుల దృక్పథానికి ప్రతీకలుగా ప్రతినిధులుగా రచయిత్రుల రచనాధోరణిని ప్రతిబింబిస్తున్న రచనలుగా ఎంపికచేసిన ఆరు నవలలనే పరిశీలించటం జరుగుతున్నది.

# అయిదవ అధ్యాయం

## కొన్ని గొప్ప నవలల అనుశీలన

నాలుగవ అధ్యాయం చివర పేర్కొన్న ఆరు నవలలను వివరంగా అనుశీలించటం ఇక జరుగవలసి ఉన్నది. ఈ నవలలను ఎన్నుకోవటంలో వీలైనంతవరకు ప్రసిద్ధికెక్కిన, గొప్పనవలలుగా ఖ్యాతి పొందిన నవలలు రచించిన రచయితలకు ప్రాధాన్యత నివ్వటం జరిగింది. ఈ నవలలు సామాజిక అవగాహనను వెల్లడించటంలో ఏయే పద్ధతులను అవలంబించాయో చూడవలసి ఉన్నది. వస్తువుల రీత్యా శిల్పంలో ఈ నవలల పారాయణ పాఠకులకు అవి మనకు అందించే సందేశాన్ని వాటి విశిష్టతను చర్చించటం సమంజసంగా ఉంటుంది. దీనివల్ల ఆ నవలలను గురించి తెలియక పోయినా, రచయితల రచనా వైఖరి దాని ప్రధాన సూత్రాలు మనకు అవగతం అవుతాయి.

# కలలవెలుగు

శ్రీమతి మాలతీ చందూర్ వ్రాసిన 'కలల వెలుగు' సుప్రసిద్ధ నవల. మాలతీ చందూర్ చేయి తిరిగిన ఆరితేరిన రచయిత్రి. నవలను ప్రచురించిన వారు ఆమెను పరిచయం చేస్తూ 'పాతికేళ్ళకుపైగా ఆమె పత్రికా కాలం [illegible] స్త్రీల సమస్యలపై ఎంతో సుస్పష్టంగా సూటిగా వ్రాసింది' అన్నారు. వంటింటి చిట్కాలనుంచి ప్రసిద్ధ నవలల దాకా ఆమె వ్రాయని విషయం లేదు. ఈ నవల ముఖ్యంగా సినిమారంగంలో జరిగే విషాదగాథల్ని మనకు తెలియచేయాలని రచయిత్రి ఉద్దేశించినా ప్రత్యేక సమస్యలను దాటి మానవత్వాన్ని స్పృశించగల శక్తి ఈ నవలకు ఉన్నది. పైపై మెరుగులకే ప్రపంచం ప్రాధాన్యతనిస్తూ యదార్థాన్ని గమనించదనీ కనబడనిదే నిజమని నమ్ముతుందనీ రచయిత్రి సూచించారు. కెమెరామన్ రామచంద్రం మీద తనకు ఉన్న నిజమైన ప్రేమతో, అతనితో కలిసి జీవితయాత్రను సాగించాలనే తన ఆరాటంతో పద్మలత అతనికి ఎంతో సేవ చేసింది. ప్రతిఫలంగా తనకు లభించినవి తన్నులు కోపతాపాలే. అయినా ఓర్పుతో అన్నీ సహించింది. రామచంద్రాన్ని కనిపెట్టుకొని కాలం గడిపింది. కాని తాను మనసారా ప్రేమించిన రామచంద్రం ఇప్పుడు అస్వస్థతపాలై చివరి

గడియల్లో ఉండగా ఆత్మను చూడటానికి కూడా తనకు అవకాశం లభించలేదు. ఎంతగా కాళ్ళ వేళ్ళ బడి బ్రతిమాలినా ఎవరూ ఆమెను లోపలికి రానీయలేదు. సాంప్రదాయ కులసంఘాలు ఒక ఆడది అలాంటి తప్పులూ లేకుండా పడి ఉంటే ఎవరికీ జాలి కలగలేదు. అదే భర్త సమాజపు దగ్గర (పుట 39). ఒక గ్రామ రాక్షసు దహనంపైన దండవేస్తాను ఆయన కాళ్ళ మీద పడి ఏడ్చినా ఎవరూ ఆమెను రానీయలేదు. అందరూ గట్టిగా కళ్ళు తిరిగి పడ్డట్టు దూరంగా తరుము తున్నారే తప్ప ఆమె హృదయ స్పందనను అర్థం చేసుకున్నవారు లేరు. చివరకు సుజాత స్వయంగా ప్రయత్నించినా పద్మలతను రామచంద్రం శవం మీద దండ వెయ్యడానికి బంధువులు అంగీకరించలేదు. చివరకు సుజాత పరిస్థితి తన పెద్దతాతలతో పాటు పద్మలతను కూడా వెంట తీసుకొని వెళ్ళి పద్మలత రామచంద్రం శవం దగ్గరకు వెళ్ళేందుకు అవకాశం కల్పించింది.

రామచంద్రం బతికి ఉన్నప్పుడే కేవలం రాముకే గా బాగా పేరు తెచ్చుకొన్నాడు. అతని భార్య శశికళ డబ్బు మనిషి. డబ్బు పిచ్చి ఆమె భర్తను నానా ఇబ్బందులు పెడుతుంది. ఆమె గోలకి తట్టుకోలేకపోయేవాడు. చేసుకున్న మొగుడికే అన్నం కన్న పిల్లలకూ కూడా తిండి పెట్టక మాడ్చి చంపేది.

మొగుడు పోయినా భరించారేమో. తనతోటి ఆడది కట్టు బట్టలతో వీధిలో తిరుగుతున్నా భరించారేమో. గానీ పరువుపోవటం చాలా ముఖ్యమైన విషయంగా భావిస్తున్నది (కులం) అంటే అమ్మవంతు నీ బంధువుల బాధపడుతుంది. ఇవన్నీ మూలాన రామచంద్రానికి మనశ్శాంతి కరువై పోయింది.

ఈరకం రామచంద్రం జీవితంలోకి ఒకరి తర్వాత ఒకరుగా ఇద్దరు స్త్రీలను ప్రవేశపెట్టింది. ఓకామె రాజమండ్రి కావేరిలో ప్రెస్ ప్రొప్రైటర్ పి.హెచ్.డి పట్టా పొందిన ఉన్నత విద్యావతి యశోద. స్త్రీ హృదయం సినిమా శతదినోత్సవ సభకు అధ్యక్షత వహించిన యశోద రామచంద్రంతో పరిచయం కలిగించుకుంది. ఆ పరిచయం ప్రేమగా మారటంతో రామచంద్రం ద్వితీ వారం రాజమండ్రి రావటం ప్రారంభించాడు. ఉద్యోగరీత్యా యశోద మద్రాసు వచ్చి రామ చంద్రం నియమ్ళి పెళ్ళాంతో పడుతున్న బాధలను చూసింది. స్త్రీ మనస్సంతత ఉంతస్తు గాని సమాజంలో తనకున్న హోదా గాని పోగొట్టుకోవటం ఇష్టం లేని యశోద తన ప్రేమ వ్యవహారాన్ని గుట్టుగా ఉంచాలనుకుంది. రామ చంద్రానికి ఈమె ప్రేమానాన్ని ఒప్పుకొనే మనస్తత్వం వచ్చారేదు. రామ చంద్రం భార్య తన్ను ఏల్లిపెడుతుందేమోనన్న భయంతో యశోద మొద

రామచంద్రంతో తన సంబంధాన్ని కొనసాగించటం ఇష్టపడలేదు. ఆవిధం
గా యశోద రామచంద్రం జీవితంనుంచి నిష్క్రమించింది. ఇక రెండవ భార్య
పద్మలత. రామచంద్రంను ఆశ్రయిస్తే సినిమాలలో పెద్దవేషాలు ఇప్పిస్తాడని
ఆశతో తాయారమ్మ కూతురు పద్మలతను రామచంద్రంతో స్నేహానికి పురి
కొల్పింది. పద్మలత లేతవయస్కురాలు: విద్యావిహీనురాలు. డబ్బు విలువ తెలియనిది.
రామచంద్రం మొదట్లో మోహించాడు కాని ఆమెతో కలిసి జీవించటానికి, వాళ్లమ్మ
వద్దంటుందని సందిగ్ధపడింది. అయితే రామచంద్రం పద్మను మాటలతో
అవమానించటమే గాక దెబ్బలు కొట్టటం వరకు వచ్చాడు. అయినా పద్మ
లతకు అతడంటే ఆరాధనా భావమే. అతని అవసరాలన్నీ తనకు తెలుసు అంటూ
అతనికి శ్రద్ధగా సేవచేస్తూ ఉండేది. శివగామి పిల్లల్ని హైదరాబాదు
పెళ్లింతర్వాత రామచంద్రం పద్మలతతో అడయారులో ఉన్న తన ఇంట్లో
కాపురం పెట్టాడు. వేషాల సంగతి తేల్చుకోమని పట్టుబడుతున్న తాయారమ్మతో

'నాకు ఈ వేషాలు గీషాలు అంత ఇష్టం లేదు. మర్యాదగా
బతకటం ఇష్టం. నా పుస్తెంకొట్టిన ఆయన దారికాను.
పెళ్లి చేసుకొన్నా చేసుకోకపోయినా - ఆయనే నా మనిషి

ఆయనకి ఇష్టంలేనిపని నువ్వేకాదు, ఎవరు చెప్పినా

చెయ్యను (పుట.311) అని నిశ్చితంగా చెప్పింది పద్మలత. యౌవన

ప్రేమకోసం 'ఎంతటిదైనా వదులుకోవటానికి సిద్ధమైతే' పద్మలత తన సర్వాన్నీ

అందుకు తన తల్లి తాయారమ్మ ఇచ్చిన ఉన్నదాన్నంతా దక్కించుకొని

రామచంద్రానికి ఇచ్చివేసింది. ప్రేమకోసం 'త్యాగానికైనా వెనుదీయని మనస్తత్వం'

పద్మలతది. తన స్వార్థానికి బలంగా ఉన్నంతవరకు మాత్రం ప్రేమను ఉపయో

గించుకోవాలనే తత్వం యశోదది. అయితే యశోద కుటుంబాలు. విద్యావతి.

ఉన్నతపదవిలో ఉన్నది. పద్మలత సమాజంలో 'సెకండ్ వైఫ్' అనే 'బహు

మంట' అనే పిలవబడే తరగతికి చెందినది. అందరూ అనుకుంటారు. ప్రేమతత్వ

మర్మం తెలియని కల్మషం ఎరుగని మంచిమనస్సు కలది. సమాజంలో

సాఫల్యం లేకపోవటం వల్ల, పద్మలత నిష్కల్మషప్రేమను గుర్తింపురాలేదు.

రామచంద్రం కొత్తపెళ్లిలను లక్ష్యపెట్టకపోయినా అతడు తనను

'సెకండ్ వైఫ్'గా భావిస్తున్నాడని మాటల వల్ల తెలిస్తే బాధపడేది. తాళికట్టిన

భార్యకంటె మిన్నగా ఆమె రామచంద్రానికి సేవచేసింది. మహోన్నతురాలైన

'ఈ మనిషి శాశ్వతంగా నీతో ఉంటుందా' అంటే

రామచంద్రం ఇలా అన్నాడు:

'ఉంటుందనే నా నమ్మకం. పురుషుల్ని వెతుకుతారే సుమతి సావిత్రి - వాళ్ళకి ఏ మాత్రం తీసిపోదు కదా పద్మ. దానికి నా మీద కుదురైన నమ్మకం, ప్రేమ ఆరాధన' (పుట 238).

పద్మలతా యశోదలు ఒకే చోట ఉన్నప్పుడు రామచంద్రం ఇచ్చిన సమాధానం:

'ఇద్దరూ ఆడవాళ్ళే. పద్మలత నంటే దానికి పోటీపడరూ మానం మర్యాదా వదులుకుంటున్నారు. యశోదకి చదువూ - ఉద్యోగం ఉన్న నన్ను పెళ్ళాడుతున్నారు. మంచిదే. యశోదని తనకున్న సాంఘిక అంతస్తుని భద్రంగా దాచుకోమను! పద్మ లతకి ఏ మాత్రం లేకపోయినా మనసుంది, మొగవాళ్ళని సుఖపెట్టగల నేర్పుంది.' (పుట 242)

జీవనాన్ని తన వాళ్ళతో కలిసి పద్మలతకు దక్కలేని అధికారాన్ని చేయాలని పన్నిన కుతంత్రం బెడిసికొట్టింది. రామచంద్రం చనిపోయేముందురోజు

పిల్లి బయటపడుతుంది. అందుకే ఆరోజు ఇల్లు సర్దుకోవాలని రాశాడు. మహాశ్వేత రాజుకు రాసిన ఉత్తరంలో,

> ఈ ఇల్లు సర్దే బాధ్యత నాదేనట. దాన్ని
> భయపెట్టి బెదిరించి రకరకాలుగా వాళ్ళ వెనక
> రాయించేసుకోకుండా నువ్వు రక్షించాలి. సర్దుకు
> దొబ్బించేసుకోవాలో తెలియదు. అది చిన్న
> మొదలు. ఈ ఇంట్లో ప్రతి వస్తువూ దాగి ఉంది.
> ఏదీ బయటకు పోకుండా చూసుకుంటూ
> నన్ను భారం నీకే అప్పజెప్పి అని రాశాడు (పుట 272)

ఆ విధంగా పద్మలత నమ్మి బతుకుపోలు కాకుండా చేసినదెవరు? మహాశ్వేత రామచంద్రం కోరిక తీర్చగలదా?! ఏమో!. మరో రాత్రి' అని సందేహిస్తూ నవల ముగిసింది.

ఈ నవలలో రచయిత చెప్పదల్చుకున్న దేమిటో తెలియాలంటే మొదట్లో చెప్పిన ప్రశ్నకు సమాధానాన్ని వెతకాలి. నవలలో కథ నడిచిన తీరును బట్టి చూస్తే మహాశ్వేత రాజ్ కృతకృత్యుడు కాగలడనిపించదు.

రచయిత్రి ప్రత్యేకంగా సాంఘిక అంతస్తులు మనుష్యుల జీవితాలమీద చూపించే ప్రభావాన్ని వర్ణించింది. సాంఘికమైన అంతస్తు, గుర్తింపు లేనివ్యక్తి సుగుణి అయినా సౌశీల్యవతి అయినా ఎవరూ పట్టించుకోరు. పైగా అటువంటి వ్యక్తికి ఒక మనస్సు ఉంటుందనీ ఆత్మాభిమానం కూడా ప్రేమ కోరుతుందనీ గుర్తించరు. ఏ సుగుణానికైనా రాణింపు రావటానికి సాంఘిక అంతస్తు ఉండాలి. బంగారు పళ్ళానికైనా గోడ చేర్పు కావాలన్నట్లుగా! పద్మ అనుభవించిన బాధలన్నింటికీ ఈ సాంఘిక అంతస్తు అడ్డు కావటమే కారణమౌతూ, ఆ సంగతి తెలియక సంఘంలో స్థానం ఉన్న వ్యక్తులతో కలిసి జీవించాలని కోరుకోవటమూ కారణాలు. సాంఘికంగా స్థానం ఉన్న యశోదకు పద్మ సంగతి తెలిసినందువల్ల ఈ దుర్గతి కలిగింది. 'తనవాడను కొన్న రామచంద్రం బజారు మనిషితో కాపురం చేశాడు. తానే వెళ్ళి ఈ దౌర్భాగ్యుడికి స్వాగతం చెప్పింది.... రామచంద్రం ఒక బజారు స్త్రీతో ఆరేళ్ళనుంచి కాపురం చేస్తున్నాడని విన్న క్షణం యశోదకి తన విలువలూ, జీవితమూ తల్లక్రిందులయినట్లనిపించింది' (పు. 216). అంటే యశోదకు కలిగిన బాధ సాంఘిక వ్యత్యాసాలు తారుమారు అయినాయనే తప్పు రామచంద్రం తనకు

రామచంద్రం పద్మలత లు సాంఘిక వ్యత్యాసాలతో నిమిత్తం లేకుండా తమ హృదయాలు చూపించిన విధానంలో తమ జీవితాలను నడుపుకోవాలని ఆశించారు. ఆవిధంగా వారిద్దరూ భవిష్యత్తుకు ప్రతీకలు. శశాంక, యశోదలు వర్తమానానికి ప్రతీకలు. భవిష్యత్తును 'కలలవెలుగు'గా దర్శించిన రామచంద్రం చనిపోయాడు. పద్మలత ఆశ్రయంలేని 'పిచ్చిమొద్దు' గా మిగిలిపోయింది.

ఈనవల బహిరంగంగా ఆర్థిక వ్యత్యాసాలను గురించి చెప్పలేదు. యశోద ధనవంతురాలు కాదు. పద్మలత ధనహీనురాలు కాదు. రచయిత్రి ప్రముఖంగా పేర్కొన్నది సాంఘిక వ్యత్యాసాలు. అంటే సంస్కృతి పరంగా ఉన్న వ్యత్యాసాలు. సభ్యసమాజంలో 'ఉన్న' 'హైక్లాస్'ని, తక్కువ స్థాయిలో 'ఉన్నవారి'కీ వ్యత్యాసాన్ని రచయిత్రి ప్రదర్శించింది. ప్రేమించటం వేరు: ఆ ప్రేమకు సాంఘిక ప్రతిపత్తి కలగటం వేరు.

సాంఘిక వ్యత్యాసాలను అధిగమించి 'ఉన్న' మానవత్వపు విలువలకే ప్రాధాన్యత నివ్వాలనీ, ఆ విలువల ప్రాతిపదిక మీదనే సమాజం పునర్నిర్మాణం కావాలనీ రచయిత్రి సూచిస్తున్న దృక్పథం. సామాజిక వ్యత్యాసాల

దక్కలేదనుకోదు. పద్మలతనికాక రామచంద్రం సాంఘిక అంతస్తు ఉన్న పిల్లను చేసుకుని ఉంటే యశోద అంత బాధ పడేదికాదు. అంత అశ్రద్ధ కనబరిచేది కాదు.

తీసుకున్న పనుగ్గి వేళ్ళపోతే రామచంద్రం తన కో సంవత్సరం ఉండేవాడు....

ఆ మూలుగుతున్న తన యిన్నాళ్ళ బ్రతుకుని వెళ్ళలేక వెళ్ళిపోయాడు. ముగ్గురు పిల్లల్ని కని ఉదాసీనంగా వదిలేశాడు. ఇంట్లో పెద్దవాడుగా ఒక బజారు దానితో జీవితం గడిపాడు!(పు. 267) అందుచేత పద్మలత మీద యశోదకు కసి పుట్టింది. అనేకమూలాన ఆమెకు మనుష్యుల సున్నితమైన దుర్గా, రామచంద్రం తృప్తి లేని పూజారి పుల్లికూడా పద్మలతకు పోకుండా ఉదాసీనంగా చేస్తున్న కుటిల తంత్రాలకు మద్దతు నిచ్చింది. అదేవిధంగా యశోద తన తోటి సాంఘిక వర్గాని- చెందినవారి ఉదాసీనతతో ఏకం అయ్యింది.

యశోద సాంఘిక వ్యత్యాసాల విలువ ఉండాలని కోరే మనస్తత్వానికి ప్రతినిధి. పద్మలత పతితవర్గానికి చెందిన ఉన్నతవర్గంలోకి దూసుకుపోయింది. ఆ వర్గంలో ఆమె ఉండలేదు. అందుకే ఆమె తన మొదటి వర్గంలోకి దిగిపోక తప్పదు. అందువల్లనే మహేష్ రామచంద్రం కోరిక తీర్చ గలుగుతాడా అన్నది సందేహాస్పదంగా రచయిత్రి తెలిపింది.

మౌలంగా కలుగుతున్న ఆవేశాలకు ప్రతిస్పందించిన వ్యక్తి సుజాత.

'మనుషులెందుకు ఇంత నిర్దయగా ప్రవర్తిస్తారు!
ఒకరికొకరు - ఏమీ తెలియని ఈ వెర్రి బాలుర్ని - కుర్ర
పక్క ఆదర్శ స్వభావాలు రాయి చేసిన జననమ్మాయిల్లా.
ఈ మనిషి ఇంత రూక్షంగా అయ్యాడా, ఈ మనుషులు
ఇంత క్రూరులుగా మారిపోతున్నారు!' అని సుజాత ఆక్రోశించింది.

సాంఘిక వ్యత్యాసాలు ధనాన్ని బట్టి ఉంటాయనే సత్యాన్ని రచయిత్రి బాహాటంగా నిష్పక్షపాతంగా సూచించింది.

ఈ దృక్పథాన్ని వెలువరించటంలో, దానికి సంబంధించిన సమస్యలన్నింటినీ చర్చించటంలో రచయిత్రి ప్రతిభ స్పష్టంగా కనిపిస్తుంది. రామచంద్రం సుజాత, పద్మలత, రవిశంకర్ల పాత్రల చేత ఆమె పలికించిన మాటలు ఆమె దృక్పథాన్ని చక్కగా వివరిస్తున్నాయి. సాంఘిక వ్యత్యాసాలు రూపుమాసి, ప్రేమానురాగాల పునాదిమీద మనుష్యుల సంబంధాలు ఏర్పడాలని ఆమె చాలా నేర్పుగా సాధించింది. రచనాశిల్పం ఉన్నతస్థాయికి చెందినదై ఉన్నది. భాషా ప్రయోగం, పాత్ర చిత్రణ, కథా సంవిధానం అన్నీ ఆమె ఉద్దేశించిన

ప్రయోజనాన్ని సమర్థించేశాయి.

కథ సినిమారంగంలో పనిచేసే కెమేరామేన్ రామచంద్రం చుట్టూ అల్లబడింది. కథలో ఇతివృత్తం సినిమా పరిధిలో నడిచింది. అయినా రచయిత్రి అందించిన సందేశం మాత్రం విశ్వజనీనమైనదనటం నిస్సందేహం. డబ్బుతో సంబంధం పెట్టుకోక, స్వార్థ ప్రయోజనాలకు ప్రాధాన్యత నివ్వక, మనుషుల ప్రేమానురాగానికి నిష్కల్మషత్వానికి మాత్రం విలువనిచ్చే పద్ధతులవంటి చెత్త బూజుల వాళ్ళను, పిచ్చి మొద్దులు సమాజంలో గుర్తింపు పొందాలి. వారికి సమాజం ఉన్నత స్థానం కల్పించాలి. డబ్బు, ఆస్తి మాత్రమే విలువైనవిగా పరిగణించే ధనవంతులు, తమ అంతస్తు వాదాలను మించి ఎదగలేని యువకులు మారాలి. అంటే మానవత్వమే ప్రధానంగా ఉన్న సమాజం ఏర్పడాలి. ఆ సమాజంలో విలువ మానవత్వ విలువలకు ప్రాధాన్యం ఇచ్చేవారికే లభిస్తుంది. అటువంటి సమాజాన్ని గురించిన 'కలలవెలుగు' నిజజీవితవెలుగుగా ఆచరణ జీవితాన్ని తేజోవంతం చేయాలి. ఈ విశ్వజనీనమైన సందేశం ఇమిడి ఉన్నందువల్లనే ఈ నవల తెలుగు నవలా సాహిత్యంలో ప్రముఖస్థానాన్ని పొందగలిగింది.

# బలిపీఠం

శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ గారి నవల 'బలిపీఠం' తెలుగు సాహిత్యప్రపంచంలో ఒక సంచలనాన్ని సృష్టించింది. ఈ నవలకు పీఠిక వ్రాసిన కొడవటిగంటి కుటుంబరావుగారికి బలిపీఠం కొంతదాకా చదవగానే వీరేశలింగం పంతులుగారి 'రాజశేఖర చరిత్ర', ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారి 'మాలపల్లి' గుర్తుకొచ్చాయట (పీఠిక 1). వాటి లాగానే బలిపీఠం కూడా మైలురాయి అన్న నమ్మకం నవలసాంతం చదివాక కుటుంబరావుగారికి కుదిరింది.

బలిపీఠం లోని పాత్రల సమస్యలు సమాజంతో సంబంధం లేని వ్యక్తిగత సమస్యలు కావు. పాత్రలకు ఎదురైన సమస్యలు సమాజంలో ఉన్న సమస్యల ప్రతిబింబాలు అయినప్పుడే ఆ సమస్యాపరిష్కారాలకు సామాజిక ప్రాముఖ్యత ఏర్పడుతుంది. ఆ విధంగా వ్రాసిన నవల సామాజిక అవగాహనను అడుగడుగునా వెల్లడిస్తూ ఉంటుంది. బలిపీఠం అటువంటి నవల. కుటుంబరావుగారు చెప్పినట్లు ఈ నవలలో ప్రధాన పాత్రలు

అరుణ, భాస్కర్ లు గతానికీ భవిష్యత్తుకూ ప్రతీకలు. వారిమధ్య సంఘర్షణ భూత భవిష్యత్తుల మధ్య జరిగే సంఘర్షణ. 'అరుణలో జాత్యహంకార ఫలితంగా వచ్చిన Superiority complex వున్నది'[1] అనుకుంటాను.

'అరుణ చెడ్డమనిషి కాదు. మంచి ఇల్లాలుగా ఉండి భర్తను సంతోషపెట్టి, తన గృహాన్ని విశాలనందనవనంగా చేసుకోగల మనస్తత్వం ఆమెకు ఉన్నది. కాని ఆమె అంతరాత్మ గతాన్ని, గతకాలపు అహంకారాలనూ ఆశ్రయించుకొన్నది ఈ ఒక్క కారణంగా అరుణ మనస్తత్వమూ, ప్రవర్తనా ఎలా చెడిపోతూ వచ్చి పోయిందో ఈనవలలో అత్యద్భుతంగా చిత్రించబడింది' అనటమే వాస్తవానికి దగ్గరగా ఉంటుంది (పిలకా 1). అరుణది జాత్యహంకారం కాదు; గతం సంకెళ్ళ నుంచి పూర్తిగా బయటపడలేని బలహీనత.

అరుణ బ్రాహ్మణ బాలవితంతువు. గుండెజబ్బుతో బాధపడుతున్న ఆమెకు పునిస్త్రీగా చనిపోవాలని కోరిక. భాస్కర్ తో తాను పెళ్ళికోసం ఎందుకు ఆరాటపడుతున్నాదో చెబుతూ అరుణ,

> నా కోసం ఆరాటపడే వాళ్ళు, నేను బ్రతకాలని తహతహ
> లాడే వాళ్ళు ఎవరూ లేరు. మోడులా కాలం దొర్లిస్తున్నాను

ఈ ప్రపంచంలో కామసుఖాలను ధనీ ఇంటిముందు

వేన పొందటమూ ఒకటేనే (పుట 99) అంటూ

కానీ నాకు ఇలా మోడు లాగే మరణించాలని లేదు.

ఈ చివరి రోజుల్లోనైనా బొట్టుపెట్టుకొని, చేతులకు

నిండుగా గాజులు వేసుకొని, తలలో పువ్వులు పెట్టుకొని

సౌభాగ్యవతిగా తిరగాలని కోరిక.... సుమంగళిగా

మరణించాలనీ, నా మృతదేహంపై నా భర్త విడిచే

కన్నీటి బొట్లు రాలి పడాలనీ (పుట 103) తన

కోరికగా ప్రకటిస్తుంది. భాస్కర్ కు సంపూర్ణ యువతిగా పెళ్ళిచేసుకోవాలని తన వివాహం ద్వారా కూడా ఒక స్త్రీకి తనకు తోచిన సహాయం చేయాలని ఎంతో కోరిక ఉన్నది. అరుణ జాలిగాథ విని భాస్కర్ సంకటంలో పడ్డాడు. యవ్వనోత్సాహ విరిత్రోంతే తార! తనను చివాలి జీవనంగా ప్రారంభించే అరుణ! ఏం చెయ్యాలో పాలు పోని పరిస్థితి. చివరికి అరుణనే పెండ్లిచేసుకోవాలనీ ఒక బొట్టుకైనా చివరి కోరిక తీర్చగలిగితే ఈ జీవితమే ధన్యమవుతుందని భావించాడు. భాస్కర్ మారకముడు తెలిసి తరుణతాత్పు పడింది. తప్పుకోవటానికే ప్రయత్నించింది.

భాస్కర్ హరిజనుల పట్ల ఉదార ధోరణిని ఇలా తెలుపుతున్నది

'కులసామరస్యాన్ని వాంఛించేవాను వర్ణాంతర వివాహాన్ని నిరసించటంలో అర్థంలేదు' (పుట 105) అని చెప్పుతున్నది.

భాస్కర్ తనభార్యయైన ఉమకు వివరించాడు.

'శక్తికొలది ఆరాధించవచ్చును, ముక్తిలో దైవ వ్యక్తికి స్వేచ్ఛగా వికసించే అవకాశం ఉండాలి. నా సహధర్మచారిణిగా దానికి నీ సహకారం నాకు కావాలి. నన్ను నువ్వు పూర్తిగా అర్థంచేసుకోవాలి' (పుట 106)

ఉమ ఎంతకాలం (ఏ) తనకు తెలిసి ఎలాగో ఆమెను తనకు తెల్పుదామని భాస్కర్ అనుకోలేదు. ఆమెను (ఏ) అర్థంచేసుకోవాలని అతడు (ఆ) కరుణించడం నిశ్చయించాడు. అయినా బాలారంభంలో (ప్ర) కృతి వైద్య చికిత్సాలయంలో చేర్పించాడు. "ఎక్కడ ఉంటే అంతకాలం తనకు ఆరోగ్యం బాగుంటుందని, అదికాక జీవించాలని, భాస్కర్ తో సుఖించాలని ఉమకు తనకు తెలియకుండానే కోరుకున్నవటం" కారణంగా (పుట 114) (ప్ర) కృతి చికిత్సకు హృదయపూర్వకంగా అంగీకరించి ఉమ ఆరోగ్యవంతురాలయింది. అయినా ఉదంతం భాస్కర్ నిశ్చయానికి

భాస్కర్ మంచితనం అరుణకు అర్థమైంది. అరుణా భాస్కర్‌లు ఇంటికి తిరిగి వచ్చాక అరుణ మామగారు శాస్త్రి గారు వైధవ్యానికి లోనైన అక్క భాస్కర్‌కు తిరిగి ఇచ్చివేసి 'నీకు పెళ్లి చేసుకోవాలని ఉంటే మన వర్ణంలో కులీన వాళ్ల' ని ఎవరినైనా చేసుకోమని సూచిస్తే అరుణ నిరాకరిస్తుంది. సంఘంలో కట్టుబాట్లు సాంప్రదాయాలు కుల వ్యవస్థ మానవత్వానికి ఎలా అడ్డుతగులుతున్నదీ రచయిత్రి సమర్థంగా చిత్రించారు. అరుణకు నూతన జీవితాన్ని ప్రసాదించటం కోసం ఎంతో త్యాగం చేసిన భాస్కర్ మానవత్వాన్ని గుర్తించటానికి 'వేదవాడు ధర్మశాస్త్రాలన్నీ చదివినవాడు' అంగీకరించలేకపోతాడు. పైగా వైధవ్యానికి లోనైన అక్క తిరిగి ఇచ్చేస్తే సరిపోతుందని భావిస్తున్నాడు. 'అయినా అరుణ పట్ల శ్రీదేవి సలహా వల్ల శాస్త్రి గారు చివరకు అరుణ భాస్కర్‌ల వివాహానికి అంగీకరించినట్లే కనిపించారు. మొదట్లో. కాని తీరా సమయం వస్తే సరికి అడ్డుపడ్డారు. అరుణతో ఘర్షణ పడటం వల్ల పెళ్లి ఎలాగూ ఆగకపోగా మధ్యన గతి చెడుతుంది అని గ్రహించి గత్యంతరం లేక' ఆ సంపాదన శాస్త్రి చెయ్యాలా కుండా ఉండాలంటే దాన్ని ఉల్లంఘించి మంచి చేసుకోవటం ఒకటే ఏకైక మార్గం' అనుకొని 'సరే'

